2-3Pg1FBV.qxd:2-3Pg1FBV.qxd 1/1/02 7:19 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
2-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 31 పేజీలు: 16 వెల: 6.50

యుపిలో మరో ప్రశ్నపత్రం లీక్‌పై ప్రియాంక ఫైర్
బంగ్లాలో ఘోర అగ్ని ప్రమాదం: 44మంది సజీవదహనం
5లో




## అందరికి ఆరోగ్యమే
# ప్రభుత్వ లక్ష్యం



నిరంతర ప్రక్రియగా ఆరోగ్య సర్వే

డెంగ్యూ, మలేరియా నిరోధానికి చర్యలు

దోమల నివారణకు 10,628 థర్మల్ ఫాగింగ్ మిషన్లు: సిఎం జగన్

**విజయవాడ,మార్చి1 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయి నుంచి ప్రత్యేకంగా ఇంటింటి ఆరోగ్యసర్వేను నిరంతర ప్రక్రియగా నిర్వహిస్తున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేసారు. విలేజీ హెల్త్ క్లినిక్‌ల నుంచి ప్రాథమిక,సామాజిక, ప్రాంతీయ వైద్యకేంద్రాలు,జీజీహెచ్‌ల్లో అన్ని మందులు అందుబాటులో ఉంచామన్నారు. ఆయా వ్యాధులను గుర్తించే పరీక్షల కిట్‌లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రజలకు వైద్యఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచుతామన్నారు.జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం మంచి ఫలితాలు సాధించిన నేపథ్యంలో మరిన్ని ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఆరోగ్యాంశాలపై సీఎం జగన్ ప్రత్యేకంగా ప్రజలకు నేరుగా సందేశాలు లేఖారూపంగా పంపిస్తున్నారు.ఈ క్రమంలో ఆయా ఆరోగ్య కార్యక్రమాలపై క్షేత్రస్థాయి నుంచి ఉన్నత వైద్యా ఆరోగ్య అధికారులకు మార్గదర్శకాలు జారీచేస్తున్నారు. రాష్ట్రంలోని 65నాన్ అమృత్‌సిటీల్లో సెప్టిక్ టాంక్‌ల నుండి సేకరించిన వ్యర్థాలనుశుద్ధి చేసేందుకు పీకల్ స్లడ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు(ఎస్‌టీటీపీ) ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) జగనన్న స్వచ్ఛసంకల్పం కార్యక్రంలో భాగంగా గ్రామాలు, నగరాలను పరిశుభ్రంగా మార్చడం ద్వారా బిన్‌ఫ్రీ.లిటర్‌ఫ్రీ,గార్బేజ్ ఫ్రీగా అభివృద్ధి పర్చాలన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు.పబ్లిక్ టాయిలెట్స్‌ను నిర్మించడం ఎంత ముఖ్యమో, వాటిని పరిశుభ్రంగా ఉంచేలా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. విలేజీ క్లినిక్‌ల ద్వారా నీరు,గాలిలో కాలుష్యంపై పరీక్షలు చేయించాలన్నారు.గ్రామంలో పారిశుద్ధ్యంపైనా నివేదికలు తెప్పించుకుని ఎప్పటికప్పుడు చర్యలను తీసుకోవాలని తెలిపారు.మంచినీటి ట్యాంక్‌లనుపరిశుభ్రం చేయించాల న్నారు.తరుణ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,చర్యలపై నిరంతరం దృష్టిపెట్టాలన్నారు.ఎక్కడా కుడా మురుగునీరు నిల్వ లేకుండా తగి చర్యలు తీసుకోవాలన్నారు.నివాస ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలనా న్నరు.మురుగునీటి శుద్ధి ప్లాంట్లలో అత్యాధునిక విధానాలను పాటించాలన్నారు. క్లాప్ కార్యక్రమాల అమలును పర్యవేక్షి >>2

## అక్రమ కేసులతో
# అధికార పార్టీ కుట్ర



టిడిపి నేతలు, కార్యకర్తల అణచివేతే లక్ష్యంగా కేసులు

పత్తిపాటి కుమారుని అరెస్టులో ఎపిఎస్‌డిఆర్‌ఐ దుర్వినియోగం

గవర్నర్ నజీర్‌కు టిడిపి అధినేత చంద్రబాబు లేఖ

**అమరావతి, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలను అణచివేతే లక్ష్యంగా అధికార పార్టీ అక్రమకేసులు పెడుతోందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు శుక్రవారం సాయంత్రం లేఖరాశారు. రాజకీయ కక్షలకోసం ప్రభుత్వం వ్యవస్థలను వాడుకుంటూ టిడిపినేతలను వేధిస్తోందని బాబు పేర్కొన్నారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు అరెస్టును ప్రస్తావిస్తూ ఎపిఎస్ డిఆర్ఐ దుర్వినియోగం జరిగిందని లేఖలో పేర్కొన్నారు.

**లేఖలో చంద్రబాబు పేర్కొన్న అంశాలిలా ఉన్నాయి.** ప్రభుత్వ విభాగాల ద్వారా టిడిపి నేతలు, కార్యకర్తలపై జగన్ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. ఎపిఎస్‌డిఆర్ఐ ద్వారా టిడిపి నేతలను బెదిరించి ఆర్థికంగా, రాజకీయంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఎపిఎస్ డిఆర్ఐను ప్రతిపక్షాలను వేధించేందుకు ఆయుధంగా ప్రభుత్వం వాడుకుంటోందని తెలిపారు.. అధికార పార్టీకి విధేయుడైన చిలకల రాజేశ్వర్‌రెడ్డిని ఆ సంస్థకు ప్రత్యేక కమిషనర్‌గా నియమించుకుని, టిడిపి నేతలను టార్గెట్ చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కూడా ఈ విభాగం ద్వారా కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారని తెలిపారు. మళ్లీ ఇపుడు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌ను కేసులో ఇరికించి అరెస్టు చేశారన్నారని లేఖలో తెలిపారు. శరత్ పనిచేసిన సంస్థలో కేవలం 68 రోజులు మాత్రమే అడిషనల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారని తెలిపారు. అయినా ఎపిఎస్‌డిఆర్ఐ డిప్యూటీ డైరెక్టర్ సీతారామ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో జరిమానా విధించి విచారణ జరుపుతోందని తెలిపారు. కేంద్ర సంస్థ అయిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటలిజెన్స్ విచారణ చేస్తుండగానే, మళ్లీ అదే అంశాన్ని ఎపిఎస్‌డిఆర్ఐ విచారణకు స్వీకరించటం ఆశ్చర్యంగా ఉందని పేర్కొన్నారు.టిడిపి నేతలు, కుటుంబసభ్యులే లక్ష్యంగా తప్పుడు కేసులును ప్రభుత్వం బనాయిస్తోందని తెలిపారు. అసలు రాష్ట్రంలో ఎపిఎస్‌డిఆర్ఐ ఎందుకు స్థాపించబడింది? దాని లక్ష్యాలు ఏంటి?అని పేర్కొంటూ, కేవలం టిడిపి నేతలను వేధించటమే ఎపి ఎస్‌డిఆర్ఐ పనా? ఎపిఎస్‌డిఆర్ఐ ఏర్పడ్డాక ఎన్నికేసులు నమోదు చేసింది? అని తెలిపారు. ప్రభుత్వం సిఐడిని జేబు సంస్థగా మార్చుకుని, ఇప్పటికే ప్రత్యర్థి పార్టీ నేతలను కేసులుపెట్టి వేధిస్తోందని తెలిపారు.ఇపుడు మళ్లీ కొత్తగా ఎపిఎస్‌డిఆర్ఐ ద్వారా ప్రత్యర్థులను ఆర్థికంగా,రాజకీయంగా బలహీనపరిచే కుట్ర జరుగుతోందని చంద్రబాబు గవర్నర్‌కు రాసిన లేఖలోపేర్కొన్నారు. ఇప్పటికే >>2



## ఇంటర్ పరీక్షలు
# ఆరంభం

### 26 జిల్లాల్లో 1559 కేంద్రాలు ఏర్పాటు

**విజయవాడ,మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇంటర్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 26 జిల్లాల్లో 1559 కేంద్రాల్లో వీటిని నిర్వహిస్తున్నారు.ఈ రోజు నుంచి మార్చి 20వ తేది వరకు ఇంటర్ పరీక్షలు కొనసాగుతాయి.రోజు ఉదయం 9గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయి.ఈ ఏడాది 10లక్షలమందికి పైగావిద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.వీరిలో 5,29,457 >>2

## చేగొండి సూర్యప్రకాష్
# వైఎస్సార్సీలోకి జంప్

### జనసేనకు షాక్ ఇచ్చిన హరిరామజోగయ్య తనయుడు



సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన చేగొండి సూర్యప్రకాశ్

**విజయవాడ,మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేనకు అనుహ్యాంగా ఆ పార్టీ కీలక నేత చేగొండి సూర్యప్రకాశ్ షాకిచ్చారు,శుక్రవారం సీఎం జగన్ సమక్షంలో సూర్యప్రకాశ్ వైకాంగ్రెస్ పార్టీలో చేరారు.కండువా కప్పి తమ పార్టీలోకి జగన్ ఆయనను స్వయంగా ఆహ్వానించారు. అనంతరం సూర్యప్రకాశ్ మీడియాతో మాట్లాడుతూ మనస్సు చంపుకోలేకనే తాను జనసేన పార్టీనుంచి బయ టకు వచ్చానన్నారు. తాడేపల్లిగూడెం సభలో సలహాలు ఇచ్చేవారిని వైకాంగ్రెస్ >>2

# ఆకాశమే హద్దుగా 'చదువు'



జగనన్న 'విద్యాదీవెన కింద

రూ.708.68కోట్లు జమ చేసిన సిఎం

9.44లక్షల మంది విద్యార్థులకు లబ్ధి!

పామర్రు బహిరంగ సభలో సిఎం జగన్

**గుడివాడ, మార్చి 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 9.44 లక్షల మంది విద్యార్థులకు అక్టోబర్-డిసెంబర్ 2023 త్రైమాసికానికి సంబంధించిన జగనన్న విద్యా దీవెన కింద రూ.708.68కోట్ల నిధులను విద్యార్థులకు జమ చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వెల్లడించారు. శుక్రవారం కృష్ణాజిల్లా పామర్రులోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ చదువు అనే సంపదతో ఆకాశమే హద్దుగా పేదింటి పిల్లలు ఎదగాలని, ఇందు కోసమే జగన్నాథ రథం కదులుతోందని ముఖ్యమంత్రి జగన్మో >>2

## సీనియర్ ఐఎఎస్‌లకు అదనపు బాధ్యతలు

**విజయవాడ,మార్చి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కొందరు సీనియర్ ఐఏఎస్ అధికారులకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్‌గా కె.కన్నబాబు నియమించారు.ఇప్పటి వరకు ఈ పోస్టులో ఉన్న బుడిత రాజశేఖర్‌ను జీఏడీ(సాధారణ పరిపాలన శాఖ)లో రిపోర్టుచేయాలని ఆదేశించారు. కన్నబాబుకు టూరిజం కార్పొరేషన్ ఎండీ టూరిజం సీఈవోగా అదనపు బాధ్యతలు కేటాయించారు. జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్‌కు పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. మత్స్య శాఖ కమిషనర్‌గా ఏ.సూర్యకుమారిని నియమించారు.కె,హర్షవర్ధన్‌కు అదనంగా మైనార్టీ సంక్షేమశాఖ బాధ్యులు కేటా యించారు. మురళీధర్‌రెడ్డికి సెర్ప్ సీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. వెంకటరమణారెడ్డికి సీసీఎల్‌ఏ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

## సునీత ముసుగు తొలగింది: సజ్జల
2లో

## రాహుల్ తొలిసంతకం
# ప్రత్యేక హోదాపైనే..



శుక్రవారం తిరుపతిలో జరిగిన కాంగ్రెస్ న్యాయసాధన సభలో పాల్గొన్న షర్మిల, సచిన్‌పైలెట్ తదితరులు

హోదాపై రాజకీయం చేసి గద్దెనెక్కిన బాబు, జగన్,

తిరుపతి 'న్యాయసాధన్న సభలో వైఎస్ షర్మిల

**తిరుపతిరూరల్, మార్చి 1ప్రభాతవార్త:** దేశంలో,రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదే శ్‌కు ప్రత్యేక హోదాపై రాహుల్‌గాంధీ తొలిసంతకం చేస్తారని రాష్ట్రకాంగ్రెస్‌పార్టీ చీఫ్ వైఎస్ షర్మిలహామీ భరోసానిచ్చారు. పదేళ్ళు ప్రత్యేక హోదా అమలుచేస్తా మని, అందుకు తగ్గట్టు రాష్ట్రానికి సమకూర్చాల్సిన సదుపాయాలు అన్నీ ఇస్తామన్నారు. గత పదేళ్ళుగా రాష్ట్రంలో పాలన సాగించిన చంద్రబాబు,వైఎస్ జగన్ ఇద్దరూకూడా హోదాపైరాజకీయం చేసి గద్దెనెక్కారని ఘాటుగా విమర్శించారు. ఇంతకాలం అధికారం అనుభవిస్తూ హోదాను మరిచారన్నారు. ప్రత్యేక హోదా వస్తేఎంతోఅభివృద్ధిజరిగేదని షర్మిల భరోసానిచ్చారు. ఇదే ప్రాంగణంలో..వేదికపై 2014లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇస్తామని, రాష్ట్ర అభివృద్ధి తానే చూసు కుంటానని హామీఇచ్చిన ప్రధాని మోదీ వెంకన్నపాదాల చెంత అబద్ధం చెప్పి తెలుగువారిని మోసం చేశారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజలు కూడా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించిమద్దతుతెలపాలని ఆమెవిజ్ఞప్తి చేశారు. తిరుపతి ఎస్వీయూ మైదానంలో శుక్రవారం రాత్రి "న్యాయసాధన సభ"ప్రత్యేక హోదా కోసం నినాదంతో భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభకు చిత్తూరు,తిరుపతి,నెల్లూరు జిల్లాలనుండి భారీగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సినహక్కులు, నిధులుతీసుకురావడంలో చంద్రబాబు, జగన్‌విఫల మయ్యారని షర్మిల విరుచుకుపడ్డారు. ప్రత్యేక హోదాకోసం పోరాడే పార్టీ కావాలా? తాకట్టుపెట్టే వాళ్ళుకావాలా?అంటూ జనం నుండి సమాధానం రాబట్టారు. రాష్ట్రప్రజలు తెల్చుకోవాల్సిన సమయం ఇది అని, ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ పార్టీ ఒక్కటే చిత్తశుద్ధితో ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కోమాలో ఉన్నా ప్రత్యేక హోదా కోసం చేరానని,అది రాష్ట్రప్రజల హక్కుఅని అన్నారు. తిరుపతిలో ఇదే మైదానంలోమోదీ అనేక హామీ లిచ్చారని, అద్భుతమైన రాజధాని కడతానని, రాష్ట్రాన్ని హార్డ్‌వేర్ హబ్‌గా తీర్చిదిద్దు >>2

## సిఎంకార్యాలయం
# ముట్టడి యత్నం

### వివిఎల్, చలసానిని అరెస్టు చేసిన పోలీసులు



బీఎన్‌పీ నాయకుడు లక్ష్మీనారాయణ,చలసానిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

**విజయవాడ,మార్చి 1, ప్రభాతవార్తప్రతినిధి:** సీబీఐ మాజీ జెడి,బిఎన్‌పి నాయకుడు వివి లక్ష్మీనారాయణ, ప్రత్యేకహోదా సాధన ఉద్యమనాయకుడు చలసాని శ్రీనివాస్‌లను సీఎం జగన్ కార్యాలయాన్ని ముట్టడి చేసేందుకు వెళ్తుండగా పోలీసులు అరెస్ట్ చేసారు. ప్రత్యేకహోదా, విభజన హామీలు అమలు డిమాండ్ చేస్తూ శుక్రవారం విద్యార్థి,యువజన సంఘాలు పిలుపును ఇచ్చాయి.ఈ ఆందోళనకు మద్దతుగా బిఎన్‌పి నాయకుడు వివి లక్ష్మీనారాయణ, ప్రత్యేకహోదా సాధన ఉద్యమనాయకుడు చలసాని శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.వారు విద్యార్థులతో కలిసి ముందుకు దూసుకుని పోతుండగా పోలీసులు అడ్డుకున్నారు.తీవ్ర ప్రతిఘటన నడుమ వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రత్యేకహోదా సాధననేత చలసాని శ్రీనివాస్, వివి >>2

# 6న మంత్రి మండలి భేటీ

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలి ఈ నెల 6వ తేదిన బేటీ కానుంది. సాధారణ ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉండడంతో ఇది మంత్రి మండలి చివరి సమావేశంగా భావిస్తున్నారు. ప్రధానంగా మార్చి నెలలో వివిధ పథకాలకు సంబంధించిన నిధుల విడుదలకు ఆమోదం తెలిపేందుకు ఈ బేటీని ఏర్పాటు చేసారు.ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోగా పథకాలకు మంత్రి మండలి ఆమోదం లభిస్తే వాటిని కొనసాగించేందుకు వీలు ఉంటుందనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని సమాచారం. ఏ కారణం చేతనైనా >>2



శుక్రవారం ఒడిశాలోని బరంపురం వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# ఆకాశమే హద్దుగా 'చదువు'

>>పానరెడ్డి అన్నారు. కృష్ణాజిల్లా పామర్రులో రూ.708.68కోట్ల జగనన్న విద్యా దీవెన నిధులను బటన్ నొక్కి పిల్లలు, తల్లుల జాయింట్ ఖాతాల్లోకి ముఖ్యమంత్రి జగన్ విడుదల చేశారు. రాష్ట్రంలో పెద్ద చదువులు చదువుతున్న 93శాతం మంది పిల్లలు జగనన్న ప్రభుత్వమే ఫీజులు కడుతోందని చెప్పారు. ఏ పేదవాడు చదువు కోసం అప్పులపాలు కాకూడదని మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో పాటు మిగిలిన కులాల వారికి స్కీమ్‌కు అర్హులుగా చేసేందుకు ఆదాయ పరిమితిని 2లక్షల వరకు పెంచామని జగన్ చెప్పారు. దీంతో లబ్దిదారుల సంఖ్య 93శాతంకు చేరిందని వెల్లడించారు. ప్రతి త్రైమాసికం అయిపోయిన వెంటనే మూడు నెలలకు సంబంధించి ఫీజులు తల్లుల ఖాతాలో జమ చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కేవలం ఫీజులే కాకుండా వసతి దీవెన కార్యక్రమాన్ని తీసుకువచ్చి పిల్లలకు బోర్డింగ్ ఉచితంగా అందిస్తున్నామన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 57 నెలలుగా విద్యాదీవెన, వసతి దీవెన అందిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ క్వార్టర్‌కు సంబంధించి రూ.708కోట్ల రూపాయలను తల్లుల ఖాతాలోకి నేరుగా పంపిస్తున్నామని జగన్ చెప్పారు. గత 57 నెలలలో 29లక్షల 60వేల మందికి రూ.12,609కోట్ల రూపాయలను విద్యా దీవెన కింద జమ చేయడం జరిగిందని జగన్ వివరించారు. జగనన్న వసతి దీవెన ద్వారా రూ.4275కోట్లు చెల్లించామని జగన్ చెప్పారు. ఈ ఏప్రిల్‌లో విడుదల చేయనున్న నిధులతో కలిపి రెండు పథకాల మీద సుమారు రూ.18వేల కోట్లను ఖర్చు పెట్టామని జగన్ ముఖ్యమంత్రి చెప్పారు. విద్యార్థుల రేపు భవిష్యత్తులో పోటీ ప్రపంచంలో నిలబడి గెలవగలిగే చదువులు పిల్లలకు అవసరమని ముఖ్యమంత్రి అన్నారు. విద్యార్థుల అవసరాలను తెలుసుకున్నాం కాబట్టే విద్యార్థులు భవిష్యత్తుల్లో ప్రపంచంలోని పెద్దపెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు స పొందుకునేలా అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రాథమిక విద్యలో ప్రతి దశలోను మార్పులు తీసుకువచ్చాము. ప్రభుత్వ బడులల్లో ఇంగ్లీషు మీడియంతో పాటు సీబీఎస్ఈ నుంచి ఐబీ దాకా మార్పులు తీసుకువచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. సంస్కరణలు ఎడ్యుకేషన్ లేకపోతే ఈ విప్లవాత్మకమైన ప్రపంచంలో మీ పిల్లలు అడుగులు ముందుకు పడకపోతే సామాజిక వర్గాల పిల్లలు ఆదే పేదరికంలో మిగిలిపోయే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. నేను చెబుతున్న ప్రతి విషయాన్ని తల్లిదండ్రులు ఆలోచన చేయాలన్నారు. గతంలో లక్ష రూపాయలకు పరిమితమైన ఐసిఐసి లిమిట్‌ను ఎస్సీలకు 2లక్షల దాకా పెరిగిందని ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, వాసిరెడ్డి పద్మ తదితరులు పాల్గొనా న్నరు.

## 6న మంత్రి మండలి భేటీ

>>7న సమావేశం నిర్వహించవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి,ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ లోపలే రెండు కీలక పథకాలు అమలు చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.వీటికి మంత్రి వర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉందంటున్నారు.

# అందరికి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

>> స్పున్న కమాండ్ కంట్రోల్ రూపంలో సమర్ధలైన అధికారులను పెట్టాలన్నారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) జగనన్నస్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా గ్రామాలు,నగరాలు పరిశుభ్రంగా మార్చడం ద్వారా విస్ఫీ.లిటర్ఫ్రీ,గార్బేజ్ ఫ్రీగా అభివృద్ధి పరా చాలన్నారు.గ్రామాల్లో డస్ట్‌బిన్ లేని వాళ్ళకు డస్ట్‌బిన్లు ఇవ్వాలన్నారు.ప్రతి ఇంటికి నీలం,ఆకుపచ్చ, ఎరుపురంగు చెత్త బుట్టలను పంపిణీ చేసి చెత్తను సేకరిస్తారు.దీనితో పాటుగా ఇంటి వద్దనే కంపోస్టు చేసుకునే విధంగా ప్రభుత్వ ప్రజలను ప్రోత్సహిస్తోందన్నారు.ప్రతి ఇంటి నుండి సేకరించిన తడి చెత్త,పొడి చెత్త,ప్రమాదకర వ్యర్థాలను గార్బేజ్ టిప్పర్ల ద్వారా గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ సెంటర్లకు తరలిస్తారు. తిరిగి అక్కడ నుంచి తడి,పొడి చెత్తలను వేర్వేరు వాహనాలలో ట్రీట్‌మెంట్ ప్రాజెక్టుల వద్దకు చేర్చుతారు.అనంతర చర్యల్లో భాగంగా తడి చెత్తనుంచి కంపోస్టు ఎరువు,బయోగ్యాస్‌లను తయారు చేస్తారు.పొడి చెత్తలో ఉన్న పునరుపయోగించగల వ్యర్థాలను నిర్మూలించడంతో పాటుగా,వాటిలో ఉపయోగించగలిగిన వస్తువులను వినియోగంలోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తారు.తద్వారా రాష్ట్రంలోని గ్రామాలు,నగరాలు నుంచి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను సంపూర్ణంగా శుద్ధి చేయాలనే సంకల్పంతోనే క్లాప్ పనిచేస్తుందని వివరించారు.గుంటూరులో వ్యర్థాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేసే కర్మాగారం సిద్ధమైన నేపథ్యంలో ఇతర ప్రతిపాదిత నగరాల్లోనూ ఈ ప్లాంట్లు ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. కొత్తగా వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.ప్రజలందరు ఆరోగ్యవంతంగా ఉండాలంటే పరిశుభ్రమైన వాతావరణం అవసరమన్నారు.పారిశుధ్య పరిస్థితులు మెరుగ్గా ఉండాలన్నారు.వాతావరణానికి, ప్రజలకు హానికరమైనవ్యర్థాలను తొలగించాలని అత్యుత్తమ విధానాలు పాటించాలన్నారు.ఈ విషయంలో అధికారులు అత్యంత శ్రద్ధతో చేయాలన్నారు.పల్లెలు,పట్టణాలు పరిశుభ్రంగా ఉండేందుకు ఆధునిక టెక్నాలజీని వినియోగించాలన్నారు. గ్రేడ్-2,గ్రేడ్-3 మున్సిపాలిటీలు, నగర పంచాయితీలకు క్లాప్ కింద నిర్దేశించినవాహనాలన్ని పూర్తి స్థాయిలో పనిచేయాలన్నారు.ఆ వాహనాలన్నింటిని ఆయా నగరాలకు,పట్టణాలకు,నగర పంచాయితీలకు, పంచాయితీలకు చేరవేయాలన్నారు.ఎలక్ట్రిక్ వెహికల్స్‌ను వీలైనంత త్వరగా తెప్పించుకోవాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత కంపెనీలతో మాట్లాడుకుని ఆయా వాహనాలను సత్వరమే తెప్పించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పట్టణాలు,నగరాల్లో గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లను చి సమీప ఇళ్లకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎప్పటికప్పుడు గార్బేజ్‌ను తొలగించడమే కాకుండా దుర్వాసన ఆ ప్రాంతంలో రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్త రవాణా కోసం రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు 14వేల త్రిచక్ర వాహనాలు పనితీరు సరిగ్గా ఉండాలన్నారు.చెత్త సేకరణను మరింత వేగవంతం చేసేందుకు 10వేలకుపైగా ఉన్న గ్రామాలు,పట్టణాలకు సమీపంలో ఉన్న గామాలకు 1000 ఆటోలు పంపిణీ చేసినట్లు వివరించారు. మాస్కులు,శానిటరీ పాడ్లు వంటి వ్యర్థాల ద్వారా వ్యాధులు వ్యాపించకుండా,వాటిని అధిక ఉష్ణోగ్రతల వద్ద కాల్చి భస్మం చేసే పర్యావరణ హితంగా మార్చేందుకు 6,417 ఇన్సినేటర్ పరికరాలను కూడా ప్రభుత్వం చేయనున్నదన్నారు. కమ్యూనిటీ టాయిలెట్ల పరిశుభ్రత కోసం 10,731 హై ప్రెజర్ టాయిలెట్ క్లీనర్లు కేటాయించామన్నారు,గ్రామీణ,పట్టణ,నగర ప్రాంతాల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది.ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో పారిశుద్ధ మెరుగుదల కార్యక్రమాల అమలు,సేకరించిన వ్యర్థాల తొలగింపు సంబంధించిన సాంకేతిక విధానాల అమలుపై దృష్టిపెట్టింది.వ్యర్థాల,నుంచి విద్యుత్తుతో పాటు,ఇతర ఉత్పత్తులను సాధించే దిశలో చర్యలుండాలన్నారు.అందరికి ఆరోగ్యం ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందన్నారు.వర్షాలలో సాధారణంగా డెంగ్యూ,మలేరియా వంటి తరుణ వ్యాధులు ప్రబలే అవకాశముందన్నారు, అందువలనదోమల నివారణకు 10,628 థర్మల్ ఫాగింగ్ మిషన్లు పంపిణీ చేస్తామన్నారు,135 మేజర్ పంచాయితీలలో సమగ్ర ద్రవ వ్యర్థాల నిర్వహణ చేపట్టనున్నారు.,మరో వైపు 10,645 గ్రామ పంచాయితీల్లో వర్మి కంపోస్టు నిర్వహణ, రీసైక్లింగ్ కాని వ్యర్థాలను దగ్గరలో వున్న సిమెంట్ ఫ్యాక్టరీలకు,వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలింపు కార్యక్రమం కూడా ప్రభుత్వం చేపడుతుందన్నారు.

## అక్రమ కేసులతో అధికార పార్టీ కుట్ర

>> రాష్ట్రంలో ఎపిఎస్‌డిఆర్ఐ వేధింపులు భరించలేక పలువురు వ్యాపారవేత్తలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ఓడి పోతుందనే భయంతో టిడిపి నేతలను టార్గెట్ చేసి వేధిస్తోందని తెలిపారు. ఇలాంటి చట్టవ్యతిరేక పనులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, ఎపిఎస్ డిఆర్ఐని దుర్వినియోగం చేసే ప్రభుత్వ చర్యలను నిలువరించాలని కోరుతున్నానని చంద్రబాబు తన లేఖలో ప్రస్తావించారు.



సీఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్‌లో చేరుతున్న సతీష్‌రెడ్డి

# వైఎస్సార్సీలో చేరిన సతీష్ రెడ్డి

**విజయవాడ,మార్చి1.ప్రభాతవార్తప్రతినిధి:** పులివెందుల నియోజకవర్గంలో గత ఎన్నికల్లో సీఎం జగన్ చేతిలో పరాజితుడైన ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి,తన చిరకాల ఎన్నికల ప్రత్యర్ధి సీఎం జగన్ సమక్షంలోనే ఆయన వైకాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ సమక్షంలో సతీష్‌కుమార్‌కి వైఎస్సా ఆర్పీ కండువా కప్పి,ఎంతో ఆప్యాయంగా పార్టీలోకి ఆహ్వానించారు జగన్, పార్టీ కోసం ఆయన సహకారం అందించాలని, పార్టీకి అన్ని విధాలుగా అండగా ఉండాలని సతీష కుమార్‌ను జగన్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాష్‌రెడ్డి కుడా పాల్గొన్నారు.2014,2019 ఎన్నికల్లో సతీష్‌కుమార్‌రెడ్డి పులివెందుల్లో టీడీపీ అభ్యర్థిగా సీఎం జగన్‌పై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అంతకు ముందు 2004,2009 సతీష్‌కుమార్‌రెడ్డి దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చేతిలో ఓడిపోయారు.2011లో టీడీపీ తరపున కడప స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గాను వ్యవహరించారు.ఆయన 2020లో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసారు. వైకాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత సతీష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తాను 27ఏళ్ళగా తాను టీడీపీ కోసం పనిచేసానన్నారు. తాను వైఎస్ ఫ్యామిలీని ఇబ్బంది పెట్టినా నన్ను సీఎం జగన్ ఆప్యాయంగా పార్టీలోకి ఆహ్వానించారన్నారు.

# సిఎంకార్యాలయం ముట్టడి యత్నం

>> లక్ష్మీనారాయణ ఆరోపించారు. ప్రజాస్వామిక హక్కులను కాలరా యడం సరికాదన్నారు.తాము తమ ప్రజల కోసం,యువతరం కోసం ఆందోళన చేస్తున్నా మన్నారు.ఈ అంశంపై సీఎం జగన్ అఖిల పక్ష సమావేశం నిర్వహించాలన్నారు.అరెస్ట్ సమయంలో వివి లక్ష్మీనారాయణ పోలీసులతో వాగ్వాదానికి దిగారు.ఎట్టకేలకు ఆయన పోలీసులు అరెస్ట్ చేసి తీసుకుని వెళ్లారు.

# సునీత ముసుగు తొలగింది

## తండ్రిని చంపిన వారితో కలిసి జగన్‌పై తప్పుడు ఆరోపణలు: సజ్జల

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ వివేకానందరెడ్డి హత్య చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు జరిగితే ఆయనను సునీతారెడ్డి ఎందుకు ప్రస్తావించలేకపోయారని వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు.వివేకా కుమార్తె సునీ తారెడ్డి తన తండ్రి హత్య కేసులో సీఎం జగన్ పాత్రపై విచారించాలని వ్యాఖ్యలపై శుక్ర వారం మీడియా ఎదుట తీవ్రస్థాయిలో స్పందించారు. వైఎస్సార్సీకి మంచి జనస్పందన ఉన్న రోజుల్లో కాంగ్రెస్ వివేకానందరెడ్డిని దగ్గరకు తీసుకున్నారన్నారు.అసలు వివేకా ఎమ్మెల్సీగా ఓడిపోవడానికి కారణం ఎవరు?, చంద్రబాబు,బీటెక్ రవీ కాదా? అలాంటి వ్యక్తులతో సునీత ఇప్పుడు ఎలా జట్టు కట్టారు? సునీత ఈ రోజు ముసుగు తీసేసింది.ఆమె ఎవరి ప్రతినిధో ఇవాళ తెలిసిపోయిందన్నారు.ఆమె ఎవరికి కృతజ్ఞతలు తెలిపారో చూస్తే విషయం అందరికి అర్ధమవుతుందన్నారు.సునీత వ్యాఖ్యల్లో వాస్తవం లేదన్నారు. చంద్రబాబు చేతిలో సునీత ఓ పావు మాదిరిగా మారారన్నారు.వివేకా హత్య జరిగింద న్నారు. చంద్రబాబు హయంలోనే నాలుగైదు రోజుల్లో తెలిపోవాల్సిన కేసు అని సునీతే అంటున్నారు.మరి అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబును సునీత అడగాలి కదా ?,. తండ్రిని నరికిన వాడిని సునీత అక్కున చేర్చుకోలేదా ? అన్నారు.ఇదంతా రాజకీయ కుట్రలో భాగమేనన్నారు.వివేకా హత్య కేసులో సునీత కుటుంబ సభ్యులపై కుడా అనుమానాలు న్నాయి. విచారణ అన్నింటిపైనా జరుగుతుంది. వైకాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు, గుండాలు,స్మగర్లు అయితే,ఇక్కడ నుంచి వెళ్ళిన వాళ్ళని చంద్ర బాబు తన పార్టీలోకి ఎందు తీసుకుంటు న్నారు? 24 సీట్లును పవన్ 240 సీట్లు అను కుంటున్నట్లున్నాడన్నారు. తాడే పల్లిగూడెం సభ అట్టర్ ప్లాప్ అయిందన్నారు. తొలిసమావేశంతోనే టీడీపీ,జనసేన పొత్తు ఫెయిల్ అని తెలిపోయిం దన్నారు.కాపు నాయకులకే అర్ధమై పోయిందన్నారు.పవన్ అందరిని మోసం చేసాడన్నారు. పోటీకి అభ్యర్థులు లేని పవన్ కల్యాణ్ ఎవరిని అదఃపాతాళానికి తొక్కుతాడు? పదేళ్ళ కిందట పార్టీ పెట్టిన పవన్ అసలేం సాధించారని సజ్జల ప్రశ్నించారు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:01/03/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 547336
2nd Prize Rs.7000/- 34193
3rd Prize Rs.3500/-
03616 12166 12881 57378 59236
66473 74166 75953 81250 99532
4th Prize Rs.200/-
0950 2230 2547 3294 5592 6217 6856
6888 7913 8402
5th Prize Rs.100/-
0954 3010 4170 4751 5872 6769 7160
7675 8574 8939
6th Prize Rs.50/-
0025 1413 3041 4318 6054 7311 9155
0186 1427 3130 4481 6162 7349 9172
0294 1494 3149 4570 6165 7546 9205
0531 1508 3309 4706 6247 7564 9280
0610 1516 3581 4780 6253 7575 9553
0628 1738 3782 4820 6258 7924 9584
0741 1798 3827 4966 6320 7976 9704
0860 1942 4007 5231 6385 8238 9708
0949 1998 4064 5704 6390 8347 9894
1036 2082 4070 5718 6583 8504 9962
1056 2158 4073 5791 6640 8622
1260 2203 4142 5894 6986 8778
1285 2264 4178 5935 7093 8834
1353 2720 4225 5948 7219 8847
1360 2928 4290 6027 7250 8951

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 954262
2nd Prize Rs.7000/- 16838
3rd Prize Rs.3500/-
23322 44972 58555 62424 73378
77007 79092 83671 84796 92544
4th Prize Rs.200/-
1233 1954 2457 4337 4370 4720 5243
5778 8127 9778
5th Prize Rs.100/-
0258 0676 1022 1477 2553 3425 3810
6026 9225 9726
6th Prize Rs.50/-
0003 1377 3060 4342 5840 7839 8927
0026 1446 3140 4418 5947 8010 8962
0079 1471 3208 4618 6046 8016 9134
0178 1545 3217 4918 6278 8062 9177
0237 1784 3221 5167 6333 8076 9205
0289 2082 3254 5211 6503 8106 9450
0306 2287 3434 5240 6783 8287 9477
0316 2435 3449 5307 6855 8309 9610
0323 2471 3650 5330 6872 8468 9641
0658 2519 3790 5339 6902 8546 9997
0745 2587 3963 5387 7080 8716
0755 2713 3982 5416 7429 8793
0912 2898 4096 5563 7556 8822
1042 2958 4221 5595 7644 8851
1189 2964 4334 5635 7697 8897

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:01/03/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 782973
2nd Prize Rs.7000/- 29249
3rd Prize Rs.3500/-
08147 46026 49767 69222 69802
74714 75916 80376 82400 87387
4th Prize Rs.200/-
0522 1694 1757 2795 4096 4220 4944
6327 6635 8862
5th Prize Rs.100/-
1116 1403 1982 2632 3040 3952 6510
8562 8990 9918
6th Prize Rs.50/-
0042 2222 3622 4523 5851 7342 9465
0590 2233 3786 4697 5948 7475 9513
0626 2271 3857 4752 5959 7499 9567
0764 2314 4020 4796 5973 7639 9629
0864 2374 4026 4817 5987 7695 9662
0919 2441 4038 4910 6013 7735 9687
1087 2444 4067 5078 6106 7780 9700
1115 2727 4107 5105 6108 7847 9847
1205 2928 4109 5269 6378 7893 9892
1522 2994 4291 5289 6705 8337 9910
1840 3430 4344 5381 6913 8494
1866 3447 4356 5453 6930 8539
2009 3470 4359 5567 7038 8589
2097 3502 4391 5571 7103 9042
2157 3558 4428 5830 7117 9424

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 123700
2nd Prize Rs.7000/- 99590
3rd Prize Rs.3500/-
06517 12267 28120 32077 68238
71392 72854 80603 81715 92865
4th Prize Rs.200/-
0853 1358 4020 4787 5334 5826 6294
7247 9411 9810
5th Prize Rs.100/-
0107 0643 0733 3563 3608 6809 8126
8434 8811 9127
6th Prize Rs.50/-
0010 1272 2704 4501 5970 7416 8750
0048 1324 2729 4536 6053 7450 8936
0094 1384 2798 4719 6095 7471 8946
0239 1427 2943 4757 6179 7575 9094
0317 1542 3216 4810 6252 7650 9124
0512 1904 3314 4840 6262 8077 9137
0686 1972 3489 5229 6345 8100 9234
0797 2000 3611 5253 6418 8191 9305
0820 2214 3656 5343 6442 8253 9393
0834 2263 3734 5485 6447 8260 9450
0994 2390 3843 5509 6795 8468
1000 2392 4099 5532 7271 8485
1058 2509 4218 5573 7386 8498
1102 2576 4380 5620 7398 8587
1124 2613 4418 5927 7399 8708

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:01/03/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 237301
2nd Prize Rs.7000/- 28617
3rd Prize Rs.3500/-
01770 15337 18243 25392 37193
43828 78851 81028 93502 97666
4th Prize Rs.200/-
1287 1620 1687 3083 3646 4658 4683
5374 8505 9750
5th Prize Rs.100/-
0077 0083 0365 0605 2821 4435 4566
7658 8360 9597
6th Prize Rs.50/-
0106 1233 3556 4811 6938 8025 9115
0163 1340 3686 5058 6980 8046 9418
0306 1644 3698 5061 7200 8070 9421
0469 1661 4054 5144 7252 8135 9484
0510 1851 4060 5310 7262 8212 9614
0623 2064 4255 5689 7446 8357 9693
0656 2180 4308 5755 7531 8424 9773
0699 2202 4380 5764 7535 8441 9789
0808 2445 4393 5850 7558 8462 9886
0872 2662 4407 6196 7609 8463 9909
0874 2822 4444 6249 7621 8738
1020 2861 4460 6378 7634 8797
1054 2930 4549 6495 7692 8907
1088 3102 4697 6501 7742 8984
1136 3418 4753 6790 7839 9054

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 357357
2nd Prize Rs.7000/- 56020
3rd Prize Rs.3500/-
14522 17419 18045 19075 44635
73746 74224 86061 90503 97514
4th Prize Rs.200/-
0174 1088 1639 2440 2844 2891 4809
5183 7191 7316
5th Prize Rs.100/-
0186 1393 1502 1810 2412 4359 5065
6201 9697 9825
6th Prize Rs.50/-
0006 1222 2388 4239 6168 7576 9333
0025 1512 2509 4262 6258 7654 9385
0083 1546 2954 4647 6298 7739 9669
0140 1582 3111 4746 6358 7743 9710
0448 1633 3135 4832 6582 7784 9886
0540 1665 3234 4929 6636 7822 9897
0585 1762 3393 4977 6718 7877 9928
0730 1902 3469 5033 6849 8053 9961
0811 1971 3591 5158 6879 8286 9978
0835 2079 3600 5161 6908 8352 9995
0913 2113 3748 5207 7105 8483
0972 2144 3766 5320 7110 8651
1046 2178 3837 5658 7134 8660
1176 2225 3961 5711 7362 8841
1177 2230 4236 5789 7445 9142

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:01/03/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 412165
2nd Prize Rs.7000/- 81520
3rd Prize Rs.3500/-
21229 36546 37368 42310 44015
61297 82772 88508 93099 95997
4th Prize Rs.200/-
0828 2472 2793 3609 4428 4803 6641
6833 7326 8373
5th Prize Rs.100/-
0875 1739 1787 2327 2619 6698 6971
7262 7652 9383
6th Prize Rs.50/-
0074 2066 3151 4586 6213 7113 8791
0575 2160 3229 4650 6228 7152 8896
0588 2175 3235 4797 6249 7193 9023
0949 2186 3253 5135 6320 7696 9167
1020 2302 3555 5230 6333 7742 9463
1126 2326 3850 5259 6527 7922 9552
1175 2342 3884 5368 6541 7924 9565
1266 2456 4080 5418 6606 7951 9763
1381 2464 4100 5424 6626 8064 9822
1439 2466 4106 5457 6650 8407 9869
1493 2671 4187 5500 6829 8436
1909 2796 4286 5518 6830 8439
1919 2901 4333 5561 6873 8535
2007 3094 4335 5739 7005 8652
2041 3146 4553 6150 7103 8745

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 843824
2nd Prize Rs.7000/- 23341
3rd Prize Rs.3500/-
03274 31404 34773 36168 37705
47848 53299 86885 92102 93812
4th Prize Rs.200/-
0189 0498 1468 1909 2840 3521 3961
4160 7456 9442
5th Prize Rs.100/-
0553 1415 3335 4459 4662 5592 5724
8287 9461 9960
6th Prize Rs.50/-
0271 1329 2462 4104 6307 7477 8994
0352 1380 2477 4182 6312 7488 9080
0646 1482 2546 4277 6388 7547 9242
0649 1644 2557 4349 6393 7561 9532
0666 1704 2808 4646 6493 7568 9569
0816 1735 2831 4847 6570 7695 9593
0822 1814 2832 4850 6594 7742 9620
0854 1933 2838 4977 6686 7832 9681
1064 2075 2944 4985 6689 8103 9688
1124 2077 3256 5049 6740 8711 9987
1130 2158 3632 5129 6808 8736
1168 2197 3646 5176 6895 8799
1262 2239 3802 5536 7024 8865
1287 2268 3979 5910 7079 8875
1308 2365 4074 5997 7105 8926

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:01/03/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 678619
2nd Prize Rs.7000/- 62929
3rd Prize Rs.3500/-
04832 07919 39916 43883 54412
54546 62430 83531 84464 97143
4th Prize Rs.200/-
0188 0284 2949 3149 3849 4664 4928
5876 8825 9798
5th Prize Rs.100/-
1337 1389 3746 3900 5634 8167 8325
8600 8844 8845
6th Prize Rs.50/-
0079 1559 3130 5543 6566 7921 9076
0091 1800 3227 5548 6604 7931 9100
0098 2075 3236 5587 6689 8189 9257
0596 2125 3277 5720 6766 8202 9313
0677 2185 3347 5723 6771 8209 9490
0709 2370 3582 5739 6783 8221 9681
0889 2494 3732 5749 6810 8372 9683
1004 2607 3737 5900 6846 8439 9751
1047 2641 3819 5966 6872 8537 9755
1119 2645 3921 5981 6978 8546 9877
1239 2657 3936 5984 7216 8590
1243 2699 4174 6198 7291 8773
1262 2753 4265 6223 7512 8786
1340 3023 5103 6317 7514 8925
1429 3061 5329 6400 7618 8951

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 737117
2nd Prize Rs.7000/- 82203
3rd Prize Rs.3500/-
00448 14477 23285 34084 39123
39415 52968 57680 66287 72005
4th Prize Rs.200/-
1372 1963 3893 5285 6648 6854 7650
9756 9795 9932
5th Prize Rs.100/-
0323 1087 3464 3818 4579 5137 6631
7068 7701 9024
6th Prize Rs.50/-
0095 1541 3776 4927 6009 7500 9178
0351 1602 3834 5004 6017 7530 9192
0467 2002 3997 5006 6045 7828 9224
0547 2231 4076 5097 6065 7921 9248
0563 2275 4126 5104 6221 7922 9471
0648 2309 4149 5129 6309 8044 9682
0922 2325 4390 5195 6343 8086 9707
0933 2649 4506 5274 6480 8381 9719
1000 2887 4571 5298 6628 8513 9849
1170 2934 4666 5384 6655 8530 9910
1262 3074 4684 5460 6713 8606
1328 3179 4708 5661 6752 8636
1383 3428 4740 5680 6891 8692
1409 3659 4861 5746 7227 8928
1426 3667 4872 5906 7416 8932

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:01/03/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 258855
2nd Prize Rs.7000/- 82260
3rd Prize Rs.3500/-
14856 25735 36180 36835 47944
58146 69818 71257 82778 93246
4th Prize Rs.200/-
1359 1621 1801 2562 3478 3815 4793
5681 6138 9333
5th Prize Rs.100/-
1174 3031 4133 4695 7386 8174 8535
9285 9315 9834
6th Prize Rs.50/-
0129 1067 2740 4303 5772 6965 8677
0179 1410 2879 4306 5856 6970 8683
0259 1418 3047 4402 5860 7017 8843
0304 1754 3085 4580 5964 7192 8896
0309 1869 3275 4742 5966 7198 9178
0423 1871 3419 4773 5989 7303 9188
0461 1915 3625 4786 6076 7343 9272
0473 1939 3794 4814 6204 7644 9349
0587 2080 3801 5054 6278 7747 9463
0676 2106 3845 5075 6350 7762 9702
0758 2165 3953 5272 6580 7829
0801 2199 4065 5520 6656 8128
0901 2293 4102 5540 6841 8274
0916 2420 4186 5601 6852 8402
0971 2674 4263 5755 6949 8662

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 135932
2nd Prize Rs.7000/- 46222
3rd Prize Rs.3500/-
13509 24989 35250 46586 57437
68334 79284 79994 81397 92523
4th Prize Rs.200/-
1578 2643 2817 2997 3141 4628 5084
6346 8895 9725
5th Prize Rs.100/-
1671 2870 3373 4037 4848 6200 6680
6854 6961 7777
6th Prize Rs.50/-
0100 1319 2950 4346 5666 7244 9374
0240 1512 3052 4475 5802 7471 9394
0315 1538 3061 4497 5851 7607 9478
0422 1573 3120 4553 5993 8068 9540
0569 1663 3149 4576 6032 8246 9558
0745 1697 3427 4733 6171 8262 9711
0779 1811 3478 4799 6189 8735 9853
0784 1812 3492 4882 6391 8736 9886
0801 1851 3505 4890 6539 8744 9981
0805 2046 3711 4964 6565 8873 9999
0835 2213 4028 5087 6757 8990
0883 2605 4071 5280 6929 9057
1059 2619 4211 5407 6983 9185
1164 2807 4224 5523 7172 9244
1167 2862 4297 5560 7217 9320

# రాహుల్ తొలిసంతకం ప్రత్యేక హోదాపైనే..

>> తామని చెప్పిన మోసపు మాటలు ఏమాయ్యయని ఆమె ప్రశ్నించారు. ప్రత్యేక హోదా, పోలవరం,మెట్రోరైలు ఇవన్నీ ఏమయ్యాయని నిలదీశారు. రాష్ట్ర ప్రజల తరపున గట్టిగా పోరాటం చేయడంలో బాబు, జగన్ విఫలమాయ్యరని విమర్శించారు. 15ఏళ్ళు హోదా కావాలని చంద్రబాబు గట్టిగా నిలదీస్తే ఆ తరువాత ఆయనను జైల్లో పెట్టారన్నారు. గత ఎన్నికల్లో జగన్ 25మంది ఎంపిలు ఇస్తే హోదా తీసుకువస్తానని మాట ఇచ్చారని, ఎంపిలు రాజీనామా చేసి,హోదా కోసం దీక్షలు చేస్తే ఎందుకు ఇవ్వరనేది నిలదీద్దామని నమ్మించి, మోదీ పాదాలక్రింద తాకట్టుపెట్టారని అన్నారు. ఒక ముఖ్యమంత్రి మూడు రాజధానులన్నారని, ఉన్న రాజధానిని నాశనం చేశారని దుయ్యబట్టారు. పదేళ్ళలో ప్రత్యేక హోదా ఊసే లేకుండా చేశారని ఆమె విమర్శించారు.రాష్ట్రంలో సంపూర్ణమద్యనిషేధం అని చెప్పినట నాయకుడు సర్కార్ మద్యం అమ్ముతు న్నాడని, అంతా కల్తీ మద్యం అన్నారు.కల్తీ మద్యంతో 25శాతం మరణాలు పెరిగాయని, ఆంధ్రరాష్ట్ర ప్రజలను జగన్ నిండాముంచేశారని షర్మిల దుయ్య బట్టారు. ఉద్యోగాల పేరుచెప్పి నిరుద్యోగులను మోసం చేసిన పాపం జగన్‌దేన న్నారు. పరిశ్రమలు రాలేదని, ఉన్నవాటిపై అప్పులు తెచ్చి 25ఏళ్ళు అభివృద్ధిలో వెనక్కుతీసుకెళ్ళిన పాపంజగన్‌దేనని ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా సభకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలను ,బస్సులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకుని జనం రాకుండా నియంత్రించారని షర్మిల మండిపడ్డారు. పోలీసుల తీరుచూస్తుంటేకాంగ్రెస్‌పార్టీసభవిజయవంతంఏమేరకుఅయిందో తెలుస్తుంద న్నారు. ఈ సభలో ఏఐసిసి సీనియర్‌నేత సచిన్‌పైలెట్, డాక్టర్ కెవిపి రామ చంద్రరావు, రఘువీరారెడ్డి, కొప్పులరాజు, మునియప్పన్, సాకే శైలజానాథ్, తులసీరెడ్డి ,కాంగ్రెస్‌పార్టీ నాయకులు జంగా గౌతమ్, గిడుగురుద్రరాజు, తులసీరెడ్డి, డాక్టర్ చింతామోహన్, గౌడపేరచిట్టిబాబు, యార్లపల్లి గోపీ.చిత్తూరు శంకర్, దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంపన్నుల కోసమే మోడీ ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే...ఆంధ్రకు ప్రత్యేక హోదా గ్యారెంటీ
### సిడబ్లుసి వర్కింగ్ ప్రెసిడెంట్ సచిన్ పైలెట్

దేశంలో మోదీ సర్కార్ సంపన్నుల కోసమే పని చేస్తుందని సిడబ్లుసి వర్కింగ్ ప్రెసిడెంట్ సచిన్ పైలెట్ అన్నారు. శుక్రవారం తిరుపతిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన 'న్యాయ సాధన సభ'లో ఆయన ప్రసంగించారు. గత 10 సంవత్సరాల ముందు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇవ్వటానికి కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేసిన విషయాన్ని తెలిపారు. ఇక్కడే జరిగిన సభలో ఏడుకొండల స్వామి సాక్షిగా ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన మోదీ, ఆంధ్రకు అన్యాయం చేసారన్నారు. దేశంలో మోదీ సర్కార్ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను విస్మరించి, కేవలం సంపన్నుల కోసమే పని చేస్తుందని ఏద్దేవ చేసారు. బిజెపి ఎన్నికల మేనిపెస్టోలో పొందుపరిచిన ప్రత్యేక హోదాను ఎందుకు ఇవ్వలేదనిప్రశ్నించారు.ఆంధ్రలో కాంగ్రెస్ పార్టీ నూతన నాయకత్వంలో ఉత్తేజంగా ఉందని, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావటానికి నాయకులు, ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఆంధ్రుల హక్కు ప్రత్యేక హోదా అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రత్యేక హోదా ఇవ్వడానికి రాహుల్ గాంధి సిద్దంగా ఉన్నారని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను పార్టీని గెలిపించాలని సచిన్ పైలెట్ కోరారు.

# ఇంటర్ పరీక్షలు ఆరంభం

>> మంది ప్రథమ ఇంటర్, 4,76,198 మంది ద్వితీయ సంవత్సరం ఎగ్జామ్స్‌కి హాజరు కానున్నాయి. రాష్ట్రంలో 57 సమస్యాత్మకంగా పరీక్షా కేంద్రాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పరీక్షల పర్యవేక్షణకు 147 ఫ్లయింగ్ స్క్వాడ్స్,60 సిట్టింగ్ స్క్వాడ్స్‌ను బోర్డు నియమించింది.వీరితో పాటు బోర్డు నుంచి జిల్లాకు ఇద్దరు అధికారులను పంపించారు.పరీక్షలు జరిగే ప్రతిగదిలోనూ సీసీ టీవీ కెమారాలను కుడా ఏర్పాటు చేసారు.పరీక్షలు సరళిని పర్యవేక్షించేందుక ఏపీలోని ప్రతి జిల్లాలోను ఓ కంట్రోల్ రూమ్‌న ఏర్పాటు చేసారు. పరీక్షలలపై ఇంటర్ బోర్డు "డిజిటల్ నిఘా"న ఏర్పాటు చేసింది. పరీక్ష పేపర్లుకు మూడు స్థాయిల్లో"క్యూఆర్' కోడ్‌ను ఉంచారు.పేపర్ ఎక్కడ ఫోటో తీసినా,స్కాన్ చేసినా, వెంటనే తెలిసిపోయేలా చర్యలు తీసుకున్నారు. దివ్యాంగ విద్యార్థులకు గ్రౌండ్ ఫ్లోర్‌లోనే సెంటర్లును కేటాయించారు. వీరికి మరో గంట అదనపు సమయం, పరీక్ష రాసేందుకు సహాయకులను అందుబాటులో ఉంచారు.

# చేగొండి సూర్యప్రకాష్ వైఎస్సార్సీలోకి జంప్

>> పార్టీ కోవర్టులంటూ పవన్ బహిరంగంగా అన్నారన్నారు.ఇష్టం లేకపోతే పొమ్మన్నట్లు వ్యాఖ్యానించారన్నారు.పార్టీ కోసం కార్యకర్తల కోసం,జనం కోసం కాకుండా చంద్రబాబుకు ప్రయోజనం కలిగించేందుకు పవన్ తాపత్రాయపడుతున్నారన్నారు.అందుకే మాట్లాడే స్వేచ్ఛ ఉండదనే విసయం అర్ధమైందన్నారు. ఆరేళ్ళలో అరగంట మాత్రమే తనతో పవన్ మాట్లాడాడన్నారు. పార్టీని బలోపేతం చేసే ప్రయత్నం ఏమాత్రం చేయకపోగా, చంద్రబాబును సీఎంను చేయాలనే ఆరాటపడ్డారని అన్నారు. సామాజికన్యాయం గురించి పవన్‌కు ఏమాత్రం తెలియదన్నారు.స్వేచ్ఛలేనిచోట ఉండలేక పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి,పదవికి రాజీనామా ఈ ఉదయమే పంపించామన్నారు.ఇక నుంచి తన ప్రయాణం వైఎస్ జగన్మోహనరెడ్డి వెంటే అన్నారు.సూర్యప్రకాశ్ మాజీఎంపీ,కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు హరిరామ జోగయ్య కుమారుడు. జనసేనలో గత కొన్నేళ్ళుగా సూర్యప్రకాశ్ కీలకనేతగా ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది: 02-03-2024,శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
షష్ఠి ఉ 7. 55, విశాఖ మ 2:41
వ:సా 6:54-8:34, దు:ఉ 06:34 - 08:09,
శుభసమయం ఉ.7:45-8:00,
రాహుకాలం - ఉ . 09:00-10:30 వరకు

## వార్తాఫలం

**మేషం:**కోర్టు తిరుపులు అనుకూలం. కొత్త అవకాశాలు లభిస్తాయి.

**వృషభ:**పారిశ్రామిక రాజకీయ అనుకూలం కొత్త వాహనం లాభం.

**మిథునం:** ఓర్పు సహనం నశిస్తాయి. ఖర్చులు పెరుగుతాయి. శుభవార్త వింటారు.

**కర్కాటకం** : వీసా పాసుపోర్టు అనుకూలం ప్రమోషన్ లభిస్తుంది

**సింహం**: రాజకీయలు అనుకూలం పదవి ప్రప్తి. ఆరోగ్యం జాగ్రత్త.

**కన్య:** విందు వినోదాలు శుభకార్యాలలో పాల్గొంటారు. ఖర్చులు అధికం

**తుల** :కల రంగంలోని వారికి కొత్త అవకాశాలు. కాంట్రాక్టు లభిస్తాయి

**వృశ్చికం**: మంచి సంబంధం కుదురుతుంది. కొత్త పరిచయాలు లాభం.

**ధనుస్సు**: మీ ప్రణాళికలో మార్పులు. ఆదాయం, వ్యయాలు సమానం.

**మకరం** : దీర్ఘకాలిక సమస్యలు కొలిక్కి వస్తాయి. సొంత ఇల్లు కొనుగోలు.

**కుంభం:**కొత్త కారిక్రమాలు ప్రారంభిస్తారు. ఆదాయం, వ్యయాలు సమానం.

**మీనం** :కొత్త సరుకు ఆమూడు పోతుంది. కారిక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, హైదరాబాద్

2-3Pg3exHMNWJQEBPRC.qxd OK:2-3Pg3exHMNWJQEBPRC.qxd 1/1/02 6:25 AM Page 1



# శ్రీగిరిలో వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



**శ్రీశైలంప్రాజేక్టు,మార్చి01,ప్రభాతవార్త** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు జరగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు శుక్రవారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి.ఆలయ ప్రాంగణములోని ఉత్స వ ప్రారంభ కార్యక్రమాలు ఆగమశాస్త్రానుసారం జరిపించబడ్డాయి.ఈప్రారంభ పూజలో ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి దంపతులు,శ్రీశైలం దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు దంపతులు,ధర్మకర్తల మండలి సభ్యులు విజయలక్ష్మి, సూరిశెట్టి మాదవీలత, వీరూపాక్షయ్యస్వామి,ప్రత్యేక ఆహ్వానితులు రామమొహన్‌నాయుడు తదితరలు పాల్గొన్నారు.ఉత్స వ నిర్వహణలో భాగంగా ముందుగా కార్యనిర్వహణాదికారి, స్థానాచార్యులు, అర్చకస్వాములు, వేదపండింతులు, అదికారులు సంప్రదాయబద్దంగా ఆలయప్రాంగణములొని స్వామివార్ల యాగశాల ప్రవేశం చేసారు.ఆలయ ప్రవేశం చేసిన వెంటనే వేదపండింతులు చతుర్వేదపారాయణలు చేసి వేదస్వస్తి నిర్వహించారు.వేదపఠనం అయిన వెంటనే స్థానాచార్యులు (ఆధ్యాపకులు)వారు లోకక్షేమాన్నికాంక్షిస్తూ బ్రహ్మోత్స వ సంకల్పాన్ని పఠించారు.దినికే శివసంకల్పం అనిపేరు.ఈ సంకల్పంలో దేశం శాంతి సౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని,జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని దేశ ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండింతులు సంకల్పం చేసారు. సంకల్పపఠనం తరువాత

**ప్రారంభ పూజలో పాల్గొన్న ఈఓ,చైర్మన్**

చండీశ్వరపూజ జరిపించబడింది. ఈ బ్రహ్మోత ్స వాలు సృష్టికర్త అయిన బ్రహ్మదేవుని ఆధ్వర్యంలో క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవేక్షణలో, శివపరివార దేవతలతో ఒకరైన చండీశ్వరుని నాయకత్వంలో నిర్వహించబడుతాయని చెప్పబడుతోంది. చండీశ్వరపూజ తరువాత కంకణాలకు (రక్షబంధనాలకు)శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత ధర్మకర్తల మండలి ఆద్యక్షులు, కార్య నిర్వహణాదికారి వారు కంకణాన్ని ధరించారు. తరువాత ఋత్విగ్వరణం నిర్వహించ బడింది.బ్రహ్మోత్స వాలలో ఆయా వైదిక కార్యక్రమాలు నిర్వహించమని ఋత్వికులను ఆహ్వానిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు.

# రాష్ట్రానికి కేంద్రపన్నుల వాటా కింద రూ.5,751కోట్లు

**విజయవాడ.మార్చి 1,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రూ.5,751కోట్లు నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. రాష్ట్రాలకు పన్నుల వాటా కింద ఒకే సారి రెండు వాయిదాల మొత్తాన్న ప్రభుత్వం ఒకే సారి చెల్లించింది.ఇందులో ఒకటి ఫిబ్రవరి నెలకు సంబంధించింది.ఇంకోటి రాబోయే వాయిదాకు సంబంధించింది.దీని కింద 28 రాష్ట్రాలకు కలిపి రూ.1,42,122 కోట్లు నిధులు విడుదల చేసింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు రూ.5,751 కోట్లు,తెలంగాణాకు రూ.2,997 కోట్లు దక్కాయి, ఉత్తర ప్రదేశ్‌కు అత్యధికంగా రూ.25,495 కోట్లు, బీహార్‌కు 14,294 కోట్లు,మధ్యప్రదేశ్‌కు రూ.11,156 కోట్లు వెళ్ళాయి.మొత్తం ఈ మూడు రాష్ట్రాలకే 35.84శాతం వాటా దక్కింది. ఏపీకి ఆర్దిక అవసరతల రీత్యాల ఎన్నికలకు ముందు రూ.5,751 కోట్లును కేంద్రం కేటాయించింది.

# రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోంది: సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పోలీసు రాజ్యం నడుపుతూ ప్రతిపక్షపార్టీలపై అక్రమ కేసులు బనాయిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ,మాజీ ఎంఎల్‌ఏ కె,రామకృష్ణ ఆరోపించారు.ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం కాదని, మోసం చేసిన అధ్యాయమన్నారు.విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా,విభజన హామీల అంశాలపై విద్యార్ధి,యువజన సంఘాలు చేపట్టిన సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడిని పోలీసులు అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తానని ప్రతిపక్షనేతగా ఉన్న జగన్ తెలిపారు.అధికారంలోకి వచ్చాక ప్రధాని నరేంద్రమోడీ దగ్గర కనీస ప్రస్తావన కుడా రాలేదని విమర్శించారు.ఇప్పటికైనా దీనిపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని రామకృష్ణ డిమాండ్ చేసారు.రాష్ట్రంలో ప్రధాని మోడీకి దాసోమన్న రీతిలో అధికార పార్టీ,టీడీపీ.జనసేన పార్టీ ప్రవర్తిస్తున్నాయన్నారు.వచ్చే ఎన్నికలో వామపక్షాలు రాష్ట్రంలో కాంగ్రెస్‌తో కలిసి ముందుకు అడుగులు వేస్తాయన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఉద్యోగులు,ఉపాధ్యాయులు,యువజన,విద్యార్ధి సంఘాల ఉద్యమాలను అణచివేసే దిశలో వ్యవహరిస్తుందన్నారు.వచ్చే ఎన్నికల్లో కేంద్రం నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వామపక్షాలు ఐండియా కూటమితో కలిసి ప్రయత్నిస్తున్నాయన్నారు.

# వివేకా హత్య కేసులో జగన్ పాత్రపై విచారణ జరపాలి

## - వివేకానందరెడ్డి కుమార్తె సునీత



**ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేయవద్దని ప్రజల మధ్యకు వెళ్లి చెబుతా**

**విజయ వాడ, మార్చి1, ప్రభాత వార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు ముందుకు సాగడం లేదని,ఆయన కుమార్తె నర్రెడ్డి సునీతారెడ్డి అన్నారు. అయిదేళ్ళుగా న్యాయం కోసం పోరాడుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.తనకు ప్రజా కోర్టులో తీర్పు కావాలని కోరారు.తన అన్న పార్టీ వైకాంగ్రెస్‌కు ఓటు వేయవద్దు ,అదే ప్రభుత్వం అధికారంలోకి వస్తే మళ్ళీ కష్టాలేనన్నారు.ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన తండ్రిది ముమ్మాటికి అయినవాళ్ళు చేసిన హత్య అన్నారు.ఈ విషయంలో నిందితులను రక్షించే దిశలో తన అన్న సీఎం జగన్ వ్యవహరించాడన్నారు.షర్మిల మాత్రం తన నాన్న హత్యకు సంబంధించి తాను చేస్తున్న పోరాటానికి మొదటి నుంచి అండగా నిలిచారన్నారు. వివేకానందరెడ్డి కేసులో ఐదేళ్ళ యినా ఎందుకు నిందితులను నిర్దారింవడం లేదన్నారు.2017 ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన పోటీ చేసారు.సొంత వాళ్ళే మోసం చేయడంతో వివేకా ఓడిపోయారు.అయినప్పటికి వెనుకంజ వేయకుండా మరింత క్రియాశీలకమయ్యారన్నారు.ఎంత ప్రయత్నించినా ఆయన్ను అణగదొక్కలేకపోతున్నామనే భయం ప్రత్యర్దుల్లో ఎక్కువైం దన్నారు. అప్పట్లో మాకు ఇదంతా అర్దం కాలేదన్నారు. తన తండ్రి హత్య తరువాత మార్చి 15,2019 మార్చురీ బయట అవినాష్ తన వద్దకు వచ్చారన్నారు.రాత్రి 11.30 గంటల వరకు పెదనాన్న తన కోసం ఎన్నికల ప్రచారం చేసారని చెప్పారు.సినిమాల్లో చూపించే విధంగా హంతకులు మన మధ్యే ఉంటారు.మనం మాత్రం నిజం తెలుసుకోలేమన్నారు.వివేకాను చంపిన వారిని వదిలిపెడితే ఎం సందేశం వెళ్తుందన్నారు.సీబిఐ దర్యాప్తు ఎందుకు త్వరగా పూర్తి కావట్లేదు?. నాన్నను గొడ్డలితో చంపారనే విషయం జగనన్నకు ఎలా తెలుసు?.అది బయటకు రావాలన్నారు.మా నాన్న హత్య కేసులో భాస్కరరెడ్డి,అవినాష్‌రెడ్డి ప్రమేయం ఉందన్నారు. వాళ్ళిద్దరిని జగన్ రక్షిస్తున్నారు.అవినాష్‌రెడ్డికి శిక్ష పడాలన్నారు.పడుతుంది కుడా అన్నారు.వంచన , మోసానికి అతను పాల్పడ్డారన్నారు. మా అన్న పార్టీ వైకాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవద్దని షర్మిలతో కలసి ప్రజల్లోకి వెళ్తానన్నారు.ఇచ్చిన మాట మీద నిలబడతా. విశ్వసనీయత అంటూ జగన్ పదే,పదే చెప్తున్నారు.ఈ చెల్లికిచ్చిన మాటను ఎందుకు విస్మరించారో సమాధానం చెప్పాలన్నారు.సొంత వాళ్ళను అంత సులువుగా అనుమానించలేమన్నారు.

అందుకే జగన్ కలసినప్పుడు నాకు ఆయనపై అనుమానం రాలేదన్నారు.ఒక్కో వాస్తవం బయటకు వస్తుంటే నమ్మాల్సి వస్తోందన్నారు.ఈ కేసులో జగన్ పాత్రపై విచారణ జరగాలన్నారు.వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానా ? లేదా అనే విషయాన్ని ఇప్పుడే చెప్పలేనన్నారు.

# వైఎస్సార్సీకి ఆఖరి రోజుల్లోనూ అధికారమదం తగ్గడం లేదు

**తాగటానికి నీళ్లడిగితే ప్రాణాలు తీశారంటే.. జగన్‌పాలన రాతియుగం పాలనగానే అన్పిస్తోంది**

**టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం**



**అమరావతి, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆఖరి రోజుల్లోనూ వైకాపా కార్యకర్తల అధికార మదం తగ్గటం లేదని, పల్నాడు జల్లా రెంటచింతల మండలం మల్లవరంలో బాణావత్ సామిని అనే గిరిజన మహిళను ట్రాక్టర్‌తో గుద్దిచంపటం దుర్మార్గం అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చె న్నాయుడు పేర్కొన్నారు. టిడిపి వాళ్లకు నీళ్లెందుకివ్వరు? అని ప్రశ్నిస్తే చంపే స్తారా? అని అన్నారు.. తాగటానికి గుక్కెడు నీళ్ల దగ్గర కూడ పార్టీ పేరుతో పక్షపాతం చూపించటం దౌర్భాగ్యం అని పేర్కొన్నారు.. పార్టీలు చూడం కులం చూడం అంటూ డబ్బాలు కొట్టిన జగన్‌రెడ్డి దనికి ఏంసమాధానం చెబుతారు? అంటూ నిలదీశారు.. నా ఎస్సీ, నా ఎస్టీలు అంటున్న జగన్‌రెడ్డికి వారిపై జరుగుతున్న మారణకాండ కన్పించటం లేదా? అని ప్రశ్నించారు.. జగన్ సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్రంలోఎస్సీ,ఎస్టీ, బిసీలపై అరాచకాలు పెరిగిపోయానని, స్థానిక మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్భలంతోనే పల్నాడులో వైకాపా కార్యకర్తలు కిరాతంగా ప్రవర్తిస్తున్నారని అన్నార.

సామిని బాయిని చంపిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరో 50 రోజుల్లో టిడిపి-జనసేన ప్రభుత్వం వస్తుందని, ఇపుడు అధికారమదంతో అరాచకం చేస్తున్న వారందరికీ బడితె పూజ ఖాయం అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

# ప్రతిపక్షనేతల్ని తొక్కేయాలన్న ప్రభుత్వం దుర్గార్మపు ఆలోచనలు

## - నా కుమారుడు శరత్ చేసిన తప్పేంటో సిఎం సమాధానం చెప్పాలి: 'ప్రత్తిపాటి' ధ్వజం

అమరావతి, మార్చి 1, ప్రభాతవార్త ప్రతినిధి: తప్పుడు కేసులతో ప్రతిపక్ష నేతల్ని తొక్కేయాలన్న దుర్మార్గపు ఆలోచనల్లో భాగంగానే తన కుమారుడు శరత్‌ను అర్ధరాత్రి అదుపులోకి తీసు కున్నారని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. విధ్వంసం, విద్వేషాల కలయికగా మారిన వైకాపా పాలనలో అక్రమ కేసులతో గిట్టనివారిపై కక్షసాధింపులకు పాల్పడుతున్న జగన్‌రెడ్డి,,, ముందు శరత్ చేసిన తప్పేమిటో చెప్పాలని ప్రశ్నించారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. చిలకలూరిపేట నియోజక వర్గంలో 5 సార్లు పోటీచేస్తే, 3 సార్లు మంచి మెజార్టీతో గెలిచానని, చంద్ర బాబు అండతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని అనాననరు. ప్రజల్లో ఉండే నన్ను.. రాజకీయంగా ఎదుర్కొనలేకనే జగన్‌రెడ్డి ఇలాంటి నీతిమాలిన చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.



**జగన్‌రెడ్డి ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదానికి డిఆర్‌ఐ వ్యవహారిస్తున్న తీరే నిదర్శనం:** చంద్రబాబు తనకు టిక్కెట్ ప్రకటించిన 24 గంటల్లోనే నా కుమారుడు సహా కుటుంబసభ్యులప తప్పుడు కేసులు పెట్టారన్నారు.. ఎపిస్టేట్ డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ విభాగం (డిఆర్‌ఐ) ఎవరి అధీనంలో పనిచేస్తుందో సిఎం చెప్పాలన్నారు.. జగన్‌రెడ్డి ప్రభుత్వం ప్రేరేపిత ఉగ్రవాదానికి డిఆర్‌ఐ వ్యవ హరిస్తున్న తీరే అందుకు నిదర్శనమని అన్నారు.. చిలకలూరిపేటలో విజయం ఒకవైపు ఉండటాన్ని గమనించే డిఆర్‌ఐ వ్యవస్థ ద్వారా నా కుమారుడు, మా కుటుంబంపై తప్పుడు కేసులు పెట్టారని చెప్పారు. ప్రతిపక్ష సభ్యులపై తప్పుడు కేసులు పెట్టించి, వారిని లొంగదీసు కోవాలన్న జగన్‌రెడ్డి ఆలోచనలకు అను గుణంగా డిఆర్‌ఐ పనిచేస్తోందని దుయ్య బట్టారు.. తనకు సీటు ప్రకటించిన 24 గంటల్లో కేసు పెట్టటం, నోటీసులు ఇవ్వకుండా అరెస్టుచేయటం చేశార న్నారు.. అర్ధరాత్రి ఎక్కడెక్కడోతిప్పి, ఎపుడో న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారన్నారు. తాడేపల్లిగూడెం సభ విజయవంతం కావటంతో దానిపై ప్రజలు చర్చించుకోకూడదని నా కుమారుడిని అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. శనివారం గురజాల నియోజక వర్గంలో 'రా కదలిరా' సభకానుండటంతో మరోనాయకుడిని టార్గెట్ చేస్తారన్నారు.. ఇలాంటి పనులు జగన్‌రెడ్డికి బాగా అలవాటే అని, గురజాలలో 'రా కదలిరా' సభ జరగనుందని, అదికూడ విజయవంతం అవ్వటం ఖాయమని అన్నారు.

# రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన పనులు

## - రైల్వే నిర్వహణకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, మార్చి 1 ప్రభాతవార్త** ఉమ్మడి అనంతపురం జిల్లాలో మక్కాజిల్లా రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న స్టేషన్ అభివృద్ధి పనులక ఆరణంగా, గుంతకల్లు-హిందూపురం-గుంతకల్లు మధ్య తిరిగే నెంబం "07693/94 డెమో ప్రత్యేక రైలు సర్వీసులను మూడు మాసాల పాటు మక్కాజిపల్లి రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ "(స్టాండింగ్) ఎత్తి వేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ స్టేషన్, యార్డులో చేపట్టిన పనులు పూర్తి కానందున గుంతకల్లు-హిందూపురం-గుంతకల్లు డెమో ప్రత్యేక రైలు సర్వీసులను మే 31 వరకు మూడు నెలలపాటు మక్కాజిపల్లి రైల్వే స్టేషన్‌లో స్టాపింగ్ ఎత్తి వేశామన్నారు. అలాగే దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టనున్నందున ఈ మార్గంలో తిరిగే పలు రైలు సర్వీసులను ఈ నెలాఖరు వరకు పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నాందేడ్ నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 17664 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 03 నుంచి 31 వరకు, రాయచూరు నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 17663 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 04 ను ంచి ఏప్రిల్ 01 వరకు తాండూరు-రాయచూరు-తాండూరుల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

కాచిగూడ- రాయచూరు-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07477/78 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 04 నుంచి 31 రకు కృష్ణ- రాయ చూరు-కృష్ణల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# తిరుమల సమాచారం

## నేడు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల,మార్చి 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అను భవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు నేటి ఉదయం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శనివారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## కపిలేశ్వరుని ధ్వజస్తంభానికి విశేష అభిషేకం



**తిరుమల,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలేశ్వరస్వామికి వార్షిక బ్రహ్మోత్స వాలు జరిపించేందుకు శుక్రవారం ఉదయం వేదోక్తంగా ధ్వజారోహణం చేపట్టారు. ఆలయంలో అర్చకుల వేదమంత్రోచ్చరణ, శంఖనాదాలు, శివనామస్మరణల మధ్య నందిచిత్రంతో కూడిన వస్త్రాన్ని ధ్వజపటానికి చుట్టి ధ్వజస్తంభంపైకి మీనలగ్నంలో అధిరోహింపజేశారు. కంకణభట్టర్ మణివాసన్ గురుకుల్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఈ ఘట్టం జరిపించారు. పంచమూర్తులైన సోమస్కందమూర్తి, కామాక్షిఅమ్మ, వినాయకస్వామి, చండికేశ్వరస్వామి, వల్లీదేవసేనసమేత సుబ్రమణ్యస్వామి ఉత్స వమూర్తుల సమక్షంలో ఈ ధ్వజారోహణం నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్స వాల సందర్భంగానే తొలిరోజు మాత్రమే ఆలయంలోని ధ్వజస్తంభానికి అభిషేకం, బలి, నివేదన, దీపారాధన, ఉపచారాలు నిర్వహించారు. దీపారాధనలో భాగంగా రథహారతి, నక్షత్రహారతి, సద్యజాతాది దీపారాధన, కుంభహారతి నిర్వహించారు. ఆ తరువాత ఛత్రం, చామరాలు,అద్దం, సూర్యచంద్రులు,విసనకర్ర, ధ్వజంతో ఉప చారాలు చేశారు. అనతంరం సోమస్కందమూర్తి,కామాక్షి అమ్మవారికి పల్లకీ ఉత్స వం నిర్వహించారు. పల్లకీపై స్వామిఅమ్మవార్లు భక్తుల నుండి కర్పూర హారతులందుకున్నారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరస్వామి ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఏఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, అర్చకులు స్వామినాధగురుకుల్, ఉదయ్‌గురుకుల్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు శుభాలుకలగాలి : ఎమ్మెల్సీ రవీందర్‌రావు



**తిరుమల,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఎంతో సంతోషంగా ఉందని, స్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతా శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్ధించినట్లు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు తెలిపారు. స్వామివారి దయతో అంతామంచిజరుగుతుందని ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్ధప్రసాదాలు అందుకున్నారు.

## టిటిడి ఇండోర్‌స్టేడియంకు రూ.10కోట్లు

### -క్రీడలతో ఉద్యోగులకు శారీరక దారుఢ్యం

-ఉద్యోగుల వార్షిక క్రీడల ప్రారంభంలో టిటిడి చైర్మన్ భూమన




**తిరుమల,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు శారీరక దారుఢ్యంతో పునరుత్తేజం కలిగించుకునేందుకు క్రీడలు దోహదపడుతాయని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. ఉద్యోగులు క్రీడాస్ఫూర్తితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. భగవంతుని సేవలో ఉద్యోగులు క్రీడాస్ఫూర్తితో పనిచేసి భక్తులకు మెరుగైన సేవలందించాలని ఆయన కోరారు. శుక్రవారం ఉదయం టిటిడి పరిపాలన భవనం ఫరేడ్‌మైదానంలో టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలను టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ,టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, సంక్షేమ విభాగం డిప్యూటీ ఇఒ స్నేహలతతో కలసి పావురాలను ఎగురవేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ టిటిడి ఉద్యోగులకు మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు,క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు ప్రతి ఏటా క్రీడాపోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోబాటు పునరుత్తేజం కలుగుతుందన్నారు. ఉద్యోగులకు క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గమనించి ఇండోర్‌స్టేడియం నిర్మాణానికి తమ పాలకమండలి 10కోట్ల రూపాయలు కేటాయించినట్లు భూమన తెలిపారు. ఈ క్రీడాపోటీల్లో ఉద్యోగులు మంచి ప్రతిభను కనబరచి ,క్రీడల్లో పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని ఆయన కోరారు. ఉద్యోగుల సంక్షేమం,వారి మానసిక వికాసం కోసం 1977వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో మొదటి స్థానం గెలుచుకున్నవారికి 2వేలు రూపాయలు నగదు, రెండోస్థానంలో నిలిచినవారికి 1,800రూపాయలు, మూడోస్థానంలో నిలిచిన వారికి 1,600 రూపాయలు విలువైన గిఫ్ట్‌కార్డులు అందజేస్తామన్నారు. అంతకుముందు క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. తొలుత చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డి వాలీబాల్ ఆడి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎఫ్ఎసిఎఒ బాలాజీ ,సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి,ఉద్యోగులు పాల్గొన్నారు.

# రేపు 25 కేంద్రాల్లో పల్స్‌పోలియో చుక్కలు



**తిరుమల,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్త పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం ఆదివారం 3వతేదీ(రేపు) నిర్వహిస్తున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై భక్తులు,యాత్రికుల 0-5ఏళ్ళలోపు చిన్నారుల కోసం 25కేంద్రాలలో ఈ పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు టిటిడి ఏర్పాట్లు చేసింది. ప్రతి పోలియోచుక్కల కార్యక్రమంలో 3వేలమంది వరకు చిన్నారులకు ఈ పోలియో చుక్కలు వేసేలా టిటిడి ఆరోగ్యవిభాగం కృషి చేస్తోంది. పర్యటనలో ఉన్న ఐదేళ్ళలోపు చిన్నారులకు ఈ పోలియో చుక్కలు వేసేలా వైద్యఆరోగ్యఅధికారులు అన్ని చర్యలు తీసుకుంటారు. ఆలయం ముందుభాగం, అశ్వనీ ఆస్పత్రి, రాంభగీచా బస్టాండు ప్రాంతం, మేదరమిట్ట,కల్యాణకట్ట, పాపవినాశనం, సుపథం,తిరుమల ఆలయంలోపల కూడా చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారు.


**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 06.03.2024 వ సమయం 10 గంటలకు Augmont Gold For All, #22-10-18/3 , 1st floor Tatvarthi Vari Street , Opp. IDBI Bank, Bhimavaram- 534201 West Godavari (A.P) వద్ద జరుగుతుంది అని ఇందువమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

**BHIMAVARAM FINCARE :**

BHIM-29259, BHIM-92549, BHIM-82394, BHIM-44107, BHIM-71729, BHIM-54533, BHIM-01497, BHIM-41548.

For More Details, Contact: VEERA BHADRARAO, Mobile : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)



**FINKURVE FINANCIAL SERVICES LIMITED**

Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

Finkurve Financial Services LTD., through his facilitated partner Augmont Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 06.03.2024 వ సమయం 10 గంటలకు Door No. 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026. వద్ద జరుగుతుంది అని ఇందువమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

MANDATPETA : MAND-19957, MAND-61549, MAND-66094, MAND-99312, MAND-24206, MAND-00407, MAND-15147, MAND-04704, MAND-26970, MAND-89019, MAND-92382, MAND-38552, MAND-55323. NARASANNAPETA VIZAG : NARA-14295. RAJAHMUNDRY Door Step : RAJA-05653. SRIKAKULAM VIZAG : SRIK-40603, SRIK-85461, SRIK-00089, SRIK-16269, SRIK-77332, SRIK-30285, SRIK-27326. VIZAG : VIZA-37695, VIZA-67031, VIZA-01572, VIZA-67460, VIZA-95093, VIZA-36039, VIZA-70822, VIZA-59281, VIZA-99949, VIZA-48804.

For More Details, Please Contact: VEERA BHADRARAO, Mobile : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)



**VIJAYAWADA MUNICIPAL CORPORATION**

'E' Procurement Notice No.55/VMC/CDB/2023-24, Dt.01-03-2024

GGMP, Roads, Drains, Steps, Patches, RCC, Approaches, Repairs, HDPE Pipe Line, Pipe Lines, New Ramp, UGD, Wall, Culverts, Slabs, Toilets, Demolition of existing Sujala Water Plant on Nunna-Nuzvid Road (Open Auction- Box Tender) (Total 79 works)-Est. Amount 2043.27 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.

S/d-
For COMMISSIONER



**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

జోనల్ కార్యాలయం : # 3-6-666 బర్కాలె ఛాంబర్స్, స్ట్రీట్ నెం. 10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం, వెబ్:- www.nationalfertilizers.com; ఫోన్: 040-29701389

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేకంగా NFL రిటైలర్‌ల యొక్క నియామకం**

NFL ఉత్పత్తులు యూరియా, DAP, MOP, కాంప్లెక్స్ ఎరువులు, కంపోస్ట్, విత్తనాలు మరియు క్రిమి సంహారకాలు/పీడ సంహారిణులు వంటి వాటిరాల అమ్మకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లా/బ్లాక్ స్థాయిలో ప్రత్యేకమైన రిటైలర్‌ల నియామకానికి దరఖాస్తులు NFL ఆహ్వానిస్తోంది. భర్తీ చేయవలసిన ఖాళీల వివరాలు, ఏరియా కార్యాలయం మరియు సంప్రదించవలసిన సంబంధిత వ్యక్తులు NFL వెబ్‌సైట్‌లో (www.nationalfertilizers.com) పేర్కొనడమైనది. హైదరాబాద్ జోనల్ కార్యాలయం వద్ద పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారాలు అంగీకారానికి చివరి తేదీ: 31.03.2024 సా.5.00గం. వరకు. సవరణ (ఏవైనా) NFL వెబ్‌సైట్‌పై మాత్రమే జారీ చేయబడును. ఏదైనా లేదా అన్ని దరఖాస్తు ఫారాలను అంగీకరించే/తిరస్కరించే హక్కు NFL కు రిజర్వ్ అయివున్నది. జోనల్ మేనేజర్

వార్త

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందు చూపు ఎంతో అవసరం.

-ఐ.జాన్సన్

# అంతులేని ప్రమాదాలకు అంతం లేదా?

**ఇష్టానుసారంగా వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందన్న భావన పోవాలి. కొన్ని విదేశాల్లో లాగా మొదటి తప్పుకు హెచ్చరిక, రెండో తప్పుకు మూడునెలల లైసెన్స్ సస్పెన్షన్, ఆతర్వాత కూడా అలాగే చేస్తే ఇక ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్ పట్టకుండా చేయడం వంటి నిబంధనలు ఇక్కడా అమలు చేయాలి. అందుకు అవసరమైతే చట్టాన్ని సవరించాలి. తెలుగు రాష్ట్రాల్లో నిరుపయోగంగా ఉన్న రోడ్‌సేఫ్టీ అథారిటీకి తగినన్ని నిధులు, విధులు, సిబ్బందిని అప్పగించి పటిష్టం చేయాలి. అందుకు మనసొప్పకపోతే ఆ విభాగాలను మూసివేయాలి. ఇప్పటికయినా కేంద్రరాష్ట్ర పాలకులు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడం మాని మానవతా దృష్టితో ప్రమాదాల నివారణకు నడుం కట్టాలి. ఇలాగే నిర్లక్ష్యంచేస్తే వాహనాలు మృత్యుదేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయకమానవు.**

దామెర్ల సాయిబాబ

మానవుడు సుఖానికి సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం. రహదారులు అభివృద్ధికి సోపానాలు అనేది అందరికీ తెలిసిందే. మరి ఆ సోపానాలే మృత్యుమార్గాలైతే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రోడ్డుప్రమాదాలలో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఇలాంటి సందర్భాల్లో మృతులకు సంబంధించిన సన్నిహితులు, బంధువులు గుండెలు బాదుకుని ఏడ్చేవారిని చూసి కన్నీరుసైతం ఘనీభవించే స్థితికి చేరుకున్నదేమోననిపిస్తున్నది. రహదారిభద్రత విషయంలో ఎన్నోసార్లు న్యాయస్థానాలు అటు కేంద్రాన్ని ఇటు ఆయా రాష్ట్రప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్దపెద్దప్రమాదాలు జరిగినప్పుడో లేక ప్రముఖులెవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడో చర్చోపచర్చలు జరుగుతుంటాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించడం ఆ తర్వాత మరిచిపోవడమో లేక మరిచిపోయినట్లు నటించడమో ఆనవాయితీగా మారిపోయింది. గతంలో ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కార్యదర్శి సీనియర్ ఐఎఎస్ అధికారి రాఘవేంద్రరావు విజయవాడలో స్కూటర్‌పై వెళుతుండగా సిటీబస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించారు. ఎన్టీఆర్ చలించిపోయారు. ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకుంది. ఆనాడు మొత్తం రాష్ట్రప్రభుత్వ యంత్రాంగమే విజయవాడకు తరలివెళ్లింది. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలగురించి సుదీర్ఘ చర్చలు జరిపారు. ఎన్నో కమిటీలు వేసారు. అధ్యయనాలు చేయించారు. అందులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్‌సేఫ్టీ ఆథారిటీని ఏర్పాటుచేసారు. డిజిపి స్థాయి అధికారిని నియమించారు. ఏటా లక్షలాది రూపాయల జీతభత్యాల రూపేణా ప్రజాధనం చెల్లిస్తున్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత విడివిడిగా రెండు రోడ్‌సేఫ్టీ విభాగాలు ఏర్పాడ్డాయి. తమ మాట వినని, తమకు ఇష్టంలేని అధికారులను పనిష్మెంట్ కింద అక్కడ పోస్టుచేసి ఏళ్లతరబడి పనిలేకుండా కూర్చోబెడుతున్నారు. గత నాలుగుదశాబ్దాలుగా ఇదే సాంప్రదాయం కొనసాగుతున్నది. ప్రమాదాలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. మొన్న మహబూబ్‌నగర్‌జిల్లా జడ్చర్ల వద్ద జరిగిన ప్రమాదంలో తండ్రి,భర్తను కోల్పోయిన ఒక నవవధువు వివాహం జరిగి నాలుగైదు రోజులు కాకముందే ఇద్దరు ఆప్తులను కోల్పోయిన ఆ యువతి ప్రస్తుతం ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత ఒక ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. మూడునెలల క్రితమే ఆమె కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఎన్నికైంది. ఉజ్వల భవిష్యత్తు ఉన్న నందితను రోడ్డుప్రమాదం బలితీసుకుంది. అన్నమయ్య జిల్లాలో జరిగిన రోడ్డుప్రమాదంలో ఏకంగా తొమ్మిది మంది మరణించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పత్తిపాడు హైవే వద్ద లారీ టైరుమార్చుకుంటున్న ముగ్గురుడ్రైవర్లపై బస్సు వేగంగా దూసుకుపోవడంతో క్లీనర్‌తో సహా నలుగురు అక్కడికక్కడే మరణించారు. తెలంగాణలో సిద్ధిపేట, సూర్యాపేట జిల్లాల్లో బుధవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతిచెందగా, మరో పది మందివరకు గాయపడ్డారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా రోడ్డుప్రమాదాల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది. ప్రతి గంటకూ 53 ప్రమాదాలు జరుగుతుంటే 19 మంది మృత్యువాత పడుతున్నారని 2022 నాటి గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అంతకు క్రితం ఏడాదితోపోలిస్తే 11.9శాతం ప్రమాదాల్లో పెరుగుదల కనిపిస్తుంటే మృతుల సంఖ్యలో 9.45శాతం క్షతగాత్రులు 15.3శాతం పెరిగినట్లు రికార్డులు స్పష్టంచేస్తున్నాయి. ఈరోడ్డుప్రమాదాల్లో మరణించేవారిలో 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్కులే దాదాపు 70శాతం దాకా ఉంటున్నారనే ప్రభుత్వ లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే దేశంలోకానీ, తెలుగు రాష్ట్రాల్లోకానీ రక్తసిక్తంకాని రోజులేదనే చెప్పవచ్చు. అధిక ప్రమాదాలు మద్యం మత్తులోనే జరుగుతున్నాయనేది పోలీసుల దర్యాప్తులోనే వెల్లడవుతున్నది. రహదారిభద్రతలో వేగంకన్నాప్రాణం మిన్న అనేప్రధాన సూత్రాన్ని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. అటు కేంద్రం ఇటు రాష్ట్రప్రభుత్వాలు అనేకచర్యలు చేపడుతున్నాయి. కోట్లాదిరూపాయలు గుమ్మరిస్తున్నారు. మరొకపక్క గంటకు రెండువందల కిలోమీటర్ల వేగంతో దూసుకువెళ్లే వాహనాలు తయారుచేస్తున్నారు. వాటిలో భద్రతకు సంబంధించి అనేక జాగ్రత్తలు రూపొందిస్తున్నారు. మరోపక్క ప్రమాదాలకు సంబంధించి కొత్తకొత్త చట్టాలు తీసుకువస్తున్నారు. నిబంధనలపై నిబంధనలు పెడుతున్నారు. భారీగా జరిమానాలు విధిస్తున్నారు. అయినా ప్రమాదాల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్నా భారత్‌అగ్రస్థానంలోఉంది. ప్రపంచంలో ఏటా ప్రమాదాల్లో దాదాపు 14లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నట్లు అంచనా. భారత్‌లో ఏటాలక్షా 50వేలవరకూ ప్రాణాలుపోతున్నాయి. ప్రపంచంలోని మోటారు వాహనాల్లో భారత్‌లోఉన్నది కేవలం రెండుశాతంమాత్రమే. అయినా రహదారి ప్రమాదాలు 11శాతం భారత్‌లోనే జరుగుతున్నాయన్నది ఆందోళనేకాదు ఆవేదన కలిగిస్తున్నది. ఇక ప్రమాదాల్లో క్షతగాత్రులయ్యే వారిసంఖ్య అంచనాలకు అందడం లేదు. ఆస్తినష్టంకూడా భారీగా జరుగుతున్నది. ఆస్ట్రేలియా బ్రిటన్ తదితర దేశాల్లో ఆయాప్రభుత్వాలు సమర్థవంతమైన చట్టాలుతీసుకురావడంవల్ల కొంతవరకూ ప్రమాదాలు నియంత్రించగలిగాయి. భారత్‌లోప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన ఫలితాలు చేకూరడంలేదు. 2014లో అప్పటి కేంద్ర మంత్రి జోగినాథ్‌ముండే రహదారిప్రమాదంలో మరణించినప్పటి నుంచి రహదారిప్రమాదాలను తగ్గించేందుకు ప్రయత్నాలు వేగవంతంచేసారు. 2020నాటికి రహదారి ప్రమాదాల మరణాలు సగానికి తగ్గించాలంటూ బ్రెసిలియా ఒప్పందంపై భారత్‌సంతకంచేసిన తర్వాత నూతన బిల్లుకు రూపకల్పన జరిగింది. మోటారు వాహనాల సవరణబిల్లు 2019కి పార్లమెంటు ఆమోద ముద్రవేసింది. నిబంధనలు అతిక్రమించే వాహన చోదకులపై భారీ జరిమానాలుప్రతిపాదించింది. ఈ చట్టంతోనైనా కొంతలోకొంత మార్పు వస్తుందని ఆశించారు. తగ్గడం అటుంచి పెరిగిపోతూనేఉంది. ఈప్రమాదాల్లో మరణించేవారి మృత దేహాలను కనీసం కడసారి చూపులకైనా ఇంటికి తీసుకు వెళ్లాలని మనసులోఉన్నా ఆర్థికపరిమితుల దృష్ట్యా ఎందరో ప్రమాదం జరిగినప్రదేశంలోనే ఖననంచేసి వెళ్లిపోతున్నారు. ఇక ఒంటరిగాప్రయాణంచేస్తూ ప్రమాదాలకు గురై, ఏఆధారాలు లేక, గుర్తింపునకు నోచుకోలేక మరణించినవారు అనాథ శవాలుగా మిగిలిపోతున్నారు. కొన్ని ప్రమాదాలు వెలుగుచూడకుండా పోలీసు రికార్డులకెక్కకుండా కనుమరుగై పోతున్నాయి. దళారులు రంగప్రవేశం చేసి రాజీపథకాన్ని ప్రవేశపెడుతున్నారు. మరణించినవారు ఎలాగూ తిరిగిరారు డ్రైవరును కానీ వాహనయజమానిని కానీ ఇబ్బంది పెడితే వచ్చేదేమీ లేదని డబ్బు ఎరచూపి కేసులు లేకుండా చూడ గలుగుతున్నారు. ప్రమాదాలకు కారణాలెన్నోఉన్నా మద్యమే కీలకపాత్ర పోషిస్తుందన్నది అందరికీ తెలిసిన రహస్యమే. అయినా ఆదాయం ఆశఆరాటంలో మద్యాన్ని వదిలిపెట్ట లేకపోతున్నారు. రహదారుల పక్కనో, లేక అందుబాటులో ఉండేవిధంగా మద్యంషాపులు పెట్టించిఅమ్మేందుకు ప్రభుత్వాలు ప్రోత్సహించడం దురదృష్టకరం. దానివల్ల ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ జరుగుతున్న అనర్థాలు పట్టించుకోకపోవడం విచారకరం. భర్తలను కోల్పోయిన భార్యలు, తల్లితండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లల్ని కోల్పోయిన తల్లితండ్రులు ఇలా ఒక్కరేమిటి, గతపదేళ్లలో ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే లక్షకుపైగా కుటుంబాల్లో పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతం. కుటుంబ సభ్యులను కోల్పోయిన అభాగ్యులకు ఏమిచ్చినా, మాటలతో ఎంత ఊరటకలిగించినావారి బాధ తీర్చలేం, పూడ్చలేం. చట్టాలు చేయడంలో కాదు వాటిని త్రికరణ శుద్ధితో అమలు చేసేందుకు కృషిజరగాలి. డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే విధానంలో సమగ్ర మార్పులు తేవాలి. ఆర్టీయే విభాగంలో అవినీతిపైనా, మధ్యదళారీ వ్యవస్థ జోక్యంపైనా ఉక్కుపాదం మోపాలి. ఇష్టానుసారంగా వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరి పోతుందన్న భావన పోవాలి. కొన్ని విదేశాల్లో లాగామొదటి తప్పుకు హెచ్చరిక, రెండోతప్పుకు మూడునెలల లైసెన్స్ సస్పెన్షన్, ఆ తర్వాతకూడా అలాగే చేస్తే ఇక ఆవ్యక్తి జీవితంలోస్టీరింగ్ పట్టకుండా చేయడం వంటి నిబంధనలు ఇక్కడా అమలు చేయాలి. అందుకు అవసరమైతే చట్టాన్నిసవరించాలి. తెలుగు రాష్ట్రాల్లో నిరుపయోగంగా ఉన్నరోడ్‌సేఫ్టీ ఆథారిటీకితగినన్ని నిధులు, విధులు, సిబ్బందిని అప్పగించి పటిష్టం చేయాలి. అందుకు మనసొప్పకపోతే ఆ విభాగాలను మూసి వేయాలి. ఇప్పటికైనా కేంద్రరాష్ట్ర పాలకులు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడంమాని మానవతా దృష్టితో ప్రమాదాల నివారణకు నడుం కట్టాలి. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యు దేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయకమానవు. ●

# పెరుగుతున్న వైట్‌కాలర్ నేరాలు

కుల,మత, వర్గ, లింగ భేదాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా మన పెద్దలు శాసనాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలుచేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో లేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమోననిపిస్తున్నది. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. ప్రధానంగా వైట్‌కాలర్ నేరాలు అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలను కోర్టుముందు నిలబెట్టి నేరాన్ని రుజువు చేయడంలో విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావంవల్ల దర్యాప్తు సక్రమంగా, సకాలంలో ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులు కేసులు వీగిపోయేవిధంగా రికార్డులు తయారు చేస్తున్నారనే ఆరోపణలు ఎంతోకాలంగా వినిపిస్తున్నాయి. అయితే గతంలోకంటే ఇప్పుడు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షలశాతం కొంత పెరిగినా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలు పడి కోర్టుల ముందు రుజువుకు సర్వం సిద్ధం చేసినప్పుడు ప్రభుత్వమే ఏకంగా కేసును ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతి ఇవ్వకపోవడం లేక ఉపసంహరించడంతో సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిస్పృహపెంచుతుంది. దీంతోపాటు ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలు కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారులవాదన కూడా సమంజసమే. తాజాగా కేంద్ర ప్రభుత్వం కొన్ని సంస్కరణలు చేసి అమలుకు సిద్ధంచేసింది. ఆ విషయాన్ని అలాఉంచితే ఉన్న నిబంధనలను, చట్టాలను ఏ మేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేది ప్రశ్న. ధనిక, పేద తేడాలు లేకుండా ఎంతమేరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండ లేని నిరుపేదలు పోలీసుస్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. దేశంలో బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి కోట్లాదిమంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యచేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో గత పదేళ్లలో దాదాపు ఇరవై వేలకోట్ల రూపాయలకుపైగా ఫైనాన్స్ కంపెనీలు ప్రజలను మోసంచేసి దోచుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఇందులో కొన్ని మాత్రమే పోలీసుల దృష్టికి వస్తున్నాయి. రికవరీమాట ఎలాఉన్నా నిందితుల్లో పది శాతం మందిపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇరవైఐదు లక్షలుమొదలు రూ.250 కోట్లవరకు మోసం చేసిన ఫైనాన్స్ కంపెనీల యజమానులపై చర్యలు తీసుకోవడంలో నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవు తున్నారనే విమర్శలను కొట్టివేయలేం. ఇక ఇళ్లస్థలాలు, అపార్ట్‌మెంట్ల అమ్మకాల్లో ఘరానా మోసంచేసిన పెద్దలెందరో నిర్భయంగా తిరుగుతున్నారు. అందుకే ఒకరినిచూసి ఒకరు పోటీపడిప్రజలను మోసంచేసి కోటీశ్వరులు అయిపోతున్నారు. ఈ విషయాల్లో బాధితులు కొందరు పోలీసు స్టేషన్‌కువెళ్లితే న్యాయం సంగతి ఎలావున్నా కేసు నమోదు చేసుకోవడానికి కూడా ఇష్టపడడంలేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా?ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభంవస్తే మావద్దకు వచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించేవారు. బాధితులు మళ్లీ పోలీసు స్టేషన్ మెట్లెక్కకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు కొన్ని సందర్భాల్లో ఇదిపూర్తిగా సివిల్ తగాదా అనిజోక్యం చేసుకోవడానికి వీలు లేదని, కోర్టుకు వెళ్లి కేసులు పెట్టి వసూలు చేసుకొని సలహాలు ఇస్తున్నారు. ఒకవేళ ఏదైనా కారణాలతో కేసు నమోదు చేయాల్సి వస్తే సాక్ష్యాధారాలున్నాయా? లేవా? రికార్డులు పరిశీలించి దర్యాప్తులో సంతృప్తి చెందితేనే కేసు నమోదుచేసి చర్యలు చేపడుతున్నారు. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరే పని చేయలేరనే వాదనను తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు కూడా పెరిగిపోయాయనడంలో సందేహం లేదు. ముఖ్యంగా విఐపిల బందోబస్తుల్లో ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఆయా ప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా, అరాచకశక్తులు విజృంభించడంతోపాటు శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పు తప్పదన్న భావనతోనే ప్రజాసమస్యలు విస్మరించి నేతల సేవవైపే మొగ్గచూపుతున్నారు. అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదులను నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. దీంతో వైట్‌కాలర్ నేరాలు పెరగడానికి అవకాశాలు ఏర్పడుతున్నాయి. నేరగాళ్లలో పోలీసులన్నా భయభక్తులు సన్నగిల్లిపోతున్నాయి. నిరుద్యోగులను మోసంచేసే దళారులు ఎక్కువైపోయారు. ఉద్యోగం ఇప్పిస్తామని లక్షలాది రూపాయలు వసూలు చేసుకుంటూ పరారుఅవుతున్న దగాకోర్లు పెరిగిపోతున్నారు. మానవజాతికి ముప్పుగా పరిణమిస్తున్న మాదకద్రవ్యాల వ్యాపారం, వినియోగం కేసుల్లో కూడా అధికశాతం కేసులు వీగిపోయి నిందితులు బయట పడి మళ్లీమళ్లీ అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. ఇలా ఒకటనికాదు. ఎన్నోనేరాలకు సంబంధించిన కేసులు వీగిపోవడానికి కారణాలు ఏమిటో? కారుకులు ఎవరో? సమగ్రంగా పరిశీలించి ఆ కోణంలో నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలి.

సాహిత్యం అకస్మాత్తుగా లభించదు. తరగని విశ్వాసం, గట్టి ప్రయత్నం ద్వారానే మనం సాహిత్యాన్ని పొందగలం.



అబిగైల్ అడమ్స్

మంచి కార్యం తలపెట్టిన వాడికి దృఢచిత్తము, సింహ బలము వాటంతట అవే సమకూరుతాయి.



థామస్ ఫుల్లర్

# జైలుశిక్ష నేరస్థులను సంస్కరించేలా ఉండాలి

జోస్యుల వేణుగోపాల్

చేసిన నేరానికి, ఆరోపణలు మోపబడ్డ దానికి కూడా ఎఫ్.ఐ.ఆర్‌లో పొందుపరచబడి రిమాండ్‌కు పంపబడిన ఖైదీలు సుదీర్ఘకాలపు జైలు శిక్షతో మానసికంగా కుంగిపోయి, అనారోగ్యంపాలై జీవితం మీద విరక్తి చెందుతున్నారు. అందులో అధికారులు, అగ్రనాయకులన్న తేడాలేదు. నలభై, యాభై సంవత్సరాల క్రితం సామాన్య ప్రజలలో నేచరితులు తక్కువ. ఆంగ్లేయుల పాలనలో స్వాతంత్ర్య పోరాటం చేసిన భారతీయ నాయకులెందరినో అకారణంగానే జైళ్లలో బంధించారు. వారందరూ పోరాటాలు తప్ప ఎటువంటి నేరాలు చేయలేదు. జైలు శిక్ష అనుభవిస్తున్న కాలంలో గాంధీ, నెహ్రూ లాంటి చాలా మంది నాయకులు మానవాళి సంస్కరణకు అనేక విశిష్ట రచనలు చేశారు. కాలక్రమేణా వచ్చిన మార్పులతో ఇప్పుడిప్పుడే విదేశాల్లోను, మనదేశంలో కూడా చాలా చోట్ల శిక్షాకాలంలో ఖైదీలతో పనిచేయిస్తూ ఉపాధి కూడా కల్పిస్తూ సరైన మార్గంలో నడిచే విధంగా కొత్త ఆలోచన చేస్తుండడం ఆహ్వానించదగ్గ పరిణామం. కొన్ని చోట్ల చిన్న చిన్న కుటుంబ తగాదాలు, ఆర్థిక నేరాలకు పాల్పడ్డవారిని కూడా కరుడుగట్టిన నేరస్తుల మధ్య ఉంచి అగౌరవంగా చూడడం, కొన్ని సందర్భాల్లో థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, జైల్లో మరుగుదొడ్లు కడిగించడం లాంటి పనులు చేయిస్తూ వారు మానసికంగా కృంగిపోయేలా చేస్తున్నారు. క్షణికావేశంలో నేరంచేసి పశ్చాత్తాపానికి కూడా అవకాశం లేక జైలుశిక్ష అనుభవిస్తున్నవారి మానసిక వేదన ఆత్మహత్యా సదృశ్యం. నేరస్వభావంతోనే నేరంచేసినా వారి దుష్ప్రవర్తన జైలుశిక్షా కాలంలో మానసిక పరివర్తన చెంది మంచిగా మారాలనేది భారతీయశిక్షాస్మృతిలో అంతర్లీనంగా ఉన్న సందేశం. బయట తప్పించుకు తిరుగుతున్న వారంతా క్లీన్ ఇమేజ్‌తో మంచివారని, జైల్లో ఉండేవాళ్లంతా కరుడుగట్టిన నేరస్తులని భావించే వీలులేదు. ఇదంతా ఒకఎత్తయితే తమకు నచ్చని వ్యక్తులమీద కేసులు బనాయించి జైలుశిక్ష వేయించాలనే సంస్కృతితో అనేకమంతి జైలుపాలవుతున్నారు. అన్యాక్రాంతంగా కేసులు పెట్టడం కూడా ప్రత్యక్షంగా కనపడని నేర ప్రవృత్తే. కానీ దానికి శిక్షలేదు. సామాన్యులకైతే జైల్లో సౌకర్యాల లేమితో నరకం చూపిస్తారు. న్యాయవాదుల ఖర్చు భరించలేక, బెయిలురాక సుదీర్ఘకాలం జైల్లోనే మగ్గుతున్న వారు కొందరైతే జడ్జీల కొరతతో పనిఒత్తిడితో, విచారణలో రుజువులు దొరకక న్యాయస్థానాల్లో వాయిదాలుపడుతూ జైల్లోనేగడుపుతున్నవారు కొందరు. సత్వర న్యాయం లేదా సత్వర శిక్ష అమలు జరిగితే జైళ్లపై ఒత్తిడి తగ్గుతుంది. నాసిరకపు తిండి, అపరిశుభ్ర పరిసరాలతో మూకుమ్మడిగా రోగాలబారినపడుతున్నారు. ఇటీవల లక్నో జైల్లో ఏకంగా60మందికి పైగా ఎయిడ్స్ బారినపడడం దేనికి సంకేతం. హత్యలు, మానభంగాలు, ఉగ్రవాద చర్యలకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులద్వారా సత్వరశిక్షలు అమలుజరగాలి. కేంద్రన్యాయ శాఖ, కోర్టులు, మేధావులు ఈ దిశగా ఆలోచించి కేసునుబట్టి విచారణకు గరిష్ట కాలపరిమితి నిర్ణయించాలి. సుదీర్ఘకాలపు శిక్షలు మనిషిజీవితకాలాన్ని హరించివేసినట్లే. కాలయాపన నేర తీవ్రత కూడా హెచ్చుతగ్గుతులకు కారణమవుతుంది. స్టేషన్‌లోనే పరిష్కరింపబడే కేసులు రిమాండు దాకా రాకుంటే జైళ్లకు కొంత వెసులుబాటు కలుగుతుంది. ప్రభుత్వ పర్యవేక్షణలో ఖైదీలకు ఊరికేవెట్టిచాకిరీకాకుండా ఉపాధికల్పన చూపించి, నేరచరితులను సంస్కరించే సంస్కరణాలయాలుగా జైళ్లు మారాలి. ●

# ప్రజావాక్కు



## రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యమే

యువత అతివేగంతో విహరిస్తుంటే, మరికొందరు మద్యం సేవించివాహనాలు నడిపిస్తున్నారు. వాహనాలు నడిపించేటప్పుడు ఒక క్షణం అజాగ్రత్త వహించినా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. ఔటర్ రింగ్‌రోడ్ మీద జరిగే ప్రమాదాలు మరి దారుణంగా ఉంటున్నాయి. అనాలోచితమైన ఆలోచనలతో యువత విన్యాసాలు చేస్తూ వాహనాలను నడిపిస్తూ, ఏమరపాటులో జరుగుతున్న ప్రమాదాలలో విలువైన జీవితాలను కోల్పోతున్నారు. కుటుంబాలకు శోకాన్ని మిగిలిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవాళ్లను కట్టుదిట్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల మీద ఉంది. వాళ్ల ఉదాసీనత వలన కూడా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం వాహనదారులందరిని వివిధ కేటగిరిలలో విభజించి ప్రతి జిల్లాలో అవగాహనా కార్యక్రమాలనునిర్వహించి చర్యలు తీసుకోగలిగితే కొంతవరకైనా ప్రమాదాలను నియంత్రించే అవకాశం ఉంటుంది. నిబంధనలను అతిక్రమించినవారి లైసెన్సులు పూర్తిగా రద్దు చేయాలి.

-వై.సంజీవ కుమార్, హైదరాబాద్

## విద్యార్థి ఆత్మహత్యకు బాధ్యులెవరు?

తెలంగాణ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, ఇతర అధికారులు పరీక్షలు నిర్వహించుటలో సమయపాలన పాటించి ఒక్కనిమిషం ఆలస్యంగావచ్చినా అనుమతించకుండా వెనక్కి పంపించి వారి నీతి నిజాయితీ చిత్తశుద్ధిని చాటుకున్న ఫలితంగానే ఆదిలాబాద్ జిల్లాకు చెందిన జైనత్ మండలంలోని మాంగుర్ల గ్రామానికి చెందిన శివకుమార్ ఆత్మహత్య చేసుకున్నాడు. అందరినీ కలచి వేసింది. గ్యారెంటీలు సంక్షేమ పథకాలున్నాయి. విద్యార్థుల చావుకు కూడాగ్యారంటీ ఇస్తుంది. సమయం సడలింపుచేసి విద్యార్థులకుఅవకాశం ఇవ్వాలి.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

## సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి

దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలుగా గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ పదవికీలకం. కాబట్టి గ్రామం అభివృద్ధిలో సర్పంచులది కీలకపాత్ర ఉంటుంది. అందుకే గ్రామ సర్పంచ్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి. స్పెషల్ ఆఫీసర్లు అన్ని సమస్యల మీద దృష్టి పెట్టలేరు. గ్రామ సమస్యల మీద స్థానికులకేఎక్కువగా అవగాహన ఉంటుంది. ప్రభుత్వం వెంటనే గ్రామసర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి.

-ముచ్కుర్ సుమన్ గౌడ్, కరీంనగర్

## ఓటరు చైతన్యమే రాజకీయాలకు వెలుగు

ప్రజాస్వామ్యవ్యవస్థలో విలువైన ఓటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. ఎన్నికల ప్రలోభాలైన వాగ్దానాలు ధనం, మద్యంవీటికి లొంగకుండా స్వార్థసేవాభావం, సచ్ఛీలత కలిగిన నాయకులకు జనం మద్దతిచ్చి గెలిపించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. అప్పుడే మంచివారు మన చట్టసభలకు ఎన్నికై ప్రజలకు సేవ చేయగలుగుతారు. ఓటు చైతన్యంతో వేయాలి. మన చైతన్యం సమాజంలో అందరికి స్ఫూర్తికావాలి. అప్పుడే మన ఓటుకు విలువ. మసకబారుతున్న రాజకీయాలకు ఆనాడే కొత్త వెలుగు వస్తుంది.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

## ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

గతమూడేళ్లుగా నిత్యావసరాలు, విద్యుత్ ఆర్టీసీ, వైద్యఖర్చులు రెట్టింపు అయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగ విశ్రాంత ఉద్యోగులకు మూడేళ్లక్రితం భత్యాలే చెల్లింపుతో విపరీతమైనఅప్పుల బారినపడుతున్నారు. ఐదు కిస్తీల కరవు భత్యం, గత వేతనసవరణ బకాయిలు వంటివి చెల్లించకపోవడంతో పెరిగిన ధరలతో కొనుగోలు శక్తిలేక అవస్తలను ఎదుర్కొంటున్నారు. జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియక దుకాణదారులు అరువు ఇవ్వడం లేదు. ముప్పై సంవత్సరాలపైబడి ప్రభుత్వ ఉద్యోగాలు చేసి దర్జాగా బతికినవారు పచారీ దుకాణాల వద్ద అవమానం పాలవుతున్నారు. చెల్లించాల్సిన బకాయిలపై ఎప్పటికప్పుడు వాయిదాలు వేస్తూ ప్రభుత్వం దాటివేత ధోరణి అవలంభిస్తుంది. ఇటీవల నెలలోపు బకాయిలు చెల్లిస్తానని హామీ ఇచ్చినా వారికి నమ్మకం గలగడం లేదు.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

## చిరుతల వృద్ధి శుభసూచకం

దేశంలో చిరుత పులుల జనాభా పెరగడం శుభసూచికం. నేషనల్ టైగర్స్ కన్జర్వేషన్ ఆథారిటీ, వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా రూపొందించిన ఐదవ చిరుత పులుల జనాభా నివేదిక ప్రకారం దేశంలో 13,874 చిరుతపులులు ఉన్నట్లుగణాంకాలు చెబుతున్నాయి. చిరుతల జనాభా 2018లో 12,852 నాటికి 13,874కు పెరిగింది. మధ్యప్రదేశ్‌లో అత్యధికంగా 3907 చిరుతలు ఉన్నాయి. మహారాష్ట్రలో 1985 కర్ణాటకలో 1879, తమిళనాడులో 1070 చిరుతలు ఉన్నట్లు గణాంకాలుచెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 569, తెలంగాణలో 297చిరుతలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

# వన్యప్రాణి సంరక్షణలో డిజిటల్ ఆవిష్కరణ

మోటె చిరంజీవి

మానవులు, ఇతర జీవరాశులతో కలిసి ఏర్పడే సహజ ప్రపంచమే ప్రకృతి. మనం ప్రగతి సాధిస్తే మొదటగా నష్టం వాటిల్లేది వన్యప్రాణులకే. వన్యప్రాణులు ప్రకృతితో స్నేహంగా ఉంటాయి. వన్యప్రాణులు ప్రకృతిలో భాగమై జీవావరణ, జీవ వైవిధ్య సంరక్షణలో కీలకపాత్ర వహిస్తాయి. భూగోళంపై వన్యప్రాణులు మానవ జీవనానికి ఆర్థికంగా, వాణిజ్యపరంగా, విజ్ఞానపరంగా, వ్యవసాయ పరంగా, సాంస్కృతికపరంగా దోహదపడుతూ ప్రకృతికి సౌందర్యాన్నిస్తాయి. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని మార్చి 3వ తేదీన అంటే రేపు ప్రపంచవ్యాప్తంగా ప్రజలు జరుపుకుంటారు. వన్య ప్రాణులను రక్షించడం ప్రాముఖ్యతపై అవగాహన పెంచడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం వారి లక్ష్యం మన సహజ ప్రపంచం అందం, ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం, దానిని రక్షించడానికి, సంరక్షించడానికి మార్గాలను అన్వేషించే కార్యక్రమాలను చేస్తారు. డిసెంబరు 2013లో అంతరించిపోతున్న జంతుజాలం, వృక్షజాతులలో అంతర్జాతీయ వాణిజ్యంపై ఒప్పందంపై సంతకాలు చేసిన 40 సంవత్సరాల తరువాత, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచంలోని వన్యప్రాణులు, మొక్కలు, వాటిని రక్షించడం ప్రాముఖ్యతపై అవగాహన పెంచడానికి ఒక రోజును రూపొందించాలని నిర్ణయించింది. వారు దానిని ప్రపంచ వన్యప్రాణి దినోత్సవంగా పిలవాలని నిర్ణయించుకున్నారు. దానినే మనం మార్చి 3వ తేదీని ప్రపంచ వన్యప్రాణి దినోత్సవంగా జరుపుకుంటున్నాం. భూమి, ఆకాశం, నీటిలో ఉన్న ఎన్నోరకాల వన్యప్రాణులు మన చుట్టూ జీవిస్తున్నాయి. అనేక కారణాల రీత్యా వైవిధ్యమైన వన్యప్రాణులు రోజురోజుకు అంతరించిపోతూ వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతూ పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం జరుగుతుంది. మాంసం కోసం వేట, పర్యావరణ మార్పులు అడవులు అంతరించిపోవడం, మానవజాతి ఆహారం, ఆక్రమణకు గురికావడం, సెల్‌ఫోన్ టవర్స్ రేడియేషన్ వలన అంతరించిపోవడం జరుగుతున్నాయి. అదే విధంగా అభివృద్ధిపేరుతో జరుగుతున్న పట్టణీకరణ, పారిశ్రామీకరణ వలన అడవులు అంతరించిపోవడంతో వన్యప్రాణుల ఆవాసాలకు, వాటి ఆహారానికి తీవ్రముప్పు ఏర్పడుతుంది. ప్రపంచ భూభాగం పరిమాణంలో 2.4 శాతం ఆక్రమించిన భారతదేశం జీవవైవిధ్యంలో 8శాతం ఆవాసంగా ఉంది. అడగకుండానే అన్నీ ఇచ్చే పర్యావరణానికి మనం విఘాతం కలిగిస్తున్నాం. అడవుల నరికి వేత, కాలుష్యం వన్యప్రాణుల జీవనానికి అడ్డంకిగా మారాయి. వన్యప్రాణులు సుభిక్షంగా ఉండాలంటే వనాలు కళకళలాడాలి. కానీ, నేడు వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, భూకాలుష్యం, సముద్ర, ఉష్ణ, వ్యర్థ, రేడియో ధార్మికత కాలుష్యం, పట్టణీకరణ కారణంగా జీవరాశులకు ఆవాస యోగ్యం లేక



నశించిపోతున్నాయి. దురదృష్టవశాత్తు, మైనింగ్, వ్యవసాయం, నిర్మాణం వంటి అనేక మానవ కార్యకలాపాలు నిరంతరం వన్యప్రాణులను ప్రమాదంలో పడేస్తున్నాయి. మనం చాలా చెట్లను నరికివేస్తున్నాము. చాలా భూమిని క్లియర్ చేస్తున్నాము, అనేక రహదారులను నిర్మిస్తున్నాము. తద్వారా లక్షలాది జాతుల సహజ ఆవాసాలను నాశనం చేస్తున్నాం. ప్రపంచంలోని జీవవైవిధ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నాం. రాబోయే 50 సంవత్సరాలలో అన్ని జాతులలో దాదాపు నాలుగింట ఒక వంతు అంతరించేపోయే ప్రమాదం ఉంది. వాటి అదృశ్యం మనలను, మానవులను కూడా ప్రమాదంలో పడేస్తోంది. 2024లో తీసుకున్న థీమ్ ప్రజలు, గ్రహాలను కనెక్ట్ చేయడం, వన్యప్రాణి సంరక్షణలో డిజిటల్ ఆవిష్కరణను అన్వేషించడం అనే అంశాన్ని తీసుకోవడం జరిగింది. డిజిటల్ పరిరక్షణ సాంకేతిక సేవలు, వన్యప్రాణుల సంరక్షణ, స్థిరమైన, చట్టబద్ధమైన వ్యప్రాణుల వాణిజ్యం, మానవ వన్యప్రాణుల సహజీవనాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలో ఇందులో వివరిస్తారు. ప్రపంచంలో డిజిటల్ విప్లవం అనేక కొత్త పుంతలు తొక్కుతుంది. మెరుగైన కనెక్టివిటీ, ఇంటర్నెట్ సదుపాయం మన ప్రపంచ జనాభాలో 66 శాతం జనాభాకు చేరువైనప్పటికీ, మన ప్రపంచ జనాభాలో దాదాపు 2.7 బిలియన్ల మంది ప్రజలు ఇప్పటికీ ఆన్‌లైన్‌లో లేరు. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు, ల్యాండ్ లాక్డ్ అభివృద్ధి చెందుతున్న దేశాలలో సగటున 36 శాతం జనాభా మాత్రమే ఆన్‌లైన్‌లో ఉన్నారు. మహిళలు, యువకులు ఇంటర్నెట్ యాక్సెస్ ఉద్యోగానికి సిద్ధంగా వున్నారు. సాంకేతిక ఆవిష్కరణ పరిశోధన, కమ్యూనికేషన్, ట్రాకింగ్, డిఎన్ఏ విశ్లేషణ, వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించిన అనేక ఇతర అంశాలను సులభతరం చేసి అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. 2030 నాటికి పూర్తి చేయాలని ఉద్దేశంతో దీనిని ప్రవేశ పెడుతున్నారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం 2024 అనేది డిజిటల్ వన్యప్రాణుల సంరక్షణలో మన భాగస్వామ్య స్థిరమైన భవిష్యత్తు కోసం రాబోయే అవకాశాలపై కళ, ప్రెజెంటేషన్‌లు, సంభాషణల ద్వారా తరతరాల మార్పిడి, యువత సాధికారత కోసం ఒక వేదికనిలుపనుంది. 2024 ఇప్పుడు ఏ డిజిటల్ ఆవిష్కరణలు అందుబాటులో ఉన్నాయి, మనం ఏ ఖండన వ్యత్యాసాలను ఎదుర్కొంటున్నాము, ప్రజలందరు డిజిటల్ కనెక్టివిటీ ఎలా అభివృద్ధి పర్చుకోవాలో అవగాహన కార్యక్రమాల ద్వారా తెలపడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం, ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం వన్యప్రాణుల సంరక్షణ నిర్దిష్ట అంశంపై దృష్టిసారించే విభిన్న థీమ్‌ను కలిగి ఉంటుంది. 2024 థీమ్‌ను చూస్తే 'ప్రజలు, గ్రహాలను కనెక్ట్ చేయడం, వన్యప్రాణి సంరక్షణలో డిజిటల్ ఆవిష్కరణలను అన్వేషించడం' వన్యప్రాణుల సంరక్షణ ప్రయత్నాలలో డిజిటల్ ఇన్నోవేషన్‌పోషించే కీలకపాత్రను థీమ్ హైలెట్ చేస్తుంది. వన్యప్రాణులపై మన అవగాహనను పెంపొందించడానికి, వాటి జనాభాను పర్యవేక్షించడానికి, అంతరించిపోతున్న జాతులు, వాటి ఆవాసాలను రక్షించడానికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి సాంకేతికను ఉపయోగించుకోవడం ప్రాముఖ్యతను ఇది హైలెట్ చేస్తుంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

## సందేశ్‌ఖాలీ ఘటనలపై

# ఇండియా కూటమి మాట్లాడదేం?

### ఇక్కడ నిందితుడికి మద్దతిస్తున్న తృణమూల్ కాంగ్రెస్

### వికసిత్‌భారత్‌లో జార్ఖండ్ అభివృద్ధికి కట్టుబడిన ఎన్డీయే

### రెండు రాష్ట్రాల ప్రచారంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 1:** లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్‌కు సమయం దగ్గరపడుతున్నకొద్దీ అధికార బిజెపి తన ప్రచారాన్ని ముమ్మరంచేసింది. మూడోసారి కూడా ఎన్డీయే ప్రభుత్వం పాలన పగ్గాలుచేపట్టే ధీమాతో ఉన్న ఎన్డీయే కూటమి నాయకులకు ప్రధాని మోడీ మరింతభరోసా ఇస్తున్నారు. అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతోపాటు విపక్షాలపై విరుచుకుపడుతున్నారు. రోజురోజుకూ కొత్తకొత్త విమర్శలతో ప్రతిపక్షాలను ఇరుకున పెట్టే ప్రసంగాలతో ప్రధాని మోడీ తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. శుక్రవారం పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లో పర్యటించిన ప్రధాని సందేశ్ కాళీ ఘటనను ప్రస్తావిస్తూ మమతా బెనర్జీపై ధ్వజమెత్తారు. సందేశ్‌ఖాళీ మహిళల ఆందోళనను నిర్లక్ష్యంచేసిన తృణమూల్ కాంగ్రెస్‌పై యావత్‌దేశం ఆగ్రహంగా ఉందనిప్రధానిమోడీ అన్నారు. ఈ కేసునుంచి నిందితుడిని కాపాడేందుకు ఆపార్టీ విశ్వప్రయత్నాలు చేసిందని దుయ్యబట్టారు. ఈప్రాంత సోదరీమణులపై టిఎంసినేత పాల్పడిన అఘాయిత్యాలను చూసి యావత్‌దేశం ఆగ్రహించింది. ఈ ఘటన సిగ్గుచేటు. ఇలాంటి దారుణాలను చూసి సంఘసంస్కర్త రాజారామ్మోహన్‌రాయ్ ఆత్మఘోషించి ఉంటుందని ఈకేసులోప్రధాన నిందితుడిగా ఉన్న ఆ నేత షేక్‌షాజహాన్ అన్ని హద్దులు దాటాడని అయినా రెండునెలలపాటు అరెస్టుచేయలేదని అన్నాడు. ఆతడిని కేసునుంచి కాపాడేందుకు తృణమూల్ తీవ్రంగా ప్రయత్నించిందని మోడీ దుయ్యబట్టారు. విపక్షాల ఇండియా కూటమిపైనా ప్రధాని విమర్శలు గుప్పించారు. సందేశ్‌ఖాళీ దారుణాలపై ప్రతిపక్షాల కూటమి మౌనంగా ఉండటం సిగ్గుచేటని అవినీతిపరులకు అండగా ఉండటం బుజ్జగింపు రాజకీయాలే వారికి ప్రథమ ప్రాధాన్యం అని ధ్వజమెత్తారు. బెంగాల్‌లో కేంద్ర దర్యాప్తు సంస్థలు పనిచేయకుండా టిఎంసి ప్రభుత్వం అడ్డుకుంటున్నదని ప్రధాని మండిపడ్డారు. వారి రాజకీయాలకారణంగా పేదప్రజల అవస్థలు పడుతున్నారని అన్నారు. అవినీతినేతలకు వ్యతిరేకంగా తాను పోరాడుతున్నందు వల్లనే టిఎంసి తనపై ఆగ్రహంగా ఉందన్నారు. ఆధికారం నుంచి వారికి వీడ్కోలు పలికేందుకు కౌంట్‌డౌన్ మొదలయిందని వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తృణమూల్ ఓటమి ఖాయమని ప్రధాని అన్నారు. సందేశ్‌కాళీ ఘటనలపై ఇండియా కూటమి ఎందుకు స్పందించడంలేదని ఆయన ప్రశ్నించారు. ఇండియా కూటమి మహిళలపై దాడులపరంగా మౌనం ఎందుకు వహించిందని ఆయన మండిపడ్డారు. బెంగాల్‌లో టిఎంసి మాత, భూమి, ప్రజలు నినాదాన్నే జపిస్తోందని, అలాంటి సందేశ్‌ఖాళీ మహిళల విషయంలో ఏంచేసిందని మోడీ పేర్కొన్నారు.

అదేవిధంగా జార్ఖండ్‌పర్యటనలో మోడీ సుమారు 37 వేలకోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 2047 నాటికి భారత్ అభివృద్ధిచెందిన దేశంగా మారుతుందని ప్రధాని నరేంద్రమోడీ చెపుతూ భారత ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థికవ్యవస్థల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. గత క్వార్టర్‌లో భారత్ ఏకంగా 8.4 శాతం వృద్ధిసాధించిందని తాజా గణాంకాలను ప్రధాని ప్రస్తావించారు. జార్ఖండ్‌లోని ధన్‌బాద్‌లో ప్రధాని మాట్లాడుతూ వికసిత్‌భారత్ లక్ష్యాల దిశగా వేగవంతమైన వృద్ధిని సాధిస్తూ భారత్ దూసుకువెళుతోందన్నారు. గత పదేళ్లుగా జార్ఖండ్ అభివృద్ధికి కృషిచేస్తున్నామని, గిరిజనులు, పేదలు యువత మహిళల సాధికారత కోసం పనిచేస్తున్నామని వివరించారు. 2047 నాటికి భారత్‌ను వికసిత్‌భారత్‌గా మలిచేందుకు కృషిచేస్తున్నామన్నారు. వికసిత్‌భారత్‌లో జార్ఖండ్‌ను అభివృద్ధిచెందిన రాష్ట్రంగా తయారు చేయడం కూడా కీలకభాగమేనన్నారు. జార్ఖండ్ పురోభివృద్ధికి తాము అన్ని విధాలా అండగా నిలుస్తామన్నారు.

# శరద్‌పవార్ విందురాజకీయం!

### షిండే, ఫడ్నవిస్, అజిత్‌ను లంచ్‌కు ఆహ్వానం



**ముంబయి, మార్చి 1:** మహారాష్ట్ర రాజకీయాల్లో మరోసారి కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజకీయ కురువృద్ధుడు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు, కేంద్ర మాజీ మంత్రి శరద్‌పవార్ వేసే రాజకీయ అడుగులు ముందస్తుగా అంచనావేయడం చాలా కష్టం. ఈ క్రమంలోనే తన రాజకీయ ప్రత్యర్థులకు శరద్ పవార్ లంచ్‌కు ఆహ్వానించడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే, బిజెపి నేత, డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్, తన సోదరుడి కుమారుడు మరో డిప్యూటీ సిఎం, ఇటీవల ఎన్సీపిని చీల్చిన అజిత్‌పవార్‌లను భోజనానికి పిలవడం మహారాష్ట్రరాజకీయాల్లో పెనుసంచలనంగా మారింది. ఇటీవల ఎన్సీపి పార్టీ చీలిపోవడం, లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ శరద్‌పవార్ వేసిన ఈ పాచిక దేనికి సంకేతం అనేది తలలు పండిన రాజకీయ విశ్లేషకులకు సైతం అంతు చిక్కడం లేదు. ఇండియా కూటమిలో ఉన్న శరద్ పవార్, ఎన్డీఏ కూటమికి చెందిన షిండే, దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్‌పవార్‌లను లంచ్‌కు పిలవడం ప్రస్తుతం ప్రాధాన్యం సంతరించుకుంది. మార్చి 2నపుణె జిల్లాలోని బారామతిలోని తన నివాసంలో జరిగే భోజన కార్యక్రమానికి రావాలని శరద్‌పవార్ ముగ్గురికి ఆహ్వానం పంపారు.

## బంగ్లాదేశ్‌లో ఘోర అగ్నిప్రమాదం..

# 44 మంది సజీవదహనం, 40మందికిపైగా గాయాలు



**ఢాకా, మార్చి 1:** బంగ్లాదేశ్‌లో గురువారం అర్ధరాత్రి ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. రాజధాని ఢాకాలోని ఓ మాల్‌లో జరిగిన ఈ అగ్నిప్రమాదంలో కనీసం 44 మంది మృతిచెందారు. మరో 40 మందికి పైగా గాయపడ్డారు. ప్రమాదం నుంచి మరో 75 మందిని అగ్నిమాపక సిబ్బంది రక్షించారు. గ్యాస్ సిలిండర్ పేలడం వల్లనే మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ ఆరోగ్య మంత్రి సమంతా లాల్ సేన్ మాట్లాడుతూ, గురువారం అర్ధరాత్రి ఢాకా నగరంలోని ఏడు అంతస్తుల భవనంలో మంటలు చెలరేగినట్లు తెలిపారు. మాల్ నుంచి శుక్రవారం తెల్లవారుజామున మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. కనీసం 43 మంది ప్రాణాలు కోల్పోగా, చికిత్స పొందుతున్న మరో 22 మంది పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు, మహిళలే ఎక్కువగా ఉన్నట్లు సేన్ వివరించారు. ఘటనా స్థలిలోనే 33 మంది చనిపోయారని, షేక్ హసినా ప్లాస్టిక్ సర్జరీ నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్స పొందుతూ మరో పది మంది చనిపోయారన్నారు. ఢాకా నడిబొడ్డున రద్దీగా ఉండే ప్రముఖ మాల్‌లోని మొదటి అంతస్తు రెస్టారెంట్‌లో తొలుత మంటలు చెలరేగినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఇవి పై అంతస్తులకు వ్యాపించడంతో డజన్ల కొద్దీ జనాలు చిక్కుకున్నారని చెప్పారు. ప్రమాదానికి సంబంధించిన విడియో బంగ్లాదేశ్ ఫైర్ సర్వీస్ అండ్ సివిల్ డిఫెన్స్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఎగసిపడుతోన్న మంటల నుంచి తప్పించుకోవడానికి జనం భయంతో కేకలు వేస్తూ పరుగులు పెడుతుండడం కనిపిస్తోంది. అయితే ఘటనకు కారణం ఏంటో తక్షణమే తెలియరాలేదు. గ్యాస్ సిలిండర్ పేలుడు వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. మాల్‌లో పనిచేసే మహమ్మద్ అల్తాఫ్ అనే ఉద్యోగి, వంటగదిలోని కిటికీ నుంచి దూకి ప్రాణాలు కోల్పోయాడు. కానీ తన సహచరులు ఇద్దరు మంటల్లో కాలిబూడిదయ్యారని ఆవేదన వ్యక్తం చేశాడు. డజన్ల కొద్దీ అగ్నిమాపక యాంత్రాలతో మంటలను అదుపు చేయడానికి తీవ్రంగా శ్రమించారు. అగ్నిమాపక సిబ్బంది రక్షించిన 75 మందిలో 42 మంది ప్రస్తుతం స్పృహలో లేరని అధికారులు పేర్కొన్నారు.

# ఇకపై ఎయిర్‌పోర్టుల్లో కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, మార్చి 1:** భారత విమానాశ్రయాల్లో పనిచేస్తున్న వారికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) కొత్త నిబంధనలు విధించింది. జూన్ 1 నుంచి ఎయిర్‌పోర్టు సిబ్బందిలో కనీసం 25శాతం మంది ర్యాండమ్‌గా రోజూ ఆల్కహాల్ పరీక్షలు చేయించు కోవాల్సి ఉంటుందని డిజిసిఎ పేర్కొంది. ప్రస్తుతం ప్రతిరోజూ 10 శాతం మంది సిబ్బందికి పరీక్షలు చేస్తున్నారు. డిజిసిఎ ప్రకారం, ఏవియేషన్ సిబ్బందిలోని ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్లు, ఇతర సాంకేతికంగా శిక్షణ పొందిన ఉద్యో గులు, ఇంధనం, క్యాటరింగ్ వాహనాలను నడిపే డ్రైవర్లు, పరికరాల ఆపరేటర్లు, ఏరోబ్రిడ్జ్ ఆపరేటర్లు, మార్షలర్లు, ఆప్రాన్ నియంత్రణ,



గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవల సిబ్బంది అలాగే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది ఈ ఆల్కహాల్ పరీక్ష చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ పరీక్షల్లో మొదటిసారి ఆల్కహాలు తీసుకున్నట్లు నిర్ధారణ అయితే వారిని విధుల కు దూరంగా ఉంచడంతో పాటు వారి లైసెన్స్‌ను మూడు నెలల పాటు సస్పెండ్ చేస్తారు. ఆల్కహాలు పరీక్ష లో పాల్గొనడానికి నిరాకరించినా లేదా విమానాశ్రయం ప్రాంగణం నుంచి బయటకు వెళ్లడం ద్వారా తప్పించుకోవడానికి ప్రయ త్నించినా ఇదే శిక్షను అమలు చేస్తారు. నిబంధనలను రెండవసారి ఉల్లంఘిస్తే, సంబంధిత సిబ్బందికి డిజిసిఎ జారీ చేసిన లైసెన్స్ ఒక సంవత్సరం పాటు సస్పెండ్ అవుతుందని నిబంధనలు పేర్కొన్నాయి. ఇక పైలట్‌లు, క్యాబిన్ సిబ్బందికి ప్రీ-ఫ్లైట్ ఆల్కహాల్ పరీక్షలు డిజిసిఎ నియమాల మరొక సెట్ ప్రకారం సంబంధిత విమాన యాన సంస్థలు నిర్వహిస్తాయి.

## యుపిలో మరో ప్రశ్నపత్రం లీక్..ప్రియాంక గాంధీ ఫైర్

**న్యూఢిల్లీ, మార్చి 1:** ఉత్తరప్రదేశ్‌లో పరీక్షల పేపర్ లీకేజీ ఘటనలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఇటీవల పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై తీవ్ర దుమారం రేగగా ఆ పరీక్షల్ని యుపి సర్కార్ రద్దు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఉత్తరప్రదేశ్ 12వ తరగతి బోర్డుకు సంబంధించిన గణితం, బయాలజీ ప్రశ్నపత్రాలు పరీక్ష మొదలైన గంట తర్వాత వాట్సప్ గ్రూపుల్లో షేర్ చేసినట్లు వచ్చిన వార్తలు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన రేపుతున్నాయి. ఈ ఘటన వెలుగులోకి రావడంతో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ తీవ్రస్థాయిలో స్పందించారు. మరోసారి పేపర్ లీకైంది ఎందుకని? బిజెపి పాలనలో ఉద్యోగ పరీక్షల నుంచి బోర్డు పరీక్షల వరకు దాదాపు ప్రతి పేపరు లీక్ అవుతోంది అని ఎక్స్ వేదికగా ప్రియాంక దుయ్యబట్టారు. పిల్లలు తమ భవిష్యత్తును నిర్మించుకొనే క్రమంలో ఎదుర్కొనే మొదటి ఛాలెంజ్ ఈ బోర్డు పరీక్షలేనన్న ప్రియాంక ఇక్కడే వారికి ఇంత ద్రోహం జరిగితే ఇక వాళ్లేం చేస్తారు? అని ఆవేదన వ్యక్తంచేశారు. చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న పరీక్షల మాఫియా ప్రభుత్వంలో ఉన్న కొందరు అవినీతిపరుల్ని బిజెపి కాపాడుతోందని దుయ్యమట్టారు. పిల్లలు మంచి చదువులు చదవడం ద్వారా వారి భవిష్యత్తు బాగుపడటం బిజెపి ఇష్టం లేదా అని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా పేపర్ లీకేజీ



ఘటనపై సంబంధిత అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫతేపూర్ సిక్రీలో కేసు నమోదైంది. ఈ ఘటనపై ఫతేపూర్ సిక్రీ రాజహాలీలోని అతర్‌సింగ్ ఇంటర్ కాలేజీ ప్రిన్సిపాల్, అదే సంస్థలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న ఆయన కుమారుడితో పాటు పలువురి పేర్లను ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. ఆల్ ప్రిన్సిపల్స్ ఆగ్రా అనే వాట్సప్ గ్రూప్‌లో ఈ ప్రశ్న పత్రాలను ప్రిన్సిపాల్ కుమారుడే పోస్ట్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



## లోక్‌సభ ఎన్నికల్లో శివరాజ్‌సింగ్‌చౌహాన్ విదిశ నుంచి బరిలోకి

**భోపాల్, మార్చి 1:** మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను విదిశ నుంచి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దించేందుకు బిజెపి కసరత్తు చేస్తోంది. ఇక మధ్యప్రదేశ్ నుంచి పార్టీ ప్రముఖ నేతలు జ్యోతిరాదిత్య సింధియా, విడి శర్మలను వరుసగా గుణ, ఖజరహో నుంచి పోటీలో నిలిపేందుకు పార్టీ సన్నాహాలు చేపట్టింది. శివరాజ్‌సింగ్ చౌహాన్ 2023 వరకూ 15 యేళ్లపాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా విధులు నిర్వర్తించారు. 2023లో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించి పార్టీని అధికారంలోకి తీసుకవచ్చినా సిఎంగా నాలుగోసారి శివరాజ్‌కు బిజెపి అగ్రనాయకత్వం అవకాశం ఇవ్వలేదు. సిఎం స్థానంలో చౌహాన్ స్థానంలో మోహన్‌యాదవ్ వైపు మొగ్గు చూపింది. ప్రధాని మోడీ అధ్యక్షతన గురువారం రాత్రి జరిగిన బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో 100 మంది లోక్‌సభ అభ్యర్థులతో కూడిన తొలి జాబితాకు ఆమోద ముద్ర వేశారు. ఇక ఈ జాబితా ప్రకారం.. ప్రధాని మోడీ వారణాసి నుంచి కేంద్ర హోంమంత్రి గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ లక్నో నుంచి పోటీ చేయనున్నారు. ఇక 2019 లోక్‌సభ ఎన్నికల్లో స్వల్ప తేడాతో పార్టీ ఓడిపోయిన స్థానాలకూ ఈ జాబితాలో అభ్యర్థుల పేర్లను వెల్లడించనున్నారు.

## కాంగ్రెస్ దిగ్గజ నేత అజీజ్ ఖురేషి కన్నుమూత



**భోపాల్,మార్చి 1:** కాంగ్రెస్ సీనియర్ నేత అజీజ్ ఖురేషి శుక్రవారం సుదీర్ఘ అస్వస్థతతో భోపాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. ఉత్తరప్రదేశ్, మిజోరాం గవర్నర్‌గా కూడా గతంలో ఆయన పనిచేశారు. ఖురేష్ కన్నుమూసిన వార్త తెలియగానే మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ ఆసుపత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఖరేషి మృతికి కాంగ్రెస్ పార్టీనేతలతో పాటు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. అజీజ్ ఖురేషి 1941 ఏప్రిల్ 24న భోపాల్‌లో జన్మించారు. 1973లో మధ్యప్రదేశ్ క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు. 1984లో మధ్యప్రదేశ్‌లోని సాత్నా లోక్‌సభ నియోజకవర్గం, నుంచి ఎంపీగా గెలుపొందారు. ఉత్తరాఖండ్, మిజోరం, ఉత్తరప్రదేశ్ (అడిషనల్ చార్జ్) గవర్నర్‌గా కూడా ఆయన సేవలందించారు. 2020 జనవరి 24న అప్పటి కమలానాథ్ ప్రభుత్వం ఖరేషిని మధ్యప్రదేశ్ ఉర్దూ అకాడమీకి అధ్యక్షునిగా నియమించింది.

# చట్టసభ సభ్యుల శరీరాల్లో 'చిప్' పెట్టలేం

### పిటిషనర్‌కు సుప్రీం మందలింపు



**న్యూఢిల్లీ, మార్చి 1:** సుపరిపాలనలో భాగంగా ఎంపీలు, ఎమ్మెల్యేలను ఎల్లవేళలా పర్యవేక్షించేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. చట్టసభ సభ్యులకు గోప్యతా హక్కు కూడా ఉంటుందనే విషయాన్ని గుర్తు చేసిన సుప్రీం ధర్మాసనం, 24 గంటలూ కదలికలను పర్యవేక్షించేందుకు వారి శరీరంలో 'చిప్'ను పెట్టాలా? అని ప్రశ్నించింది. ఇటువంటి అంశాలతో కోర్ట సమయం వృథా చేసినందుకు రూ.5 లక్షల జరిమానాతో సిద్ధంగా ఉండాలని పిటిషనర్‌ను హెచ్చరించింది. 'మీరు వాదించి, మేం మీతో ఏకీభవించకపోతే మీ నుంచి రూ.5 లక్షలు రికవరీ చేయాల్సి వస్తుంది. ఇది మా అధికారం గురించి కాదు. ఇది ప్రజా సమయం. ముఖ్యమైనవి అనేక అంశాలున్నాయి. మీరు ఏం వాదిస్తున్నారో అర్థమైందా? ఎంపీలు, ఎమ్మెల్యేలను 24 గంటలూ పర్యవేక్షించాలని కోరుతున్నారు. తప్పించుకొనే దోషులకు మాత్రమే ఇలా చేస్తారు. ఇది గోప్యతా హక్కు కిందకు వస్తుంది. ఎన్నికైన పార్లమెంటు సభ్యులందర్నీ డిజిటల్‌గా పర్యవేక్షించేందుకు వారి శరీరాల్లో చిప్ పెట్టలేం' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఎంపీలు, ఎమ్మెల్యేలను గమనించేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ ఢిల్లీకి చెందిన సురేందర్‌నాథ్ కుంద్రా సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం పరిశీలించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా సేవకులని, కానీ వాళ్లు పాలకుల మాదిరిగా ప్రవర్తిస్తున్నారని ధర్మాసనం దృష్టికి పిటిషనర్ తీసుకెళ్లారు. జోక్యం చేసుకున్న ధర్మాసనం, అందరు ఎంపీలపై ఉమ్మడి అభియోగం మోపలేరని పేర్కొంది. ఇలాంటి అంశాలతో రావడం కోర్టు సమయాన్ని వృథా చేయడమేనంటూ పిటిషనర్‌ను తీవ్రంగా మందలించింది. పిటిషనర్ అంగీకరించడంతో ఎటువంటి జరిమానా విధించని న్యాయస్థానం సున్నితంగా హెచ్చరిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది.

# శిక్ష నిలుపుదల కుదరదు..

### ఆశారాం పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, మార్చి 1:** అత్యాచార కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న వివాదాస్పద స్వామీజీ ఆశారాం పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. తన ఆరోగ్యం క్షీణిస్తున్న కారణంగా శిక్షను నిలిపివేయాలని కోరుతూ అతడు చేసిన అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీనిపై హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ఆశారాం పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, మహారాష్ట్రలో పోలీసు కస్టడీలో చికిత్స తీసుకునేందుకు అనుమతించాలని అతడి తరపు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ, ఈ విషయంపైనా రాజస్థాన్ హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేయాలని సూచించింది. దీనిపై విచారణ జరపాలని ఉన్నత న్యాయస్థానాన్ని ఆదేశించింది. జోధ్‌పూర్‌లోని ఆశ్రమంలో 16యేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో ఆశారాంను



2013ను పోలీసులు అరెస్టు చేశారు. అప్పటి నుంచి పోలీసు కస్టడీలో ఉండగా, 2018లో పోక్సో కోర్టు అతడికి జీవితఖైదు విధించింది. సూరత్‌లోని ఆశ్రమంలో మరో మహిళపై అత్యాచారానికి పాల్పడిన కేసులోనూ అతడికి యావజ్జీవ శిక్షపడింది. గతంలో ఆశారాం బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది.

# లక్షద్వీప్‌లో భారత్ నౌకాదళ స్థావరం

**న్యూఢిల్లీ, మార్చి 1:** భారత్ సరికొత్త నౌకాదళ స్థావరాన్ని వచ్చే వారం ప్రారంభించనుంది. దీనికి 'ఐఎన్ఎస్ జటాయు'గా పేరు పెట్టారు. దీంతో హిందూ మహా సముద్రంపై నిఘా మరింత పెంచే అవకాశం లభించనుంది. లక్షద్వీప్‌లోని మినికాయ్ ద్వీపంపై ఏర్పాటు చేసిన ఈ స్థావరంలో తొలుత తక్కువ మంది అధికారులు, సిబ్బంది ఉంటారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. భవిష్యత్తులో దీనిని అతిపెద్ద నౌకాదళ స్థావరాల్లో ఒకటిగా అభివృద్ధిచేస్తామని పేర్కొన్నాయి. విమాన వాహక నౌకలైన ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై కమాండర్స్ కాన్ఫరెన్స్ ప్లాన్ జరగనుంది. ఈ రెండు భారీ నౌకలు కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొననుండడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగానే జటాయును కూడా ప్రారంభించాలని భావిస్తున్నారు. ఇప్పటికే తూర్పున అండమాన్-నికోబార్ ద్వీపాల్లో ఉన్న ఐఎన్ఎస్ బాజ్ స్థావరం మాదిరిగా పశ్చిమాన జటాయు సేవలు అందించనుంది. ఐఎన్ఎస్ జటాయు మాల్దీవుల్లోని ద్వీపాలకు దాదాపు 50 మైళ్ల దూరంలో ఉంటుంది. హిందూ మహా



సముద్రంలో సైనిక, వాణిజ్య నౌకల కదలికలను పరిశీలించడానికి భారత్‌కు అవకాశం లభిస్తుంది. మరోవైపు ఎంహెచ్-60 హెలికాప్టర్లను కూడా వచ్చేవారం దళంలోకి చేర్చుకోనున్నారు. గోవాలో నిర్మించిన నౌకాదళ కళాశాలను కూడా ఈ సందర్భంగా ప్రారంభించే అవకాశం ఉంది. జటాయు స్థావరానికి సమీపంలోనే నౌకాదళం ఐఎన్ఎస్ విశ్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్యాను మోహరించి ఉంచే అవకాశాలున్నాయి. కమాండర్స్ కాన్ఫరెన్స్ సందర్భంగా నేవీకి చెందిన యుద్ధ విమానాలు ఒక ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్‌పై నుంచి టేకాఫ్ అయి మరో దానిపై ల్యాండింగ్ కావడం వంటి హైటెంపో ఆపరేషన్లను నిర్వహించనుంది. జలాంతర్గాములు, మరికొన్ని యుద్ధ నౌకలు కూడా ఈ సందర్భంగా క్యారియర్ గ్రూప్ కార్యకలాపాల్లో పాలుపంచుకోనున్నాయి.

## టుబాకో కంపెనీపై ఆదాయపు పన్ను దాడులు

# ఆ పోష్ కార్ల విలువే రూ. 60 కోట్లు!



**న్యూఢిల్లీ, మార్చి 1:** ఇన్‌కమ్ టాక్స్ దాడుల నగానే.. నగదు లేదంటే నగలు లేకంటే కీలక పత్రాలు బయటపడుతుండటం చూస్తుంటాం. కానీ, ఖరీదైన కార్లు.. అందునా కోట్లు విలువ చేసే పోష్ కార్లు బయటపడడం ఎప్పుడైనా చూశామా?.. తాజాగా ఓ టొబాకో కంపెనీపై జరిగిన ఐటి దాడుల్లో ఇదే వెలుగుచూసింది. అధికారుల దాడుల్లో అత్యంత ఖరీదైన కార్లు పట్టుబడ్డాయి. తమ దాడుల్లో కనిపించిన ఖరీదైన కార్లను చూసిన ఐటి అధికారులు ఆశ్చర్యపోయారు. శుక్రవారం ఐటి అధికారుల బృందం.. కాన్పూర్‌కు చెందిన ఓ టొబాకో కంపెనీపై దాడులు చేసింది. ఢిల్లీలోని ఆ కంపెనీ యజమాని నివాసంలో కూడా సోదాలు జరి పారు. ఈ సోదాల్లో వారికి ఆశ్చర్యపరిచే రీతిలో అత్యంత ఖరీదైన.. రోల్స్ రాయస్ ఫాంటమ్, మెక్‌లారెన్, లంబోర్ఘిని, ఫెరారీ కార్లు పట్టు బడ్డాయి. వాటి విలువ సుమారు రూ. 60 కోట్లు ఉండనుందని ఐటి అధికారులు అంచనా వేస్తున్నారు. ఆదాయపు పన్ను బృం దం అనేక ముఖ్యమైన డాక్యు మెంట్లు, ల్యాప్‌టాప్‌లతోపాటు కంపెనీ యజమాని ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకుంది. నోట్ల కట్టలతో ఉన్న పలు బ్యాగులతో సుమారు రూ. 4.5 కోట్ల నగదును ఐటి అధికారులు జప్తు చేశారు.

కాన్పూర్‌కు చెందిన బన్సిధర్ టొబాకో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఐటి అధికారులు గురువారం సాయంత్రం నుంచే సోదాలు చేస్తున్నారు. ఈ కంపెనీతో సంబంధాలు ఉన్న ఐదు రాష్ట్రాలకు చెందిన వ్యక్తులపై ఏకకాలంలో 15 నుంచి 20 మంది ఐటి అధికారుల బృందాలు సోదాలు నిర్వహించాయి. పలు పరిశ్రమలకు పొగాకు సంబంధిత సరుకు ఎగుమతి చేసే ఈ కంపెనీ.. భారీ ఎత్తున టాక్స్‌లు, జిఎస్టీ ఎగవేతకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. కంపెనీ యజమాని అయిన పారిశ్రామికవేత్త కెకె మిశ్రా (అలియాస్ మున్నా మిశ్రా)కు సంబంధించిన ప్రాపర్టీ వివరాలు.. పలువురితో చేసిన ఆర్థిక లావాదేవీలపై ఐటి అధికారులు విచారణ చేస్తున్నారు.

బన్సిధర్ టుబాకో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ.. తమకు యేడాదికి రూ. 20 కోట్ల నుంచి రూ. 25 కోట్ల టర్నోవర్ మాత్రమే వస్తుందని చెబుతోంది. కానీ, ఆ కంపెనీ అసలు టర్నోవర్ రూ. 100 కోట్ల నుంచి 150 కోట్ల వరకు ఉంటుందని ఐటి భావిస్తోంది. ఐటి అధికారుల దాడుల్లో లభ్యమైన పలు ఖరీదైన కార్లతో పోజులు ఇచ్చిన కెకె మిశ్రా కుమారుడు శివంమిశ్రా ఫొటోలు వెలుగులోకి వచ్చాయి. శివంమిశ్రా బాలీవుడ్ హీరో హృతిక్‌రోషన్ సినిమాలోని 'కహో నా ప్యార్ హై' అనే పాటలోని ఉన్న వేషధారణతో ఉండటం గమనార్హం. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. శుక్రవారం కూడా ఐటి దాడులు కొసాగుతున్నాయి.

# గాజా ఘటనపై ప్రపంచ దేశాల ఆగ్రహం!

**జెరూసలేం, మార్చి 1:** గాజా నగరంలో మానవతా సాయం కోసం ఎదురు చూస్తున్న వారిపై ఇజ్రాయెల్ దాడిచేయడాన్ని ప్రపంచ దేశాలు తప్పుబట్టాయి. ఈ దాడి కారణంగా ఒక్కసారిగా ప్రజలు ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీయడంతో జరిగిన తొక్కిసలాటలోనూ కొందరు చనిపోయారు. చాలా అంశాల్లో ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఉన్న దేశాలు కూడా ఈ ఘటనపై ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేశాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దీనిపై స్పందించారు. ఇలాంటి ఘటనలు కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలను మరింత జఠిలం చేస్తాయన్నారు. అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ మాట్లాడుతూ దీనిపై అదనపు సమాచారం పంపించాలని తాము కోరినట్లు వెల్లడించారు. ఈ ఘటనకు బాధ్యులు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ 'ఆహారం కోసం వచ్చిన ప్రజలపై కాల్పులు జరపడాన్ని ఏ మాత్రం సమర్థించుకోలేరు' అని అన్నారు. పెద్ద ఎత్తున పాలస్తీనా వాసులు ఆహార కొరత, అనారోగ్యంతో బాధపడుతున్నారన్నారు. అంతర్జాతీయ చట్టాలకు ఇజ్రాయెల్ కట్టుబడి ఉండడంతో పాటు సాయం ట్రక్కులను వెళ్లనీయాలన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానియేల్ మేక్రాన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ, పౌరులను ఇజ్రాయెల్ సైన్యం లక్ష్యంగా చేసుకుందని మండిపడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. టెల్‌అవీవ్ చర్య ఏ మాత్రం ఆమో దయోగ్యం కాదని ఐక్య రాజ్య సమితి సమాఖ్య పేర్కొంది. ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియే గుటెర్రస్ ఇజ్రాయెల్ చర్యను ఖండించారు. గాజా వాసులకు తక్షణమే సాయం అందించాలని ఆయన ప్రతినిధి తెలిపారు. అక్కడ దాదాపు వారం రోజుల నుంచి తమ సిబ్బంది పనిచేయలేకపోతున్నారన్నారు. తుర్కియే ప్రభుత్వం స్పందిస్తూ, మానవత్వంపై పాల్పడ్డ నేరంగా దీనిని అభివర్ణించింది. 'ఇజ్రాయెల్ ఉద్దేశపూ ర్వకంగానే అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొంది' అని ఆ దేశ విదేశాంగశాఖ పేర్కొంది. టెల్‌అవీవ్‌తో ఉన్న ఆయుధ కొనుగోలు ఒప్పందాలను సస్పెండ్ చేస్తున్నట్లు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ప్రకటించారు. గాజాలో చర్యలను నరమేధంగా అభివర్ణించారు. 'ఆహారం అడిగిన 100 మందిని మీరు చంపారు నెతన్యాహు'అని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

02-3pg6exHMNWJQE.qxd:02-3pg6exHMNWJQE.qxd 1/1/02 6:14 AM Page 1



# 'అనంత' తెలుగుదేశంలో ఆగని అలకలు, అసంతృప్తులు

## టిడిపి టికెట్ల ప్రకటనపై భగ్గుమంటున్న తెలుగు తమ్ముళ్లు

## పెనుకొండ, మడకశిర అభ్యర్థిత్వాలు మార్చాలని ఒత్తిడి

## శింగనమలలో సహకరించమంటున్న నేతలు

**అనంతపురం, మార్చి 1 ప్రభాతవార్త బ్యూరో** రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున బరిలో దిగనున్న అభ్యర్థులను ప్రకటించిన తర్వాత ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలు నియోజకవర్గాల్లో తెలుగుతమ్ముళ్ల అసంతృప్తులు వీడటం లేదు. నేతలు అలకపాన్పులు కొనసాగుతుంటే వారి మద్దతు దారులు అనుచరులు వివిధ రూపాల్లో అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఇతర ముఖ్య నేతలు స్వయంగా బుజ్జగించినా టిడిపి నేతల్లో అసంతృప్తులు వీడక పోవడం ఒక ఎత్తైతే. వారి మద్దతు దారులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ప్రధానంగా ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో పెనుకొండ, మడకశిర, శింగనమల నియోజకవర్గాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. పెనుకొండ, మడకశిర శాసనసభ స్థానాల్లో ఇప్పుడు ప్రకటించిన అభ్యర్థులను మార్చాలని కూడా పార్టీ అధిష్టానంపై ఒత్తిడి కొనసాగుతోంద. వీళ్లని కొనసాగిస్తే ఎన్నికల్లో చేసేదేమీ లేదని తెలుగు తమ్ముళ్లు హెచ్చరికలు కూడా చేస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి పెనుకొండ శాసనసభ స్థానాని న్ ఆశించారు. అదే స్థానాన్ని టిడిపి నాయకురాలు సవిత ఆదేశించారు. చాలా కాలం ను ంచి పె నుకొండ టిడిపి టికెట్ కోసం ఇటు బికె.పార్తసారధి, అటు సవిత నువ్వానేనా అన్న రీతిలో తెలుగుదేశం పార్టీ తరుపున పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేశారు. ఇద్దరికి భూ తగాదాలు కొనసాగుతూ వచ్చాయి. ఈ నేపథ్యంలో పెనుకొండ టికెట్టు సవితకు ఇస్తున్నట్లు పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ నేపథ్యంలో పెనుకొండలో పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. టిడిపి ఫ్లెక్సీలను, జెండాలను బికె మద్దతు దారులు కాల్చి వేశారు. ప్రస్తుం బికె.పార్థసారధి విజయవాడలోనే ఉండిపోయారు. బికె.పార్థసారధికి ఎంపిటికెట్ ఇచ్చేందుకు పార్టీ అధిష్టాన వర్గం యోచిస్తున్నప్పటికీ ఎ మ్మెల్యే టికెట్‌కావాలని బికె.ఆశీస్తున్నారు. ఆ మేరకు పార్టీ అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నాడు. ఇదే సమయంలో పెనుకొండలోని బికె.పార్థసారధి నివాసం వద్ద, గత నాలుగైదు రోజుల నుంచి బికె మద్దతు దారులు, అనుచారుల సమావే అవుతూ ఎమ్మెల్యే టికెట్ బికె.పార్థసారధికి ఇవ్వాల్సిందేనంటు నినాదాలు చేస్తున్నారు. బికెకి టికెట్ ఇవ్వాల్సిందేనంటూ డిమాండ్ చేస్తున్నారు. ఇదే సమయంలో మడకశిర నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న వర్గాల మ ధ్య గ్రూపులు కొనసాగుతూ వచ్చాయి. పచ్చగడ్డి వేస్తే భగ్గుమన్న రీతిలో గ్రూపు తాగాదాలు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో టిడిపి టికెట్‌ను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి పార్టీ అధిష్టానానికి ప్రతిపాదించారు. ఆ మేరకు ఒతిళ్లు కూడా దిగి వచ్చాయి. అయితే పార్టీ అధిష్టాన వర్గం మ డకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు డాక్టర్ సునీల్‌కు టికెట్ కేటాయించింది. మొదటి నుంచి మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఎంతో కష్ట పడటంతోపాటు ఆర్థికంగా నష్టపోయానని, తాము ప్రతిపాదించిన వారికి టికెట్టు ఇవ్వకపోతే ఎలా అంటే మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తీవ్ర అసంతృప్తితో ఉత న్నట్లు తెలుస్తోంది. గత రెండు మూడు రోజులుగా మడకశిర టిడిపి అభ్యర్థిగా డాక్టర్ సునీల్‌కు కేటాయించడాన్ని ఎమ్మెల్సీ గుండుడమల తిప్పేస్వామి మద్దతుదారులైన పలువురు నాయకులు తమ పదవులకు రాజీనామా చేస్తున్నారు. రోజు ఎవరో ఒకరు రాజీనామా చేయడం అక్కడ చర్చనీయాంశంగామారింది. ఇదే విధంగా శింగనమలలో కూడా తయారైంది. శింగనమల నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ బండారు శ్రావణి, టిడిపి శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడుల మధ్య గ్రూఇపు తగాదాలు కొనసాగుతతూ వచ్చాయి. వారు వేర్వేరు పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చారు. గత ఎన్నికల్లో బండారు శ్రావణిశ్రీ టిడిపి తరువాత ఓడిపోయింది. ఆ తర్వాత శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతూ వచ్చాంది. పార్టీలోకి కాలుపుకోకపో శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలను తప్పించి ద్విసభ్య కమిటీ పేరుతో ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డిలను పార్టీ అధిష్టాన వర్గం నియమించింది. ఈ నియామకం తర్వాత బండారు శ్రావణి వర్గం, ద్విసభ్య కమిటీ సభ్యులు రైల్వేరుగా మొదటి రోజు వరకు పాలక పన్నీరు కార్యక్రమం . రాబోయే ఎన్నిల్లో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్య క్షులు ఎంఎస్.రాజు, బండారు శ్రావణిశ్రీ ప్రయత్నం చేశారన్నారు.



శ్రీకాళహస్తి ఆలయ దృశ్యం

# ముగిసిన ధర్మకర్తల మండలి పదవీ కాలం

**శ్రీకాళహస్తి,మార్చి 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయ ధర్మకర్తల మండలి పదవి కాలం రెండేళ్ళు శుక్రవారంతో ముగిసింది.పార్టీలో ఎంతో కాలంగా ఉన్న అంజూరు తారక శ్రీనివాసులుకు పార్టీ అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తరువాత అవకాశం కల్పించారు. 2022మార్చి 1 మహాశివరాత్రి పర్వదినాన గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేసారు. తరువాత చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసు లును ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి సభ్యులచేత ఎన్నుకోబడింపజేసారు.

**అభివృద్ధి పనుల్లో పరుగులు:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలిని మొదట ప్రభుత్వం జిల్లాకు చెందిన సత్యవేడు నియోజకవర్గంలోని ఓ సామాజిక వర్గానికి అవకాశం కల్పించారు.అయితే స్థానికంగా ఉన్న ఒకే ఒక పదవుల అవకాశాన్ని ఇతర ప్రాంతాల వారికి ఇవ్వటంను స్థానిక శాసనసభ్యుడుబియ్యపు మదుసూధనరెడ్డి అంగీకరించలేదు.దాంతో ప్రభుత్వంలో పోరాడి కొత్త జివోను తీసుకొచ్చారు. ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు నడచుకున్నారు. ఎంఎల్ఏ కనుసన్నల్లోనే పరిపాలన సాగించారు. ఆయన ఆదేశాలను శిరోధార్యంగా ఆచరించారు. ముఖ్యంగా రెండే ళ్ళలో ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు. ముఖ్యం గా గిరిప్రద క్షిణలో సుమారు 23కోట్లతో 18కిలో మీటర్ల వరకు సిమెంటు రోడ్డును నిర్మించి పరిసరాలకు ప్రత్యేకతను కల్పించారు. అలాగే భరద్వాజసదన్‌లో రూ. 125కోట్లలో నిర్మించిన సత్రాలను ప్రారంభించుటకు అవసరమైన రోడ్లను నిర్మించారు. ఇక శ్రీకాళహస్తి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుటకు సంబంధించి స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణ పనులను మొదటి విడతలో రూ.,7కోట్లతో రెండవ విడతలో ప్రస్తుతం రూ.4.5కోట్లతో శ్రీకారం చుట్టారు. ఇక చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో శివాలయాలను ఆధునీకరించటంలో ఆయన చూపిన చొరవ ఎంత చెప్పినా తక్కువే.పట్టణ నడిబొడ్డులోని ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణాన్ని అలాగే ఆలయాన్ని పునరుద్దరించుటకు రూ.7కోట్లతో చేపట్టారు. గంగమ్మ ఆలయ పునర్నిర్మాణంతో పాటు ముత్యాలమ్మ గుడి ఆలయ ప్రాంగణంలోని కళ్యాణమండపంను నిరుపేదలకు ఉపయోగ పడేలా చేసారు.ఇక పట్టణంలో కొత్త వెలుగుల కోసం రూ.1.45కోట్లతో విద్యుద్దీకరణ చేపట్టడంలో కృషి చేసారు.

**అడుగడుగునా అవస్థలే:** అయితేఎన్నో అభివృద్ధి కార్యక్రమాలుచేపట్టుటకు కృషి చేసిన ధర్మకర్తల మండలి చైర్మెన్ గతంలో ఇక్కడ పని చేసిన ఇఓల హయాంలో ప్రతి నెలా సమావేశాలు జరుపుకొనుటక తిప్పలు పడ్డారు.కానీ జరుపుకోలేకపోయారు. అభివృద్ధి ఆద్యాత్మికతపై ఎంతో పట్టు ఉన్నా ఆచరణలో అధికారులు సిబ్బంది సహాకరించలేదని చెప్పవచ్చు.ఆయన ఆలోచనల్ని స్వతంత్రంగా అమలుచేసే పరిస్తితి లేకుండా పోయింది. చివరకు సమావేశాలను ఏర్పాటు చేయమని రాతమూలకంగా కోరినా అధికారులు పట్టించుకోలేదంటే అధికారంలో ఉన్నా కూడా అధికారులను వెనుక అతీతమైన శక్తి నడిపించిందని చెప్పవచ్చు.

# భోళాశంకరుని బ్రహ్మోత్సవాలు: ఊరంతా సంబరాలు



**శ్రీకాళహస్తి,మార్చి 1 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా ధార్మిక క్షేత్రంగా విరాలజిల్లుతుంది. ఇందులో దక్షిణ కైలాసంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నాడు. 'భోళాశంకరునికి ఏటా మహాశివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి.ఈ ఉత్సవాలకు ఊరంతా సంబరాలు' జరుపుకొనుటకు సన్నాహాలు జరుగుతున్నాయి.పట్టణంలోనూ చుట్టుపక్కల గ్రామాల్లో ముస్తాబులే ముస్తాబులన్నట్లు మారింది.ప్రతి ఏడాది దేవాదాయశాఖ నుంచి బడ్జెట్ ఆమోదం పొంది శివరాత్రి పనులు నిర్వహించే వారు.ఈ సారి అలాంటి బడ్జెట్ ఆమోదం లేకుండా పనులు నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటించటం గమనించదగ్గ విషయం.పట్టణంలోని మూల మూలల్లోనూ, అనుబంధ ఆలయాల్లో విద్యుత్ దీపాల సంబరాలు కల్పిస్తున్నారు.ఈ నేపధ్యంలో ఇప్పటికే నాలుగుమాడావీధుల్లో శివయ్య సంబరాలకు సిద్ధమయ్యాయి.

**ఆకట్టుకుంటున్న విద్యుత్ దీపాలు:** శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబౌతుంది. ఆలయంలో విద్యుత్ దీపాలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఆలయంలో అడుగుపెట్టిన వెంటనే సంప్రదాయాలకు పెద్దపీట వేసినట్లు రూపుదిద్దుతున్నారు.ఇప్పటికే నెల రోజుల నుంచి ఆలయం లోపల విద్యుత్ దీపాలంకరణలకు ప్రాధాన్యతతో ముస్తాబులు చేసారు. ఆలయం అంతా రంగు రంగుల ముగ్గులు వేసారు. ఇక విద్యుత్ దీపాలంకరణలో చూడటానికి వేయి కళ్ళు చాలవన్నట్లు మారింది. ఆలయంలో ఎటు చూసినా ముస్తాబులే ముస్తాబులు అన్నట్లు మారింది. ఇక బిక్షాల గాలిగోపురానికి అమర్చిన 'ఓం నమ:శివాయ'అనే నూయాన్ లైటింగ్ ఇటు తేరువీధి, అటు బజారువీధులను పాల వెలుగుల్లా మార్చేసింది. కృష్ణారెడ్డి మండపం వద్ద బస్సులు దిగే భక్తులకు ఆలయం ఎక్కడో మార్గదర్శక సూచకంగా ఉంది.ఇక ప్రతి విద్యుత్ వెలుగు పై కాషాయం అకర్షణీయంగా మారింది.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి విద్యుత్ అలంకరణలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఊరంతా పండగ అన్నట్లుమారింది.ఆలయం నుంచి ఇటు కుమారస్వామి కొండ వరకు స్వర్ణముఖి నదిపై ఉన్న వంతెనలపై నాలుగుమాడావీదుల్లో విద్యుత్ తోరణాలు పట్టణానికి ప్రత్యేకంగా ఉన్నాయి.

**ప్రత్యేకలైటింగ్‌కు రూ.1.45కోట్లు మంజూరు:** శ్రీకాళహస్తీశ్వరాలయం నాలుగుమాడావీధుల్లో ప్రత్యేకంగా ఆలయం ప్రాధాన్యత కల్పిస్తూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. గత ఏడాది రూ.విద్యుత్‌శాఖ అధికారులు 14కోట్లతో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయగా వాటికి రూ.1.45కోట్లతో కొత్త విద్యుత్ దీపాలను అమర్చారు. స్థంభాలపై క్షేత్ర ప్రాధాన్యతను కల్పిస్తూ త్రిశూలం,నంది,పాము, సాలెపురుగు, ఏనుగులను రూపకల్పన చేసారు.వీటి అమలుకు దేవాదాయశాఖ నుంచి అనుమతి కోసం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టారు.

## లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ విభాగం ఎఇ

### - గుంటూరులో ఎసిబి దాడి



**గుంటూరు, మార్చి1, ప్రభాతవార్త:** కాంట్రాక్టర్ వద్ద లంచం తీసుకుంటూ ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ విభాగం ఏఈ శివరామకృష్ణ ఎసిబి వలలో చిక్కుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.. రవికిశోర్‌రెడ్డి అనే కాంట్రాక్టర్ వద్ద నుంచి రూ,1,68,000 లంచం తీసుకుంటూ శివరామకృష్ణ ఎసిబికి చిక్కారు.. రూ.42 లక్షల పనుల బిల్లులకు ఎంబుక్స్ ప్రిపేర్ చేయటానికి భారీ మొత్తంతో నగదు డిమాండ్ చేశాడు.. దీంతో ఎసిబి అదికారులను బాధితుడు ఆశ్రయించారు జిల్లా పరిషత్‌కార్యాలయ ప్రాంగణంలో రూ,1,68,000 లంచం తీసుకుంటూ ఉండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు.

# దేశాభివృద్ధిలో స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర కీలకం

## ఎఎన్‌యు ఉపకులపతి ఆచార్య రాజశేఖర్



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 1,ప్రభాతవార్త :** వర్సిటీలోని సోషియాలజీ మరియు సోషల్‌వర్క్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు వర్సిటీ డైక్‌మెన్ ఆడిటోరియంలో శుక్రవారం ఎ ఘ ం న ం గ ా ప్రారంభమైంది. ప్రారంభ సదస్సుకు వర్సిటీ సోషియాలజి, సోషల్ వర్క్ విభాగాధిపతి, సదస్సు డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధిగా హాజరైన వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ సోషియాలజీ,సోషల్ వర్క్ విద్యార్థులు,పరిశోధకులు,ప్రజలకు సేవ చేయడానికి స్వచ్ఛంద సేవా సంస్థలు ఏరా ్పటుచేసి దానినే కెరీర్‌గా ఎంచుకోవాలన్నారు.ఏపి విభిన్న ప్రతిభావంతులు,సీనియర్ సిటిజన్ అసిస్టెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఏ.కుమార రాజా మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా స వ్వచ్ఛంద సంస్థలు నిలిచాయన్నారు.విభిన్న ప్రతిభావంతులు మానసిక స్థైర్యం కోల్పోయిన వారికి సేవలు అందించడం కేవలం ఎన్జీవోలకు మాత్రమే సాధ్యమని తెలిపారు.నేటి సమాజంలో యువతను పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి రక్షించడంలో ప్రముఖపాత్ర స్వచ్ఛంద సంస్థలదే అన్నారు.తమిళనాడు కోయంబత్తూర్ భారతీయార్ వర్సిటీకి చెందిన ఆచార్య సి.వేంకటాచలం కీలక ఉపన్యాసం అందించారు.సమాజాన్ని పట్టి పీడిస్తున్న ్ బాల కార్మిక వ్యవస్థ,పేదరికం,నిరక్షరాస్యత రూపుమాపడానికి ఎన్జీవోలు సేవలు అందించడం అభినందనీయమని చెప్పారు.దేశంలో బాల కార్మిక వ్యవస్థ పేదరికానికి సూచి కాదన్నారు.వృద్ధులు,స్త్రీ శిశు సంక్షేమం,మహిళా సాధికారత,భద్రతలో ఎన్జీవోలు అందిస్తున్న కృషి ఘనమైందని అభివర్ణించారు.కార్యక్రమంలో వర్సిటీ అధ్యాపకులు ఆచార్య మధుబాబు,ఆచార్య అశోక్‌కుమార్,డాక్టర్ సోమశేఖర్,డాక్టర్ దివ్యతేజోమూర్తి డాక్టర్ రాజకుమార్,డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ స్వరూప,పరిశోధకులు,విద్యార్థులు పాల్గొ న్నారు.

# అవినీతి ఆరోపణపై బహిరంగ చర్చకు సిద్ధం అంటూ మాజీ ఎమ్మెల్యేల సవాల్

## - రామవరంలో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు

## - ప్రస్తుతం సద్దుమణిగిన రాజకీయ వివాదం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 1, ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో హై టెన్షన్ నెలకొంది. గత వారం రోజులుగా అనపర్తిలో అధికార ప్రతిపక్ష పార్టీల తాజా మాజీ ఎమ్మెల్యేల మధ్య రాజకీయ సవాళ్లు ప్రతి సవాళ్ళతో మారుమ్రోగుతోంది. శుక్రవారం ఉదయం అనపర్తిలో టెన్షన్ వాతావరణం ఏర్పడింది. సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, టీడీపీ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిల మధ్య సవాళ్ళ నేపధ్యంలో రామవరంలో రామకృష్ణారెడ్డి ఇంటి వద్ద, అనపర్తిలో వైసిపి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఇళ్ళ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇద్దరిని ఇళ్ల నుంచి బయటకు రానీయకుండా పోలీస్ ఫికెట్ ఏర్పాటు చేశారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, వైసిపి ఎమ్మెల్యే సత్తి హాస్పిటల్ వద్ద కెళ్లి పాంప్లెట్స్ పంచుతూ అవినీతి ఆరోపణలపై చర్చికి సిద్ధమంటూ సవాల్ విసిరారు. హాస్పిటల్ వద్ద సత్తి అవినీతిపై నినాదాలు కూడా చేశారు. దీనిపై ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి తీవ్రంగా స్పందించారు. తాను ఇంటి దగ్గర లేనప్పుడు కాదు టైం చెప్పి వస్తే నీ సంగతి తేలుస్తాను అంటూ సూర్యనారాయణ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. దీనిపై రామకృష్ణారెడ్డి ప్రతి స్పందిస్తూ మార్చి ఒకటో తారీకు 11గంటలకు ఇంటికి వస్తాను అని ప్రతి సవాల్ విసిరారు. దీనితో వైసిపి టిడిపి మధ్య రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అనపర్తిలో టెన్షన్‌గా మారింది. ఇటు పోలీసులు అటు రాజకీయ వర్గాల్లో ఆందోళన కొనసాగింది. రామకృష్ణారెడ్డి నివాసం రామవరంలో ఇంటి వద్ద పోలీసులు వలయం సిద్ధంగా ఉంటే ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి తన ఇంటి వద్ద జన సమీకరణకు సిద్ధమయ్యారు. ఇరువర్గాలను బయటకు రాకుండా డీఎస్పీ అంబికా ప్రసాద్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ అధికారుల హెచ్చరికలను లెక్క చేయకుండా రామవరంలో తన ఇంటి నుంచి అనపర్తికి బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని పోలీసులు చుట్టుముట్టి నిలిపివేశారు. వారు పోలీసులు తీరుకు నిరసనగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తన ఇంటి ఎదుట రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. తనను అనపర్తి వెళ్లేందుకు అనుమతించాలని పోలీసులను కోరినప్పటికీ అనుమతించకపోవడంతో ముందుకు వెళ్లడానికి రామకృష్ణారెడ్డి ప్రయత్నించారు. దీంతో పోలీసులు రామకృష్ణారెడ్డి చుట్టుముట్టి అరెస్టు చేశారు. పోలీస్ జీప్‌లో ఎక్కించుకుని తీసుకెళ్తుంటే టిడిపి నాయకులు అడ్డుకున్నారు. రామకృష్ణారెడ్డి కొవ్వూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ మంత్రి జవహర్ రామకృష్ణారెడ్డిని అడ్డుకోవడానికి తీవ్రంగా ఖండిస్తూ ఎక్కడికి తీసుకెళ్తున్నారు అంటూ పోలీసులను నిలదీశారు.మరోవైపు అనపర్తిలో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి నేను సిద్ధంగా ఉన్నాను మీ ఆరోపణకు సరైన సమాధానం చెప్తాను. హెలికాప్టర్లో వస్తావో కార్లు వస్తావు రా అంటూ సవాలు విసిరారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజల్ని మభ్య పెట్టాలని రామకృష్ణారెడ్డి చూస్తున్నారని అన్నారు. తనపై చేసిన ఆరోపణలు అన్నింటికి సమాధానం చెప్తానని ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. అనపర్తి నియోజకవర్గంలో అన్నింటిలోనూ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి అవినీతికి పాల్పడుతున్నారని అవన్నీ నిరూపిస్తానని, అందుకే బహిరంగ చర్చకు వెళ్తుంటే పోలీసులు చేత నిర్బంధించారని రామకృష్ణారెడ్డి ఆరోపిస్తున్నారు. మూడేళ్ల క్రితం కూడా ఇదే తరహాలో వీరిద్దరి మధ్య హోరాహోరిగా సవాళ్ల ప్రతి సవాళ్లు చేసుకుని బిక్కవోలులోని గణపతి ఆలయంలో ప్రమాణాలకు సిద్ధమయ్యారు. తిరిగి ఈ రోజు మళ్లీ అటువంటి పరిస్థితి అనపర్తిలో ఉత్కంఠ భరితంగా సాగింది.

## ఎఫ్25ప్రో ఆవిష్కరించిన ఒప్పో

**విజయవాడ, మార్చి 1, ప్రభాత'వార్త' :** ఎఫ్ 25 ప్రో 5జి స్మార్ట్ ఫోన్‌ను భారతమార్కెట్లో అందుబాటులోకి తెచ్చినట్లు ఒప్పో ఇండియా సంస్థ ప్రతినిథులు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త లావా రెడ్ కలర్‌లో 128 జిబి, 256 జిబి సదుపాయంతోపాటు 4కె వీడియో రికార్డింగ్‌తో 64 ఎంపి వెనుక ట్రిపుల్ కెమేరా సెటప్, 6.7 అంగుళాల సరిహద్దులేని అమోఎల్ఇడి డిస్‌ప్లే, వేగంగా చార్జింగ్ బ్యాటరీతో ఐపి 6.5 రేటింగ్‌ను కలిగి వుదన్నారు.

# వివేకా హత్యకేసులో సునీత ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పగలరా?

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, మార్చి1, ప్రభాతవార్త ప్రతినిధి:** వివేకానందరెడ్డి హత్యకేసులో జగన్‌రెడ్డి చెల్లెలు సునీతారెడ్డి అడిగిన ప్రశ్నలకు జగన్‌రెడ్డి సమాధానాలు చెప్పగలరా? అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.. 2019 మార్చి 14 అర్ధరాత్రి బాబాయిని హత్యచేసిందెవరో జగన్‌కు తెలుసు అని సునీత మీడియా సమావేశం పెట్టి చెప్పారన్నారు.. చెల్లెలు సునీత ప్రశ్నలకు సమాధానం చెపే ్ప దైర్యం జగన్‌కు ఉందా? అని ప్రశ్నించారు.. జగన్‌కు ఓటెయ్యద్దు, ఘోరంగా ఓడించండి అని సునీత ప్రెస్‌మీట్ పెట్టి చెప్పటం ఇంతకంటే సిగ్గుమాలిన చర్య మరొకటి ఉంటుందా? అని అన్నారు.

గతంలో మేం వివేకా హత్య గురించి అనేక ప్రశ్నలడిగామని, సమాధానాలు చెప్పలేదన్నారు.. ఇపుడు మీ చెల్లెలు సునీతకైనా సమాధానాలు చెప్పండి అని అన్నారు. బాబాయి హంతకులు మీకు ముందే తెలుసని కుండబద్ధలు కొట్టినట్టు సునీత చెప్పిందన్నారు.. గతంలో వివేకా హత్య కేసు సిబిఐ ఎంక్వయిరీ కావాలని గవర్నర్‌ను అడిగింది మీరు కాదా? అని అన్నారు.

# అవధాన ప్రక్రియకు స్వర్ణయుగం

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాదరావు

**ఇంద్రకీలాద్రి, మార్చి 1, ప్రభాత'వార్త' :** అవధానం, పద్యాలు తెలుగు జాతికి అత్యంత ఖ్యాతిని ఆర్జించిపెట్టగా, దేవాలయాలు ఈ అధునాతన కాలంలో సౌందర్యలహరి మహాశతావధానం వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవధాన ప్రక్రియకు స్వర్ణయుగ ప్రాముఖ్యతను కొనసాగించడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి యు దుర్గాప్రసాదరావు అన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి, విజయవాడ వారి ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గత 4 రోజులుగా అలరిస్తున్న శ్రీ దుర్గా సౌందర్యలహరి మహాశతావధానం శుక్రవారం 5వ రోజు విజయోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ యు దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ పవిత్ర కృష్ణమ్మ ప్రవాహం, కనకదుర్గమ్మ పాదస్పర్శతో పునీతమైన విజయవాడలో అవధాన ప్రాముఖ్యతను కొనసాగించే రీతిలో అవధాన శిక్షణ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఒక అవధాన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంకల్పించాలని అభిలషించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి వారి శివతాండవ గానం చేయాలని జస్టిస్ దుర్గాప్రసాదరావు కోరగా అవధాని జనరంజకంగా గానం చేసి శ్రోతల హర్షధ్వానాలందుకున్నారు.

**- విజయవంతంగా ముగింపు:** గత 4 రోజులుగా అవధాన సహస్రఫణి, బృహత్ ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ సమక్షంలో 126 మంది పృశ్చకులతో ఏకకాలంలో వారడిగిన ప్రశ్నల పరంపరకు ఆశువుగా ఒకరి తర్వాత ఒకరికి సమాధానాలిస్తూ సాగుతున్న మహాశతావధానం కార్యక్రమంలోశుక్రవారం నాడు పృశ్చకులను ఆలయ ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు సత్కరించారు. ఈ సందర్భంగా ఈఓ చైర్మన్‌లు ప్రసంగిస్తూ ఇంతమంది పండితుల ఆశీర్వాదాలతో విజయవాడ నగరప్రజలు సుఖసంతోషాలతో కొనసాగాలన్నారు. శ్రీ కనకదుర్గమ్మవారి వైభవం, కీర్తిమహిమలు ఈ కార్యక్రమంతో ద్విగుణీకృతమైనాయన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ ప్రసంగిస్తూ అమ్మవారి ఆలయం నుండి నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముప్పైకి పైగా ఆశువులు, 10 దత్తపదులు, 10 వర్ణనలు, 10 సమస్యలతో సాగిన ఈ మహాశతావధానంతో విజయవాడ సాంస్కృతిక రాజధాని అనే నానుడిని మరోసారి తేటతెల్లమయిందని, ఇంతటి విశిష్ట కార్యక్రమం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రబుత్వమునకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. దుర్గమ్మ వారి ఆలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జన్మధన్యం అయిందని అన్నారు. ఈ సందర ్భంగా అవధాని వారికి ఘనంగా సత్కారం జరిగిం. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు, దేవస్థానం ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.




ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మకు ఘనసత్కారం చేసి దుర్గమ్మ జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

# ఇళ్ల పేరుతో పేదలను అప్పులపాలుచేసిన సిఎం జగన్

## - ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, మార్చి 1, ప్రభాతవార్త :** సమాజమే దేవాలయం, పేదలే దేవుళ్ళు అంటూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు రాజకీయాల్లో పెను మార్పులు, సంస్కరణలు తీసుకువచ్చారని, నేడు వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో కొత్త రికార్డు సృష్టిస్తూ పేదల్ని అప్పులపాల్జేశారని, పేదలు మరింత నిరుపేదలుగా మార్చివేసిన ఈప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పితీరాల్సిందేనని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, రాష్ట్ర టిడిపి గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె రాజ్యలక్ష్మి, జిల్లా అధికార ప్రతినిధులు తాళ్ళూరి వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి ఎస్‌టి సెల్ అధ్యక్షులు మొగిలి శ్రీనివాసరావు, అనుమంచిపల్లి మాజీ సర్పంచ్ యానాల గోపీచంద్, నూజివీడు పార్టీ పరిశీలకులు గింజుపల్లి రమేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి డేవిడ్, నియోజకవర్గ సీనియర్ నాయకులు సంకా వెంకట్రావు, సంకా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో రఘురామ్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఏడాదికి 5 లక్షల వంతున మొత్తం 25 లక్షల ఇండ్లు నిర్మించి ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి మాటతప్పి, మడెం తిప్పి తన వైఖరిని తానే నిరూపించుకున్నారని విమర్శించారు. గృహాలు నిర్మించుకోపోతే పట్టాలు రద్దుచేస్తామని బెదిరించి బ్యాంకుల ద్వారా పేదల చేత బలవంతంగా అప్పులు చేయించారని ఆరోపించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు మాజీమంత్రి నెట్టెం రఘురామ్, పక్కన బిసి మహిళానేత, కౌన్సిలర్ రామలక్ష్మి, రాష్ట్ర నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, పార్టీ నేతలు





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి సోదరులు కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి జన్మదిన సందర్భంగా విశాఖపట్నం సీతమ్మధార కెవిఆర్ ఎస్టేట్స్ ఆఫీసు వద్ద జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అంనతరం కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ నా సోదరుడు అంటే నాకు ప్రాణం అని మీకు అందరికీ తెలిసిందే నా తమ్ముడు నిండు నూరేళ్ళు ఆయురాగ్యాలతో ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈ పుట్టిన రోజు వేడుకలలో పలువురు ప్రముఖ వ్యాపార వేత్తలు, అభిమానులు కెవిఆర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఇళ్ల పట్టాదారులకు పూర్తి స్థాయి భద్రత, సర్వహక్కులు ప్రభుత్వం కల్పించింది

### కోటపాడులో ఇంటిస్థల హక్కు పత్రాలు పంపిణీ



8లో

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### ఈనెల 20వరకు నిర్వహణ -పకడ్బందీగా ఏర్పాట్లు



8లో



## ఆడారి ఆనంద్‌కుమార్ సొంత నిధులతో బాధితులకు పెన్షన్లు అందజేత





8లో

## పద్మనాభ నగర్‌లోని టిడ్కో ఇల్లులను పరిశీలించిన ఆడారి



8లో

## రాష్ట్రాన్ని అప్పులు పాలే కాదు నవ్వుల పాలు కూడా చేసిన ఘనత జగన్‌రెడ్డిదే...



### టీడీపీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు వెల్లడి

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని అప్పులు పాలే కాదు నవ్వుల పాలు కూడా చేసిన ఘనత జగన్‌రెడ్డిదే అని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుషికొండపై నిర్మించిన భవనం దేనికి వినియోగిస్తారో చెప్పలేని పరిస్దితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని అన్నారు. 450కోట్లతో నిర్మించిన కట్టడంపై గోప్యత ఎందుకు డిఫెన్స్ కు సంబంధించి నిర్మించే భవనాలపై మాత్రమే గోప్యత వుంటుందని అన్నారు. 200కోట్ల హరిత ప్రాజెక్ట్‌ను కూల్చేశారు గడిచిన నాలుగేళ్ళుగా బుషికొండకు నిర్బంధం కొనసాగింది అక్కడ జరిగే నిర్మాణం దేనికని మిగతా 8లో

## అభివృద్ధి నా ఎజెండా-ప్రజా శ్రేయస్సు నా ఆకాంక్ష అంటున్న అవంతి

### భీమిలి నియోజకవర్గం-భీమిలి మండలం-1-3-2024-శుక్రవారం



12లో

## కొణతాల అడ్డాలో తమ్ముళ్ల హల్‌చల్

### పీలాకే సీటు ఇవ్వాలంటూ వినూత్న నిరసన



8లో


## కెజిహెచ్ భవనగర్‌లో చేరితే...

### వృద్ధులకు అందని మెరుగైన వైద్యం.. రాత్రివేళల్లో ఉండని ప్రభుత్వ వైద్యులు... ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు పిజిలే దిక్కు...



8లో

## సింహాచలంలో భక్తులకు తప్పిన ప్రమాదం -కేశఖండనశాలలో ఊడిన పై కప్పు పెచ్చు



8లో

## విశాఖ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో డిఫెన్స్ శాఖ మంత్రికి వినతులు

8లో

## వీఎంఆర్‌డిఏ అభివృద్ధిలో నా మార్క్ చూపిస్తా...

### నూతన ఛైర్మన్ చంద్రమౌళి



8లో

## రైతులకు పట్టాదారుల పాస్ పుస్తకాలు అందజేసిన డిప్యూటీ సీఎం బూడి

### బొయలకింతాడ గ్రామంలో 980 జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పట్టాలు



## వైసీపీ వర్సెస్ వైసీపీ రసకందాయంలో యలమంచిలి రాజకీయాలు

8లో

## 39,773 మందికి రూ.26.54 కోట్ల విద్యా దీవెన

### కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



12లో

## సాటిలేని మేటి నాయకుడు మన బూడన్న

### లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు -సమస్య ఎక్కడుందో వెతికి మరీ పరిష్కరించే నైజం -నిరుపేదల కంట కన్నీరు లేకుండా చూడటమే ఆయన లక్ష్యం



12లో

## నకిలీ తుపాకులు, కత్తులతో బెదిరించి వసూళ్ళు

8లో

## పద్మనాభ నగర్‌లోని టిడ్కో ఇల్లులను పరిశీలించిన ఆడారి

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

టిడ్కో గృహ సముదాయాలను జీవీఎంసీ కో ఆప్షన్స్ సభ్యులు బెహరా భాస్కరరావుతో కలిసి వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. శనివారం లబ్ధిదారులకు ఈ ఇల్లులను అప్పగించనున్న నేపథ్యంలో గృహ సముదాయాల్లో ఉన్న సదుపాయాలపై ఆధికారులు కాంట్రాక్టర్‌లను ఆరా తీసారు. గృహప్రవేశం చేసే లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వారిని ఆదేశించారు. గృహ సముదాయాలు ప్రారంభో త్సవ సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీసు శాఖకు సూచించారు. ఈకార్యక్రమ ంలో స్థానిక వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆడారి ఆనంద్‌కుమార్ సొంత నిధులతో బాధితులకు పెన్షన్లు అందజేత

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆన ంద్‌కుమార్ ప్రతినెల ఇస్తున్న పెన్షన్లను శుక్రవారం ఉదయకం ఆయన స్వాయంగా తన చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. 92వ వార్డు 9మదికి 21వేల 500 రూపాయలను, 91వ వార్డు 16మందికి 46వేలు రూపాయలను, 90 వార్డు 7గురుకు 21వేల రూపాయలను ఆయన అందజేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ప్రభుత్వం పరంగా పెన్షన్లు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ విషయమే కలెక్టర్‌తో కూడా మాట్లాడటం జరిగిందని ఆయన బాధితులకు తెలియజేశారు. ప్రభుత్వపరంగా పెన్షన్లు వచ్చేంతవరకు ఏదావిధిగా నా సొంత నిధులతో మీకు పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈసందర్భంగా ఆయన పెన్షన్ దారులతో మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆయా వార్డుల వార్డుల కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జులు మండలపార్టీ అధ్యక్షులు, సచివాలయొం కన్వీనర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సీపీ అభిమానులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాదారులకు పూర్తి స్థాయి భద్రత, సర్వహక్కులు ప్రభుత్వం కల్పించింది

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇంటి స్థల హక్కు పత్రాలను పూర్తి స్థాయి భద్రత సర్వ హక్కులు ప్రభుత్వం కల్పించి సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారమే పేదల సొంత ఇంటి కల నెరవేర్చి ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. కె కోటపాడులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగింది ఉపముఖ్యమంత్రి పాల్గొని పలువురికి ఇంటి స్థల హక్కు పత్రాలను పంపిణీ చేశారు. 435 మందికి మంజూరు అయినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, రెవెన్యూ అధికారులు స్థానిక నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

## వీఎంఆర్‌డిఎ అభివృద్ధిలో నా మార్క్ చూపిస్తా...

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

వీఎంఆర్‌డిఎ అభివృద్ధిలో నా మార్క్ చూపిస్తాను అని నూతన చైర్మన్ సనపల చంద్రమౌళి పేర్కొన్నారు. ఆయన విఎంఆర్‌డిఏ నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సిరిపురంలో గల వుడా చిల్డ్రన్స్ ఏరినాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన కష్టానికి తగిన గుర్తుంపు వచ్చింది అని సంతోషం వ్యక్తం చేశారు తాను వారుడ స్థాయి నుంచి కష్టపడి వైసీపీలో ఈ స్థాయికి చేరుకున్నానున అన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి అప్పగించిన బాధ్యత సమర్థంగా నిర్వహిస్తాను అని తెలిపారు. వైసీపీనీ వచ్చే ఎన్నికలకు సమాయత్తం చేస్తాము అన్నారు రాజధాని వస్తున్న నేపథ్యంలో విశాఖ అభివృద్ధికి అవకాశం కల్పించారు అన్నారు. వీఎంఆర్‌డిఎ ఆధ్వర్యంలో నాలుగు వేల ఎకరాల్లో జగన్ అన్న ఇళ్లు నిర్మాణం జరుగుతుంది పేదలకు ఇల్లు అందేలా కృషి చేస్తాను అని పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సనపల చంద్రమౌళికి గ్రీటింగ్ తెలిపారు. అనంతరం గ్రంథాలయ చైర్మన కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ విఎంఆర్‌డిఏ ద్వారా విశాఖలో ఎంతో అభివృద్ధి జరుగుతోంది. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలో జీవీఎంసీ ఏర్పాటు చేసశారు అని గుర్తు చేశారు. చంద్ర మౌళి హయాంలో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ మాట్లాడుతూ వైసీపీ లోపలు పదవులు విజయవంతంగా నిర్వహించారు వైసీపీలో సామాజిక న్యాయం పెద్ద పీట వేశారు అన్నారు. వైసీపీ మహిళా జోనల్ ఇంచార్జి పీలా వెంకటలక్ష్మి మాట్లాడుతూ వైసీపీలో కర్యకర్తలకు సముచిత స్థానం ఇస్తారు. అని కొనియాడారు. ఈకార్యక్రమంలో వైకాపా మహిళా అధ్యక్షురాలు కృపాజ్యోతి ఎస్సీ ఎల్ కార్యదర్శి బోని శివరామకృష్ణ రాజుశేఖర్, కార్పొరేటర్లు వంశీరెడ్డి సారిపల్లి గోవిం ద్ అధిక సంఖ్యలో వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకు ముందు అతిధులు వైసీపీ నేతలు కార్యకర్తలు నూతన చైర్మన్ సనపల చంద్రమౌళికి శాలువాలు పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు.

## రాష్ట్రాన్ని అప్పులు పాలే కాదు నవ్వుల పాలు కూడా చేసిన ఘనత జగన్‌రెడ్డిదే...

7వ పేజీ తరువాయి..

మాట్లేక్గా అడుగుతున్నా శుక్రవారం వరకు సమాధానం చెప్పలేదు అని అన్నారు. సీఎం క్యాంప్ ఆఫీస్ కని ఓ మంత్రి అంటారు. ఇంతకీ ఏ మంత్రి మాటలు నమ్మాలి అని అన్నారు. ప్రక్క రాష్ట్రాల దగ్గర నవ్వుల పాలయ్యే పరిస్థితి ఋషికొండను తొలిచేసి గోడలు కట్టారు. గీతం గోడలు కొట్టారు అందుకే జగన్‌ని సైకో సీఎం అంటున్నాం ఇది ముమ్మాటికి అధికార దుర్వినియోగం చేయడమే అని అన్నారు. ఢిల్లీ లో 800కోట్లతో ప్రగతి భవన్ కట్టారు. ఋషికొండపై 450కోట్లతో ప్రగతి భవన్ కట్టారు. ఋషికొండపై 450కోట్లతో ఏం కట్టారు అని ప్రశ్నించారు. మీడియాను ఎందుకు అనుమతించటంలేదో ప్రభుత్వం చెప్పాలి అని ప్రశ్నించారు.

## కొణతాల అడ్డాలో తమ్ముళ్లు హాల్‌చల్

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

అనకాపల్లి నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీల రాజకీయాలు రసవత్తరంగా మారాయి. దేశను కంచుకోటలాంటి అనకాపల్లి జనసేన పార్టీ తన్నుకుపోవడం తెలుగు తమ్ముళ్లకు మింగుడుపడడం లేదు అని, జనసేన మిత్రపక్షం కనుక ఏలోల సర్దుబాటు ఉండేదని జనసేన నియోజకవర్గం ఇన్చార్జి పరుచూరి భాస్కరరావుకు ఇస్తే బాగుండేదని దేశం వర్గాల భావన కానీ అక్కడ కొణతాల రామకృష్ణ కావడం వలన ససేమిరా అంటున్నారు కొణతాల మంత్రిగా ఉన్నప్పుడు పార్టీ కార్యకర్తలకు పెట్టిన ఆక్రమ కేసులు తమ నాయకుడు మరిచిపోయినా తామింకా మరువలేదని ఈ విషయంలో ఎవరేం చెప్పినా తామేం చేయాలో తమకు తెలుసునని బాహాటంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గం ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ జిల్లా పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగజగదీష్ చెప్పినా వీరి మాత్రం తగ్గేదెలే అంటున్నారు ఈనేపథ్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు విసృత్త నిరసన తెలిపారు. కొణతాల అడ్డా అయిన గవరపాలెంలో సంతోషిమాత ఆలయం వద్ద వందలాది కొబ్బరి కాయ కొట్టి నిరసన తెలిపారు. పీలాకే టికెట్ ఇవ్వాలని చంద్రబాబు తన నిర్ణయాన్ని మార్చుకోవాలని జై పీలా అంటూ నినాదాలు చేశారు. మరోవైపు కశింకోట మండలంలో కూడా ఇదే స్థాయిలో అసంతృప్తి కనిపిస్తుండడంతో ఇరు పార్టీల నాయకులు తలలు పట్టుకుంటున్నారు.

## సింహాచలంలో భక్తులకు తప్పిన ప్రమాదం కేశఖండనశాలలో ఊడిన పై కప్పు పెచ్చు

సింహాచలం మార్చి1ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానంలో కేశఖండనశాలలో భక్తులకు త్రుటిలో ప్రమాదం తప్పింది. తలనీలాలు సమర్పించే గదిలో పై కప్పు నుంచి పెచ్చు ఊడి పడింది. అయితే ఆ సమయంలో అక్కడ భక్తులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం తెలిసిన వెంటనే ఈవో శ్రీనివాస్‌మూర్తి ,కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరాజు బృందం కేశఖండన శాలకు వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. భవనం పై భాగంలో తలనీలాలు అందించేందుకు ఆ చెమ్మకు స్లాబ్ తడిచిపోవడం వల్ల పెచ్చులు ఊడినట్లు అధికారులు గుర్తించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దేవస్థానం అధికారులకు ఈవో ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న భవనాన్ని ఖాళీ చేసి, క్యూలైన్లు ఉన్న భవనంలో తలనీలాలు సమర్పించుకునేలా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆ భవనాన్ని పరిశీలించారు. అక్కడ మరుగుదొడ్ల ,తాగునీరు కూడా ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులు సూచించారు.

## ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి జిల్లాలోని 93పరీక్షా కేంద్రాల్లో 82,776 మంది పరీక్షలు హాజరుకాన్నున్న విద్యార్థులు జిల్లాలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 40,892(బాలురు 21693, బాలికలు 19,181) ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ విద్యార్థులు 41,892 మంది) పరీక్షలు రాయనున్నారు. ప్రతీ కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ డిపార్ట్‌మెంటల్ అధికారిని, ఇంకా జిల్లావ్యాప్తంగా తనిఖీలకు ఐదు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మార్చి 1 నుంచి 20వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష హాల్‌టికెట్లను తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాల్సి వుంటుంది.హాల్ టికెట్‌తో పాటు తమ కాలేజ్ ఐడీ కార్డు ను కూడా పరీక్షలకు తీసుకుని వెళ్లాలి పరీక్షలు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు కాబట్టి విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందుగానే చేరుకోవాలి పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు. పరీక్ష హాల్‌లోకి బ్లూ లేదా బ్లాక్ ఇంక్ పెన్నులు మాత్రమే వాడాలి. విద్యార్థులు క్యాలిక్యులేటర్లు సెల్‌ఫోన్ స్మార్ట్ వాచ్ లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకుని వెళ్లకూడదు. పరీక్షా కేంద్రాల్లో నిర్ణయించిన సీట్లలో మాత్రమే విద్యార్థులు కూర్చుని పరీక్షలు రాయాలి మార్చి ప్రాక్టీస్ కోసం సెప్టెంబర్‌లో ప్రాక్టీస్ పరీక్షలను నిర్వహించాయనున్నారు సెక్షన్ 25 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

## విశాఖ డెవలప్మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో డిఫెన్స్ శాఖ మంత్రికి వినతులు

### ఉత్తరాంధ్రా అభివృద్ధిపై వినతులు సమర్పణ-వైజాగ్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షుడు సింబోసిస్ నరేష్‌కుమార్

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం డిఫెన్స్ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ విశాఖను సందర్శించడానికి వచ్చిన నేపధ్యంలో వైజాగ్ డెవలప్మెంట్ కౌన్సిల్ తరఫున కేంద్ర శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మర్యాదపూర్వకంగా కలిసి విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంతాల అభివృద్ధి గురించి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం అరకు, పాడేరు పరిసర ప్రాంతాల అభివృద్ధి మరియు వాల్తేరు ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ప్రపోజల్స్) పెట్టడం జరిగిందని వైజాగ్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో (ప్రపోజల్స్)పెట్టడం జరిగింది. ప్రైవేటు సంస్థలు పెట్టడానికి ఇబ్బందులు పడుతున్నారని వివరించడం జరిగింది. ఎనాక్ సర్కార్,ఎనాక్ వర్ధనా,ఎనాస్ సాధనా, ఎన్.ఎస్.టి.ఎల్, షిప్ యార్డ్, నేవల్ డాక్‌యార్డ్, నేవీ వంటి శాఖలలో ఇబ్బందులను త్వరితగతిన శానుకూలంగా స్పందించి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మేము అనేక రంగాల సమస్యలను కేంద్ర డిఫెన్స్ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కు తెలియజేయడం జరిగిందని వైజాగ్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షుడు సింబోసిస్ నరేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కెజిహెచ్ భవనగర్‌లో చేరితే...

జ్ఞానాపురం, మార్చి 1, ప్రభాతవార్త

భవనగర్ అంటే రోగులు వణికిపోతారు. ఈ వార్డులో చేరితే నూకలు చెల్లుతాయన్న భయం రోగుల్లో నెలకొంది. రోగుల భయంతో పాటు అక్కడ వైద్యం కూడా అంతంత మాత్రమే. సగటున ఈ వార్డులో చేరిన వారిలో సగం మంది మరణిస్తున్నారు. ఎందుకిలా జరుగుతుందంటే వైద్యుల సేవల నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్తితిలో వైద్యులు అంగీకరించడం లేదు. కార్పోరేట్, ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరి రోగం ముదిరించుకుని చివరి దశలో ఆసుపత్రికి తేవడంతో ఇలా అనేక మంది మరణిస్తున్నట్టు వైద్యులు సెలవిస్తుంటారు. ఇలా ఆసుపత్రిలో జరిగే మరణాలపై ఎలాంటి దర్యాప్తులు ఉండటం లేదు. ఈ తరహా మరణాలకు నిలయమే మన కెజిహెచ్. ఈ ఆసుపత్రి ఉత్తరాంధ్ర ప్రజలకు ఆయువు పట్టుగా ఉన్న ఆసుపత్రి. పేదలకు కల్పతరువుగా ఉండాల్సిన ఈ ఆసుపత్రి వైద్య సేవల లోపంతో రోగులకు శాపంగా మారిందన్న ఆరోపణలు రోగులు చేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. కెజిహెచ్ ఆసుపత్రిలో భవనగర్ వార్డు ఇన్‌సెంటివ్ కేర్ (ఐసియు) యూనిట్‌గా ఏర్పాటైంది. రోగులు అత్యవసర వైద్యం కోసం ముందుగా ఇక్కడే వైద్యులు చేర్పిస్తుంటారు. కొద్దిగ కోలుకున్న తరువాత రోగులకు సంబందిత వార్డులకు తరలిస్తుంటారు. కాని ఈ వార్డులో చేరితే బయటకు రావడం కష్టమనేది చేరిన వారి బందువులను అడిగితే ఇట్టే చెబుతారు. అలాగే లోపలికి వెళ్లిన రోగులను స్మశానాలకు తరలించేందుకు సిద్దంగా శవాల ఆంబులెన్స్‌లు కూడా అక్కడే సిద్దంగా ఉంటాయి. ఈ వార్డులో చేరిన రోగుల్లో అత్యదికంగా రాత్రి 11 గంటల నుంచి తెల్లారి 5 గంటల లోపు ఆయువు మూడుతుంది. ఎందుకంటే ఈ సమయంలో ప్రభుత్వ వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. పిజి వైద్య విద్యార్థులే వైద్యం అందిస్తున్నారు. వీరికి వచ్చీరాని వైద్యం అందిస్తున్నారన్న బలమైన ఆరోపణలు రోగుల బందువులు చేస్తున్నారు. సాదారణంగా 60 ఏళ్ల పైబడిన రోగులు ఈ వార్డులో చేరితే వారికి భవనగర్‌లో వైద్యం అందడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. రోగులకు ఊపిరి అందడం లేదని, గుండెవేగం పెరిగిందని, బయటకు చెప్పలేని బాధలు అనుభవిస్తున్నామంటూ రోగులు చెబుతున్నా పిజి వైద్యులు అంతగా స్పందించడం లేదని పలువురు చెబుతున్నారు. కొంతమంది రోగులకు మల్టీ ఆర్గాన్స్ (పలు అవయవ భాగాలు) సమస్య ఉత్పన్నమైతే వైద్యులు వారివైపు చూడటం లేదనేది బాదితులు ఆవేదన. ఒకవైళ ఎవరైనా వైద్యంపై అవగాహన ఉన్న వారు వైద్యులను ప్రశ్నిస్తే రోగికి కాలేయం, కిడ్నీల్లో సమస్య ఉంది, ఈ సమస్యలు ఉంటే ఊపిరి తీసుకోవడం కష్టం అందువల్ల ఈ రాత్రికి బతికితే రేపు పెద్ద వైద్యులు వస్తారు, వారికి చెప్పమని పిజి వైద్యులు రోగుల బందువులకు ఉచిత సలహా ఇస్తున్నారని బాదితులు చెబుతున్నారు. తెల్లారేసరికి ఈ తరహా రోగులు మరణిస్తున్నట్టు వారు చెబుతున్నారు. వాస్తవానికి వెంటిలేటర్ సహాయంతో రోగిని ఆదుకోవాలంటే కొంతమంది పిజి వైద్యులు ఒకసారి వెంటిలేటర్ రోగికి ఎక్కిస్తే ... అనుకోకుండా ఎక్సిడెంట్ కేసుల్లో యువత వస్తే వారిని కాపాడే పరిస్థితి ఉండదని, అందుకే రోగికి వెంటిలేటర్ అందించే పరిస్తితి లేదని తేల్చి చెప్పేస్తున్నట్టు బాదితులు చెబుతున్నారు. ఇలా కాస్త వృద్ధులు ఈ వార్డులో చేరితే ఇక వారికి మరణమే శరణ్యమయ్యే పరిస్తితి ఏర్పడుతుందన్న ఆవేదన వ్యక్తమవుతుంది. మరునాడు ఉదయం ఫ్రెష్‌గా ఉద్యోగ వైద్యులు రావడంతో ఎంతమంది రాత్రి మరణించారన్న నివేదిక సూపరంటెండెంట్‌కు పంపించడంతో ప్రభుత్వ చీఫ్‌ల పనులు పూర్తవుతున్నట్టు తెలుస్తుంది. రాత్రి విధుల్లో ఉండాల్సిన వైద్యునికి కొన్ని సందర్భాల్లో రాత్రి జరిగిన మరణాలపై సమాచారం కూడా ఉండటం లేదని తెలుస్తుంది. మరణాలపై ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో చస్తేపోతారన్న బావన వైద్యుల్లో నెలకొందన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకవేళ కలెక్టర్, ఇతర పెద్దలు ప్రశ్నిస్తే వృద్ధాప్యం, మల్టీ ఆర్గాన్స్ ఫైయిల్యూర్, ప్రైవేటు వైద్యం చేయించుకుని చివరిదశలో కెజిహెచ్‌లో చేరడం, ఇక వైద్యం అందించే స్థాయి దాటిందన్న కారణాలు వ్యక్త పరిచి తప్పించుకునే పరిస్థితి నెలకొంటుందని కెజిహెచ్‌లోని కొంతమంది వైద్యులే బహిరంగంగా చెబుతున్నారు. ఈ పరిస్తితి మారాలి. సాదారణంగా మల్టీ ఆర్గాన్స్ సమస్యలు వృద్ధాప్యంలోనే వెంటాడుతాయి. వారికి మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు నిలపాల్సిన బాధ్యత వైద్యులపై ఉంది. వృద్ధాప్యం ఆవహించిందన్న సాకును చూపి ప్రాణాలు కొట్టుకుంటున్నా మెరుగైన వైద్యం అందించకపోతే ప్రాణాలు పోతాయన్న వాస్తవాన్ని ప్రభుత్వ వైద్యులు గుర్తించాలి. సూపరంటెండెంట్ కూడా రాత్రి వేళల్లో ఐసిసియు వార్డుల్లో పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. ఇతర వైద్యాదికారులు కూడా రాత్రి వేళల్లో ఉండాల్సిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఎలా వైద్యం అందిస్తున్నారన్న దానిపై పూర్తి పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉంది. భవనగర్‌వార్డులో జరుగుతున్న మరణాలపై రోజూవారి పర్యవేక్షణ చేపట్టడం ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించే అవకాశాలు ఏర్పడనున్నాయి.

## వైసీపీ వర్సెస్ వైసీపీ రసకందాయంలో ఎలమంచిలి రాజకీయాలు

### ఎమ్మెల్యే కన్నబాబుపై కుట్ర అధిష్టానంకు మస్కా

విశాఖపట్నం, మార్చి 1 ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గంలో అధికార పార్టీ రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. ఎన్నికల వేళ కలిసి పనిచేయాల్సిన నాయకులు తొడ కొడుతూ వర్గపోరుకు దిగుతున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కన్నబాబు, పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ వర్గాలు నేటికి ఎడముఖం పెడముఖంగానే ఉన్నారు. పార్టీ అధిష్టానం అప్పగించిన ప్రతి కార్యక్రమం శత శాతం పూర్తి చేసిన ఎమ్మెల్యేలలో కన్నబాబు జిల్లాలో ప్రథములుగా నిలిచారు. పార్టీ నిర్వహించిన అనేక సర్వేలలో ఎమ్మెల్యే కన్నబాబుకు అనుకూలంగా నివేదికలు వచ్చాయి. ఎమ్మెల్యే కన్నబాబు సీటు తనకి కావాలని మంత్రి అమర్ కోరినా జగన్ నిరాకరించారు. మళ్లీ కన్నబాబుకి సీటు ఇవ్వడానికి జగన్ మొగ్గు చూపారు. దీంతో ఖంగుతిన్న ప్రసాద్ వర్గీయులు ఒక కుట్రకు తెరతీశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగా ఆయన ప్రతిష్టపై బురద చల్లడం, ఏదేదో జరిగిపోతుందంటూ ఆందోళనకు దిగడం చేస్తున్నట్లు ఎమ్మెల్యే వర్గీయుల ఆరోపణ, ఇటీవల సెజ్ కంపెనీల్లో ఇరువర్గాల గొడవ ఈ నేపథ్యంలోనే జరిగినట్లు తెలుస్తోంది. ఒక పథకం ప్రకారం ఎమ్మెల్యే కన్నబాబుపై వ్యూహాత్మకంగా దాడి చేస్తున్నట్లు పార్టీ వర్గాలే అంటున్నాయి. ఎమ్మెల్యే కన్నబాబు, బొడ్డేడ పరస్పరం వేదికలపై ఆలింగనాలు చేసుకోవడం, కన్నబాబు విజయానికి అంతా కృషి చేయాలని ప్రసాదు చెప్పడం ఇవన్నీ డ్రామాలా? ఆరు నెలలు క్రితం కన్నబాబుతో కనిపించని అవినీతి ఇపుడెందుకు కనిపిస్తుంది? జిల్లాలో ఏ నియోజకవర్గంలో అయినా గ్రూపులు, వర్గాలు ఉంటే వాటిని చక్కదిద్దాల్సిన బొడ్డేడ యలమంచిలి విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారు. అంటే ఎమ్మెల్యే వర్గీయులు ఆరోపిస్తున్నట్లుగా తెర వెనుక పాత్ర పోషిస్తున్నది బొడ్డేడ యేనా? నియోజకవర్గంలో అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ గెలుపు సాధిస్తే ఆ క్రెడిట్ బొడ్డేడ దే కదా మరెందుకు ఆ దిశగా ఆయన కదలడం లేదు? అంటే పార్టీ బలోపేతం కంటే వర్గపోరే బొడ్డేడకు ముఖ్యమా? ఎన్నో అనుమానాలు, మరెన్నో సందేహాలు పార్టీ శ్రేణులలో ఉన్నాయి. నియోజకవర్గంలో పరిస్థితులు ఇలా ఉండగా పార్టీ అధినేతకు మస్కా కొట్టి ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు తాడేపల్లికి ఫిర్యాదులు చేస్తున్నారు. ఎమ్మెల్యే పట్ల నియోజకవర్గంలోని ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని, పార్టీ కేడర్‌ను ఇబ్బందుల పాలు చేస్తున్నారని, ఆయనకు సీటు ఇస్తే పార్టీ కేడర్ పని చేయదని, ఆయన తప్ప ఎవరైనా సునాయాసంగా విజయం సాధిస్తారట... ఈ విధంగా ఫిర్యాదులు కేంద్ర కార్యాలయానికి చేరుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పార్టీ అధినేత జగన్ ఈ నియోజకవర్గంపై దృష్టి సారించకుంటే మరింతగా ఇక్కడ వర్గ విభేదాలు తారాస్థాయికి చేరుకుంటాయి. జిల్లాలో పక్కాగా గెలుపు సాధించే నియోజకవర్గాల్లో యలమంచిలిది ప్రథమ స్థానం వైసీపీలో వర్గపోరుతో ప్రతిపక్షాలు తన్నుకుపోకముందే మేలుకుంటే మంచిదని పార్టీ వర్గాల భావన.

## రైతులకు పట్టాదారుల పాస్ పుస్తకాలు అందజేసిన డిప్యూటీ సీఎం బూడి


విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకంలో భాగంగా మండలంలోని బోయిలకింతాడ గ్రామానికి చెందిన పలువురికి పట్టాదారు పాస్ పుస్తకాలను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తారువ గ్రామంలో అందజేశారు. కాగా ఈ పథకంలో భాగంగా గ్రామంలో 980మందికి జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పట్టాలు మంజూరు అయినట్లు సర్పంచ్ బూరె బాబురావు తెలిపారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ బూరె బాబురావు ఉన్నారు.

## ఉచితంగా ఇళ్ళు నిర్మిస్తానని పేదలను మోసం చేసారు

### టిడిపి-జనసేన అరకు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి సివేరి దొన్నుదొర

అరకులోయ, మార్చి 1, ప్రభాతవార్త




వైసిపి ప్రభుత్వం గత ఎన్నికల హామీలను అమలు చేయలేదని, ముఖ్యంగా ఏడాదిలో ఐదు లక్షల చెప్పున ఐదు ఏళ్ళలో 25 లక్షల ఇళ్లను ఉచితంగా నిర్మిస్తానని ఎన్నికల సమయంలో హామి ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి పేదలను మోసం చేసారని తెలుగుదేశం, జనసేన అరకు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి సివేరి దొన్నుదొర అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేర్చలేదన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో, మైదాన ప్రాంతంలో పేదలకు ఉచితంగా ఇళ్ళను నిర్మిస్తానని చెప్పి మోసగించినట్లు ఆయన ఆరోపించారు. ఇళ్ళ నిర్మాణం చేపట్టకపోగా, గృహ నిర్మాణం పేరుతో ఇచ్చిన కొద్ది పాటి ఇళ్ళ నిర్మాణాలకు పేదలను అప్పులు పాలు చేసారన్నారు. గృహాలు నిర్మించక పోతే పట్టాలు రద్దు చేస్తామని బెదిరించి మరీ పేదల చేత అప్పులు చేయించి ఇళ్ల కట్టుకునేలా ఒత్తిడి తెచ్చారని చెప్పారు. కాగా ఓటిఎస్ పేరుతో ఎన్టీఆర్, చంద్రబాబు ఉచితంగా ఇచ్చిన ఇళ్ళకు బలవంతంగా పది వేల రూపాయిలు నుంచి 30 వేల రూపాయిల వరకు వైసిపి ప్రభుత్వం వసూలు చేసారని ఆరోపించారు. ఊరికి దూరంగా నివాసయోగ్యం కాని సెంటుపట్టా ఇచ్చారని, నాడు చంద్రబాబు రెండు సెంట్లు చెప్పున ఇస్తే, దాన్ని సెంటుకు కుదించారన్నారు. చం ద్రబాబు ఐదేళ్ళ లో 12 లక్షల నాణ్యమైన ఇళ్ళు ను నిర్మించగా, నేడు జగన్ ప్రభుత్వం పది శాతం కూడా ఇళ్ళ ను పూర్తి చేయలేకపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొములు నాయుడు, పెదలబుడు ఉప సర్పంచ్ పాడి చందు నిర్మల, టిడిపి నాయకులు కిల్లో జగన్ కుమార్, ఒలెక్ మోహన్, దాసు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ తుపాకులు, కత్తులతో బెదిరించి వసూళ్ళు

### వన్‌టౌన్‌లో దండుపాళ్యం ముఠాను నడిపిస్తున్న వైనం -30కేసులలో నేరస్తుడు.. కోర్టు విచారణలో 12 కేసులు

***విశాఖ నగరంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో భాగంగా పోలీసులు రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపుతున్నారు. పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ఆదేశాల మేరకు రౌడీషీటర్ల కదలికలపై దృష్టిసారించి కొరడా ఝుళిపిస్తున్నారు. డమ్మీ తుపాకీలు, కత్తులతో ప్రజలను బెదిరిస్తు రోబరీలు,రేప్‌లు,గంజాయి నేరాలు,దొంగతనాలు, బెదిరింపులకు పాల్పడుతున్న మోస్ట వాంటెడ్ రౌడీషీటర్ దోని సతీష్ అలియాస్ గసగసాలు గత కొన్నాళ్లుగా పోలీసుల కళ్ళు కప్పి తప్పించుకుతిరుగుతున్నాడు.ఈ మేరకు తాజాగా రౌడీషీటర్ గసగసాలను అరెస్టు చేశారు.***

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



విశాఖనగరంలో నకిలీ తుపాకులు, కత్తులను చూపించి బలవంతపు వసూళ్ళకు పాల్పడుతున్న మోస్ట్ వాంటెడ్ రౌడీషీటర్‌ను పోలీసులు అరెస్టుచేసారు. వీటికి సంబంధించిన వివరాలు శుక్రవారంసాయంత్రం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిపి 2 వివరాలను తెలియచేసారు. వన్‌టౌన్ ఏరియా, పంజాజంక్షన్‌కు చెందిన ములగాడ పవన్‌కుమార్ అనే వ్యక్తిని దోని షతీష్ అలియాస్ గసగసాలు, మనోజ్‌కుమార్ అలియాస్ మారీ అనే వ్యక్తులుగత నెల 13వ తేదీన మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ద్విచ క్రవాహనంపై వచ్చి అతడిపై దాడిచేసి దౌర్జన్యంగా ఐఫోన్, 14 సెల్‌ఫోన్లతో పాటు జేబులో ఉన్న రూ.2,500లు తీసుకుని పరారయ్యారు. ఈమేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు అనంతరం శుక్రవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో నిందితులు దోని షతీష్ అలియాస్ గసగసాలుతోపాటు మనోజ్‌కుమార్‌లను అరెస్టు చేసి వారి నుండి 12 సెల్‌ఫోన్లను దొంగిలించిన నగదుతోపాటు డమ్మీ పిస్టల్, ద్విచక్రవాహనంను స్వాధీనం చేసుకున్నారు అనంతరం నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

### మోస్ట్ వాంటెడ్ రౌడీషీటర్ గసగసాల నేరచరిత్ర

ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి చేరిన దోని షతీష్ అలియాస్ గసగసాలు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో యాక్టివ్ రౌడీషీటర్‌గా ఉన్నాడు. ఇతనిపై ఇప్పటివరకు 30క్రిమినల్ కేసులున్నాయి. ఇతనిపై 2015లో వన్‌టౌన్ పిఎస్‌లో రౌడీషీట్ ఒపెన్ చేసి అతని కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. ఏడో తరగతి వరకే చదువుకున్న అనంతరం దోని అలియాస్ గసగసాలు చదువు మానేసి షిప్పింగ్ హార్బర్‌లో చేపలు ప్యాకింగ్‌చేస్తు జీవనోపాధి సాగించాడు. 2013 నుంచి క్రిమినల్‌కేసుల్లో ప్రమేయం అవుతూ రానురాను రాబోరి, కొట్లాటలు, దొంగతనాలు, బెదిరింపులు, గంజాయి, రేప్ కేసుల్లో ఉన్నాడు. రౌడీషీటర్ గసగసాలపై గతంలో ప్రభుత్వం ఒక ఏడాది డిటెన్షన్ ఆర్డర్ ఇచ్చి ఉన్నారు. అంతే కాకుండా వన్‌టౌన్ ఏరియాలో భయంకరమైన దండుపాళ్యం అనేముఠాను తయారుచేసుకుని వారితో నేరాలకు పాల్పడ్డాడు. 2022 మేనెలలో ఆనందపురంలో గంజాయి కేసులో అరెస్టు అయి, గతేడాది మే1న విడుదలయ్యాడు. అప్పటి నుండి పోలీసులకు కనిపించకుండా తిరుగుతూ అనేక నేరాలకు పాల్ప డుతూ వచ్చాడు. ఇతనిపై వన్‌టౌన్ పిఎస్‌లో నాలుగు అరెస్టు వారెంట్లు, ఎంఆర్ పేట పోలీస్‌స్టేషన్లో ఒక అరెస్టు వారెంట్ పెండింగ్‌లో ఉన్నాయి. రౌడీషీటర్ గసగసాలపై మొత్తం ఉన్న 30 కేసుల్లో 12 కేసుల్లో నిర్థోషిగా విడుదలవ్వగా,మూడుకేసుల్లో శిక్షపడింది. ఒక కేసు రాజీ అవ్వగా, ప్రస్తుతం 12 కేసులు కోర్టుల్లో విచారణలో ఉన్నాయి. మిగిలిన రెండు కేసులు దర్యాప్తు జరుగుతున్నాయి.

## ఎన్నికల సమయంలో కేంద్ర పోలీసు దళాలు, లోకల్ పోలీసు సమన్వయం అవగాహన

### జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ

అనకాపల్లి, మార్చి 1, ప్రభాతవార్త



రానున్న సార్వత్ర ఎన్నికల నేపధ్యంలో అనకాపల్లి జిల్లాకు కేంద్ర పోలీసు దళం సిఐఎస్ఎఫ్ కంపెనీ చేరుకున్నది వీరికి అనకాపల్లి పట్టణంలోని జీవీఎంసీ జూనియర్ కాలేజీలో వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రజలు సజావుగా నిర్వహించేందుకు ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసికుంటారని దీనిలో భాగంగా గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్‌లు రూట్ మార్చ్‌లు వాహన తనిఖీలు తదితర విధులు ఎన్నికలు పూర్తయినంతవరకు నిర్వహిస్తారు. ఈసందర్భంగా కేంద్ర పోలీసు దళాలతో జిల్సా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వివిద పరిస్దితులు గురించి ఎన్నికలు అత్యంత పారదర్శకంగా నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఒక టీం లాగ లోకల్ పోలీస్ లతో సమన్వయం చేసుకొని పనిచేయడం గురించి ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమాలు గురించి అవగాహన కల్పించారు. వారికి వసతి సౌకర్యాలు చూపించి లైసెన్‌ఆఫీసర్లను నియమించి ఎటువంటి ఆవసరం ఏర్పడిన వెంటనే తెలియజేయాలని ఈసందర్భంగా వారికి తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి విజయభాస్కరరావు, అనకాపల్లి సభ డివిజన్ డీఎస్పీ వి సుబ్బరాజు, ఏ ఆర్ డీఎస్పీ పి నాగేశ్వరరావు, సీఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అమిత్‌కుమార్, ఎస్ బి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, అనకాపల్లి టైన్ శంకరావు, ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం -మలేషియా ద్వైపాక్షిక వ్యాయామం

విశాఖసిటీ, మార్చి 1 ప్రభాతవార్త



భారతదేశం -మలేషియా ద్వైపాక్షిక వ్యాయామం 3 వ ఎడిషన్ శుక్రవారం నిర్వహించారు. ఇండియన్ నేవల్ షిప్ కిల్తాన్ ,రాయల్ మలేషియా నావల్ షిప్ కెడి లెకిర్ ఈ వ్యాయామంలో పాల్గొన్నాయి. సముద్రం జరిగిన వ్యాయామాల వలన రెండు దేశాలమధ్య స్నేహ సంబంధాలు మెరుగు పరడంతోపాటు హ్యూహాలు ఒకరి నొకరు తెలుపు కొనటానికి ఉపయోగపడుతుందని రెండు దేశాల ఉన్నాతా ధికారులు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో అత్యుత్తమ ఎన్‌సీసీ సాధకులను సత్కారం

విశాఖసిటీ, మార్చి 1 ప్రభాతవార్త



డీజీఎన్‌సీసీ, రక్షణకార్యదర్శి సంయుక్తంగా 10 మంది ఎన్‌సీసీ క్యాడెట్‌లకు ప్రశంసాపత్రాలు ప్రధానం చేశారు. ఎయిర్ సీఎండీ వి.ఎమ్ రెడ్డి ,డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డీడీజీ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ఎన్‌సీసీ డైరెక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డీడీజీ మాట్లాడుతూ ఎన్‌సీసీ విలువలు నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. నాయత్వం, నిస్వార్ధసేవ, విజయానికి యువతపై దాని ప్రభావం గణనీయంగా దోహదపడుతుందని తెలిపారు. సీనియర్ అండర్ ఆఫీసర్ గురుగుబెల్లి ప్రేమ్ కృతిక ఎన్‌సిసి క్యాడెట్‌గా అత్యుత్తమ విజయాన్ని సాధించినందుకు రక్షణ కార్యదర్శి కమెండేషన్ కార్డ్‌ను అందుకుందని అన్నారు. ఆర్మీ ఎస్‌డబ్ల్యు విభాగంలో ఆల్ ఇండియా బెస్ట్ క్యాడెట్‌గా ఎంపికైందని 2023 రిపబ్లిక్ క్యాంప్ (ఆర్‌డీసీ) సందర్భంగా భారతప్రధానమంత్రి నరేంద్రమోడీ ద్వారా పిఎమ్ బ్యాటన్ అండ్ బంగారు పతకాన్ని అందుకున్నారని అన్నారు.

## గణనీయంగా పెరిగినా ఈస్ట్‌కోస్ట్ రైల్వే నాన్ కమర్షియల్ ఆదాయం

జ్ఞానాపురం ,మార్చి 1 , ప్రభాతవార్త

ఈస్ట్‌కోస్ట్ రైల్వే నాన్ కమర్షియల్ ఆదాయం 48 శాతం పెరిగి గత ఏడాది కంటే రూ. 7.61 కోట్లు అదికంగా లాభం ఆర్జించింది. గత ఏడాది ఏప్రిల్ 2023 నుంచి ఫిబ్రవరి 2024 మధ్య కాలంలో ఈ ఆదాయం సమకూరినట్టు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె త్రిపాఠి తెలిపారు. వాల్తేరు డివిజన్ డిఆర్ఎం సురభ్ ప్రసాద్ చూపిన ప్రత్యేక చొరవతోనే ఈ ఆదాయం డివిజన్‌కు సమకూరినట్టు త్రిపాఠి తెలిపారు. శీతలీకరణ లాంజ్‌లు, కోచ్ రెస్టారెంట్, బైక్ రెంటల్, వందేబారత్ రైళ్లపై అడ్వటైజ్‌మెంట్ తదితర మార్గాల ద్వారా ఈ ఆదాయం సమకూరినట్టు ఆయన తెలిపారు. కోచ్ రెస్టారెంట్‌లు డివిజన్‌లోని మరికొన్ని స్టేషన్‌లలో ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. అమృత్ స్టేషన్‌లలో వసతులు మరింతగా మెరుగుపరుచనున్నట్టు ఆయన తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్‌లో విశాఖలో కోచ్ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేసినట్టు అనరంతం అక్టోబరులో ఒడిస్సా రాయగడలో కూడా కోచ్ రెస్టారంట్ ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరిన్ని నూతన పోకడలతో డివిజన్ ఆదాయం మరింతగా పెంచేందుకు డిఆర్ఎం కృషి చేయనున్నట్టు ఆయన తెలిపారు.

# 3న పీవీపై నాలుగు మంచి మాటలు

## ఆధ్వర్యంలో వైజాగ్ బ్రహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ



విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు కు కేంద్ర ప్రభుత్వం భారతదేశ అత్యున్నత పుష్కారం భారతరత్న ప్రకటించిన శుభ సందర్భంగా ఆదివారం ఉదయం 11గంటలకు హోటల్ దస్పల్లాలోని దర్శిని హాల్లో ఏర్పాటు చేసిన సభలో ఆయన గురించి నాలుగు మంచి మాటలు కార్యక్రమంను వైజాగ్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతుందని కార్యక్రమం నిర్వహణ కమిటీ కన్వీనర్ పి వి నారాయణ తెలియజేశారు. పీవీ నరసింహారావు బహు భాషా కోవిదులని ప్రధానిగా భారతదేశంలో ఆర్థిక సంస్కరణలును తీసుకొచ్చి ప్రపంచ దేశాల్లో ఇండియాను సమోన్నత స్థానంలో నిలిపిన గొప్ప వేధావి అన్నారు. ఈసందర్భంగా నిర్వహిస్తున్న ఆలుగు మంచి మాటలు కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు లోక్సభ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ రామకృష్ణ సు ప్రీంకోర్టు డిజిగ్నేటెడ్ సీనియర్ న్యాయవాది జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు శాషనమండలి మాజీ సభ్యులు గిడుగు రుద్రరాజు సెంచూరియన్ విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య జిఎస్ఎన్ రాజు పీవీ మనుమడు ఎన్ వి సుబాష్, రాష్ట్ర బ్రహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ సీనియర్ న్యాయవాది కె వి రామ్మూర్తి, ఏయూ విశ్రాంత ఆడిషనల్ ఎస్పీ టిఎస్ఆర్ ప్రసాద్ కేజీహెచ్ డిప్యూటీ సూపరిటెండెంట్ ఆచార్య డాక్టర్ ఐ వాణి ప్రముఖ రాజకీయ నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు ఈకార్యక్రమానికి పీవీ నరసింహారావు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాల్సిందిగా పి వి నారాయణ కోరారు.

# విద్యార్థులు యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

## కస్టమ్స్ డిప్యూటీ కమిషనర్ ఎం.రవిశంకర్

జగదాంబ, మార్చి 1,ప్రభాతవార్త



విద్యార్థులు యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని కస్టమ్స్ డిప్యూటీ కమిషనర్ ఎం.రవిశంకర్ పేర్కొన్నారు. జివిఎంసి 26వ వార్డు మధురానగర్ జివిఎంసి పాఠశాలలో హిమ హిమాన్యు టేరియన్, ఆదిత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిరోధకంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన రవిశంకర్ పాట్లాడుతూ మంచి స్నేహంతో మంచి మార్గంలోనడిస్తేజీవితం సాఫీగా సాగుతుందని, విద్యార్థి దశనుంచే సామాజిక సేవను అలవర్చుకోవాలన్నారు. చెడుమార్గంలో నడిస్తే జీవితం సర్వనాశనం అవుతుందన్నారు ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, హిమ హ్యుమని టేరియన్ అసోసియేషన్, సోషల్వర్క్ స్టూడెంట్స్ కి మెడల్స్ తో సత్కరించారు. ఈకార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.ఎస్.నాయుడు,సింహాద్రి టిఎంటి డైరెక్టర్ వి.వి.కృష్ణారావు, హిమ హ్యుమాని టేరియన్ గౌరవ అధ్యక్షులు నరవరాంబాబు, అధ్యక్షులు డా.సరగడం సురేష్, ఆదిత్య కాలేజ ప్రిన్సిపాల్కదారికుమార్, ఎన్ఎస్ఎస్ లెక్చరర్ భాస్కర్,హిమ ఫౌండర్ టివిడి దాస్, ఘోషా ఆసుపత్రి సీనియర్ హెడ్ నర్స్ కుప్పిలిమణి, సుకంకాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అనువాదకునికి అభినందనలు



విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

కేంద్ర మత్స్య పశుగణ పాల ఉత్పత్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఉత్పాదక మండలి వారు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ మత్స్య వ్యవస్థాపక రంగంలో మార్కెట్ మెలుకవలు అనే అంశంపై ఆంధ్ర యూనివర్సిటీ వైయస్సార్ మూర్తి స్టేడియంలో నిర్వహించిన డిసిమినేషన్ వర్క్షాప్కి డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వం డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర అనువాదికలుగా డాక్టర్ జి విజయప్రతాప్ అనువాదికలుగా ఎన్నికై బాధ్యత చక్కగ నిర్వహించినందకు డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు వైస్ పిన్సిపల్ డాక్టర్ పి జయ ఐ క్యు ఏసీకోఆర్డినేటర్ డాక్టర్ రవిబాబు ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ డాక్టర్ పి ఉమామహేశ్వరరావు, శామ్యుల్ దేవిడ్రాజ్ బి లక్ష్మి ఆయనను అభినందించారు. ఈడీసిమినేషన్ వర్క్ షాపులో అంతర్జాతయ జాతీయ స్థాయి డెలిగేట్స్ పాల్గొని మత్స్యవ్యవస్థాపక మార్కెట్ రంగంలో వివిధ మెలుకువలను హోల్ సేల్ వ్యాపారస్తులకు రిటైల్ వ్యాపారస్తులకు శిక్షణ నిచ్చారు. ఈ వర్క్షాప్లో జాతీయ ఉత్పాధక మండలకి చెందిన అధికారులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# వైసిపిలో చేరనున్న డా.లక్ష్మీనరసింహా



జగదాంబ,మార్చి 1, ప్రభాతవార్త

వైద్య వృత్తిలో ఉండి ఉత్తర నియోజకవర్గంలో అనేక సేవాకార్యక్రమాలుచేస్తున్న బిసి నాయకులు డాక్టర్ లక్ష్మీనరసింహా వైసిపిలోకి చేరనున్నట్టు తెలుస్తుంది. ఉత్తర నియోజకవర్గం వైఎస్సార్సీపిలోకి డాక్టర్ లక్ష్మీనరసింహా బలమైన రాజకీయ కుటుంబంలో నుంచి వచ్చిన వ్యక్తిగా ఒక పక్క మేనమామ వైఎస్సార్సీపిలో స్పీకర్కాగా, మరో పక్క టిడిపిలో కోనరవికుమార్ కుటుంబానికిచెందిన వ్యక్తిగా 15 సంవత్సరాల నుంచి పలు అభివృద్ధి కార్యక్ర మాలను బడుగు, బలహీన వర్గాలకోసం జన జాగృతి పాదయాత్రచేసి ఇంటింటా నేనుంటా అనే కార్యక్రమం కూడా ప్రతి ఇంటికి వెళ్ళి స్థానికుడిగా స్థానిక సమస్యలు తెల్సుకుని ప్రజలకు చేరువయ్యారు. బలమైన కార్యకర్తలు నాయకులతో సంబంధాలు ఉన్న వ్యక్తిగా డాక్టర్ లక్ష్మీనరసింహాకు పేరుంది.ఆయన కార్యకర్తలతో పలుమార్లు సమావేశం నుంచి నిర్ణయం తీసుకోలేకపోయినా, మాధవదారలో సనపల చంద్రమౌళి విఎంఆర్డీఎ చైర్మన్ ర్యాలీలో భారీ జనాభాతో ఆయన వద్దకు వెళ్ళి పూలబొకేతో శుభాకాంక్షలు తెలిపారు.దీనిని బట్టి ఆయన త్వరలో వైసిపిలో చేరనున్నట్టు కార్యకర్తలు, అభిమానులు అనుకుంటున్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేసిన నారా భువనేశ్వరికి కృతజ్ఞతలు

జగదాంబ, మార్చి 1, ప్రభాతవార్త



గత రెండురోజులుగా అరకు, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మృతిచెందిన అభిమానుల కుటుంబాలను పరామర్శించి శుక్రవారం తిరుగుపయనమైన నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి మేడంను విశాఖ తెలుగుదేశం పార్లమెంటరీపార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి జివిఎంసి 33వ వార్డుక్లస్టర్ ఇన్చార్జి విల్లూరి తిరుమలదేవి దంపతులు ఎయిర్పోర్ట్ దరిలో ఉన్న ఎస్టిబిఎల్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆమెను శాలువతో సత్కరించి విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్టు జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా నారాభువనేశ్వరి దేవి విల్లూరి ట్రస్టు చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉంటూ చేపడుతున్న పలు కార్యక్రమాలను భువనేశ్వరి మేడమ్కు వివరించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మృతిచెందిన వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేసిన భువనేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు.

# సికెల్సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహనను కల్పించాలి : హెల్త్ఎడ్యుకేటర్ సుధాకర్

రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి పిహెచ్సిలో శని వారం వైద్యాధికారిణి డా.సుష్మ అద్యక్షతన జరిగిన సమావేశంలో హెల్త్ఎడ్యుకేటర్ సుధాకర్ మాట్లాడుతూ సికెల్సెల్ ఎనీమియా వ్యాధి పట్ల క్షేత్రస్థాయిలో వైద్యసిబ్బంది అవగాహన కల్పించాలని కోరారు. రాజవొమ్మంగి పిహెచ్సిలో సికెల్సెల్ ఎనీమియా, పల్స్పోలియో, గర్భవతులు, బాలింతలకు అంటు వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు వంటి అంశాలుపై వైద్యసిబ్బందితో సమావేశం జరిగింది. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ కాళ్ళు, చేతులు వాపులు, తీవ్రంగా రక్తనాళాల్లో నొప్పి, తరుచూ పచ్చకామెర్లు, దగ్గు, ఆయాసం, రక్తహీనత లక్షణాలు ఉంటే వెంటనే పిహెచ్సికి సంబందిత రోగిని తీసుకుని వచ్చి వైద్యపరీక్షలను చేయించాలన్నారు. సికెల్ సెల్ వ్యాధిగ్రస్తులకు పెన్షను సౌకర్యంపై సంబందిత సచివాలయం వారికి తెలిపి నమోదు చేయించాలన్నారు. ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సం.లోపు పిల్లలు పల్స్ పోలియోచుక్కలు వేయడానికి బూత్లకు వెళ్ళే విధంగా ఇంటింటా తెలుపాలని డా.సుష్మ అన్నారు. సోమ, మంగళవారాలు రెండు రోజులు పాటు గృహ సందర్శన చేసి పోలియోచుక్కలు వేసుకోని చిన్నారులను గుర్తించి వారికి చుక్కలను వేయించి నూరుశాతం లక్ష్యం పూర్తి చేయాలని డా.నాగార్జున తెలిపారు. ఈకార్యక్రమంలో డా.సుష్మ, డా.నాగార్జున, హెల్త్ఎడ్యుకేటర్ సుధాకర్, మలేరియా సబ్యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్, సిడిపిఓ పద్మావతి,యం.యల్.హెచ్.పిలు, ఎఎన్ఎమ్లు పాల్గొన్నారు.

# అలరించిన సంగీత విభావరి

జగదాంబ,మార్చి 1, ప్రభాతవార్త



స్వర రాగ సుధ సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ జ్యోతివెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక వైభవానికి కృషిచేస్తున్న కళాసంస్థలను, అధినేతలను ప్రేక్షకులు ప్రోత్సహించాలన్నారు. పోలీస్ శాఖలో ఉన్నతమైన స్థానంలో విధులు నిర్వహిస్తు,మరోపక్క గాయకుడిగా సంగీత సంస్థను స్థాపించి కార్యక్రమం నిర్వహిస్తున్న నేరెళ్ళ రమేష్ను అభినందించారు.ఈ సందర్భంగా గాయనీ, గాయకులు సూపర్స్టార్ నటించిన పలు చిత్రాల్లోని గీతాలను మధురంగా ఆలపించారు. కార్యక్రమంలో మెలోడి సత్యనారాయణ, ఎంవిఆర్ నాగేశ్వరరావు, డి.భూపతిరావు, న్యాయవాది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కెకె రాజు

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా నియోజక వర్గం



నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతి పత్రాలు దరఖాస్తులు తీసికుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనేపరిష్కరించారు మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# జాతీయ క్వాంటమ్ మిషన్తో దేశ సాంకేతిక ప్రగతి

## గీతం ఐపిఎ సమావేశంలో ఎన్పిఎల్ డైరెక్టర్ వేణుగోపాల్

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త



గణిత భౌతిక శాస్త్రాలు కంప్యూటర్ మౌలిక అంశాలు ఆధారంగా పనిచేసే క్వాంటమ్ టెక్నాలజీతో దేశ సాంకేతిక ప్రగతి భవిష్యత్తులో కొత్త పుంతలు తొక్కనున్నదని ఇందుకోసం భారత ప్రభుత్వం రూ.6వేల కోట్లతో నేషనల్ క్వాంటమ్ మిషన్ ఫండ్ను నెలకొల్పిందని న్యూఢిల్లీలోని జాతీయ పరిశోధన సంస్థ నేషనల్ ఫిజిక్స్ లేబోరేటరి (ఎన్పిఎల్) డైరెక్టర్ ప్రొఫెసర్ అచెంట వేణుగోపాల్ వెల్లడించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగం, ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ (ఐపిఎ) విశాఖ శాఖ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన యువ భౌతిక శాస్త్రవేత్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు సాంకేతిక పరిజ్ఞానం కోసం ఇతర దేశాలపై ఆధారపడకుండా పూర్తి స్వదేశీ పరిజ్ఞానాన్ని రానున్న సంవత్సరాలలో అభివృద్ధి చేయడానికి క్వాంటమ్ మిషన్ ఉపయోగపడుతుందన్నారు. ఈ మిషన్ ఆధారంగా పరిశోధకులు సెమీకండక్టింగ్ టెక్నాలజీల అభివృద్ధి చేయడానికి క్వాంటమ్ మిషన్ ఉపయోగపడుతుందన్నారు. ఈమిషన్ ఆధారంగా పరిశోధకులు సెమీకండక్టింగ్ టెక్నాలజీ అభివృద్ధి 6-జి టెక్నాలజీలు క్వాంటమ్ కంప్యూటింగ్, గ్రీన్ ఎనర్జీ పరిశోధనలపై దృష్టి సారించాలని సూచించారు. ఈసందర్భంగా నేషనల్ ఫిజిక్స్ లేబోరేటరిలోని పరిశోధన సదుపాయాలను ఆయన వివరించారు.కలకత్తాలోని క్వాంటమ్ ఎకోసిస్టమ్స్ అండ్ టెక్నాలపజీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూఇటిసిఐ) డైరెక్టర్ ప్రొఫెసర్ అరుణ్ కె పతి మాట్లాడుతూ క్వాంటమ్ కంప్యూటింగ్ పరిజ్ఞానం ద్వారా వివిధ రంగాలలో కలిగే ప్రయోజనాలకు వివరించారు.గీతం విశిష్ట ప్రొ.లు బి వి ఆర్ టాటా, గురజాడ రవికుమార్ క్వాంటమ్ కంప్యూటింగ్ పరిజ్ఞానంకు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ప్రాధాన్యతన దృష్ట్యా భౌతిక శాస్త్ర విద్యార్థులు పరిశోధకులు దృష్టి సారించాలని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ ప్రభుత్వం పరిశోధనలకు ఇస్తున్న ప్రాధాన్యతను యువ పరిశోధకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గీతం భౌతిక శాస్త్రఈ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్ చైతన్య సీనియర్ ప్రొఫెసరల్లు డాక్టర్ కవిత డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

# విమ్స్లో న్యూరో వైద్యశిబిరానికి విశేష స్పందన

## ఉచితంగా 29 మందికి సిటి స్కాన్



ఆరిలోవ, మార్చి 1, ప్రభాతవార్త

విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో శుక్రవారం నిర్వహించిన న్యూరో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బ్రెయిన్ స్ట్రోక్, తలనొప్పి, వెన్నుముక సమస్యలను నిర్ధారించే పరీక్షలను నిర్వహించి, ఎంతో ఖరీదైన సిటి స్కాన్ వైద్య పరీక్షలను 29 మందికి ఉచితంగా చేశారు. 205 మంది రోగులకు సాధారణ పరీక్షలు, 15 మందికి రక్త పరీక్షలు చేయటం జరిగిందని విమ్స్ డైరెక్టర్ రాంబాబు తెలిపారు.

# ఎమ్మెల్యే వెలగపూడి చేతుల మీదుగా కళ్లద్దాలు పంపిణీ

ఆరిలోవ, మార్చి 1, ప్రభాతవార్త



గీతం హాస్పిటల్స్-ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆరిలోవ టీఐసీ పాయింట్ దగ్గర ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో భాగంగా శుక్రవారం కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిధిగా స్థానిక శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరై ఆయన చేతుల మీదుగా 126 మందికి కళ్లద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఒమ్మి సనా ్యసిరావు, బుడుమూరి గోవింద్, ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, రాగతి అచ్యుతరావు బాదరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## వయోవృద్ధులకు ఎంపీ జీవిఎల్ బాసట

ఆరిలోవ, మార్చి 1, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని రాజ్యసభ సభులు జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక 13వ వార్డు ఆరిలోవ కాలనీలో నిర్వహించిన రాష్ట్రీయ వయో శ్రీయోజన నాలుగో రోజు కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జీవీఎల్ నరసింహారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ మదిలోంచి వచ్చిన వయోశ్రీ పథకము 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఆసరా అని అన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు కళ్ళజోళ్ళు, చెవి వినికిడి యంత్రములు, వీల్ చైర్స్, నడుము బెల్టులు, మోకాలు బెల్టులు, ఊతకర్రలు ఇంకా ఆరోగ్య అవసరమైన ఉపకరణములు అందజేశారన్నారు. లబ్ధిదారులు నమోదు సమయంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు నకల్లను అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శైలజవల్లి, ఏపీడి గంగాధర్, కో-ఆర్డినేటర్ రూపాకుల రవికుమార్, పార్టీ నాయకులు కేతినేని సురేంద్ర, తిప్పబోయిన కోటేశ్వరరావు, వద్దే నాగరాజు, సతీష్బాబు, మురళీమోహన్రాజు తదితరులు పాల్గొన్నారు.

# విమ్స్లో సోక్ యూనిట్ ప్రారంభం

## బ్రెయిన్ స్ట్రోక్ రోగులకు 50 వేలు విలువ చేసే ఇంజక్షన్ ఉచితం

ఆరిలోవ, మార్చి 1, ప్రభాతవార్త



అత్యాధునిక సదుపాయాలతో విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో బ్రయిన్ స్ట్రోక్ యూనిట్ ను శుక్రవారం విమ్స్ డైరెక్టర్ డా॥కె. రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఒత్తిడి కారణంగా వచ్చే బ్రయిన్ స్ట్రోక్ నుంచి రోగులకు వేగంగా కోలుకునేందుకు వీలుగా అత్యాధునిక సదుపాయాలు, మందులతో స్ట్రోక్ యూనిట్ను ప్రారంభించడం జరిగిందన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ రోగులకు ఈ యూనిట్ ద్వారా వేల రూపాయలు విలువ చేసే ఇంజక్షన్లను, మెడిసిన్స్ అందించేందుకు న్యూరాలజీ వైద్యులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికే న్యూరో సర్జరీ సేవలు విజయవంతంగా రోగులకు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ యూనిట్ ద్వారా రూ.50 వేలు విలువ చేసే ఇంజక్షన్ ఉచితం... బ్రెయిన్ స్ట్రోక్ యూనిట్ను ప్రత్యేకంగా విమ్స్ ఆసుపత్రి నందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ యూనిట్ ద్వారా హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్ సమయంలో అత్యవసరంగా అందించే రూ.50 వేలు విలువ చేసే టేనెక్టెప్లసే ఇంజక్షన్ను ఉచితంగా అందించటం జరుగుతుందన్నారు. స్ట్రోక్గాని, హార్ట్ ఎటాక్ గాని వచ్చిన వారు 3 నుంచి 4 గంటల వ్యవధిలో ఈ ఇంజక్షన్ రోగుకు అందిస్తే లేచి నడుచుకుంటూ తిరుగుతార న్నారు. స్ట్రోక్ వచ్చిన వారు గంటల వ్యవధిలో ఆసుపత్రి చేరుకుంటే ఉచితంగా ఇంజక్షన్ ఇవ్వబడుతుందన్నారు.

### అతి త్వరలో మరిన్ని విభాగాలు...

అతి త్వరలో విమ్స్ ఆసుపత్రిలో మరిన్ని విభాగాలు అందుబాటులోకి రానున్నాయని డైరెక్టర్ తెలిపారు. అడ్వాన్సుడ్ ఎక్విప్మెంట్ ద్వారా గ్యాస్ట్రోఎంటరాలజీ సంబంధించిన సేవలు, ఒబిసిటీకి సంబంధించిన సేవలు, బర్న్స్ వార్డును అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని త్వరలో వీటిని పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు.

# బాల్యవివాహాలు నిర్మూలనకై మండలస్థాయి అధికారులు సమావేశం : విద్యార్థినులకు అవగాహన

రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి అల్లూరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బాల్య వివాహాలు నిర్మూలనకై మండలస్థాయి అధికారులు సమావేశం సిడిపిఓ యల్.దేవమణి అద్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ గ్రామస్థాయిలో బాల్య వివాహాలు జరుగకుండా వాటి వల్ల వచ్చే నష్టాలపై మహిళా పోలీసులు, అంగన్వాడీ వర్కర్లు, వైద్యసిబ్బంది సంయుక్తంగా అవగాహన కల్పించాలన్నారు.రాజవొమ్మంగి పిహెచ్సి డా.నాగార్జున మాట్లాడుతూ 18సం.లోపు వయస్సు వారికి బాల్యవివాహాలను చేయడం వలన శారీరక మాసనిక ఎదుగుదల లేని, బరువు తక్కువ పిల్లలు పుడతారన్నారు. బాల్య వివాహాలు నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ సామాజిక భాద్యతగా పనిచేయాలని యంపిడిఓయల్.యాదగిరేశ్వరరావు అన్నారు. విద్యార్థినులకు కూడా బాల్య వివాహాలుపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ, సిడిపిఓ యల్.దేవమణి,మండల విద్యాధికారి.2 తూము సూరయ్యరెడ్డి, వెలుగు సిసి నిర్మల, ఐసిడియస్సూపర్వైజర్లు అరుణలత, నాగజయలక్ష్మి, అమ్మాజీ, అమ్మిరాజు, సచివాలయాల మహిళా పోలీసులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు 13 మంది గైర్హాజర్

## మాస్ కాపీయింగ్కు పాల్పడితే చట్టపరంగా చర్యలు : సిఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగిలో గల ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత కళాశాల ఇంటర్ పరీక్షాకేంద్రంలో శుక్రవారం జరిగిన ఇంటర్ ప్రధమసంవత్సర తెలుగు పరీక్షకు 13 మంది గైర్హాజరయ్యారని ప్రిన్సిపాల్, చీఫ్సూపరిండెంట్ సలోమి తెలిపారు. 325 మంది విద్యార్థులుల్లో 305 మంది జనరల్, 20 మంది ఒకేషనల్లో జనరల్కు చెందిన 13 మంది హాజరు కాలేదని అన్నారు. రాజవొమ్మంగి ఇంటర్ పరీక్షాకేంద్రాన్ని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు, డిప్యూటీ తహాశీల్ధారు అల్లు సత్యనారాయణ తనిఖీలు చేసారు. పరీక్షాకేంద్రాలు వద్ద విధులను నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సిఐ సన్యాసినాయుడు తగు సూచనలు ఇచ్చారు. పరీక్షాకేంద్రానికి 100 మీటర్లు సమీపంలో జిరాక్సు షాపులను మూసి వేయాలని, తల్లిదండ్రులు పరీక్షాకేంద్ర సమీపంలో ఉండరాదన్నారు. ప్రతీ విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఎలక్ట్రానిక్ పరికరాలతో అనుమతించరాదన్నారు. మాస్కాపీయింగ్కు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ సన్యాసినాయుడు అన్నారు. ఈకార్యక్రమంలో చీఫ్సూపరిండెంట్సలోమి, సిఐ సన్యాసినాయుడు, డిప్యూటీ తహాశీల్ధారు అల్లు సత్యనారాయణ, ఎస్ఐ వెంకయ్య పాల్గొన్నారు.

# జెడ్డంగి కంటి వైద్యశిబిరంలో 75 మందికి వైద్యపరీక్షలు

రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి లూథరన్ చర్చి వద్ద శుక్రవారం పిఠాపురం క్రిస్టియన్ మెడికల్ హాస్పటల్ వారిఆద్వర్యంలో ఏలేశ్వరం విజయ పౌండేషన్ డా.విజయబాబు ప్రోత్సాహంతో పాస్టర్ ఎన్.ప్రవీణ్ పర్యవేక్షణలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. క్రిస్టియన్ హాస్పటల్ డా.అమృతలాల్ 75 మందికి కంటి పరీక్షలను చేసారు. 12 మందికి కంటి ఆపురేషన్ అవసరమని గుర్తించిపిఠాపురం తీసుకుని వెళ్ళడం జరుగుతుందని పాస్టర్ ప్రవీణ్ అన్నారు. 15 మందికి కళ్ళజోళ్ళను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో ఏలేశ్వరం విజయ పౌండేషన్ డా.విజయబాబు, డా.అమృతలాల్,పాస్టర్ ప్రవీణ్, కోట సాల్మన్రాజు, హాస్పటల్ సిబ్బంది, సంఘస్థులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో 36 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రాజవొమ్మంగి పంచాయతీ అప్పలరాజుపేట గ్రామంలో శుక్రవారం జరిగిన ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో రాజవొమ్మంగి పిహెచ్సి వైద్యాధికారిణి డా.సుష్మ 36 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఎండతీవ్రత పెరుగుతున్న రీత్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డా.సుష్మ, యం.యల్.హెచ్.పి రామారావు, 104 డిఇఓ శ్రీనివాస్, హెల్త్అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య, ఎఎన్ఎమ్ భవాని, ఆశవర్కరు గోరా నూకరత్నం, అంగన్వాడీ వర్కరు చిన్ని కుమారి, 104 పైలెట్ శివకనకరాజు పాల్గొన్నారు.

# బడదనాంపల్లి పంచాయితీలో 1026 పశువులకు వ్యాక్సిన్ డా.తరుణ్కుమార్

రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీలో గల 6 గ్రామాల్లో నోతిపూత, గాళ్ళు వ్యాధులకు గురికాకుండా ముందస్తుగా 1,026 పశువులకు సచివాలయ పశువైద్య సహాయకులు నిమ్మల ఏసుబాబు పుట్ అండ్ మౌత్ వ్యాక్సిన్ వేయడం శుక్రవారంతో పూర్తి అయ్యిందని రాజవొమ్మంగి మండల పశువైద్యాధికారి డా.తరుణ్కుమార్ తెలిపారు. బడదనాంపల్లిలో 256 పశువులు, చినరెల్లంగిపాడు..156, లక్కవరప్పాడు..112, కిమ్మలగడ్డ .132 పశువులు, అమ్మిరేకుల ..226 పశువులు, కొత్తవీధి గ్రామంలో 144 పశువులకు వ్యాక్సిన్ వేసామని ఏసుబాబు తెలిపారు.

## ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు



యలమంచిలి, మార్చి 1, ప్రభాతవార్త

యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల కొకరాపల్లి గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద కుక్కరాపల్లి గురుకుల పాఠశాల వద్ద ప్రతిష్టమైన పందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలో రాసే విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షా కేంద్రాల్లోకి పంపిస్తున్నారు పరీక్షా కేంద్రాలు ముఖద్వారం దగ్గర టౌన్ ఎస్సై పాపినాయుడు తన సిబ్బందితో విద్యార్థులను తనిఖీ చేసి పంపిస్తున్నారు గురుకుల పాఠశాల వద్ద ఇంటర్మీడియట్ మొదటి పరీక్షలకు 432 మంది విద్యార్థులకు గాను 420 మంది పరీక్షలకు హాజరైనట్లు అధికారులు తెలియజేశారు.

## యలమంచిలి పట్టణానికి ప్రధాన సమస్యగా ఉన్న యానాద్రి కాలు సమస్య తీరేనా...

యలమంచిలి, మార్చి 1, ప్రభాతవార్త



ఎలమంచిలి పట్టణంలో కాలువల్లో ప్రధాన కాలవైన యానాద్రి కాలువ కుదించుకుపోతున్న మునిసిపాలిటీ అధికారులు చూసి చూడనట్లు వివరిస్తున్నారు. యలమంచిలి అల్లూరి సీతారామ రాజు కాలనీ మొదలుకొని ఎన్టీఆర్ కాలనీ అనుకుని వరకు ప్రధాన కాలువగా పేరుందిన యానాద్రి కాలువ దీని పొడవు 2.28 కిలోమీటర్లు గాను వెడల్పు ఐదు అడుగులు ఉండాలి కానీ కాలవ చాలా బాగుంది ఆక్రమణకు గురైంది కనీసం పట్టించుకునే నాధుడే లేడు ఎన్నో సంవత్సరాల నుంచి ఈ సమస్య ఉన్న వచ్చిన పాలకులు గాని అధికారులు గానీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు కొన్ని ప్రాంతాల్లో యానాద్రి కాలవను కుదించి ఇల్ల నిర్మాణం జరిగిన టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ మునిసిపాలిటీ అధికారులు కానీ అటుగా చూడడం లేదు నిర్మాణం పూర్తయిన తర్వాత మీరు కాలవను ఆక్రమించారంటూ వారికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. యానాద్రి కాలువ పుడకతీత అసలు జరగడమే లేదు వర్షాలు వచ్చినప్పుడు కాలవలో నీరు రోడ్లపైనే ప్రవహిస్తుంది. ఇది అందరికీ తెలిసిన విషయమే. కనీసం మున్సిపాలిటీ పారిశుధ్య అధికారులు యానాద్రి కాలువపైసరియైన దృష్టి కూడా సాధించడం లేదు. యానాద్రి కాలవ పూడికతీత కొన్ని సంవత్సరాల క్రితం జరిగింది మల్ల ఇప్పుడు వచ్చి పూడికతీత నోచుకోలేదు కాలువలను ఆక్రమిస్తూ ఇల్ల నిర్మాణం జరుగుతున్న కనీసం నిర్మాణం జరిగే సమయంలో ఇది నిర్మాణం చేపట్టు రాదు అంటూ మున్సిపాలిటీ అధికారులు ఆపడం లేదు తీరా నిర్మాణం జరిగిన తర్వాత స్పందించి వారికి నోటీసులు ఇస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు గానీ అధికారులు గాని తక్షణం స్పందించి యానాద్రి కాలువకు మోక్షం కలిగేటట్లు చూడాలని పలువురు కోరుతున్నారు ముఖ్యంగా పట్టణ ప్రజలు ఎండాకాలం దోమలతో విపరీతమైన ఇబ్బందులు గురవుతున్నారు.. ప్రజా ఆరోగ్య శాఖ అధికారులు మునిసిపాలిటీలో కనీసం వారానికి ఒక్కరోజు కూడా బ్లీచింగ్ జల్లే పాపానికి పోలేదు దోమలు మందు కూడా పిచికారి చేయడం లేదు ఇప్పటికైనా ఉన్నతాధికారులు గాని పాలకులు గానీ స్పందించి మునిసిపాలిటీలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. వారానికి ఒక్కసారి కాలువలు తీసి తీసిన చెత్తను తొలగించినప్పుడు కనీసం అక్కడ బ్లీచింగ్ జల్లవలసిన పరిస్థితులు నెలకొన్న చెత్త ఎత్తి వెళ్ళిపోతున్నారు తప్ప అక్కడ బ్లీచింగ్ కూడా జల్లటం లేదు. ఆ ప్రాంతాల్లో నివాసం ఉండేవారు నాన్న ఇబ్బందులు పడవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. మునిసిపాలిటీలోని అధికారుల మధ్య సమన్వయ లోపించడంతో ఈ సమస్య మరింత జటిలంగా తయారయింది. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థిని బాధించిన ఉపాధ్యాయుడు

### పోలీసులను ఆశ్రయించిన తల్లిదండ్రులు

యలమంచిలి, మార్చి 1 ప్రభాతవార్త

విద్యాబుద్ధులు నేర్చుకునే చిన్నారులను దండించకూడదని చట్టాలు చెబుతున్నా సరే కొందరి ఉపాధ్యాయుల తీరు మారలేదు.పోలీసులను ఆశ్రయించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. యలమంచిలిలో ఓ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని తీవ్రంగా దండించిన తీరుపట్ల తోటి ఉపాధ్యాయులను ఉలిక్కి పడేలా చేసింది. బాధిత చిన్నారి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు.ఈ సంఘటనకు సంబంధించిన తీరు బాధితులు ఎన్ని చట్టాలు ఉన్నా వాటిని అమలు చేస్తున్న కొంతమంది ఉపాధ్యాయుల వల్ల వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నారు. మేధావులు విద్యార్థులను చిన్నగా అయినా కొట్టడం లేకపోతే విద్యను బోధించడం కష్టతరమని పలువురు అభిప్రాయ పడుతున్నారు. యలమంచిలి పట్టణంలోని కొత్త పేట ప్రభుత్వ పాఠశాలలో శనివారం నాడు ఐదో తరగతి విద్యార్థిని ఉపాధ్యాయుడు కొట్టారని వారి తల్లిదండ్రులు పట్టణ పోలీసులను సంప్రదించగా ఎలమంచిలి పట్టణంలో పెద్దలు మరికొందరు రాజీవ్ ప్రయత్నం చేశారు. కానీ అది విఫలమవడంతో మంగళవారం పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణ పోలీసులు అందించిన వివరాలు ప్రకారం ఎలమంచిలి కొత్తపేట స్కూల్లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న సూర్య ప్రకాష్ ఐదో తరగతి విద్యార్థినిని కొట్టడంతో ఒంటిమీద తట్టు తేలడంతో తల్లిదండ్రులు పట్టణ పోలీస్ స్టేషన్ ఆశ్రయించగా శనివారం నుండి మంగళవారం వరకు వేచి ఉన్నారు. అయితే వారి తల్లిదండ్రులు సోమవారం ఎస్పీకి ఫిర్యాదు చేయగా మంగళవారం డీఎస్పీకి నేరుగా ఈ విషయం తెలియజేయగా మంగళవారం సాయంత్రం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ పాపినాయుడు తెలియజేశారు. అయితే బుధవారం బాధితురాలు చిన్న పిల్ల తల్లిదండ్రులతో ఉపాధ్యాయ నాయకులు సంప్రదింపులు జరిపినా ఫలితం లేకపోయింది.

## 3న పల్స్ పోలియో కార్యక్రమం




పీఎం పాలెం, మార్చి1, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.ఎస్.జీవనరాణి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి వారి సమక్షంలో పల్స్ పోలియో మీద ప్రతికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డా.పి.జగదీశ్వర రావు వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 03వ సార్వత్రిక పల్స్ పోలియో కార్యక్రమం విశాఖ జిల్లాలో జరుగనుందని దీనికి ప్రతికా విలేకరులందరూ తగిన ప్రచారం చేయాలని తెలియచేసారు. ఇందుకు గాను జిల్లా వ్యాప్తంగా 1002 పోలింగ్ కేంద్రాలు, 74 మొబైల్ బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. 0–5 సంవత్సరముల వయస్సుగల 2,08,163 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయుటకు 4,220 మంది వేక్సినేటర్లు, 92 మంది పర్యవేక్షణ సిబ్బందిని నియమించడం జరిగింది. జిల్లాలో అన్ని ఆర్టీసీ బస్ స్టాండ్స్‌లోను, రైల్వే స్టేషన్స్ లోను ప్రయాణికుల సౌకర్యార్థం పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యాప్తంగా 106 హై రిస్క్ ప్రాంతాలు అనగా మురికివాడలు, సంచార జీవనం చేసేవారు, భవన నిర్మాణ ప్రాంతాలు, మత్స్యకారుల నివాస ప్రాంతాలు, చేరుకోవడానికి కష్టసాధ్యమయిన/ ప్రయాణ సాధనాలు లభించని ప్రాంతాలను గుర్తించి వాటిని సూక్ష్మ ప్రణాళిక లో చేర్చి ఆ ప్రాంతాల్లోని అర్హులైన 767 మంది చిన్నారులకు 74 మొబైల్ బృందాల ద్వారా పోలియో చుక్కలు వేయుటకు అన్ని ఏర్పాట్లు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 03 మార్చ్ 2024న నిర్ణీత పోలియో కేంద్రాలు లోను, అదే విధముగా 04, 05 తేదీలలో ఇంటి వద్ద జిల్లా అంతటా, 06న జీవీఎంసీ పరిధిలోని 2004 బల్క్ అపార్ట్మెంట్ లలో ఏర్పడి, 6,51,702 గృహాలను దర్శించి, ఏ కారణం చేతనయినా పోలియో బూత్ లలో వాక్సిన్ తీసుకోని చిన్నారులను గుర్తించి వారికి పోలియో చుక్కలు వెయ్యడం జరుగుతుంది. మన జిల్లా కొరకు 2,65,820 డోసుల పోలియో టీకాలు అందుబాటులో వున్నాయి. ఈ పోలియో చుక్కలు 03న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను, అన్ని వార్డు, విలేజ్ సచివాలయాలలోను వెయ్యడం జరుగుతుంది. కావున అర్హులైన చిన్నారుల అందరికి ఈ వాక్సిన్ అందేవిధంగా ఈ అవకాశాన్ని వినియోగించుకొనవల్సిందిగా చిన్నారుల తల్లిదండ్రులు ను కోరడమైంది. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వేయుచున్న ఈ చుక్కలు అదనపు మోతాదు మాత్రమే. ఒకవేళ ఇప్పటికే గతంలో పోలియో చుక్కలు తీసుకొనప్పటికి మరల ఈ పల్స్ పోలియో రోజున కూడా ఖచితంగా పోలియో చుక్కలు ఇప్పించవలసినదిగా తల్లిదండ్రులను కోరడమైనదని తెలిపారు.

## అల్లూరి జిల్లా రోల్ మోడల్ స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా సదేల నాగప్రసాద్

అడ్డతీగల, మార్చి1, ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా రోల్ మోడల్ స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయునిగా అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి అడ్డతీగల మండలం బడదాం ఎంపీపీ స్కూల్లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న సదేల నాగప్రసాద్ ఎంపికైనట్లు అడ్డతీగల మండల యుటిఎఫ్ నాయకులు తెలియజేశారు. రోల్ మోడల్ స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సదేల నాగప్రసాద్‌ను విజయవాడ సదరన్ గ్రాండ్ హోటల్ లో అరబిందో సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.తేజోరావు మాట్లాడుతూ ప్రతిభకు ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపని, ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ గత 20సం.గా ఎమ్మార్సీ డిఆర్పి ఎస్ఆర్పిగా సేవలందించారని, ఉపాధ్యాయ సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి తనవంతు సహకారం అందించే వారని కొనియాడారు. ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు ప్రత్యేక అభినందనలు తెలియజేసినట్లు తెలిపారు. అడ్డతీగల మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, అడ్డతీగల మండల యుటిఎఫ్ అధ్యక్షులు కుంజం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జి.వి.రామనాయుడు, దొరబాబు, మంగరాజు, జగదీష్, కమలారత్నం, మండలంలోని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## గ్రామ వాలంటీర్‌కు ప్రజల అభినందన

హుకుంపేట, మార్చి 1, ప్రభాతవార్త

తమ విధుల పట్ల జాప్యం ప్రదర్శిస్తున్న నేటి సమాజంలో తన పెళ్లి కార్యక్రమం సైతం పక్కన పెట్టి ముందు విధుల నిర్వహణలో ప్రాధాన్యత ఇచ్చిన గ్రామవాలంటీర్‌కు ఆ పంచాయితీ ప్రజలు అబినందిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాల ప్రకారం హుకుంపేట మండలం దుర్గం సచివాలయం పరిధిలో గల పాటి గరువు గ్రామానికి చెందిన కిరిసాని రోజరాణి అదే గ్రామంలో వాలంటరీగా పనిచేస్తుంది. శుక్రవారం ఆమెకు పెళ్లి కార్యక్రమం ఉండిన ఆమె తన భర్తతో కలిసి 1న పింఛన్ దారులకు పింఛన్ అందించాలని ఉద్దేశంతో తమ పెళ్లి కార్యక్రమాలు పక్కనపెట్టి విధులకే మొదటి ప్రాధాన్యత ఇస్తూ సకాలంలో పింఛన్ అందించింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీలో ప్రజలు పెళ్లి హడావుడిలో కూడా తన బాధ్యత మర్చిపోకుండా విధులు సక్రమంగా నిర్వర్తించడంపై గ్రామస్తులు అభినందించారు.

## ప్రజా పోరు యాత్ర -2 విజయవంతం



హుకుంపేట, మార్చి 1, ప్రభాతవార్త

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపుతో అరకు నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో ప్రజా పోరు యాత్ర -2 విజయవంతంగా జరిగిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు తెలిపారు, ప్రజా పోరు యాత్ర-3 ముగింపు సందర్భంగా పెదగరువు జంక్షన్ నుంచి హుకుంపేట మండల కేంద్రం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు, వైస్సార్సీపీ ప్రజా వైపల్యాలను ప్రజలకు తెలిపడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంత అభివృద్ధికి కేటాయించిన నిధులు మరియు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు, అనంతరం బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతం అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని, అందులో భాగంగానే అరకు నియోజకవర్గంలో అధిక నిధులను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. పర్యాటకంగా అభివృద్ధికి కూడ అత్యధిక అవకాశాలను కేంద్ర ప్రభుత్వం కల్పించిందని, అరకు రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.14 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. ఇవే కాక గిరిజన విద్యాభి వృద్ధికి ఏకలవ్య విద్యాలయాలను కూడ ఏర్పాటు చేసి ఉచిత నాణ్యమైన విద్యను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు, ఇవేకాక అనేక అభివృద్ధి పనుల్లో కేంద్రం చేయూత నిచ్చిందన్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మఠం శాంత కుమారి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రావు, జిల్లా ఉపాధ్యక్షులు శరబ వేమన, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు, నాయకులు సత్యవతి, గాసన్న, చిన తల్లి, సింహ చలం, రామయ్య, తమన్నా, ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదు సం.లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

రంపచోడవరం, మార్చి 1, ప్రభాతవార్త



ఏజెన్సీలోని ఐదు సంవత్సరాలలోపు చిన్నపిల్లల అందరికీ పోలియో నిర్మూలించేందుకు పోలియో చుక్కలు వేయించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో 5సం.లోపు పిల్లలందరికీ పోలియో వ్యాధి రాకుండా ఈనెల మూడవ తారీకు నుండి 5వ తారీఖు వరకు పోలియో చుక్కలకు సంబంధించిన బ్యానర్ను ప్రాజెక్ట్ అధికారి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని ఏడు మండలాలలో ఐదు సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించే విధంగా మూడో తారీకు ఆదివారం రోజున ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూతులలో పోలియో చుక్కలు చిన్నపిల్లలకు వేసే విధంగా ఏర్పాటు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. నాలుగో తారీఖు నుండి ఐదో తారీకు వరకు ఏజెన్సీలోని ప్రతి ఇంటికి వెళ్లి ఐదు సంవత్సరాలలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి రోజు ముఖ్యమైన ప్రాంతాలలోని అదేవిధంగా బస్టాండ్లలో ఐదు సంవత్సరాలలో పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఏడు మండలాలలో 19 వేల 815 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసే లక్ష్యంతో 576 బూతులు, 72 రూట్లు, 25 మొబైల్ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కల కార్యక్రమాన్ని చిన్నపిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీఎం అండ్ హెచ్ఓ డా.జి ప్రకాశం, వైద్యాధికారులు శిరీష, వినోద్ కుమార్, ఎంపిహెచ్ఓ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

## వెదురు ఉత్పత్తులపై శిక్షణ

రంపచోడవరం, మార్చి 1, ప్రభాతవార్త

ఏజెన్సీలోని గిరిజన యువతి యువకులు నుండి వెదురు ఆదారిత ఉత్పత్తుల ట్రైనింగ్ కొరకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రాజెక్ట్ అధికారి వారి క్యాంపు కార్యాలయంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనులు ఎవరైతే వెదురుతో తయారు కాబడిన వివిధ రకాల ఉత్పత్తులు అయిన ఫర్నిచర్, డెకరేషన్ వంటి వివిధ రకాల వస్తువులు తయారు మీద శిక్షణ వైటిసి రంపచోడవరంలో ఇవ్వడం జరుగుతుందని మక్కువ ఉన్న వారు ఏడు మండలాలకు సంబంధించిన వెలుగు మండలం మహిళా సమాఖ్య ఆఫీస్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ శిక్షణ మొదటి విడతలో భాగంగా 30 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. దీని ద్వారా ఏజెన్సీ లో ఉన్న వెదురు ద్వారా గిరిజనులకి మంచి ఆదాయం లభిస్తుంది అని అదేవిధంగా ఆసక్తి గల గిరిజన అభ్యర్థులు ఈనెల 5 తారీఖు లోగా వివరాలు సమర్పించగలరని తెలిపారు,

## పద్మాపురంలో సర్పంచ్ పెట్టలి సుస్మిత చేతుల మీదగా ఇళ్ళ పట్టాలు పంపిణీ

అరకులోయ, మార్చి 1, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీలో శుక్రవారం ఆ పంచాయితీ సర్పంచ్ పెట్టేలి సుష్మిత ఆధ్వర్యంలో నవరత్నాలు – ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా పంచాయతీ పరిధిలోని 110 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుష్మిత మాట్లాడుతూ వైసిపి పాలనలో సంక్షేమ పథకాలన్నీ అమలైనట్లు తెలిపారు. పేదలకు సొంతింటి కళ నెరవేర్చడమే ఈ పథకం లక్ష్యమన్నారు. కాగా రెండో విడతలో మరి కొంతమంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలని పంపిణీ చేయడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్, వార్డు సభ్యులు షేక్ యాసీన్, కొండలరావు, సచివాలయం కన్వీనర్ జన్ని అర్జున్, వీఆర్వో వెంకటేష్, నాయకులు రాజ్ కుమార్, జగత్ రై, మహేష్, సుక్ర, సెక్రటరీ రాంబాబు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఓటు అడిగే నైతికహక్కు వైసిపికి లేదు

### సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం

వి.ఆర్.పురం, మార్చి 1, ప్రభాతవార్త



రాష్ట్రాన్ని అయిదేళ్లుగా పాలిస్తూ, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను నిర్లక్ష్యం చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఆ పార్టీ నాయకులకు త్యాగధనులకు ఓటు అడిగే నైతిక హక్కులేదని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రం రేఖపల్లిలోని బొప్పిన భీమయ్య భవనంలో, సిపిఎం మండల నాయకులు పంకు సత్తిబాబు అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.సమావేశంలో సీతారాం ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, ఎదుర్కొని పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ బూర్జువ పార్టీల కుయుక్తులు, ప్రలోభాలకు ఓటర్లు గురికాకుండా వారిని చైతన్య పర్చాలని సూచించారు. వచ్చే రెండు నెలలు చాలా కీలకమని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు ప్రతీ ఒక్కరు అవిశ్రాంతంగా పనిచేయాలని కోరారు. సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పిన కిరణ్ మాట్లాడారు. ప్రతీ సభల్లో మడమ తిప్పను, మాటతప్పనని ఉపన్యాసం ఇచ్చే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులతోపాటుగా, రాష్ట్ర ప్రజల భవిషత్‌ను నాశనం చేశారని వాపోయారు. పోలవరం ప్రాజెక్ట్ క్రింద గతంలో ఎకరాకు రూ. లక్షా 15వేలు పరిహారం తీసుకున్న రైతుల భూములకు తమ ప్రభుత్వం వచ్చాక అదనంగా రూ.5లక్షలు ఇస్తామని, ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలు ఇస్తామని చెప్పి నిర్వాసితులను నిలువునా దగాచేశారని కిరణ్ ఆరోపించారు. నిర్వాసిత ప్రజలు తమకు జరిగిన అన్యాయాన్ని మదిలో ఉంచుకొని, ఓటు ఆయుధంతో ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, నాయకులు కుంజ నాగిరెడ్డి, వద్లది రమేష్, తోడం రాజు, పులి సంతోష్ కుమార్, తుర్రం బాబురావు, కందారెడ్డి, గూటాల శ్రీనివాసరావు, కారం సుందరయ్య, ముసలి సత్యనారాయణ, సీనియర్ నాయకులు సిహెచ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాడీ బిల్డింగ్ విజేత భాస్కర్‌ని అభినందించిన బీజేపి ఎంపి జీవీఎల్



గాజువాక, మార్చి 1,ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో గెలుపొందిన భాస్కర్‌ని బీజేపి ఎంపి జీవీఎల్ నరసింహారావు అభినందించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో జీవీఎల్ మాట్లాడుతూ ఇటీవల కేరళ రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో గాజువాక మారుతీ జిమ్ కోచ్‌మూర్తి ఆధ్వర్యంలో విశాఖ రైల్వే న్యూ కోలనీకి చెందిన బాస్కర్ పాల్గొన్నారని అన్నారు. జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో గెలుపొందడం అభినందించవలసిన విషయమని అన్నారు. సాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాజువాక నాయకులు కరణంరెడ్డి నరసింగరావు, బొండా యల్లాజీరావు,పప్పు రాజారావు, రామ్ కుమార్, చొక్కాకుల రాంబాబు,వలిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 73వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక, మార్చి 1,ప్రభాతవార్త



జీవీఎంసీ 73వ వార్డులో కోటి 60 లక్షల రూపాయలతో రోడ్లు కాలువలకు నిర్మాణాలకు శంకుస్థాపన చేపట్టారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా నగర మేయర్ గొలగానిహరి వెంకట కుమారి, ఎమ్మెల్యే తిప్పలు నాగిరెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం వైకాపా తోనే సాధ్యం అని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 73వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ భూపతి రాజు సుజాత, కందిపైడి నాయుడు, ఆలీ,సంతోష్, కిరణ్, రామకృష్ణరాజు, బొత్ససత్యనారాయణ, గొరుసు సత్యం రెడ్డి, కర్రీ వెంకట శివప్రసాద్, వివి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాదేవిపేట పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన రూరల్ సీఐ బి.హరి

గొలుగొండ, మార్చి 1, ప్రభాతవార్త



ఇంటర్ పరీక్షలు ప్రారంభం కావడంతో శుక్రవారం కృష్ణా దేవి పేట పరీక్షా కేంద్రాన్ని నర్సీపట్నం రూరల్ సీఐ బి.హరి సందర్శించారు. పరీక్షల్లో ఇబ్బందులు పడకుండా విద్యార్థులు కృషిగా పరీక్షలు వ్రాయాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని బయట వ్యక్తులు ఎవరు పరీక్ష జరిగే సమయంలో చుట్టుపక్కల ఉండవద్దని హెచ్చరించారు. మాస్ కాపింగు ఆకాశం లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. నిబంధనల ప్రకారమే బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని పోలీస్ సిబ్బందిని ఎవరు కూడా ఇబ్బంది పెట్టవద్దని సూచనలు సలహాలు పాటించాలని ఆయన అన్నారు. ఆయన వెంట గొలుగొండ ఎస్సై కృష్ణారావు, కృష్ణదేవపేట స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. కృష్ణా దేవి పేట కళాశాలలో మొదటి రోజు పరీక్షలకు ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 226 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 119 మాత్రమే హాజరయ్యారని మిగిలిన ఏడుగురు హాజరు కాలేదని ప్రిన్సిపల్ ఉత్తర గంగరాజు తెలిపారు.

## అమ్మపేటలో పోలీస్ అవగాహన కార్యక్రమం

గొలుగొండ, మార్చి 1, ప్రభాతవార్త



ఎన్నికల సమీపిస్తున్న వేళ గ్రామాల్లో సమన్వయం పాటించాలని ఇటువంటి తగాదాలకు దిగవద్దని గొలుగొండ ఎస్సై బి.కృష్ణారావు అన్నారు. అమ్మపేట గ్రామంలో ఇరు పార్టీల నాయకులు, గ్రామ పెద్దలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో గ్రామ పెద్దలు పార్టీ ముఖ్య నాయకులు సమన్వయంతో మెలగాలని సూచించారు. ఇటువంటి కవ్వింపులకు పాల్పడవద్దని, వ్యక్తిగత దూషణలకు వ్యక్తిగత దాడులకు దిగవద్దని ఇతవు పలికారు. గ్రామంలో ఇటువంటి అసాం ఘిక కార్యక్రమాలు గాని, సారా నియంత్రణ అరికట్టాలని అన్నారు. ఏ విషయం జరిగిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామ పెద్దలంతా ఏకథాటిగా నడవాలని కోరారు. చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని ముందస్తు అవగాహనగా హెచ్చరికలు చేస్తున్నామని ఎస్సై అన్నారు. సర్పంచ్ నిద్ర దేవుడు నాయుడు, ఇరు పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## జోగుంపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష

గొలుగొండ, మార్చి 1, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఉద్దేశంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు జోగుంపేట సర్పంచ్ జువ్వల లక్ష్మి, వైస్ ఎంపీపీ జక్కు నాగమణి అన్నారు. జోగంపేటలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగు లకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులను సిబ్బంది అందజేశారు. డా.శ్యామ్ కుమార్ మాట్లాడుతూ పల్లెల్లోనే వైద్య సేవలు అందుతున్నాయని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాలికమల్లవరం సర్పం చ్ పెదిరెడ్ల నూకరత్నం, జువ్వల దేముడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ శ్యాం కూమార్, డాక్టర్ కీర్తి, డాక్టర్ రాజు, డాక్టర్ శ్రీకాంత్, సిడిపిఓ శ్రీ గౌరీ,సూపర్వైజర్ లు, ఎమ్ఎల్ హెచ్‌పిలు, పంచాయితీ కార్యదర్శి రఘు, ఏఎన్ ఎమ్‌లు, ఆశ వర్కర్లు అంగన్వాడీ పాల్గొన్నారు.

## ప్రయాణీకులకు అందుబాటులో మరుగుదోడ్ల ప్రారంభం

మోతుగూడెం, మార్చి1 ప్రభాతవార్త



మోతుగూడెం గ్రామంలో మరుగు దొడ్లుని శుక్రవారం నాటు ప్రారంబించడం జరిగింది. గత 10సం.గా మరుగుదొడ్లు లేక ప్రయాణికు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసి సర్పంచ్ అకేటి సీత కృషితో నిర్మించడం జరిగింది. ఈ మరుగుదొడ్లు కి 24 గంటలు నీటి సరపరా ఏపి జెన్కొ సంస్థ సాయంతో ఇవ్వడం జరిగింది. స్దానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంకీ చింతూరు మండల జెడ్పిటిసి చిచ్చుడి మురళి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ రామలింగారెడ్డి మండల యూత్ ప్రెసిడెంట్ మడివి రాజు, కోట్ల కృష్ణ, ఏపీ జెన్ డిఈ బాలకృష్ణ, ఏడిఈ కొండబాబు, మోతుగూడెం ఉపసర్పంచ్ మీనా సుజాత, వార్డ్ సభ్యులు పెరుమాళ్ళ దేవుడు, మల్లూరి రమాదేవి, వైఎస్సార్సీపీ నాయకులు పేపకాయల శ్రీను, వేగి రాజాపారుపల్లి పార్వతి కోడా పార్వతి శ్రీదేవి యేసు గణేష్ పాల్గొన్నారు.



## ప్రత్యేక హోదా అందని ద్రాక్ష కారాదు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు

మాధవధార, మార్చి1 , ప్రభాతవార్త

ప్రత్యేక హోదా అందని ద్రాక్ష కారాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. ప్రత్యేక హోదా తోనే నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం. ఆనాడు నాటి పార్లమెంట్‌లో నేటి ప్రధాని మోదీ, వెంకయ్య నాయుడు రాష్ట్రాన్ని ప్రత్యేక హోదా పది సంవత్సరాలు కావాలని పట్టుబట్టి అధికారంలోకి వచ్చారు. నేడు అధికా రంలో ఉన్నారు. ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రాంతాలు అన్ని రంగాలలోనూ పూర్తి గా వెనుకబడిపోయాయి. ప్రత్యేకించి ఈ ప్రాంతాలు వెనుకబాటు తనం దీర్ఘకాలిక రుగ్మతగా మారింది. విభజన అనంతరం ఏపీ ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. ప్రత్యేక హోదా వల్ల కేంద్రం ఇచ్చే పన్నుల రాయితీలు, తగ్గింపులు మాత్రమే మన రాష్ట్రంలో పెట్టుబడి పెట్టే స్వదేశీ, విదేశీ పెట్టుబడుదారులను ఆకర్షించేందుకు ఉపయోగపడతాయి. ప్రత్యేక హోదా కింద చేపట్టే 90% ప్రాజెక్టులతో ప్రత్యేక రోడ్లు, విద్యుత్ సదుపాయాల మౌళిక వసతుల అభివృద్ధి సాధ్యమ వుతుంది. వాటితో పరిశ్రమలు,సేవలు,ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఈ హక్కు కోసం రాష్ట్రం లో ఏ ఒక్క పార్టీ కూడా కేంద్రంతో గట్టిగా వాదించడం లేదు. ప్రైవేటు పెట్టుబడులు ద్వారా రాష్ట్రం అభివృద్ధి చేయవచ్చునని వీరు భావిస్తున్నారు. కానీ అలా వచ్చే పెట్టుబడులు కొంతమందికి మాత్రమే వందల కోట్ల రూపాయలలో చేకూరుస్తున్నాయి గాని అశేష ప్రజానీకానికి ఎలాంటి లాభం లేదు. ప్రత్యేక హోదాతో సాధించే సంతులిత, సమ్మిళిత వృద్ధి ప్రైవేట్ పెట్టుబడిదారులతో సాధ్యం కాదు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి తిరుపతి సభ ద్వారా ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని చెప్పారు. కావున రాష్ట్ర ప్రజలు అందరూ ఈసారి తప్పకుండా కాంగ్రెస్ పార్టీను ఆదరించాలని రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరుతున్నట్లు తెలిపారు.



## జెడ్డంగిలో కోతులను పట్టారు...

రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పంచాయతీ చైతన్యనగర్, జెడ్డంగి గ్రామంలో శనివారం పంచాయితీ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ ప్రత్యేక చొరవతో ప్రజలకు నిత్యం ఇబ్బందిని కల్గిస్తున్న కోతులు పట్టించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఒక్కో కోతికి రూ.350లు వంతున 300 కోతులు పట్టుకున్నారు. వాటిని ప్రత్యేక బోన్లలో పట్టి అర్ధరాత్రి వేళల్లో సుదూర ప్రాంతాలకు తరలించారు.

## సాంప్రదాయ పద్దతిలో ఘనంగా అడవిరాజులు పండుగలు

మాకవరపాలెం మార్చి 1ప్రభాతవార్త



మండలంలోని బీమబోయినపాలెం రాచపల్లి గ్రామాల్లో అడవిరాజులుబాబు పండుగ ఘనంగా నిర్వహించారు. ఈమేరకు శుక్రవారం మాకవరపాలెం మండలంలో బి.బి.పాలెం రాచపల్లిలో వేంచేసిన అడవిరాజులు పండుగను అత్యంత సాంప్రదాయ పద్దతిలో జరుపుకున్నారు. పండుగ సందర్బంగా ఉదయం నుంచి మహిళలు అడవిరాజులు గుడి వద్ద బారులు తీరి మరీ మొక్కులు చెల్లించికున్నారు. ఈమేరకు బీమబోయినపాలెం సర ్పంచ్ రుత్తల నందకిషోర్‌పాత్రో అధ్వర్యంలో భారీ ఊరేంపుగా భక్తులు గ్రామం నుంచి ప్రదాన రహదారి గుండా గుంపులుగా తరలివెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. పండుగ ఊరేగింపులో మహిళలు సాంప్రదాయ దుస్తులతో పూజాద్రవ్యాలు తీసుకొని అధిక సంఖ్యలో మహిళలు తరలి వెళ్లారు. అదే విధంగా రాచపల్లి ఎంపిటిసి సభ్యులు అర్.వై.పాత్రుడు అధ్వర్యంలో రాచపల్లి కూడలి సమీపంలో వే ంచేసిన అడవిరాజులు గుడి వద్దకు భారీ భక్తులు తరలివెళ్లారు.ఈసందర్భంగా ఇరు గ్రామాల్లో అడవిరాజులు పండుగను భక్తులు ఘణంగా నిర్వహించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన 'ఇంటర్మీడియట్' పరీక్షలు

కొయ్యూరు, మార్చి1, ప్రభాతవార్త



మండలంలోని కాకరపాడు(కొయ్యూరు) గిరిజనసంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల కేంద్రంగా శుక్రవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పరీక్షకు 160మంది విద్యార్ధులకుగాను 147మంది విద్యార్ధులు హాజరవగా, 13మంది గైర్హాజర య్యారు. కాగా పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లుచేసినట్టు ప్రిన్సిపాల్ సూరిబాబు, వైస్‌ప్రిన్సిపాల్, డిఒ రామకృష్ణ తెలిపారు. కాగా పరీక్షాకేంద్రంవద్ద ఎటువంటి అవాంఛిత సంఘటనలు జరక్కుండా కొయ్యూరు సిఐ పి.వెంకటరమణ, ఎస్ఐ రామకృష్ణ తమసిబ్బందితో కలిసి పగడ్బంధీ చర్యలు చేపట్టారు. కాగా పరీక్షాకేంద్రాన్ని సిఐ,ఎస్ఐలు పర్యవేక్షించారు.

## ఒప్పో ఎఫ్25 ప్రో ని ప్రారంభించింది

### మార్చి 5నుంచి రిటైల్ అవుట్‌లెట్‌లలో విక్రయం

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

ఒప్పో ఇండియా ఎఫ్ 25 ప్రో 5జిని రెండు స్టోరేజ్ వేరియంట్ లలో లాంచ్ చేసింది. ఈస్మార్ట్‌ఫోన్ కొత్త లావా రెడ్ కలర్‌లో అందుబాటులో ఉంది దీని ముందు వెనుక షూటలలో 4కె వీడియో రికార్డింగ్ తో 64ఎంపి వెనుక ట్రిపుల్ కెమెరా సెటప్ 6.7అంగుళాల సరిహద్దులేని ఎంఒఎల్ఈడి డిస్ప్లే, ఇండియాలో ప్రొడక్ట్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ సావియో డిసౌజా ఇలా అన్నారు. ఒప్పో ఎఫ్25 ప్రో 5జి స్టైలిస్ అప్‌గ్రేడ్ కావాలనుకునే ఎవరికైనా సరైన ఎంపిక అవుతుంది. 10బిట్‌కలర్ టెక్నాలజీ విజువల్స్ లో సహజ ప్రవణతలకు 1బిలియన్ కంటే ఎక్కువ రంగులు, టోన్‌లను అనుమతిస్తుంది. లావా రెడ్ కలర్‌తో పాటు రిచ్ బుర్గుండి రంగు నుంచి లోతైన సూర్యాస్తమయం టోన్‌లకు మారుతుంది. ఎఫ్ 25 5జి ఓషన్ బ్లూలో కూడా అందుబాటులో ఉంది.స్క్రీన్ పాండా గ్లాస్ ద్వారా రక్షిస్తుంది.గ్లాస్ ఫైబర్‌తో ఒక ఉపబల పదార్థంగా కలిపిన పాలికార్బొనేట్ రెసిన్ దీని ఐపి65రేటింగ్ అంటే ఇది అత్యున్నత స్థాయి దుమ్మురక్షణతో వస్తుంది. లక్ష వాల్యూమ్ కీప్రెస్‌లు 2లక్షలు పవర్ బటన్ ప్రెస్ లు దీర్ఘకాలిక విశ్వసనీయత కోసం యుఎస్‌బి-సి కేబుల్‌ను ప్లగ్ చేయడం, అన్‌ప్లగ్ చేయడం వంటి 20వేల సందర్భలును నిర్ధారించడానికి కఠినమైన పరీక్షలు నాణ్యత తనిఖీలకు గురైంది.

## యాక్ట్ ఫైబర్‌నెట్ యాప్ ప్రారంభం

జగదాంబ, మార్చి 1, ప్రభాతవార్త

బ్రాడ్‌బ్యాండ్, డిజిటల్ సేవల రంగంలో యాక్ట్ ఫైబర్నెట్ ప్రముఖ కంపెనీ, పరిశ్రమలో కస్టమర్ అనుభవాన్ని పునర్నిర్వచించే విన్నూత్న కార్యాచరణలతో పున:రూపకల్పన చేయబడిన మొబైల్‌యాప్‌ను ఆవిష్కరించింది. మారుతున్న సాంకేతికత దాని వినియోగదారుల సంఖ్య విస్తరణకు ప్రతిస్పందనగా బ్రాడ్బ్యాండ్ కంపెనీ తన మొబైల్ యాప్ పూర్తిగా రీడిజైన్ చేసిందనియాక్ట్ ఛీఫ్ మార్కెటింగ్ కస్టమర్ ఎక్స్పీరియన్స్ ఆఫీసర్ రవికార్తీక్ అన్నారు. ఇటీవల విడుదలచేసిన మొబైల్ యాప్ రూపకల్పన చేసి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు పరిశోధన వినియోగదారుల అభిప్రాయాలను తీసుకోవడం జరిగిందన్నారు. యాక్ట్ సూపర్‌యాప్‌తో కొత్త డిజైన్ అనుభూతిని వినియోగదారులు పొందుతారన్నారు. మీ ఖాతాలనుట్రాక్ చేయడం,బిల్లులు చెల్లించడం, టిక్కెట్లను సమర్పించడం, కస్టమర్ సపర్ట్ సంభాషణల్లో పాల్గొనడం, రిమైండర్లను సెట్‌చేయడం ప్లాన్లను అప్‌గ్రేడ్ చేయడం వంటి ఇతర ఫంక్షన్లను సులభతరం చేస్తుందన్నారు. రీలాంచ్ గురించి యాక్ట్ ఫైబర్నెట్లో,ప్రతి టచా ్పయింట్లో అత్యుత్తమ కస్టమర్ అనుభవాన్ని అందించడమే మా లక్ష్యంతో సమలేఖనమైందని, ఖాతా నిర్వహణ స్వీయ-సంరక్షణకోసం సరళీకృత యుఐ గణనీయంగా మెరుగుపరచబడిన ఫీచర్లను అందిస్తోందన్నారు.

## పిల్లలపై కోల్గేట్ బ్రైట్ స్మైల్ బ్రైట్ ఫ్యూచర్ ప్రోగ్రామ్

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త



కోలేగేట్ తన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం బ్రైట్ స్మైల్స్ బ్రైట్ ఫ్యూచర్ ద్వారా బిలియన్ స్మైల్స్‌ను అందించడానికి కట్టుబడింది. 171మిలియన్లకు పైగా పిల్లల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేసింది. మౌఖిక ఆరోగ్యానికి మంచి పోషకాహారాన్ని ప్రోత్సహిస్తుంది. యునిసెఫ్, భారతదేశం దా ్వరా పొదిగే పోకాహారంపై ప్రఖ్యాత ఫారమ్ ఇంపాక్ట 4న్యూట్రీషన్‌తో కోలేగేట్ భాగస్వామ్యం కుదుర్చుకుంది బిఎస్‌బిఎఫ్ ప్రోగ్రామ్ ప్రస్తుతం కర్ణాటక తమిళనాడు ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాజస్థాన్ ఎన్‌జిఒ భృాగస్వామి భారత్ కేర్స్ విలువైన మద్దతు ఉంది. సిపి ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ప్రభా నరసింహన్, సీఇఒ ఈ సహకారం గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ ఈ భాగస్వామ్యం ఆరోగ్యకరమైన భవిష్యతు కోసం సైన్సన నేతృత్వంలోని ఆవిష్కరణల మద్దతు తో మౌఖిక ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయడంలొ తిరుగులేని నిబద్ధతను నొక్కి చెబుతుంది. మా దృష్టిని పెంచుకోవడానికి ప్రభుత్వ సంస్థలు భావసారూప్యత గల సంస్థలతో మేము చురుకుగా భాగస్వామ్యాన్ని కోరుకుంటాము అని అన్నారు.

## సహజ గుణాలు కలిగిన షవర్ జెల్ విడుదల చేసిన సంతూర్

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

విప్రో కన్స్యూమర్ కేర్ లైటింగ్ హౌస్ ఆఫ్ బ్రాండ్‌ల నుంచి 2 విశ్వసనీయ టాయిలెట్ సోప్ బ్రాండ్ సంతూర్ దానిని ఎక్స్‌టెన్సన్స్ కేటగిరి కింద సంచలనాత్మక షవర్ జెల్ శ్రేణి ని విడుదల చేసారు. ఫీలింగ్‌యంగ్ లైక్ ఎవ్వర్డే, ఎవిరిడే అని ప్రతిపాదన సారాంశాన్ని సజావుగా సూచిస్తుంది. విప్రో కన్స్యూమర్ కేర్ చీఫ్ మార్కెంటింగ్ ఆఫీసర్ ఎస్ ప్రసన్న రాయ్ మాట్లాడుతూ షవర్ జెల్ విభాగంలోకి అడుగుపనెడుతున్నప్పుడు సంపూర్ణంగా సెన్సోరియల్ అనుభూతిని అందించేందకు సంతూర్ ప్రతి పాదనను వ్యూహాత్మకంగా జారీ చేస్తున్నాము. సంతూర్ షవర్‌జెల్ శ్రేణి రెండు అనుకూలమైన పరిణా మాలలో అందుబాటులో ఉంటుంది. నాణ్యత పట్ల సంతూర్ తీసుకునే నిబద్ధత ఆరోగ్యకరమైన యవ్వ నంగా కనిపించే చర్మానికి బ్రాండ్ లెగసీని వినియోగదారుల శ్రేయస్సు మొత్తాన్ని మెరుగుపరచడంలో అంకితభావానికి సంతూర్ నిదర్శనం అనేందుకు ఇవి ఒక ఉదాహరణగా నిలుస్తాయి.

## శాంసంగ్ గెలాక్సీ ఎ15 5జి కొత్త మెమరీ వేరియంట్

జగదాంబ, మార్చి 1, ప్రభాతవార్త

భారతదేశంపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, ఈరోజు కొత్త స్టోరేజ్ వేరియంట్, 6జిబిప్లస్ 128జిబి శాంసగ్‌గెలాక్సీ ఎ15 5జిని ఆకర్షణీయమైన దర రూ.16499కి విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త స్టోరేజ్ వేరియంట్ జోడింపు శాంసంగ్ గెలాక్సీ ఎ15 5జిని కొనుగోలు చేయాలని చూస్తున్న వినియోగదారులకు మరిన్ని ఎంపిక అవకాశాలను అందిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ స్మార్ట్‌ఫోన్ ప్రస్తుతం 8జిబి ప్లస్ 256 జిబి, 8జిబి ప్లస్ 128 జిబి స్టోరేజ్ వేరియంట్‌లలో అందుబాటులో ఉందన్నారు. ఇది బ్లూ బ్లాక్, బ్లూ లైట్ బ్లూ అనే మూడు ఆహ్లాదకరమైన రంగులలో వస్తుంది. కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ ప్రకారం 2023లో భారతదేశంలో అత్యదిక విక్రయాలు జరుపుకున్న 5జి స్మార్ట్‌ఫోన్ శాంసంగ్ గెలాక్సీ ఎ14 5జి యొక్క వారసుడు, శాంసంగ్ గెలాక్సీ ఎ15 5జీ.సరసమైన ధరకు పరివర్తనాత్మక ఆవిష్కరణలను అందించడంలో శాంసంగ్ యొక్క పరాక్రమాన్ని ఇది ఉదహరిస్తుందన్నారు. ఇది భారతదేశంలోని మిలియన్లమంది వినియోగదా రుల యొక్క మొదటి ఎంపికగా నిలిచిందన్నారు.గెలాక్సీ యొక్క సిగ్నేచర్ డిజైన్ ఫిలాసఫీని ప్రదర్శిస్తుందన్నారు.

## మాకవరపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా చంద్రరరావు

మాకవరపాలెం మార్చి 1ప్రభాతవార్త

మాకవరపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.చంద్రరరావు ఉద్యోగ భాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు శుక్రవారం అయన స్ధానిక మండల పరిషత్ ఎంపిడిఓ చాంబర్‌లో అయన భాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా బామిని మండల పరిషత్ అభివృద్ధి అదికారిగా విధులు నిర్వహించే చం ద్రరరావు ఎన్నికల బదిల్లో భాగంగా మాకవరపాలెం ఎంపిడిఓగా బదిలీపై వచ్చారు. శుక్రవారం ఉద్యోగ భాద్యలు స్వీకరించిన చంద్రరరావు మండల పరిషత్ సిబ్బంది స్వాగతం పలికారు.

## భార్య, బిడ్డపై పెట్రోల్‌పోసి నిప్పు అంటించిన భర్త



మాకవరపాలెం మార్చి 1 ప్రభాతవార్త

భార్య,కన్నకూతురుతోపాటు అత్తపై పెట్రోల్‌పోసి నిప్పుఅంటించి పరారయిన అల్లుడు. ఈమేరకు శుక్రవారం స్ధానిక ఎస్సై పి.రామకృష్ణరావు అందించిన వివరాలు ప్రకారం మండలంలోని రాచపల్లి ఎస్సీకాలనీకి చెందిన తంగళ్ల విజయ్(35) కుమార్తె కావ్య(11)పై అమె భర్త రమణ(35) గురువారం రాత్రి వారి ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో ఈసంఘటన జరిగినట్లు తెలిపారు. భార్య విజయ్ కుమార్తె కావ్య అత్ తోపాటు నిద్రిస్తున్న సమయంలో పెట్రోల్‌పోసి నిప్పుఅంటించినట్లు ఎస్సై తెలిపారు.ఈసంఘటనలో కుమార్తె కావ్యకు తీవ్ర గాయాలవగా భార్య విజయ్ స్వల్పగాయాలయి అసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్సై రామ కృష్ణారావు తెలిపారు.జరిగిన సంఘటనపై కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు అయన తెలిపారు.

## ఇంటింటికీ వెళ్తూ.. బాలింత, గర్భిణులను పలకరిస్తూ..!

### మారుమూల సిడిపిఓ పర్యటన -అంగన్వాడి కేంద్రాల తనిఖీ

కొయ్యూరు, మార్చి1, ప్రభాతవార్త



మారుమూల గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించిన ఐసిడిఎస్ అధికా రులు కేంద్రాలద్వారా ప్రజలకు అందుతున్న సేవలను, కార్యకర్తల పనితీరును ఆరాతీ సారు. శుక్రవారం కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ విజయకుమారి, సూపర్‌వైజర్లు కనకమహాలక్ష్మి, కొండమ్మ తదితరులు మండలంలోని మారుమూల యు.చీడిపాలెం పంచాయితీ, యు.చీడిపాలెం, పలకజీడి అంగన్వాడికేంద్రాలను సందర్శించారు. ప్రీస్కూలు పిల్లల బరువులు, ఎత్తులు పరిశీలించారు. రికార్డులను తనిఖీలుచేసి, మొబైల్‌యాప్ ఎంట్రీలు ఎంతవరకు వచ్చిందో? అడిగితెలుసుకున్నారు. అటుపై గ్రామాల్లో పర్యటించిన అధికారులు గ్రామంలోని గర్భిణీలు, బాలింతల ఇంటింటికివెళ్లిమరీ వారికి అందుతున్న అంగన్వాడిసేవలను ఆరాతీసారు. గర్భిణీలు, బాలింతల ఆరోగ్యవిషయం అడిగి, పౌష్టికాహారం విధిగా తీసుకోవాలని, వైద్యులసలహామేరకు వైద్యపరీక్షలు సకాలంలో చేయించుకుని, వైద్యచికిత్సలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎస్‌కె జ్యోతి, ఆశావర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, వార్డుమెంబరు అంతిరెడ్డిశ్రీను పాల్గొన్నారు.

## చింతూరు-మారేడుమిల్లి మధ్య నరకకూపంలా మారిన రహదారి

### అలనాపాలనా లేక ధ్వంసమైన ఘాట్ రోడ్డు -కార్లు-ద్విచక్రవాహనాలకు పొంచి ఉన్న ముప్పు

చింతూరు డిశంబర్ 01 ప్రభాతవార్త



చింతూరు-మారేడుమిల్లి మద్య ఉన్న 55కిలోమీటర్ల రహదారి మొత్తం ధ్వంసమైపోయింది. కార్లు- ద్విచక్రవాహనాలపై ప్రయాణించే వాళ్ళు నిత్యం నరకం చూస్తున్నారు.ఘాట్ రోడ్డుపై, కారడవిలో ప్రయాణం ఉత్సాహం ఉరకలేసేలా ఉండాలని కాని నరకానికి నకళ్ళుగా మారి రహదారి ప్రయాణికులకు చుక్కలు చూపిస్తుంది.ఎక్కడ చూసినా ధ్వంసమై పోయిన రోడ్డు,అంతా గోతుల మయం,కొండలపై నుంచి జాలువారె సన్నని సేలయేళ్ళ నీళ్ళు రోడ్డుపై ఉన్న గుంతల్లో నిలబడి మరింత ప్రమాద భరితంగా మారింది.నిత్యం ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు,బస్సులు,లారీలు,ఎపి, తెలంగాణా,ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ ప్రాంతాల నుండి అటు రాజమండ్రి,విశాఖపట్నంతో పాటు చెన్నయ్,కోల్‌కొత్తలను కలిపే రహదారి అనుసంధానంగా ఉన్న ఈ ఘాట్ రోడ్డు పరిస్థితి కడుదయనీయంగా మారింది.దాంతో వాహన చోదకులు నరకం చూస్తున్నారు.ఆదమారిచారో అంతె సంగతులు.అయినా సంబంధిత అధికారులు పట్టించుకోక, అలనా పాలన లేక రహదారిపై ప్రయాణం ప్రమాద భరితంగా మారింది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాస్త చర్యలు చేపట్టి మరమత్తులు చేయకుంటె వేసవి తరువాత ఈ రహదారిపై ప్రయాణం కష్టమే.సో అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ ఈ కధనం.

## అల్లూరి జిల్లాలో ప్రశాంతంగా మొదటి రోజు ఇంటర్ పరీక్షలు

పాడేరు,మార్చి1,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లాలో ఇంటర్మీడియెట్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి.అల్లూరి జిల్లాలో 7,759 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు హాజరుకావలసి ఉండగా మొదటి రోజు 7,191 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాయగా ఇందులో 568 మంది విద్యార్థులు పరీక్షలకు గౌర్హజరయ్యారు.శుక్రవారం ఇంటర్మీడియెట్ తెలుగు,హిందీ పరీక్షలు జరిగాయి.ఎక్కడా ఎటువంటి మాస్‌కాఫీంగ్ జరగకుండా పకడ్బంధీగా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణలో తొలిరోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు జరిగాయి.అల్లూరిసీతారామరాజు జిల్లాలో ఉన్న 22 మండలాల్లో 27 ఇంటర్ పరీక్షా కేంద్రాలను విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేసారు.పాడేరు డివిజన్‌లో 17 కేంద్రాలను,చింతూరు డివిజన్ పరిధిలో 10 ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసారు.ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం,ద్వితీయ సంవత్సరం సంబందించిన మొత్తం విద్యార్థులు 14,611 మంది ఇంటర్ పరీక్షలు రాయనున్నారు.ఇందులో 12,054 మంది జనరల్ విద్యార్థులు కాగా 2,557 మంది ఒకేషనల్ విద్యార్థులు ఉన్నారు.ఈ పరీక్షలునిర్వాహణకు 27 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు,27 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు,610 ఇన్విజిలేటర్లు ఇద్దరు ఫ్లైయింగ్‌స్క్వాడ్‌లను నియమించారు.పాడేరు జూనియర్‌కళాశాలలో 380 మంది జనరల్ విద్యార్థులు,550 మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.అన్ని ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు లోఉందని ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారి పి.అప్పలరాము పేర్కొన్నారు.తొలిరోజు అల్లూరి జిల్లాలో ఎక్కడా మాల్‌ప్రాక్టీస్ జరగకుండా ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు జరిగాయని ఆయన తెలిపారు.ఇంటర్ పరీక్షలు రాయడానికి విద్యార్థినులను పరీక్షా కేంద్రాలకు ఆర్టీసి బస్సుల్లో విద్యాశాఖ అధికారులు తరలించారు.

## నేడు బయ్యవరంలో ఉరుసు చందనోత్సవం

కశింకోట,ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

మండలంలోని బయ్యవరంలో నేడు హాజరత్ అన్సర్ మద్ని ఔలియా 72వ ఉరుసు చందనోత్సవం జరుపుతున్నట్టు నిర్వాహకులు తెలిపారు.శుక్రవారం రాత్రి ఇషా నమాజ్ తర్వా మిలాద్ షరీఫ్ కార్యక్రమం(చందనం తీసుకురావడం)2న శనివారం ఉదయం గుసుల్ షరీఫ్(చందనం పూయుట) కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు.సాయంత్రం ఫాతీయాఖానీ తర్వాత తబురుక్ పంచబడునని తెలిపారు.రాత్రి 10గం.కు ఆషిక్ అక్కయ్యపాలెం వారిచే ఖవ్వాలీ ప్రోగ్రాం ఏర్పాటు చేసామని తెలిపారు.

## పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి అమర్‌నాథ్

కశింకోట, మార్చి 1, ప్రభాతవార్త



మండలంలోని కోట్లాది రూపాయలతో చేపట్టిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్ శుక్రవారం ప్రారంభించారు.కశింకోటలోని ఎన్జీఓ కోలనీల సీసీ రోడ్లు,డ్రైనేజీలు, సత్యానగర్ కోలనీలో సీసీ రోడ్లు, గవరపేట, కనకమహాలక్ష్మి వీధిలో, దుర్గాలమ్మ ఆర్చీ వద్ద కస్పావీధి వినాయకుడి గుడివద్ద సీసీ రోడ్లు, జమాదులపాలెంలో సచివాలయ భవనం, తాళ్ళపాలెంలో బహుళ ప్రయోజన భవనం వంటి పలు అభివృద్ధి పనులకు మంత్రి అమర్‌నాథ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి వైసీపీ ఇన్‌చార్జ మలసాల భరత్‌కుమార్,ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్య నాయుడు, జడ్పీటీసి ఒతులూరి శ్రీధర్‌రాజు, నాయుకలు దంతులూరి దిలీప్‌కుమార్,మళ్ళ బుల్లిబాబు, అనకాపల్లి మార్కెట్ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు,కరక సోమునాయుడు,లగిశెట్టి గణేష్,కరక శేషు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి-జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు

### ఆరు పధకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం -టిడిపి-జనసేన పొత్తుతో వైసిపి గుండెల్లో పరుగెడుతున్న రైళ్లు : టిడిపి విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు

పాడేరు,మార్చి1,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం గుత్తులపుట్టు పంచాయితీ చీడివెట్ట, నంతబయలు, దబ్బాపుట్టు, గోపాలపురం, తామర్ల, వంతాలగుమ్మి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ గ్రామాల్లో టిడిపి ఆరు పథకాలపై గిరిజనుల్లో విస్తృతంగా అవగాహన కలిగిస్తూ గిరిజనుల్లో చైతన్యం సుబ్బారావు తీసుకువస్తున్నారు.ఈ సందర్బంగా ఆయా గిరిజన గ్రామాల్లో ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు,మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి గిరిజనుల నుద్దేశించి మాట్లాడుతూ టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు.తెలుగుదేశం పార్టీ జనసేన కూటమిని చూస్తేనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్,వైసిపి నాయకుల్లో గుండెల్లో రైలు పరిగెడుతుందని వారు ఎద్దేవా చేసారు.2024 ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడనుందన్నారు ఈ ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్దిని గాలికి ఒదిలేసి విద్వంసకర పాలన వైసిపి చేస్తుందన్నారు.వైసిపి పాలనలో అభివృద్ధి నిల్ అవినీతి ఫుల్ అని సుబ్బారావు,మణికుమారి విమర్శించారు.రాష్ట్ర భవిష్యత్ రేపటి తరాల అభు ్యన్నతి కోసం టిడిపి జనసేన ప్రవేశ పెట్టిన ఆరు పధకాలు తొలిమెట్టుగా ఉందన్నారు.ప్రతీ గ్రామాల్లో పట్టణాల్లో 2019 ఎన్నికల్లో అసత్య ప్రచారం చేసి అధికారంలోకి వచ్చి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను తీవ్రంగా మోసం చేసిన వ్యక్తి సిఎం జగన్ అన్నారు.గిరిజనాబివృద్ధి టిడిపితోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బొర్రా విజయరాణి,సర్పంచ్ బాబురావుపడాల్,గ్రామ అధ్యక్షులు ఎస్.రాజు బాబు, మాజీ ఎంపిటిసి బొంజుపడాల్,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు వినోద్,బిసి సెల్ రామకృష్ణ,సత్యనారాయణ,గ్రామ పెద్దలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూనవరం-రుద్రంకోటల మధ్య గోదావరి

### రేవుపాట 80లక్షలకు ఖరారు -రికార్డు స్థాయికి చేరిన రేవు పాట

కూనవరం, మార్చి 1, ప్రభాతవార్త



కూనవరం- రుద్రం కోటల మధ్య గోదావరి రేవు పాట 80 లక్షల రూపాయకు ఖరారైంది. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన రేవు పాటను అధికారులు నిర్వహించారు. ఈ వేలం పాటలో కూనవరం, విఆర్‌పురం, వేలేరుపాడు మండలాలకు చెందిన 16 మందది గిరిజన పాటదారులు పాల్గొన్నారు. అత్యధికంగా 80 లక్షల రూపాయలకు పాడిన వాళ్ళ బాపూజికి అధికారులు పాటను ఖరారు చేశారు. ఇదిలా ఉండగా గత ఏడాది కేవలం 36 లక్షల 3వేల రూపాయలకు వెళ్ళిన గోదావరి రేవు పాట ఈ ఏడాది ఏకంగా రికార్డు స్థాయిలో 80 లక్షలకు చేరింది. ఈ వేలం పాటలో ఎంపిడీఓ ప్రేమ్‌సాగర్, ఎంపిపి అధ్యక్షురాలు పాయం రంగమ్మ, సర్పంచ్ హేమంత్, ఎంపిటీసీలు అనంతలక్ష్మి, సాంబ శివరావు, మరియు వేలేరుపాడు మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. గ్రామ కార్యదర్శి సురేష్, విఆర్వో వెంకన్న మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బయ్యవరంలో జగనన్న సురక్ష కార్యక్రమం

కశింకోట, మార్చి 1, ప్రభాతవార్త



మండలంలోని బయ్యవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం జరగింది.ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీటీసి గొన్నా సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమం కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎస్.తిరుపతిరావు ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 411 మంది రోగులు వైద్య సేవలు వినియోగించుకున్నారు.వారిలో 6గురికి మెరుగైన వైద్యం కోసం రిపరల్ చేసారు.ఈ కార్యక్రమంలో జనరల్ సర్జన్ నితిన్,గైనకాలజిస్ట్ శేతారెడ్డి, ఎంపిడిఓ శేషుబాబు పాల్గొన్నారు.

## టైలర్ల సమస్యలు పరిష్కరించాలని మంత్రి అమర్‌నాథ్‌కు వినతి

కశింకోట,మార్చి 1, ప్రభాతవార్త



టైలర్ల సమస్యలు పరిస్కారించాలని ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంది మహేశ్వరరావు మంత్రి గుడివాడ అమర్‌నాథ ్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసారు.శుక్రవారం మండలంలోని పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వచ్చిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు నవ్యాంధ్ర టైలర్ల సంఘం ఉపాధ్యక్షుడు ఆద్వర్యంలో వినతిపత్రం అందజేసారు.50 సంవత్సరాలు నిండిన టైలర్లను పించను సదుపాయం కల్పించాలని,150 యూనిట్ల వరకు విద్యుత్ రాయితీ కల్పించాలని, ఆరోగ్య, భీమా, జీవితభీమా వంటి సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలని వినతిపత్రంలో కోరారు.

## వికలాంగ మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

### ఐద్వా ఆద్వర్యంలో ర్యాలీ, ధర్నా




అరకులోయ, మార్చి 1 , ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని చొంపి గ్రామంలో వికలాంగ మైనర్ బాలికపై ఆ గ్రామానికి చెందిన 18 ఏళ్ల యువకుడు అత్యాచారంకు పాల్పడ్డాడని, ఈ దారుణ సంఘటనకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యులు వి వి జయ ఆద్వర్యంలో ర్యాలి, ధర్నా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వివి జయ మాట్లాడుతూ చొంపి గ్రామానికి చెందిన 9 ఏళ్ళ బాలికపై అదే గ్రామానికి చెందిన చరణ్ అనే యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడని తెలిపారు. ఈ దారుణ ఘటనపై మైనర్ బాలిక ద్వారా విషయం తెలుసుకున్న తల్లి,దండ్రులు పోలీసు స్టేషన్ ను ఆశ్రయించినట్లు చెప్పారు. ఈ సంఘటనపై తాను చొంపి గ్రామాన్ని సందర్శించి, బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి, గ్రామస్థులతో సమావేశం అయినట్లు తెలిపారు. నిందితుడిని కఠినంగా శిక్షించి, నిర్భయ చట్టం ప్రకారం బాదితురాలికి నష్టపరిహారం చెల్లించాలని, నిరుపేద కుటుంబం అయినటువంటి బాలిక తండ్రికి ఉపాది కల్పించాలని, బాదితురాలు ఆరోగ్యవంతురాలుగా తిరిగేంతవరకు వైద్య సహాయం, పౌష్టికాహారం అందించే బాద్యతను ప్రభుత్వం తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేసారు. కాగా ఇలాంటి సంఘటనలకు కారణం అవుతున్న గంజాయిని పోర్న్ వీడియోస్, మద్యం ను పూర్తిగా నిర్మూలించాలన్నారు. అనంతరం ఈ ఘటనపై స్థానిక తహసీల్ధారు కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు సన్యాసమ్మ, చొంపి సర ్పంచ్ కె సుభద్ర, జానకి, గ్రామ మహిళా కమిటీ సభ్యులు సిహెచ్ లక్ష్మి, బి సన్యాసమ్మ, పి సుశీల, సోమల మొత్తి, బుల్లమ్మ, ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు బుజ్జి పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

అరకులోయ, మార్చి 1, ప్రభాతవార్త




అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వ కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ విశాఖ ఆద్వర్యంలో శుక్రవారం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ జరిగింది. కళాశాల పిడి ఎస్ అప్పారావు, పిఇటి ఎస్ నారాయణ పర్యవేక్షణలో జరిగిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌లో వాలీబాల్ మరియు కబాడ్డీ పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజయం సాదించిన విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్, స్పోర్ట్స్ ఇంచార్జి, ఎన్ఎస్ఎస్ పిఒ వై విజయలక్ష్మి చేతుల మీదుగా మెడల్స్ మరియు సర్టిఫికేట్లును ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటువంటి స్పోర్ట్స్ మీట్ ను అరకులోయ లో నిర్వహించేందుకు సహకరించిన విశాఖ ఎన్‌వైకే యు అదికారి జి మహేశ్వరావుకు తమ కళాశాల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. యువత కొరకు ఎన్‌వైకె ఎన్నో కార్యక్రమాలు నిర్వహిందని, ఈ కార్యక్రమాలు, క్రీడలు యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.

## సీతంలో ప్రస్తుత సమాజంలో ఉన్న రాజ్యాంగంపై అవగాహన సదస్సు



మాధవధార, మార్చి 1, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో ప్రస్తుత సమాజంలో వున్న రాజ్యాంగంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక సంస్థాప కులు డా.బ్రహ్మారెడ్డి వెన్నపూస ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీనిలో భాగంగా రాజ్యాంగం అనేది సర్వోత్కృష్ట చట్టం అని పేర్కొన్నారు. భారతదేశానికి గణతంత్ర ప్రతిపత్తి రాజ్యాంగం ద్వారానే వచ్చిందని, 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని అమలుపరిచిన తరువాత స్వతంత్ర భారత దేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య దేశంగా ఎదిగిందని తెలిపారు. మన దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి రాజ్యాంగ అమలు ఎంత వరకు దోహద పడుతుందని వివరించారు. సీతం విద్యాసంస్థల డైరక్టర్ డా.మజ్జి శశి భూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామ మూర్తి, ఇ.సి.ఇ విభాగాధిపతి డా.టి.డి.వి.ఎ.నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జాతీయ విద్యా కమిటీ కన్వీనర్ డా.ఎ.వి రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా సమత కాలేజీ 32వ వార్షికోత్సవ వేడుకలు

మాధవధార, మార్చి 1, ప్రభాతవార్త



ఎంవీపీకాలనీ ఆల్వార్ దాస్ గ్రౌండ్స్‌లో శుక్రవారం సమత కాలేజీ 32వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా ఏయు వీసీ ఆచార్య పివిసిడి ప్రసాదరెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ ఇండియాలో ఉన్నత విద్యా విధానంలో ఎయు మూడవ స్థానంలో ఉందన్నారు. దేశంలో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు సం.ల డిగ్రీ అందిస్తుందన్నారు. విద్యా వైద్య రంగాలకు ఎపి సీఎం విశేష కృషి చేస్తున్నారన్నారు. ఏయూ ఓఎస్డీ వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఉన్నత విలువలతో సమత కాలేజీ అందిస్తున్న సేవలు అద్వితీయమన్నారు. అల్వార్ దాస్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎస్పీ రవీంద్ర, మాట్లాడుతూ సమర్ధవంతమైన విద్యా, విజ్ఞాలను సామాన్యులకు అందించడమే ఆల్వార్ దాస్ విద్యాసంస్థలు ధ్యేయమన్నారు. సమత కాలేజీ డీన్ ఆచార్య డా.విజయ రవీంద్ర నేతత్వంలో అత్యంత ఘనంగా జరిగిన ఈ వార్షికోత్సవ వేడుకలలో కాలేజీ డైరెక్టర్స్ విజయా రవీంద్ర, దీపికదాస్, సూర్యతేజ, దివ్యాదాస్, ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావుపాల్గొన్నారు. సందడి చేసిన వైవా హర్ష వందలాది సమత కాలేజీ విద్యార్థులు పాల్గొన్న ఈ వార్షికోత్సవ వేడుకల్లో వైవా హర్ష పాల్గొని సందడి చేశారు.

## విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి



నర్సీపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

పరీక్షలు రాసే విద్యార్థులకు సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ ప్రెసిడెంట్ గౌతమ్ కోరారు. శుక్రవారం నర్సీపట్నం ఆర్టీసీ డిపో అధికారులకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం మొదలైన ఇంటర్, త్వరలో మొదలు కానున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థులకు సమయానికి బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు ఉన్న ప్రాంతాల్లో బస్సులను నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల సెక్రటరీ రాజు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల పేరుతో 10కోట్లతో ఇల్లు కట్టుకున్న అయ్యన్నపాత్రుడు

### నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

టిడ్కో గృహాల పేరుతో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు రూ.10కోట్లతో ఇల్లు కట్టుకున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆరోపించారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీలోని టిడ్కో ఇళ్లను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో హయాంలో టిడ్కో గృహాలను పూర్తి చేయలేదని అయ్యన్నపాత్రుడు గాలికొదిలేశారన్నారు. ఈ గృహాలకు సంబంధించి 15.01.2018లో టెండర్ పూర్తయిందన్నారు. కాంట్రాక్టు అగ్రిమెంట్ 2018 ఫిబ్రవరిలో చేసుకున్నారన్నారు. 2019 మే నెలలో మొత్తం గృహాల్ని పూర్తి చేయాల్సి ఉండగా, ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. 300 చదరపు గజాల ఇళ్లు 384 ఇళ్లు 2019 నాటికి పూర్తి కావాల్సి ఉందన్నారు. అయితే కట్టలేదని, 365 చదరపు గజాలకు సంబంధించి 336 ఫ్లాట్లకు కేవలం 180 మాత్రమే శ్లాబ్ మాత్రమే వేశారన్నారు. అలాగే 430 చదరపు గజాలకు సంబంధించి 1104 ఫ్లాట్లకు గాను 750కు మాత్రమే శ్లాబ్ వేశారన్నారు. వెంకటేశ్వరస్వామి గుడి నుంచి పెదబొడ్డేపల్లి వరకు రోడ్డు నిర్మాణంకు 3 కోట్లతో శిలాఫలకం పెట్టారని, ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. శిలాఫలకం పెట్టీ మూడు కోట్లు దోచేశారన్నారు. పెద్దచెరువు ట్యాంక్ బండ్ వద్ద రూ.6కోట్లతో శిలాఫలకం పెట్టారని, దాన్ని కూడా పూర్తి చేయలేదన్నారు. మంత్రి ఉన్న అయ్యన్నపాత్రుడు సొంత ఊరు అల్లిపుడిలో రోడ్డు కూడా వేయలేని పరిస్థితి ఉందన్నారు. అయితే పూర్తయిన ఇళ్లను సచివాలయాల వారీగా పిలిచి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, కమిషనర్ రవిబాబు, కౌన్సిలర్లు, నాయకలు పాల్గొన్నారు.

## చెట్టుపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం.

నర్సీపట్నం, మార్చి 1,ప్రభాతవార్త



నర్సీపట్నం మండలం చెట్టుపల్లిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రోలుగుంట పిహెచ్సి వైద్యాధికారి కె.ధనలక్ష్మీ, ఈఎన్ వైద్యులు డా.ఎస్.స్వాతి, అర్థోపెడిక్ అసిస్టెంట్ డా.కరుణకుమారి, అట్లో ఎ.హనుతేజలు గ్రామస్థులకు వైద్య సేవలు అందించారు. వైస్ ఎంపిపి ఇన్నం రత్నం, నాయకులు ఇన్నం రమణ, మాపూరి రాజుబాబు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 39,773 మందికి రూ.26.54 కోట్ల విద్యా దీవెన : కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, మార్చి 1, ప్రభాతవార్త

జిల్లాలో 39,773 మంది విద్యార్థులకు రూ.26 కోట్ల, 54 లక్షల 2 వేల727ల విద్యాదీవెన వారి తల్లుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన విద్యాదీవెన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిసి, ఎస్.సి. ఎస్.టి. మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం చేస్తున్నదని తెలపారు. ఈ సంవత్సరం విద్యాదీవెన క్రింద వారి తల్లుల ఖాతాల్లో సొమ్ము జమచేస్తున్నట్లు 35,923 మంది బి.సి. విద్యార్థులకు రూ.24కోట్ల 13 లక్షల 57వేల 291లుకుగాను 31.589 మంది వె.త.ల వారికి రూ,21 కోట్ల 21లక్షల 65వేల 270లు, 1.372 మంది ఈబిసివారికి రూ.1కోటి 08 లక్షల 55 వేల 695లు, కాపు విద్యార్థులకు 2.962 మందికి 1కోటి 83 లక్షల 36 వేల 326లు జమ చేయడం జరిగిందన్నారు. షెడ్యూల్డు కులాల 3,078 మందికి రూ.1కోటి 96 లక్షల 12 వేల 645లు, షెడ్యూల్డు తెగల విద్యార్థులు537 మందికి రూ.27 లక్షల 39 వేల 154లు, 235 మంది మైనార్టీ విద్యార్థులకు రూ.16 లక్షల 93వేల 768లు జమ చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ వైస్ చెట్కర్ పర్సన్ బి.వరాహ సత్యవతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిల్లలకు అన్నలా కుటుంబానికి పెద్ద కొడుకులా అన్నివిధాలా ఆదుకుంటున్నారని చెప్పారు. విద్యార్థులకు విద్యాదీవెన పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు మీరందరూ పెద్ద చదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరడమే జగనన్నకు చెప్పే కృతజ్ఞత అని అన్నారు. అంతకు ముందు కృష్ణా జిల్లా పామర్రు నుండి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్న కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని అందరూ చూశారు. అనంతరం విద్యాదీవెన చెక్కును కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ శాఖ డి.డి. కె.రాజేశ్వరి, ఎస్.సి. సంక్షేమ శాఖ డి.డి. అజయ్ బాబు, ఎ.టి.డబ్ల్యు.ఓ. నాగశిరీష, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లులు తదతరులు పాల్గొన్నారు.

## సాటిలేని మేటి నాయకుడు మన బూడన్న

### లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు -సమస్య ఎక్కడుందో వెతికి మరీ పరిష్కరించే నైజం -నిరుపేదల కంట కన్నీరు లేకుండా చూడటమే ఆయన లక్ష్యం

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు మండలంలో నిరుపేద సమస్యలు ఆయన దృష్టికి తీసుకొని వెళ్లాల్సిన పనిలేదు, సమస్య ఎక్కడున్నా వెతికి మరీ వెళ్లి స్పందించి వెంటనే పరిష్కరిస్తారు మన ఉప ముఖ్యమంత్రులు, పంచాయితీ రాజ్‌శాఖ మాత్యులు బూడి ముత్యాలనాయుడు. కోటపాడు పింద్రంగి, లంకవానిపాలెం గ్రామాలలో ఈ నెల 17న జరిగి పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో అన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ క్రమంలో గ్రామస్థులు ఆయనతో ఫోటోలు తీయించుకోవడానికి ఆసక్తిని చూపారు. అది గమనించిన అన్న వచ్చిన ప్రతి ఒక్కరితో ఫోటోలు దిగారు. ఫోటోలు తీయించికుంటున్న సమయంలో తనతో ఫోటో దిగడానికి వచ్చిన ఒక వ్యక్తికి కుడిచెయ్యి లేకపోవడాన్ని గమనించారు. అతని వైకల్యం పట్ల మంత్రి మానవత్వంతో స్పందించారు. సదరు వికలాంగుడు ఏలాంటి విజ్ఞప్తి చేయకుండానే అన్న అంతానికి 3లక్షల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరు చేశారు. అంతే కాకుండా లంకవానిపాలెం గ్రామానికి చెందిన ముసలి నాయుడు అనే వ్యక్తి ఆర్థరైటిస్‌తో బాధపడుతూ వుండటంతో ఆయనకు పెన్షన్ అందించారు. అన్న అభివృద్ధి మాత్రమే కాదు ప్రతి పేదవాడి నోట కంట కన్నీరు రాకుండా పనిచేయడమే తమ లక్ష్యమని నిరూపించారు. అన్న పింద్రంగికి చెందిన వ్యక్తికి కూడా భవిష్యత్తులో మన ప్రభుత్వం తోడుంటుందని హితవుపలికారు. అన్న చేతల మంత్రి అని మరో సారి నిరూపించుకున్నారు. అన్న సమస్యల పట్ల స్పందించిన తీరుకు సర్పంచ్ వేచలపు దొరబాబు,ఎంపీటీసీ గోపి ఆనందం వ్యక్తం చేశారు. అన్న మా నాయకులందరికీ ఆదర్శం అని, మరలా అన్నే రావాలని అన్న వస్తేనే మాడుగుల అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని తెలిపారు.

## అభివృద్ధి నా ఎజెండా - ప్రజా శ్రేయస్సు నా ఆకాంక్ష అంటున్న అవంతి

విశాఖపట్నం, మార్చి 1, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం -భీమిలి మండలంలో తాటితూరు రూ.125.00 తాళ్ళవలస రూ.117.8 అన్నవరం రూ 41.8 నారాయణరాజు పేట రూ.28.6 లక్షలు సాధారణ నిధులు మొత్తం రూ.313.2 (3కోట్ల 13 లక్షల 20 వేలు) పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా చేయడం జరిగింది. ప్రజలతో అవంతి వైసిపి ప్రభుత్వ పాలనపై మీ అభిప్రాయం తెలపని అడగగా గత టిడిపి ప్రభుత్వ పాలనలో మాకు పథకాలు అందాలి అంటే నరకయాతన పడ్డాము వైసిపి ప్రభుత్వం వచ్చాక పైసా లంచం లేకుండా వివక్ష చూపకుండా నేరుగా మా వద్దకే వాలంటీర్‌లు అందివ్వడం చాలా సంతోషంగా ఉంది మళ్ళీ జగనన్న రావాలి భీమిలి కి అవంతి రావాలి అంటూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం అవంతి ప్రజలతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అధికారం కోసం పాటు పడితే వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ప్రజలు సంక్షేమ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని గత ప్రభుత్వంలో పెదోడు ఏడిస్తే జగనన్న ప్రభుత్వంలో ఉన్నోడు ఏడుస్తున్నాడని కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా ప్రజలు పార్టీ కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాలు అదికారులు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగకుండా వాలంటీర్లు ద్వారా నేరుగా ప్రజలకే సేవలు అందించడం జరుగుతుందని, ఆయన పాలనలో భీమిలి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడం చేశానని, ఒక్క భీమిలి నియోజకవర్గంలోపే ఈ నాలుగు నర ఏళ్ళలో 1300 కోట్లు సంక్షేమం అభివృద్ధి క్రింద ఖర్చు చేయడం జరిగిందని, ఆయన ఈ రెండింటిని రెండు కళ్ళుగా చూసి అన్ని వర్గాల కు పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అలాంటి నాయకుడే మరల ముఖ్యమంత్రి అయితే మరింత పాలన అందిస్తారని మీరంతా ఆయనకు మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం గెలుపుకు తోడ్పాడాలని, భీమిలిలో ప్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని నేను గెలిస్తే నే జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని అప్పుడే మీరు కోరుకున్న మునుపటి మా పాలన మరింత బాగుగా అందించడం జరుగుతుంది ఇది మీరు మరవకూడదని పిలుపునిస్తూ మాట్లాడారు. అవంతి ప్రజలు మద్యకు వెళ్ళి వారితో మాట్లాడి వారి సమస్యలు అడిగారు. మహిళలు అవంతికి సమస్యలు చెప్పుకోగా సమస్యలు విన్న అవంతి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తమ సమస్యలు విని పరిష్కారం చేయడానికి శ్రీకారం చుట్టిన అవంతికి ప్రజలు సంతోషంతో దన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ అధికారులు, భీమిలి మండలం వైసిపి పార్టీ శ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నారా భువనేశ్వరిని కలిసిన రాష్ట్ర తెలుగు యువత

## ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ, పెంటకోట విజయ్

మునగపాక మార్చి 1 ప్రభాతవార్త





నిజం గెలవాలి యాత్రలో భాగంగా మునగపాక విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి, బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ, యలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్ కలిశారు.

## ఘనంగా భావన ఋషి సులాల సంబరం పందిరి రాట

నక్కపల్లి,మార్చి,1, ప్రభాతవార్త



ప్రతి ఏడాది అత్యంత వైభవంగా జరిగే భావన ఋషి ఋషి శూలాల సంబరం రాట మహోత్సవ కార్యక్రమం గురువారం ఉదయం వేదమంత్రాలు నడుమ పట్టణంలోని పలివెల వీధిలో భావన ఋషి ఆలయ సమీపంలో అత్యంత వైభవంగా జరిగింది. మార్చి 4న భావన ఋషి సులాల సంబరం జరగను న్నది. అందుకోసం ముందుగా పూజలు చేశారు. జరిగే ఈ సంబరానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ వేడుకల్లో భాగంగా గ్రామంలో ఊరేగింపు, శూలాలతో రాత్రికి ఊరేగింపు జరగనున్నదని నిర్వాహకులు తెలిపారు.

## ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు



నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త

మండల కేంద్రమైన నక్కపల్లిలో శుక్రవారం ఉదయం 9గం.ల నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల కళాశాలలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 8:30 గంటలకే పరీక్ష రాసే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. నక్కపల్లి సిఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రెండు కేంద్రాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల నిఘా తో పరీక్షలు ప్రారంభమయ్యాయి.

## అమరావతిలో ఎంఎస్ఎంఈ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన డివిఎస్ఎన్

నక్కపల్లి, మార్చి 1 ప్రభాతవార్త




సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ చైర్మన్గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించడంతో శుక్రవారం అమరావతిలోని పరిశ్రమల శాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. పరిశ్రమల శాఖ అధికారులు ఆయనచే ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం తన చాంబర్లో పలువురు ప్రముఖులతో మాట్లాడారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ప్రస్తుత సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ చైర్మన్ డివి సూర్యనారాయణ రాజును పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ కార్యకర్తలతో పాటు ప్రస్తుత సమన్వయకర్త ఎమ్మెల్యే కంబాల జోగులు, జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ చిక్కాల రామారావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మాజీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ చంటిబాబు రాజు, పాయకరావుపేట జడ్పిటిసి లంకా సూరిబాబు, ఎంపీపీ ఇస్సరపు పార్వతీ, తాతారావు, పిఎసిఎస్ అధ్యక్షులు రాజేష్ ఖన్నా, పొడగట్ల పాపారావు ,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొర్ల గోవిందుతోపాటు అయినంపూడి సురేష్ వర్మ ,వెలగ ఈశ్వరరావు తదితరులు హాజరై సూరిబాబు రాజును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏ నమ్మకంతోనైతే ఈ బాధ్యతలకు చెప్పారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ విజయాన్ని కృషి చేస్తానని చెప్పారు ప్రభుత్వ పథకాలను విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తానని అన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

### పోలీసులు జాగ్రత్తలపై విద్యార్థులు సంతృప్తి

నక్కపల్లి, మార్చి 1 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నక్కపల్లిలో శుక్రవారం ఉదయం 9గం.ల నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల కళాశాలలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 8:30 గంటలకే పరీక్ష రాసే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. నక్కపల్లి సిఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రెండు కేం ద్రాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల నిఘాతో పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు సీఐ అంబటి విజయకుమార్ స్థానిక పోలీస్ సిబ్బంది జాతీయ రహదారిని అటు ఇటు రహదారికి ఇరువైపులా ఉన్న సెంటర్స్‌కి వెళ్లే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దగ్గరుండి రహదారి దాటించేటట్టు చర్యలు చేపట్టారు. పరీక్ష కేంద్రంలోకి వచ్చే విద్యార్థులను కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చైర్మన్ సూరిబాబు రాజును సత్కరించిన రాష్ట్ర వైకాపా నేత వీసం

నక్కపల్లి, మార్చి 1 ప్రభాతవార్త





రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ చైర్మన్ గా గురువారం అమరావతి లోని పరిశ్రమల శాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజును రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. రామకృష్ణ ఆధ్వర్యంలో పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొర్ల గోవిందు, తోపాటు అయినంపూడి సురేష్ వర్మ, వెలగ ఈశ్వరరావు తదితరులు హాజరై సూరిబాబు రాజును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

### చైర్మన్ సూరిబాబు రాజును ఘనంగా సత్కరించిన

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బోడపాటి అమ్మాజీ

నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త



రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ చైర్మన్‌గా గురువారం అమరావతి లోని పరిశ్రమల శాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజును రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బోడపాటి అమ్మాజీ ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. పార్టీ నాయకులు ఎస్సీ కార్పొరేషన్ హాజరై సూరిబాబు రాజును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇళ్ల పట్టాదారులకు పూర్తి స్థాయి భద్రత, సర్వ హక్కులు ప్రభుత్వం కల్పించింది..

### కోటపాడులో ఇంటి స్థల హక్కు పత్రాలను పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

నక్కపల్లి, మార్చి 1, ప్రభాతవార్త



నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇంటి స్థల హక్కు పత్రాలను పూర్తి స్థాయి భద్రత, సర్వ హక్కు లు ప్రభుత్వం కల్పించింది, సిఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారమే పేదల సొంత ఇంటి కల నెరవేర్చి ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తుందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తెలిపారు. కె.కోటపాడులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఉపముఖ్యమంత్రి పాల్గొని ఇంటి స్థల హక్కు పత్రాలను పంపిణీ చేసారు. 435 మందికి మంజూరు అయినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. జెడ్పీటీసీ అనురాధ,ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, రెవెన్యూ అధికారులు స్థానిక నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, మార్చి1, ప్రభాతవార్త

7న అనకాపల్లిలో జరిగే ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణతో కలిసి ఏర్పాటుచేసిన టెలీ ఎక్స్ సమావేశంలో మాట్లాడుతూ జిల్లా అధికారులకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా అవగాహన కలిగించాలన్నారు. రేపటినుండి పిసినికాడ గ్రామం వద్ద ఎంపిక చేసిన స్థలంలో పూర్తిస్థాయి పనులు చేపట్టాలన్నారు. హెలిపాడ్ నిర్మాణం, సభాస్థలి ఏర్పాట్లు వేగంగా చేయాలన్నారు. సభకు వచ్చే ప్రజలకు అవసరమైన తాగునీరు సరఫరాకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుధ్యం పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రజలను వచ్చేందుకు బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. సభా ప్రాంగణంలో హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయాలన్నారు. అగ్ని మాపక దళం సిద్ధంగా ఉండాలన్నారు. ఈ వెబెక్స్‌లో అనకాపల్లి నర్సీపట్నం ఆర్డీవోలు చిన్ని కృష్ణ జయరాం జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 2023 -24 ఏడాది మొదటి విడత జగనన్న విద్యా దీవెన విడుదల

### జిల్లాలో 12,457మంది విద్యార్థులకు లబ్ధి -రూ.6.15 కోట్ల నిధులు జమ : జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత

పాడేరు,మార్చి1,ప్రభాతవార్త

జగనన్న విద్యా దీవెన క్రింద జిల్లాలో రూ.12,457 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.6,15,12,533లు జమ అయ్యాయి. 2023 -24 ఏడాది మొదటి విడత జగనన్న విద్యా దీవెన ఆర్థిక సహాయం అక్టోబర్ - డిసెంబర్, 2023 త్రైమాసికానికి 9,44,666 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.708.68 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన రెడ్డి కృష్ణా జిల్లా, పామర్రులో బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా అందించే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. అందులో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. సమస్యలను అధిగమించడానికి విద్య అవసరమన్నారు. డిగ్రీ తర్వాత సివిల్ సర్వీసెస్‌కు ఇన్ని పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించిన ప్రభుత్వం బిడ్డ పుట్టిన దగ్గర నుండి విదేశీ విద్య వరకు వివిధ పథకాలు అందజేయడం ప్రభుత్వ ప్రధాన ఆశయమన్నారు. విద్యకు పేదరికం అడ్డుకాకూడదు అన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే 12,457 మంది విద్యార్థులకు ఖాతాల్లో రూ.6,15,12,533 కోట్లు నగదు సంబంధిత ఖాతాలకు జమ జరుగుతుంది. జిల్లాలో 10,327 మంది ఎస్.టి విద్యార్థుల ఖాతాల్లో రూ.4,76,91,215లు, 339 మంది ఎస్.సి విద్యార్థుల ఖాతాల్లో రూ.2,29,25,94లు, బిసి సంక్షేమ శాఖ కింద 1,319 మంది బి.సి విద్యార్థుల ఖాతాల్లో రూ.82,26,499లు, 127 మంది ఇ.బి.సి విద్యార్థులకు రూ.11,39,425లు, 282 మంది కాపు విద్యార్థులకు రూ.16,78,981లు క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమ శాఖ కింద పది మంది క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులకు రూ.1,00,520లు, 53 మంది ముస్లిం మైనారిటీ విద్యార్థులకు రూ.3,83,299లు కలిపి మొత్తం 12,457 మంది విద్యార్థులకు రూ.6,15,12,533లు జమచేశారన్నారు. ఎస్.టి.కమిషన్ సభ్యులు బీల్ సురేష్, రామలక్ష్మి, ఎంపిపి ఎస్. రత్నకుమారి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు పాల్గొన్నారు.

## స్పందనకు 72 ఫిర్యాదులు

పాడేరు,మార్చి1,ప్రభాతవార్త



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు 72 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, జాయింట్ కలెక్టర్ భావనా వశిస్ట్, ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ సంయుక్తంగా వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. తాగునీటి సమస్యలు, రహదారుల నిర్మాణాలు, అంగన్వాడీ కేంద్రాల మంజూరు, భూ సమస్యలు, అటవీ హక్కు పత్రాల మంజూరు వంటి సమస్యలపై పలువురు ఫిర్యాదులు సమర్పించారు. పెదబయలు మండలం ఇంజరి పంచాయతీ అంబీరుపాడు గ్రామానికి అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయాలని గ్రామస్తులు కె.సూర నాయుడు, కె.చిన్నారావు తదితరులు వినతి పత్రం సమర్పించారు. హుకుంపేట మండలం మట్టు జోరు పంచాయితీ కుంతర్ల రహదారిలో రెండు కల్వర్టులను నిర్మించాలని సర్పంచ్ సీదరి సాంబ వినతిపత్రం అందజేసారు. అనంతగిరి మండలం బొర్రా గ్రామ పంచాయతీ చిత్రగెడ్డ, పెద్దూరు, బొడ్డపాడు, బలిపట్ట గ్రామాలకు రోడ్లు నిర్మించాలని సర్పంచ్ జిన్ని అప్పారావు వినతి పత్రాన్ని సమర్పించారు. పెదబయలు మండలం పెదకోడాపల్లి గ్రామ పంచాయితీకి చెక్ డ్యాం మంజూరు చేయాలని దరఖాస్తు చేసారు. పాడేరు మండలం ఐనాడ గ్రామ పంచాయతీ రాయిపాలెం నుండి గాత పనుకు గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని సర్పంచ్ జె.బీమాలమ్మ కోరారు. హుకుంపేట మండలం జాంకర వలస నుండి ఎగసలాంగి మీదగా సాంటారి పాడు గ్రామానికి రోడ్డు నిర్మించాలని ఎంపిటిసి మజ్జి హరి వినతిపత్రం సమర్పించారు. వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నలుగురు వికలాంగ విద్యార్థులకు ల్యాప్ టాప్లను పంపిణీ చేసారు. డి.ఆర్.ఓ, బి.పద్మావతి, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ. కొండల రావు, ఇఇలు డి.వి. ఆర్.రాజు, కె.వేణుగోపాల్, పంచాయతీ రాజ్ పి.ఐ.యు ఇఇ కె.లావణ్య కుమార్, డి.వి. ఓ.కొండల రావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్.కుమార్, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ భాషా, ఐసిడి ఎస్పి. డి.సూర్యలక్ష్మి పాల్గొన్నారు.

## పార్సెల్ ఆఫీసుల్లో పోలీసుల తనిఖీలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో పార్సెల్ ఆఫీసులను సీపీ రవిశంకర్, జాయింట్ సీపీ ఫకీరప్ప ఆదేశాల మేరకు శుక్రవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. నగరంలోని అక్కయ్యపాలెం, ద్వారకా, ఎంవిపి ప్రాంతాలలో ద్వారకా బస్ స్టేషన్‌లో ఉన్న పార్సెల్ ఆఫీస్, భారత్ మోటార్ పార్సెల్ సర్వీసెస్, ఎస్.సి.కే.డీ.టి పార్సెల్ సర్వీసెస్, శ్రీ దత్త పార్సెల్, ఎస్ఆర్ఎంటి పార్సెల్, డిటిడిసి, క్రాంతి పార్సెల్స్,మద్దిలపాలెం ఏపీఎస్ ఆర్‌టిసి, నవరత్న ట్రాన్స్ పోర్ట్ మొదలగు పార్సెల్స్ ఆఫీస్‌లలో నార్కోటిక్ డాగ్ ద్వారా నార్కోటిక్ డ్రగ్స్ గురించి ఆకస్మికంగా తనికీలు నిర్వహించారు.

## హత్య కేసులోఎస్సి-ఎస్టీ కోర్టు సంచలన తీర్పు

### ఇద్దరు ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్ష

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

హత్య కేసులోఎస్సి-ఎస్టీ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది.ఇద్దరు ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ ఎస్సి-ఎస్టీ కోర్టు జడ్జి ఎల్. శ్రీధర్ తీర్పునిచ్చారు. 19-08-2017 ఆగస్టు 19న సుమారు రాత్రి 9.30గం.కు ఈ.ఆదినారాయణ బి.శ్రీను సిహెచ్.మోహన్ కుమార్ అనే ముగ్గురు వ్యక్తులు ఆరిలోవలోనీ పాండురంగపురం వద్ద సాడే వినయ్ సంపత్(27) అనే వ్యక్తిని బీర్ బాటల్‌తో తల పైన బలంగా కొట్టడంతో సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో అతని తండ్రి ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన అరిలోవ పోలీసులు విచారణ చేపట్టి, గతంలో జరిగిన గొడవలు కారణంగా ముద్దాయిలు ముగ్గురు వ్యక్తులు కలిసి ఉద్దేశ్యపూర్వకంగా అతనిని హత్య చేసినట్లు గుర్తించి, వారిపై కేసు నమోదు చేశారు. ముగ్గురు వ్యక్తులలో ఇప్పటికే ఈ. ఆదినారాయణ మరణించగా, మిగిలిన ఇద్దరికీ శుక్రవారం విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో కోర్టు సంచలన తీర్పు విధించింది.





మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ రాష్ట్ర చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంలో రాజాం శాసనసభ్యులు, ప్రస్తుత పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులు కలసి శుభాకాంక్షలు తెలిపిన దృశ్యం( నక్కపలి,: ప్రభాతవార్త)

# కడుబండికి ఝలక్ ఇవ్వనున్న రఘురాజు...!.



విజయనగరం, మార్చి 1 ప్రభాతవార్త ప్రతినిధి

ఉమ్మడి విజయనగరం జిల్లాలోని ఎస్.కోట నియోజకవర్గ వైసీపీలో రాజకీయ సంక్షోభం ముదిరి పాకాన పడింది...ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకీ, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుల మధ్య ఇప్పటి వరకూ పరోక్షంగా జరిగిన రాజకీయ యుద్ధం ఇకపై ప్రత్యక్షంగా జరగబోతోంది..నియోజకవర్గ అభ్యర్థిత్వం కడుబండికి దాదాపు ఖరారు కావడంతో రఘురాజు కూడా ఆయనతో ఇక డైరెక్ట్ ఫైట్‌కి సిద్ధమైపోయారు.. గత కొంతకాలంగా ఇరువురి మధ్యా విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నికల వేళ సయోధ్య కుదిర్చేందుకు పార్టీ పెద్దలు విశ్వ ప్రయత్నాలు చేశారు. కానీ ఇవేవీ సక్సెస్ కాలేదు...పైగా మరింత ముదిరాయి...ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటుండడంతో నియోజకవర్గ పార్టీలో హీట్ మరింత పెరిగింది..ఒకరిపై ఒకరు బహిరంగంగానే వ్యక్తిగత కామెంట్స్ కూడా చేసుకుంటున్నారు...తాజాగా రఘురాజు మరో అడుగు ముందుకేశారు..కడుబండితో ఇక తాడో పేడో తేల్చుకోవాలని డిసైడ్ అయిపోయారు..ఈమేరకు ఆయన సతీమణి, ఎస్.కోట వైఎస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీ తీర్థం పుచ్చుకోబోతున్నారు. ఇదే క్రమంలో శుక్రవారం ఆమె తమ వర్గానికి చెందిన కొందరు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో రహస్యంగా భేటీ కూడా నిర్వహించారు. రేపో, మాపో నారా లోకేష్‌ను కలిసి టీడీపీలో చేరబోతున్నారు..కానీ కారణాలేవైనా, కాలిక్యులేషన్స్ ఏవైనా రఘురాజు మాత్రం వైసీపీలోనే కొనసాగనున్నారు..ఎట్టి పరిస్థితుల్లోనూ కడుబండిని ఈసారి గెలవనివ్వకూడదనే లక్ష్యంతో ఆయన పావులు కదుపుతున్నారు..తన పరిధిలో చేయాల్సినదంతా చేస్తున్నారు..ఈ నేపథ్యంలో నియోజకవర్గ వైసీపీ రాజకీయం రసకందాయంలో పడింది..సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తూ చర్చనీయాంశమైంది...!.

# ఇద్దరూ ఒక్క సారిగా సైలెంట్ ఆయిపోయారు.

శృంగవరపుకోట, మార్చి 1 ప్రభాతవార్త



టీడీపీ అధినేత చంద్రబాబు ప్రవేశ పెట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాల నిర్వహణలో ఇటు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జి కోళ్ళ లలితకుమారి, అటు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంపకృష్ణల ఇద్దరూ ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారు. బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాలు నిర్వహించడంలో నియోజకవర్గంలో కోళ్ళ, గొంపకృష్ణలు ఇద్దరూ పోటీ పడ్డారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మరి ఏం జరిగిందో ఇద్దరూ ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారు. గత నెలలో ఎస్.కోట లోకేష్‌బాబు పర్యటించక ముందు బాబు ష్యూరిటీ కార్యక్రమాలను కోళ్ళ, గొంపకృష్ణల ఇద్దరూ పోటా పోటీగా నిర్వహించారు. ఇక లోకేష్ బాబు పర్యటన అనంతరం బాబు ష్యూరిటీ కార్యక్రమాలు నిర్వహించడంలో ఇద్దరూ సైలెంట్ అయిపోయారు. మరి టీడీపీ, జనసేన పార్టీల రెండో బాబితాలో ఇటు కోళ్ళ, అటు గొంప ఇద్దరిలో ఎవరికీ సీటు కేటాయిస్తారో వేచిచూడాల్సిందే. రెండో జాబితాయే ఇద్దరికీ ఫైనల్ మ్యాచ్ కాక తప్పదు.

# ఉపాధి పనులు జరిగే ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలి

గరుగుబిల్లి, మార్చి 1 ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు చేపడుతున్న ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాల్సి ఉందని మండల ఉపాధిహామీ పథకం జెఈ దొడ్ల శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని సంతోషపురం, పిట్టలమెట్ట, గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న సాటునీటి చెరువు అభివృద్ధి పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల్లో పాల్గొన్న వేతన దారులకు సంబంధించి మస్తర్లను తనిఖీ చేశారు. జెఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఎండల తీవ్రత ప్రారంభమైనందున పనులు జరిగే ప్రదేశంలో మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు టెంట్లను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఉపాధిహామీ పనుల్లో వేతన దారులు ఒకరికి బదులు ఇంకొకరు హాజరు కావద్దని పేర్కొన్నారు. ముందుగా ఇచ్చిన కొలతలు ప్రకారంగా రెండు పూటలా పనుల చేపట్టాలన్నారు. అదేవిధంగా వేతనదారులకు ప్రభుత్వం నిర్దేశించిన వేతనం అందేలా పనులు చేపట్టాలన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ప్రారంభం కావటంతో పనులు జరిగే ప్రదేశంలో విధిగా టెంట్లను వేయాల్సి ఉందన్నారు. ఈ పరిశీలనలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు గాడి వెంకటనాయుడు ఉన్నారు.

# సాంకేతికంగా నానో వ్యవసాయ సాగుకు రైతులకు ఎంతో దోహదపడుతుంది



పాచిపెంట, మార్చి 1 ప్రభాతవార్త

ప్రస్తు రోజులు కనుగొనంగా రైతులు సాగు చేసేందుకు సాంకేతికంగా నానో ఎంతో దోహదపడుతుందని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు పేర్కొన్నారు. మండలం లో శుక్రవారం గడివలస గ్రామంలో నానో యూరియా, నానో డిఎపిలపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ నానో టెక్నాలజీ భారతదేశంలో 2001 సంవత్సరంలో ప్రవేశ పెట్టబడిందని భారత ప్రభుత్వం 2007 సంవత్సరంలో నానో మిషన్ ఏర్పాటు చేసిందని దేనిలో భాగంగా 2021 సంవత్సరంలో నానో యూరియా 2023 సంవత్సరంలో నానో డిఎపి ఇస్కో కంపెనీ ద్వారా సరఫరా చేసేటట్లు తెలిపారు. నానో యూరియాలో నాలుగు శాతం నత్రజని నానో డిఎపిలో 8శాతం నత్రజని పది శాతం బాస్వరం ఉంటాయని నానో యూరియా సైజు 20-50 ఎస్ఎం, నానో డిఎపి సైజు 100 ఎస్ఎం, కంటే తక్కువ ఉంటుందని దీనివల్ల మొక్కలపై పిచికారి చేసినప్పుడు పత్ర గ్రంధాల ద్వారా త్వరగా లోనికి పీల్చబడుతుందని అన్నారు. ఇలా ఎన్నో ఉపయోగాలున్న నానో యూరియా, నానో డిఎపి రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచి రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకురాలు అశ్విని, లావణ్య, రైతులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గీతకు ఎంపి సీటు ఇస్తే ఖబడ్డార్ : జై ఆదివాసీ

సాలూరు, మార్చి 1 ప్రభాతవార్త



అరుకు పార్లమెంటుకు సంబందించి ఎం.పి టిక్కెట్టు బిజెపి అభ్యర్థిగా కొత్తపల్లి గీతకు ఇస్తున్నట్లుగా తెలిసిందని, గతంలో అమె ఇక్కడ ఎంపిగా ఉన్న గిరిజనులకు ఒరిగిందేమీ లేదని అంతేకాకుండా గీత అవినీతి కేసులో కూరుకుపోయిందని ఆమెకు గనుక ఎంపిగా నిలబడితే గిరిజన సంఘాల తరపున గిరిజనుల అందరం వ్యతిరేకిస్తున్నామని ఓటు వేసే ప్రసక్తే లేదని రాష్ట్ర ఏపీ ఆదివాసీ సహాయ కార్యదర్శి మండల గిరిధర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొత్తపల్లి గీత ఎంపిగా ఉన్నప్పుడు కనీసం ఒకసారి వచ్చి మా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళలేదని అందువల్ల ఆమెను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మా నియోజకవర్గంలో కనీస రహదారుల సదుపాయం లేక అల్లాడుతన్నామన్నారు. కొత్తపల్లి గీత ఎప్పుడు విశాఖలో ఉండి రాజకీయాలు నడిపేవారని ఆరోపించారు. అందువల్ల బిజెపి ఆమెకు ఎంపి సీటు కేటాయిస్తే గిరిజనులందరం ఖబడ్డార్ ఆమెను ఓడించి తీరుతామని జై ఆదివాసీ జై ఆదివాసి నినాదాలు చేశారు. దీసరి సోములు, వెంకటరావు, లక్ష్మి, ఆడి సాయిమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మకొనగూడ బిటి రోడ్డుకు శంకుస్థాపన

కురుపాం, మార్చి 1 ప్రభాతవార్త



కురుపాం మండలంలో గుమ్మ గ్రామ పంచాయతీలో గుమ్మ నుంచి కొనగూడ గ్రామం వరకు నూతన బీటీ రోడ్డుకు శుక్రవారం మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వంలో తన నియోజకవర్గంలో ప్రతి గిరిజన గ్రామానికి కలిపి లింకు రోడ్లను బీటీలు రహదారులుగా రూపొందించి వేసేందుకు కృషి చేశానన్నారు. దీంతో ప్రతి గ్రామానికి బిటీ రోడ్డు సౌకర్యం కలిగి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఇందులో భాగంగానే కురుపాం నుంచి గుణుపూర్ వెళ్లే బీటీ రోడ్డు గుమ్మ నుంచి కోనగూడ గ్రామానికి కోటి 20 లక్షలతో సుమారు 15 కిలో మీటర్లు నూతన బిటి రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజా, మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకరరావు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అంధవరపు కోటేశ్వరరావు, మాజీ ఎంపిపి దమయంతి, ఇందిరా జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు నిషార్, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ సీనియర్ కార్యకర్తలు సువ్వన చంటి, ఆకుల శ్రీదర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు

బలిజిపేట, మార్చి 1 ప్రభాతవార్త



మండల కేంద్రంలో నేడు ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రారంభయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం విద్యార్థినీ విద్యార్థులు సంఖ్య 257 కాగా 17 మంది గైర్హాజరయ్యారు. రెండవ సెంటర్ పిఎస్ఎస్ కళాశాల పరీక్షకు హాజరైన విద్యార్థులు సంఖ్య 50 కాగా ముగ్గురు గైర్హాజరయ్యారు. మొత్తం సంఖ్య 307 గాను 20 మంఇ విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్ష పర్యవేక్షక అధికారి వెల్లడించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా తాగునీరు, సౌకర్యం కల్పించతున్నామని ఎగ్జిక్యూటివ్ అధికారి వెల్లడించారు.

# ప్రతీ కార్యకర్త సైనికునిలా పని చేయాలి



కురుపాం, మార్చి 1 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ప్రతీ కార్యకర్త సైనికునిలా పని చేయాలని కురుపాం నియోజకవర్గం టీడీపీ పార్టీ అభ్యర్థి తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం చినమేరంగిలో మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు నివాసనందు కురుపాం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన సమన్వయకర్త కద్రక మల్లేష్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర పార్లమెంటు, నియోజకవర్గ మండల స్థాయి కమిటీలు, గ్రామ కమిటీ, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు భూత్ ఇన్‌చార్జిలు పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జిలు తదితరులు సమావేశం ఏర్పాటు చేశారు. తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి సమన్వయ కమిటీ సభ్యులు సమావేశమయ్యారు.

# సీఎం సహాయనిధి చెక్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కొత్తవలస, మార్చి 1 ప్రభాతవార్త



మానవత్వం ఉన్న మహానాయకుడు మన జగనన్న అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కొత్తవలస క్యాంప్ కార్యాలయంలో వివిధ మంలాలకు చెందిన వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్‌లను వివిధ రకాల ఇబ్బందులతో ఆర్థికంగా బాధపడుతున్న ఏడు మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సుమారు ఐదు లక్షలు 60 వేల రూపాయలు విలువగల చెక్కును అందించిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె రవి, రాష్ట్ర ఫోక్ కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, ఎంపిపి గేదెల శ్రీను, వేపాడ మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగన్నాథం, ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి సత్యానారాయణ, గ్రామ సర్పంచ్‌లు గ్రామ కార్యకర్తలు వైఎస్సార్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలిసి పని చేయండి : మీకు అండగా ఉంటా

దత్తిరాజేరు, మార్చి 1 ప్రభాతవార్త



టీడీపీ జనసేన ఉమ్మడి గెలుపుకోసం కార్యకర్తలు సమన్వయంతో కలిసి పని చేయాలని మీకు అండగా ఎల్లప్పుడూ ఉంటానని టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం టీ బూర్లెవలస గ్రామంలో బెజవాడ రామునాయుడు ఇంటి వద్ద తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ పాల్గొని వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు శ్రీనివాస్‌కు బోకేలిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మా చిన్నాన్న కె.ఎ.నాయుడుతో శివ రామకృష్ణతో ఎటువంటి విబేదాలు లేవని కలిసికట్టుగా పార్టీ అదిష్టానం మేరకే కలిసి పని చేస్తామన్నారు. కార్యకర్తలు అందరూ పార్టీకి కష్టపడి పని చేయాలని కోరారు. టీడీపీ, జనసేన కూటమి పార్టీ గెలుస్తుందని దీమా వ్యక్తం చేశారు. వైసిపి చేసిన భూ అక్రమణ ఇసుక దందా అవినీతి పాలన అంతమొందించే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొండపల్లి కొండలరావు, గజపినగరం మాజీ ఎంపిపి గంట్యాడ శ్రీదేవి, దత్తిరాజేరు మాజీ ఎంపిపి బెజవాడ రాజేశ్వరి, బెజవాడ బంగారునాయుడు, గుషిడి జగన్నాథం, చెల్లూరి సత్యారావు, టీడీపీ నాయకులు కార్యకర్లఉ పాల్గొన్నారు.

# సైన్స్ ఎగ్జిబిషన్‌లో బొండపల్లి విద్యార్థికి ప్రథమ బహుమతి

గరివిడి, మార్చి 1 ప్రభాతవార్త



సైన్స్ దినోత్సవం వేడుకల్లో భాగంగా చీపురుపల్లి సన్‌వ్యాలీ పాఠశాల ఆధ్వర్యంలో ద్వి మండల స్థాయిలో వివిధ పాఠశాలల మధ్య నిర్వమించిన సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలో బొండపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి కె.జానుకి ప్రథమ బహుమతి లభించింది. పతకంతో పాటు పది వేలు రూపాయల నగదుని విద్యార్థికి పాఠశాల యాజమాన్యం అందించింది. తాను ప్రదర్శించి ప్రాజెక్టు న్యాయ నిర్ణేతలు, ఉపాధ్యాయులు, మేధావులకు ఆకట్టుకుంది. కాగా ద్వితీయ బహుమతి సన్ వ్యాలీ స్కూల్ విద్యార్థులు ఎ.అరాధ్య, ఎం.వైష్ణవి, సి.మెచ్ నిత్యశ్రీలు కైవసం చేసుకున్నారు. చీపురుపల్లి బి.ఆర్ అంబేడ్కర్ బాలికలు గురకుల విద్యార్లుఉ లక్ష్మీప్రసన్న కె.కావ్యలు తృతీయ బహుమతిని పొందారు. పాఠశాల చైర్మన్ తిరుమలిరెడ్డి సూర్య ప్రిన్సిపాల్ సుధ, వైస్ ప్రిన్సిపాల్ నందిని, పరిపాలన అధికారి అప్పలనాయుడు, అకడమిక్ సమన్వయ కర్త ప్రసాద్ తదితరులు విజేతలకు బహుమతులు అందించి అభినందించారు.

# ఓపిఎస్ అమలు చేసిన పార్టీలకే ఉపాధ్యాయులు మద్దతు

గరివిడి, మార్చి 1 ప్రభాతవార్త



జిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేసే పార్టీలకే ఉపాధ్యాయులు, ఉద్యోగులమద్దతు ఉంటుందని యుటిఎఫ్ నాయకులు వెల్లడించారు. ఈ మేరకు ఓటు ఫర్ ఓపి ఎస్ ప్రచారం పుస్తకాలను యుటిఎఫ్ నాయకులు గరివిడిలో ఆవిష్కరించారు. రాబోయే ఎన్నికల్లో జిపిఎస్ రద్దు చేసి జిపిఎస్ అమలు చేయడంతో పాటు రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ఓపిఎస్ అంశం చేర్చి అమలు చేస్తామని హామీ ఇచ్చిన పార్టీకే మద్దతు ఇవ్వనున్నట్లు నాయకులు వెల్లడించారు. పార్టీలు తమ వినతి పరిణలోకి తీసుకోవాలని వారు విన్నవించారు. ఓటు ఫర్ ఓపిఎస్ ప్రచార పుస్తకాలను యుటిఎఫ్ సీనియర్ నాయకులు డి.రాము ఆవిష్కరించగా కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎ.సత్యశ్రీనివాస్, జిల్లా గౌరవాధ్యక్షుడు మీసాల అప్పలనాయుడు, ప్రతినిధులు సూరి శ్రీను, ఎం.రవికుమార్, ఎం.రఘునాధరాజు, అల్లం కనకేశ్వరరావు, లక్ష్మణ, సూర్యనారాయణ, పాల్గొన్నారు.

# అసెంబ్లీ నియోజకవర్గాన్ని బీసీలకు కేటాయించాలి

## ఉత్తరాంధ్ర బీసీ నాయకుడు మధు



విజయనగరం అర్బన్, మార్చి 1 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో అత్యధిక శాతం బీసీలు ఉన్న విషయం తెలిసిందే. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా మూడు లక్షల పై చిలుకు యాదవ కులస్తులు ఉన్నారని ఉత్తరాంధ్ర బీసీ సంఘం నాయకుడు ముద్దాడ మధు అన్నారు. శుక్రవారం విజయనగరంలో ఉన్న ఓ ప్రైవేటు హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయనగరం నియోజకవర్గాన్ని యాదవ కులానికి కేటాయించాలని గత కొద్ది రోజులుగా అనేక రూపాలలో తెలియజేసినప్పటికీ ప్రభుత్వానికి ఏ మాత్రం స్పందన లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికే విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ సీటును ఓసీలకు కేటాయించిందన్నారు. కనీసం వైఎస్సార్‌సిపి సీటు అయినా యాదవ కులస్తులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఉత్తరాంధ్ర వైఎస్సార్ పార్టీ డిప్యూటీ రీజనల్ కో ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాస్‌తో పాటు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్‌గజపతిరాజుకు వినతి పత్రాల రూపంలో తెలియజేసినప్పటికీ ఏ మాత్రం కూడా స్పందించలేదన్నారు. విజయనగరం జిల్లాలో అత్యధికంగా ఉన్న యాదవులకు ఎటువంటి ప్రాధాన్యత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలో ఎంతో ప్రాముఖ్యత చెందిన విశాఖపట్నం జిల్లాకి ఎమ్మెల్సీ, నగరమేయర్ లాంటి ఎన్నో పదవులను ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. పక్కనే ఉన్న శ్రీకాకుళం జిల్లాలోకూడా యాదవులకు తగిన ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఇప్పటికైన స్పందించి విజయనగరం నియోజకవర్గం ఎమ్మెల్యే సీటును యాదవులకు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాత కొర్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గొంప అప్పలరాజు, పలువురు యాదవ సంఘం సభ్యులు కూడా పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# బెంగాల్ రాష్ట్రంలో మహిళలపై అకృత్యాలను వెంటనే నిలుపుదల చేయాలి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు నడుకుదిటి ఈశ్వరరావు

విజయనగరం అర్బన్, మార్చి 1 ప్రభాతవార్త

ఇటీవల పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు, హింసలకు, దాడులకు వ్యతిరేకంగా జిల్లా బిజెపి మహిళామోర్చ అధ్యక్షురాలు గండికోట శాంతి ఆధ్వర్యంలో శుక్రవారం కోట జంక్షన్ నుంచి గంటస్తంభం వరకు ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయనగరం బిజెపి అధ్యక్షుడు నడుకుదిటి ఈశ్వరరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమంచి సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారివురు మాట్లాడుతూ మహిళలపై పశ్చిమబెంగాల్‌లో అకృత్యాలు, హింసలు పెచ్చుమీరుతున్నాయని వీటిని అదుపులో పెట్టలేని ముఖ్యమంత్రి మమత బెనర్జీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఇటీవల కాలంలో మహిళలపై అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా భారతీయ జనతాపార్టీ ఆందోళన చేస్తోందన్నారు. భారతీయ జనతాపార్టీ అధికార ప్రతినిధి భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, విజయనగరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ఇమంది సుదీర్, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జయహో బీసీ!

విజయనగరం అర్బన్, మార్చి 1 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజు, నియోజకవర్గ ఇన్‌చార్జి తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి గజపతిరాజు సూచనల మేరకు విజయనగరం పట్టణంలో డివిజన్ల వారీగా జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా శుక్రవారం 22,23,24,25,26 డివిజన్లకు సంబంధించి గవరవీధి జంక్షన్‌లో జయహో బీసీ సమావేశం బీసీ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక డివిజన్లకు చెందిన బీసీ కులవృత్తులవారు, బీసీ వర్గాల ప్రజలు తెలుగుదేశం, జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. వీరితో తెలుగుదేశం పార్టీ నాయకులు పలు విషయాలపై చర్చించి చంద్రబాబునాయుడు ఈ రాష్ట్రానికి ఎందుకు ముఖ్యమంత్రి కావాలన్న విషయాన్ని తెలియజేశారు. త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తీసుకుని రావాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విజయనగరం అభ్యర్థి అదితి గజపతిరాజును అత్యధిక మెజార్టీతోగెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంది మురళీనాయుడు, కోండ్రు శ్రీనివాసరావు, కనకల మురళీమోహన్, రొంగలి రామారావు పాల్గొన్నారు.

# 10న ఉల్లిభద్రలో ప్రారంభించినున్న ఎమ్మెల్యే



గరుగుబిల్లి, మార్చి 1 ప్రభాతవార్త

నాల్గవవిడత అర్హులైన మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న వై.ఎస్.ఆర్ చేయూత కార్యక్రమాన్ని మండలంలోని ఈ నెల 10న మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాని ప్రారంభించనున్న నేపథ్యంలో తగు ఏర్పాట్లు చేస్తున్నామని మండల వైఎస్సార్ క్రాంతి పథం ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు వెల్లడించారు. ఈ మేరకు ఈ నెల 10న జరగనున్న చేయూత కార్యక్రమంపై శుక్రవారం వివోఎలు, మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు మరింత ఆర్థికంగా అభివృదిధ చెందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి 45 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు అర్హులైన మహిళలకు వైఎస్సార్ చేయూత పథకం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 10న జరగనున్న కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణితో పాటు మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు, ఉమ్మడి జల్లాల జిల్లా వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీసీలు చందాన తిరుపతిరావు, చింతాడ ప్రసాద్, బోంగు రామినాయుడు, కింజంగి కృష్ణ, వి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొనాలి

గరుగుబిల్లి, మార్చి 1 ప్రభాతవార్త



గ్రామ పంచాయతీల్లో ఈ నెల 3వ తేదీన నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో పాటు సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు విధిగా పాల్గొనాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ వెల్లడించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. గ్రామ పంచాయతీలతో పాటు మధుర గ్రామాలలో ఈ నెల మూడవ తేదీ నుంచి 5వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాల్సిన బాద్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. సచివాలయాల సిబ్బందికి, ఆరోగ్య సిబ్బందికి ఎటువంటి శెలవులు, అనుమతి మంజూరు చేయవద్దని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఎంపిడివో సూర్యనారాయణ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడివో కార్యాలయం ఏఒ అర్జునరావు ఉన్నారు.

# ఓటు ఫార్ ఎ బెటర్ ఇండియా అవగాహన కార్యక్రమం

బలిజిపేట, మార్చి 1 ప్రభాతవార్త



ఓటు హక్కుని ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా విద్యార్థులు ప్రతి ఒక్కరినీ చైతన్య పరచాలని విద్యాశాఖ అదికారి సామల సింహాచలం అన్నారు. శుక్రవారం బలిజిపేట జిల్లా పరిషత్ ఉననత పాఠశాలో ఓటు ఫర్ ఎ బెటర్ ఇండియా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వందలాది మంఇ విద్యార్థినీ విద్యార్లుఉ ఓట్ ఫర్ బెటర్ ఇండియా అనే అక్షరా ఆకారంలో కూర్చొనడం ఎంతగానో ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రత్నకుమారి ; రమేష, హెచ్ఎం పి.జయప్రసాద్ శ్రీనివాసరావు, బొత్స గణేష్, అజయ్‌ప్రసాద్, విజయలక్ష్మి, మోహన్, పరశురాం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మేముసిద్ధం-మాబూత్ సిద్ధం విజయవంతం చేయండి

బొబ్బిలి, మార్చి1ప్రభాతవార్త




భూత్ కమిటీ ప్రతినిధులు ప్రతీ కుటుంబాన్ని కలవాలి అని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పల నాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీకార్యలయంలో భూత్ కమిటీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం కన్వీనర్లు విదిగా ప్రతీ కుటుంభాన్ని పార్టీ క్యాడర్ మమేకం అయ్యిన నాడు వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకొని ప్రభుత్వం నుంచివచ్చే సంక్షేమ పథకాలు వారికి గుర్తు చేయాలని అన్నారు. ఎక్కడ ఏవిదమైన లోటు పాట్లు ఉండకుండా కన్వీనర్లును నియామాకం జరిగిందని అన్నారు.అందరు కలిసి ప్రతీకుటుంభాన్ని కలసి మేము సిద్ధం మాభూత్ సిద్ధం అనే కార్యక్రమం విజయ వంతం చేయాలని అన్నారు.మరో 15రోజుల్లో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డిని అత్యధిక మయోజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు. వైస్‌చైర్మన్‌చెలికాని మురళీకృష్ణారావు, గొలగాని రమాదేవి చోడిగంజిరమేష్ నాయుడు, తూముల భాస్కరరావు.జిల్లాజేసిఎస్ కన్వీనర్ శంబంగిశ్రీకాంత్, పట్టణ కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

emptpy file:Layout 1 1/1/02 6:46 AM Page 1



## 'ఓదెల2' లో తమన్నా జాయిన్

2022లో ఓటిటిలో విడుదలైన ఓదెల రైల్వేస్టేషన్ సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే.. క్రైమ్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈచిత్రానికి సంపత్‌నంది కథ అందించారు.. అశోక్ తేజ దర్శకత్వం వహించారు.. టీం దాని సీక్వెల్ ఓదెల2 టైటిల్‌తో రాబోతోంది.. ఇది కథ, స్పాన్, కాస్టింగ్, ప్రొడక్షన్, సాంకేతిక ప్రమాణాల పరంగా మ్యాసివ్‌గా ఉండబోతుంది..యూనివర్సల్ అప్పీల్ ఉన్న ఓదెల2లో తమన్నా భాటియా లీడ్‌రోల్‌లో నటిస్తున్నారు.. తమన్నా తన ఇటీవల ఓటిటిలో వరుస సూపర్‌హిట్స్‌తో దేశవ్యాప్తంగా విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.. సంపత్‌నంది



క్రియేటర్‌గా ఉన్న ఈచిత్రాన్ని అశోక్‌తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్‌నది టీమ్‌వర్క్స్ బ్యానర్లపై డి.మధు నిర్మిస్తున్నారు. ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం కాశీలో జరిగింది.. రెగ్యులర్ షూటింగ్ కూడ ప్రారంభమైంది... ఓదెల 2 మరింత రూబెడ్‌గా థ్రిల్లింగ్‌గా ఉండబోతోంది.. సీక్వెల్ గ్రామం చుట్టూ కేంద్రీకృతమై , సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని దుష్టశక్తుల నుంచి ఎలా రక్షిస్తాడనే అంశాలు చాలా అద్భుతంగా ఉండబోతున్నాయి.. టైటిల్ పోస్టర్ చాలా క్రియేటివ్‌గా ఉంది. ఇది మల్లన్న స్వామిగా పూజించబడే శివుఇన త్రిశూలాన్ని చూపిస్తుంది.. నెంబర్2 త్రిశూలం విభూతి, ఒక బిందీ శివలింగాన్ని చూడగలిగే విధంగా రూపొందించారు.. ఇది ఆధ్మాత్మికంగా కన్పిస్తుంది.. హెబ్బాపటేల్, వశిష్ట ఎన్‌సింహా ముఖ్యతారాగణం. మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు.

## రామోజీ ఫిల్మ్‌సిటీలో '1920 భీమునిపట్నం' పారంభం

కంచర్ల ఉపేంద్ర, అపర్ణాదేవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 1920 భీమునిపట్నం.. అవార్డు చిత్రాల దర్శకుడు నరసింహ నంది దర్శకత్వం వహిస్తున్నారు.. ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగింది. అప్పటి బ్రిటీష్ ప్రభుత్వ పోలీసు అధికారి పాత్రలో హీరో కంచర్ల



ఉపేంద్ర నటిస్తు న్నారు.. స్వాతంత్ర్య సమరయోధుడి కుమార్తె పాత్రలో హీరోయిన్ అపర్ణాదేవి నటిస్తోంది.. వీరిద్దరిపై కాంగ్రెస్ వలంటీర్ల నేపథ్యంలో తీసిన తొలి సన్నివేశానికి చిత్ర నిర్మాత కంచర్ల అచ్యుతరావు క్లాప్ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు.. ఈ చిత్రంలోని సీతారాం, సుజాత పాత్రల మధ్య నడిచే ప్రేమకకథను దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించనున్నారని అన్నారు.. ఆస్కార్ స్థాయికి తగ్గట్టుగా ఉంటుందన్నారు.. 1920 నేపథ్యం కావటంతో నాటి అంశాలను తెలిపేలా ఉండాలని ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా అయితే బాగుంటుందని అనుకున్నామని తెలిపారు.. ఆయనకు కథ చెప్పటంతో ఆయనకు నచ్చి ఒప్పుకున్నారని అన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు నరసింహ నంది, హీరో కంచర్ల ఉపేంద్ర, హీరోయిన్ అపర్ణాదేవి తదితరులు మాట్లాడారు.

## భార్యకు సర్‌ప్రైజ్ అందించిన విష్ణు మంచు



మంచు విష్ణు తన బార్య విరోనికాకు అద్భుతమైన సర్‌ప్రైజ్ అందించారు. ఓ వైపు షూటింగ్ లో బిజీగా ఉన్నా, శుక్రవారం వారి15వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా విష్ణు తన భార్యకు బిగ్‌సర్‌ప్రైజ్ అందించారు. హెలీకాప్టర్ విహారానికి ప్లాన్ చేసిన విష్ణు న్యూజిలాండ్‌లోని అద్భుతమైన ఎగ్జోటిక్ లొకేషన్లను చూపిస్తూ తన భార్యను ఉత్సాహపరిచారాయన.. చాపర్ నుంచి న్యూజిలాడ్ లోని అందమైన ల్యాండ స్కేప్ దృశ్యాలను వీక్షిస్తూ వెరోనికా ఎంతో మురిసిపోతున్న వీడియో ఇపుడు వైరల్ అయ్యింది..



న్యూ ఫొటో షూట్
రీతూ సింగ్

## 'శశివదనే' నుంచి లిరికల్ సాంగ్

రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న చిత్రం శశివదనే. కోమలి హీరోయిన్‌గా నటిస్తోంది.. హృదయాన్ని హత్తుకునే గ్రామీణ నేపథ్యంలో ప్రేమకథాంశంగా తెరకెక్కిన ఈచిత్రం ఏప్రిల్ 5న విడుదలకానుంది.. ఇప్పటికే విడుదలైన ఈ మూఈ పాటలు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. శుక్రవారం మేకర్ ఈసినిమా నుంచి ఏమిటో ఏమిటో.. అనే పాటను విడుదల చేశారు..



హీరోయిన్‌పై మనసుపడ్డ హీరో తన మనసులో చెలరేగే భావాలను పాట రూపంలో వ్యక్తం చేసే క్రమలో పాట వచ్చే సందర్భంగా అన్పిస్తోంది.. అదేంటో తెలియాలంటే రిలీజ్ అయ్యే దాకా వెయిట్ చేయాల్సిందే అని మేకర్స్ అన్నారు. గౌరీనాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్‌కంపెనీ, ఎస్‌విఎస్ స్టూడియోస్ ప్రై.లి బ్యానర్పఐ అహితేజ బెల్లంకొండ, అభిలాష్‌రెడ్డి గోదాల ఈ చిత్రాన్ని నిర్మించారు.. రైటర్, దర్శకుడు సాయిమోహన్ ఉబ్బన సినిమాను తెరకెక్కించారు.. ఇప్పటి వరకు వచ్చిన మూవీ కంటెంట్‌తో ఈప్రేమకథా చిత్రంలో గోదావరి జిల్లాల అందాలను ఎలా చూపించ బోతున్నారు అనే దానిపైక్లారిటీ వచ్చింది.. రంగస్థలం మహేష్, శ్రీమాన్, జబర్దస్త్ బాబీ, ప్రవీణ్ యండమూరి, దీపక్ ప్రిన్స్ నటిస్తున్నారు.

## మహిళా శక్తిని తెలియజేస్తూ 'నారీశక్తి' పోస్టర్ లాంచ్

శ్రీ శ్రీ క్రియేషన్స్ శ్రీపద్మావతి ఫిలిమ్స్‌పై సతీష్ చంద్ర నిర్మాతగా హర్షిత విప్పర్ల, మోహిత్ రాథోడ్ దర్శకత్వంలో సమ్మెట గాంధీ, గీత, కీర్తి, నీరజ, లావణ్య, సౌజన్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న షార్ట్ ఫిలిం నారీశక్తి.. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఫిలిం ఛాంబర్‌లో రిలీజ్ చేశారు.. నేటి మహిళల్లో ఉండాల్సిన లక్షణాలను తెలియజేస్తూ కొత్త కాన్సెపష్ట్‌తో నారీశక్తి షార్ట్‌ఫిలింను తీసుకొస్తు న్నారు.. ఈ కార్యక్రమలో మూవీ టీం సమ్మెట గాంధీ, గీత, కీర్తి, నీరజ, లావణ్య దర్శకుడు హర్షిత , మోహిత్ రాథోడ్ నిర్మాత సతీష్ చంద్ర పాల్గొన్నారు.. ముఖ్యఅతిథిగా కృష్ణ తేజహాజరయ్యారు.. సమ్మెట గాంధీ మాట్లాడుతూ ఇందులో తనకు అవకాశం ఇచ్చిన దర్శకులు హర్షిత్‌గారికి, నిర్మాతకు ధన్యవాదాలు అని తెలిపారు. ప్రేక్షకులు ఆశీర్వదించి సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు.



## పాన్‌ఇండియా మూవీ 'రికార్డు బ్రేక్' సాంగ్ రిలీజ్

ప్రతి భారతీయుడు చూడాల్సిన చిత్రంగా చదలవాడ శ్రీనివాసరావు దర్శకత్వంలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిలిమ్స్ బ్యానర్‌పై చదలవాడ పద్మావతి నిర్మాతగా వ్యవహరిస్తున్న చిత్రం రికార్డు బ్రేక్.. రీసెంట్‌గా ఈసినిమాకు సంబంధించిన గ్లింప్స్, టీజర్, ట్రైలర్ ఘనంగా విడుదల చేశారు. ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఇపుడు ఈసినిమాకు సంబంధించిన సెకండ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. మళ్లీ పుట్టి వచ్చినా.. అనే సాంగ్ ఆకట్టుకుంటోంది.. చదలవాడ శ్రీనివాస



రావు మాట్లాడుతూ, మా సినిమా కిరార్డు బ్రేక్ నుంచి సెకండ్ సాంగ్‌గా మళ్లీ పుట్టి వచ్చినవా.. సాంగ్‌ను విడుదల చేస్తున్నామన్నారు.. ఇప్పటి వరకు రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు.. మంచి లొకేషన్స్‌లో మా టీం ఎంతో శ్రమించిందన్నారు.. అతి త్వరలో గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహిస్తామని తెలిపారు. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

## 'గామి' చాలా అరుదైన చిత్రం: సందీప్‌రెడ్డి వంగా

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు గామి .. షోరీల్ ట్రైలర్‌ను తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లోవిడుదల చేశారు. సినిమా గ్రాండ్‌స్కేల్, గ్రాండియర్‌ను ప్రజెంట్ చేయటానికి ఈ బిగ్‌స్క్రీన్‌ను ఎంచుకున్నారు. పిసిఎక్స్ ఫార్మాట్‌లో తొలిసారిగా విడుదల చేసిన ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా లాంచ్ చేశారు. అనంత ఆయన మాట్లాడారు. ట్రైలర్ చాలా




బాగుందన్నారు. చాలా అరుదైన చిత్రం అని అన్నారు. ఆరేళ్లపాటు ఒక సినిమాను అంకితభావంతో చేయటం మామూలు విషయం కాదన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. ఈసినిమా తప్పకుండా గొప్పగా ఆడాలని కోరుకుంటున్నానని అన్నారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఏడాది పూర్తికాకముందే మరోసినిమాతో రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. గామి మొదలుపెట్టినపుడు సరిగ్గా నా పేరు మీకు తెలీదు అని, దర్శకుడు విద్యాధర్ విజన్‌ను బలంగా నమ్మానని అన్నారు. అన్ని సినిమాలు వేరు ఈసినిమా ఇచ్చిన కిక్ వేరు అని అన్నారు. చిన్న టీంతో మొదలుపెట్టి ఇవాళ ఇంత పెద్ద స్క్రీన్‌లో ట్రైలర్ చూడటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు విద్యాధర్, చాందినీ చౌదరి, కార్తీక్ శబరీష్ తదితరులు మాట్లాడారు.

## వైభవంగా ఎస్ 99 ప్రీరిలీజ్ వేడుక

టెంపుల్ మీడియా-ఫైర్‌బాల ప్రొ సంయుక్త నిర్మాణంలో సి.జగన్‌మోహన్ ప్రధాన పాత్రలో నటిస్తూ, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం వహించిన చిత్రం ఎస్ 99. ఈచిత్రానికి యతీష్ నందిని నిర్మాతలు ఈచిత్రం టైటిల్‌ను ప్రసాద్ ల్యాబ్స్ అధినేత రమేష్ ప్రసాద్, ఫస్ట్ టీజర్‌ను కె.రాఘవేంద్రరావు, రెండో టీజర్‌ను ప్రముఖ నటుడు మురళీమోహన్, మూడో టీజర్‌ను డి.సురేష్‌బాబు లాంచ్ చేశారు .మార్చి1న ఈచిత్రం విడుదలైంది.. ఈసందర్భంగా దర్శకుడు జగన్



మోహన్ మాట్లాడారు.. రెగ్యులర్ సినిమాలు చూస్తున్నప్రేక్షకులకు కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలనే ఉద్దేశ్యతోనే ఈ కథను ఎంచుకున్నామని తెలిపారు. మా డైరెక్షన్ టీం సజెషన్‌తోనేనే చేయాల్సి వచినచందన్నారు. ఇదొక విజువల్ అండ్ సౌండ్ బేస్డ్ కాన్సెప్ట్ మూవీ అన్నారు. నిర్మాత యతీష్ మాట్లాడుతూ, వరుసగా సినిమాల నిర్మానం చేయాలనే ఉద్దేశనయంతో ఈ ఫీల్డ్‌లోకి వచ్చినట్టు తెలిపారు. టీం స్పిరిట్‌తో చేయాలని ఈ విషయంలో మాకు మంచి టీం దొరికిందన్నారు. కార్యక్రమంలో దయానంద్‌రెడ్డి, నటి శ్వేత వర్మ మాట్లాడారు.

## కొత్త పాయింట్‌తో 'కలియుగం పట్టణంలో'

నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయూషి, పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం కలియుగం పట్టణంలో... కందుల గ్రూప్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈ మూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే , దర్శక త్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్‌రెడ్డి చూసుకుం టున్నా రని అన్నారు.. రమా కాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి , జి.మహేశ్వర్‌రెడ్డి, కాటం రమేష్‌లు కలిసి సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారని తెలిపారు.. మార్చి 22న ఈచిత్రం రాబోతోందని తెలిపారు.. చిత్రా శుక్లా ప్రధాన పాత్రోలో నటిస్తున్నారని తెలిపారు. టీజర్ లాంచ్‌ను ఘనంగా నిర్వహించారు.. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఆ నలుగురు సినిమాలో విశ్వకార్తికేయ నటించాడని అన్నారు. కొత్త పాయింట్‌తో ఈచిత్రం రాబోతోందని అర్థమవు తోందని తెలిపారు.. కష్టపడి పనిచేస్తూ ఉంటే ఎపుడూ అవకాశాలు వస్తూనే ఉంటాయ న్నారు. మార్చి 22న ఈచిత్రం విడుదల కానుందని , అందరూ సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నానని




అన్నారు. కార్య క్రమంలో నిర్మాత కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, దర్శకుడు నీలకంఠరెడ్డి, దర్శకుడు త్రినాధరావు నక్కిన, దర్శకుడు రమాకాంత్‌రెడ్డి, విశ్వకార్తికేయ, ఆయుషి పటేల్, నిర్మాత శ్రీనివాసరావు, నిర్మా కెవెల్ దామోదర ప్రసాద్ తదితరులు

## డిజిపురం హైస్కూల్‌లో స్టేట్‌బ్యాంకు సేవలపై అవగాహన

సంతబొమ్మాళి, మార్చి 1 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం డిజిపురం జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం నౌపడ స్టేట్‌బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ దాశరధి గంగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాంక్ సేవలు సైబర్ నేరాలు, ఓటిపి మోసాలు, చిట్ ఫండ్ కంపెనీల మోసాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ఎస్‌బిఐ జనరల్ ఇన్సు రెన్స్, బంగారు నగలపై రుణాలు వివిధ వర్గాలకు చేకూరుస్తున్న బ్యాంకు స్కీములు వివరించారు. అనంతరం విభూతి బ్రదర్స్ మ్యాజిక్‌షో నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం కోత చైతన్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో ఇటువంటి ప్రదర్శనలు నిర్వహించడం వలన విద్యార్థులలో బ్యాంకుల పథకాలపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారి బాలకృష్ణ, ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, లక్ష్మి తిరుపతిరావు, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, మార్కండేయులు, కృష్ణవేణి, రోజా పాల్గొన్నారు.

## గొదలాంలో ప్రారంభమైన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

సంతబొమ్మాళి, మార్చి 1 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం గొదలాం గ్రామంలో నందన్న 56వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షులు శివశక్తి యువజన సంఘం అధ్యక్షులు పిలక ధనుంజయకుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడ కబడ్డీ అని అన్నారు. శరీర దారుఢ్యానికి క్రీడాకారులలో ఐకమత్యానికి, స్నేహానికి, మానసిక ప్రశాంతతకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈపోటీల్లో 16 జట్లు పాల్గొన్నాయి. గెలుపొందిన జట్లుకు ప్రథమ బహుమతి రూ.15000లు, షీల్డ్ ద్వితీయ బహుమతి రూ.10వేలు, షీల్డ్, తృతీయ బహుమతి రూ.7వేలు, షీల్డ్, చతుర్ధ బహుమతి రూ.7వేలు, షీల్డ్ అందిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం జరిగే పోటీల్లో కొండాపూర్–ఉదయపురం, అయోధ్యపురం–శివరాంపురం, రావివలస–కొత్తపేట జట్లు పోటీపడ్డాయి. ఈ టోర్నమెంట్‌లో రెఫరీలుగా కె.గవరయ్య, పి.శివాజీ, పి.లచ్చయ్య, ప్రసాద్, బి.నారాయణ, డి.మల్లేష్ వ్యవహరిస్తారని నిర్వాహకులు తెలిపారు.

## ప్రజలు ఆరోగ్య రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష : ఎంపీడీఓ

సంతబొమ్మాళి, మార్చి 1 ప్రభాతవార్త



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష ప్రజల ఆరోగ్యరక్ష అని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ జి.ఉమాసుందరి అన్నారు. మండలంలోని సంతబొమ్మాళి సచివాలయం 2 పరిధిలో అంట్లవరం గ్రామంలో జరిగిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి పేదవాడికి వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని పెట్టారని అన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న రోగులకు చికిత్సలు, మందులు గురించి అడిగి తెలుసుకున్నారు. సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శివరంజిని ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి, ఎంపీటీసీ శిమ్మ రమణమ్మ, పంచాయతీ విస్తరణాధికారి గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి రాధారాణి, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ పోటీకి మద్దతుగా పొందూరులో బైక్ ర్యాలీ



ఆముదాలవలస, మార్చి 1 ప్రభాతవార్త

2024 అసెంబ్లీ ఎన్నికల బరిలో లోలుగు వెంకట రాజశేఖర్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆదివారం ఆయనకు మద్దతుగా ఉదయం 7 నుంచి లోలుగు నుంచి పొందూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస నియోజకవర్గం నుంచి రాజశేఖర్ అభిమానులు, మిత్రులు పాల్గొననున్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ఆముదాలవలస, మార్చి 1 ప్రభాతవార్త



రైల్వేగేటు మలుపు వద్ద ఇందిరాగాంధీ విగ్రహం సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానిక వెంగళరావు కాలనీకి చెందిన రమణ (55) మృతి చెందారు. స్థానికులు చెప్పిన వివరాల మేరకు కొత్తూరు నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ఆర్టీసీ బస్సు గేటు మలుపునకు ఎదురుగా ఉన్న టీ షాపు నుంచి బయటకు వచ్చిన రమణ బస్సుకు తగిలి పడిపోవడంతో మృతి చెందాడు. సైకిల్ రిపేర్‌వర్క్ చేసుకుంటూ జీవిస్తున్న రమణకు భార్య, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## జెసిఐ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స పెట్టెలు ఏర్పాటు



ఇచ్ఛాపురం, మార్చి 1 ప్రభాతవార్త

జెసిఐ ఇచ్ఛాపురం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ (కళాశీ యూనియన్ కార్యాలయం) వద్ద మరియు ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ప్రథమ చికిత్స పెట్టె (ఫస్ట్ ఎయిడ్ బాక్స్)లను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహశీల్దార్ సదాశివుని గురుప్రసాద్ హాజరై ప్రారంభించారు. అత్యవసర సమయాల్లో ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రథమ చికిత్స పెట్టెలను ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమమని దీనిని ఏర్పాటు చేసిన జెసిఐ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జెసిఐ అధ్యక్షులు షన్ముఖరావు, సభ్యులు ఢిల్లేసు, కాళ్ల జయదేవ్, స్వరూప్‌కుమార్, మల్లేసులు పాల్గొన్నారు.

## అవధానుల చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలింపు

ఆముదాలవలస, మార్చి 1 ప్రభాతవార్త



సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం, పాలవలస గ్రామాల మధ్య ఉన్న అవధానుల చెరువు నుంచి మట్టి తవ్వకాలు అక్రమంగా జరుగుతున్నాయని సమీప గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శ్రీకాకుళం మండలం పొన్నాం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ దందాను నడుపుతున్నట్లు చెబుతున్నారు. చెరువులో మట్టి తవ్వకాలు చేపట్టాలంటే ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకుని తగిన పన్నులు చెల్లించి పనులు జరపాలి. అలా కాకుండా పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఇష్టారాజ్యంగా జేసీబీలతో తవ్వకాలు చేపట్టి పొలాలను నాశనం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మట్టి, గ్రావెల్, కంకర, మెటల్ వంటివి రవాణా చేయాలంటే ప్రస్తుత ప్రభుత్వ నిబంధనల ప్రకారం విశ్వసముద్రం అనే ఏజెన్సీకి తగిన పన్నులు చెల్లించి రవాణా చేయాలి. అలా కాకుండా ఇష్టారాజ్యంగా రవాణా చేస్తే తగిన అపరాధ రుసుం విధిస్తారు. ఈ నిబంధనలను పట్టించుకోని మట్టి దందాదారుడు తనదైన శైలిలో కొత్త దందాకు తెర లేపారు. పాలవలస నుంచి లారీల ద్వారా మట్టిని తరలిస్తున్న క్రమంలో ఆముదాలవలస మండలం మునగవలస జంక్షన్ వద్ద విశ్వసముద్రం ఏజెన్సీకి చెందిన సిబ్బంది లారీలు నిలుపుదల చేసి పన్నులు విధించి రశీదులు ఇస్తున్నారు. ఈ పన్ను నుంచి తప్పించుకునేందుకు సదరు వ్యక్తి ఏజెన్సీ సిబ్బందికి కొంత మొత్తం అడ్డదారిలో సమర్పించి రాత్రి వేళ మట్టిని యధేచ్ఛగా తరలిస్తున్నాడు. రాత్రి సమయాల్లో రెవెన్యూ, పోలీస్‌శాఖలు, రైతుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలుసుకుని అర్ధరాత్రి తన దందాను కొనసాగిస్తున్నాడు. చెరువు మట్టిని ఇటుక బట్టీల కోసం వాడుతున్నందున మంచి డిమాండ్ ఉంది. దీనిని ఆసరాగా తీసుకుని అక్రమ మార్గంలో మట్టిని రాత్రి సమయాల్లో తరలించుకుపోయి అక్కడ వ్యాపారులకు అధిక లాభార్జనకు అమ్ముతున్నాడు. ఈ దందా గత వారం రోజుల నుంచి జరుగుతున్నా పట్టించుకునే నాధుడు లేకపోవడంతో రైతులు మండి పడుతున్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ శంకర్



నరసన్నపేట, మార్చి 1 ప్రభాతవార్త

నరసన్నపేటలోని కొత్తవీధి (స్టేట్‌బ్యాంక్ వెనుక)లో సీసీ రోడ్డు పనులు సర్పంచ్ బూరల్లి శంకర్ ప్రారంభించారు. లక్షా 50వేల రూపాయల పంచాయతీ నిధులతో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నేతింటి రాజేశ్వరరావు, వార్డు మెంబర్ బంకుపల్లి లోకనాధశర్మ, వైశ్యరాజు గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే

కంచిలి, మార్చి 1 ప్రభాతవార్త



కంచిలి పంచాయతీలో బీపీ కాలనీ, బలియాపుట్టుగ, చిన్నపాత్రపడ, పెద్దపాత్రపడ మరియు దాకరాపల్లి గ్రామాల్లో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి కొళాయిలు తదితర పనులకు ఎమ్మెల్యే బెందాళం అశోక్ శుక్రవారం ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బంగారు కురయ్య, జగదీష్ పట్నాయక్, మద్దిల కేశవరావు, మురళీమోహన్ పట్నాయక్, మద్దిల ఆనంద్, మద్దిల భాస్కరరావు మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టెక్కలి అసెంబ్లీ, శ్రీకాకుళం పార్లమెంట్ స్థానాల్లో వైసీపీని గెలిపించి సీఎం జగన్‌కు కానుకగా ఇవ్వాలి

### ఉత్తరాంధ్ర జిల్లాల డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)



శ్రీకాకుళం, మార్చి 1 ప్రభాతవార్త

టెక్కలి పట్టణ కేంద్రంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్, శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ల సమావేశంలో విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), శ్రీకాకుళం పార్లమెంట్ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్‌లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చిన్న శ్రీను మాట్లాడుతూ గతంలో చిన్న ఎన్నడూ లేని విధంగా రాజకీయాలకు, కులాలకు, ప్రాంతాలకు అతీతంగా అర్హులందరికీ అవినీతి రహితంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌దేనని తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చి ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందిస్తున్న సీఎం జగన్‌కు మనందరం అండగా నిలవాలని కోరారు. పార్టీలకతీతంగా ప్రతి ఇంటిలో మంచి చేసిన మన ప్రభుత్వానికి ప్రజలు మద్ధతు కూడగట్టుకుని ఈ టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గం మరియు శ్రీకాకుళం పార్లమెంట్ స్థానాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి సీఎం జగన్‌కు కానుకగా ఇవ్వాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా పని చేయాలని కోరారు.

## కొత్తూరులో ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు

### పోలీసుల పహారాలో పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

కొత్తూరు, మార్చి 1 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నుంచి ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బందారు రవికుమార్ స్థానిక విలేకర్లకు తెలిపారు. మొదటి రోజు శుక్రవారం పరీక్షకు 261 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 240 మంది విద్యార్థులు హాజరయ్యారని 21 మంది గైర్హాజరు అయినట్లు సిఎస్ బందారు రవికుమార్ వివరించారు. అలాగే మండల కేంద్రం పరిధిలోని నేతాజీనగర్ కాలనీలో గల మరో పరీక్షా కేంద్రం శ్రీవెంకటసాయి జూనియర్ కళాశాలలో మొదటి రోజు ఇంటర్ పరీక్షలకు 99 మంది హాజరవ్వాల్సి ఉండగా 94 మంది విద్యార్థులు హాజరై 5గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్షా కేంద్రం అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్ లోతుగెడ్డ కృష్ణారావు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద కొత్తూరు ఎస్సై ఎం.ఎ.అహమ్మద్ తన సిబ్బందిని నియమించడంతో పాటు ఆయన పర్యవేక్షించి పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా మొదటి రోజు జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ తాతారావు సందర్శించి తనిఖీలు చేసినట్లు ఆయన పరీక్షా కేంద్రాల సీఎస్‌ఎసిఎస్‌లు బందారు రవికుమార్, లోతుగెడ్డ కృష్ణారావులు విలేకర్లకు తెలిపారు.

## కదిలిన యంత్రాంగం



కోటబొమ్మాళి, మార్చి 1 ప్రభాతవార్త

మండలం కురుడు పంచాయతీ పరిధి పాకివలస గ్రామంలో పడకేసిన పారిశుధ్యంపై మంగళవారం ప్రచురితమైన కథనానికి యుద్ధప్రాతిపదికన యంత్రాంగం స్పందించింది. శుక్రవారం ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. ఇఓపిఆర్‌డి రామారావు, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ కార్యదర్శి గ్రామాన్ని సందర్శించి కార్మికులకు సలహాలిచ్చారు. వార్డు సభ్యులు దండాసి కృష్ణవేణి, సింహాచలం, దండాసి ఆదిలక్ష్మి, ముద్ద జయమ్మల పర్యవేక్షణలో కార్మికులు పారిశుధ్యం మెరుగు పరుస్తున్నారు. కాలువల్లోని మురికిని తొలగిస్తున్నారు.


## సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందించిన ఘనత సీఎం జగన్‌దే

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను)

శ్రీకాకుళం, మార్చి 1 ప్రభాతవార్త



ప్రభుత్వ అధికారులు కూడా రాలేని ప్రాంతాల్లోకి సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందించి, పాతపట్నం నియోజకవర్గంలో సుమారు 3వేల కోట్ల రూపాయలతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందించిన ఘనత సిఎం జగన్‌దేనని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) అన్నారు. శుక్రవారం పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అధ్యక్షతన జరిగిన పాతపట్నం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు 600 హామీలు ఇచ్చి కనీసం ఆరు హామీలు కూడా సంపూర్ణంగా అమలు చేయని



వారు నేడు ఆరు గ్యారెంటీలు ఇస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, అసలు వారి భవిష్యత్తే ప్రశ్నార్ధకంగా ఉంటే ప్రజలకు వారేం గ్యారెంటీ ఇస్తారని అన్నారు. టీడీపీ జనసేన మధ్య నిర్వహించిన ఉమ్మడి సబ కేవలం సీఎం జగన్‌పై వ్యక్తిగత దూషణలు, వారి జెండాలు జతకట్టడానికే తప్ప ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం కాని, భవిష్యత్తులో వారు అధికారంలోకి వస్తే ఏం చేస్తారో కనీసం ప్రస్తావించలేదని వారు కేవలం ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావాలని చూస్తున్నారు తప్ప ప్రజలకు మంచి చేసే ఆలోచన వారికి లేదని తెలిపారు. సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా 2024 ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధంగా ఉండాలని, మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుని ఈ ప్రాంతాన్ని ఈ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మరియు శ్రీకాకుళం పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు, శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్, మాజీ రాజ్యసభ సభ్యులు పాలవలస రాజశేఖర్, శ్రీకాకుళం పార్లమెంట్ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్, పాతపట్నం నియోజకవర్గ పరిశీలకులు కరిమి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త

## ప్రాథమిక వైద్య సిబ్బందితో సమావేశం

సంతకవిటి, మార్చి 1 ప్రభాతవార్త



మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీడీఓ ప్రాథమిక వైద్య సిబ్బందితో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఆదివారం నిర్వహించనున్న పల్స్‌పోలియోను విజయవంతంగా నిర్వహించుటకు తగిన చర్యలు తీసుకోవల్సిందిగా వైద్యసిబ్బంది జి.పైడితల్లి, ఎంపీడీఓ సూచనలు జారీ చేశారు. ముందుగా అన్ని సచివాలయాల్లో అవగాహన కొరకు ర్యాలీలు నిర్వహించవల్సిందిగా ఈఓపిఆర్ అండ్ ఆర్‌డిని సూచించారు. ఈ కార్యక్రమంలో యు.నాగేంద్రప్రసాద్, మెడికల్ ఆఫీసర్స్, పరిపాలనాధికారి పుష్పాంజలి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలో చేరిక



సంతబొమ్మాళి, మార్చి 1 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం హనుమంతునాయుడుపేట పంచాయతీ నుంచి శుక్రవారం రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో పలువురు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ మేరకు పి.బాలకృష్ణ, పి.వెంకటేష్, కె.ప్రశాంత్, జి.హేమంత్, పి.కామరాజు, పి.రామకృష్ణ, జి.జగదీష్, మేఘనాథ్, రామారావు, లచ్చయ్య, కాంతారావు, రామయ్య, దేవిప్రసాద్‌లతో పాటు 20 కుటుంబాలు వైకాపాను వీడి తేదేపాలో చేరారు. అచ్చెన్నాయుడు రాగద్వేషాలు లేఇ నాయకుడని అందుకే ఆయన నాయకత్వాన్ని నమ్మి తెదేపాలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు జీరు భీమారావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్, కూచెట్టి కాంతారావు, రెడ్డి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలుసుకున్న మాజీ శాసనసభ్యులు

కోటబొమ్మాళి, మార్చి 1 ప్రభాతవార్త



టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు నరసన్నపేట, శ్రీకాకుళం మాజీ శాసనసభ్యులు బగ్గు లక్ష్మణరావు, గుండ లక్ష్మీదేవిలు తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పలు విషయాలపై చర్చించారు. అలాగే టెక్కలి మండలం భగవాన్‌పురం, దన్నువాడ పంచాయతీల నుంచి నందిగాం మండలం మర్లపాడు పంచాయతీలకు చెందిన కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అలాగే చిట్టివలస పంచాయతీ తులసిపేట గ్రామంలోని కాశీవిశ్వనాధస్వామి 30వ వార్షికోత్సవ ఉత్సవాలకు హాజరు కావాలని కమిటీ సభ్యులు అచ్చెన్నాయుడుకు ఆహ్వానపత్రిక అందజేశారు.

## బీజేపీ ప్రజాపోరు యాత్ర



పాతపట్నం, మార్చి 1 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ పాతపట్నం నియోజకవర్గంలో తమ మనుగడ చాటుకునే భాగంగా గత రెండు రోజులుగా ఎల్.ఎన్.పేట, హిరమండలం, కొత్తూరు ప్రాంతాల్లో పర్యటించి పోరుయాత్ర కొనసాగించారు. శుక్రవారం పాతపట్నం, మెళియాపుట్టి మండలాల్లో బీజేపీ ఉనికిని చాటి చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి చేసిన నష్టం గూర్చి ప్రజల్లో చైతన్యపరుస్తూ బిజేపీ అధిష్టాన నిర్ణయం మేరకు తమ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ శరత్‌కుమార్, జిల్లా నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేసులో ఎందరున్నా రెడ్డి శాంతికే వైసీపీ టిక్కెట్

పాతపట్నం, మార్చి 1 ప్రభాతవార్త



పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి 2024 సార్వత్రిక ఎన్నికల్లో పాతపట్నం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీలో ఉంటారని శుక్రవారం స్థానిక కెఎస్ఎం ప్లాజా సమావేశ మందిరంలో జరిగిన సిద్ధం సభలో శ్రీకాకుళం వైసీపీ జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి, ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, నియోజకవర్గ పరిశీలకులు, విజయనగరం జిల్లాకు చెందిన చిన్నకృష్ణ పలువురు నేతలు వైసీపీకి చెందిన ఐదు మండలాల నాయకులు, కార్యకర్తల సమక్షంలో బహిరంగ ప్రకటన చేశారు. అసంతృప్తి వర్గీయులు సమావేశానికి హాజరు కావాలని నియోజకవర్గ పరిశీలకులు నాయకులు ఫోన్ల ద్వారా కోరినప్పటికీ వారు హాజరు కాలేదు. శుక్రవారం సభలో బహిరంగ ప్రకటన చేయడం ద్వారా టిక్కెట్ రేసులో ఎందరు వచ్చినా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, రెడ్డి శాంతికి టిక్కెట్ కేటాయించడం గమనార్హం.

## జలుమూరులో ఆదివారం పల్స్‌పోలియో



జలుమూరు, మార్చి 1 ప్రభాతవార్త

మండలంలోని జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం జరిగే పల్స్‌పోలియో కార్యక్రమం గురించి వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ శుక్రవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. పల్స్‌పోలియో చుక్కలను ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, బస్టాండ్, రైల్వేస్టేషన్‌లో వేస్తున్నట్లు వైద్యాధికారి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇంటిలో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల పిల్లలందరికీ ఆదివారం పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణంలో ఉన్న వారికి బస్టాండ్‌లో, రైల్వేస్టేషన్‌లో పోలియో చుక్కల కేంద్రంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటుక బట్టీలు కట్టేవారు, వ్యవసాయ కూలీలు, సంతలలో మరియు మురికి వాడలలో రాళ్లు కొట్టే పిల్లలకు కూడా మొబైల్ టీం ద్వారా పల్స్‌పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2843 మంది పిల్లలకు 18 టీంలు 39 మంది సిబ్బంది పని చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఎంఎల్‌పిహెచ్‌లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా వర్కర్లు, హెచ్ఎస్ చిన్నరాజులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

కోటబొమ్మాళి, మార్చి 1 ప్రభాతవార్త



కోటబొమ్మాళిలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 171 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఏడుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సంతోష్‌కుమార్, డిఓ రాధాకుమార్‌లు తెలిపారు. కొత్తపేటలోని విక్టరీ ప్రైవేటు జూనియర్‌కళాశాలలో 129 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సోమశేఖర్, అధికారి సనపల రమణమూర్తిలు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.

2-3pg10.qxd:2-3pg10.qxd 1/1/02 5:56 AM Page 1



# మార్పులు, చేర్పులతో చివరిటెస్ట్‌కు భారత్



**ధర్మశాల:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టుసిరీస్‌ను ఇప్పటికే గెలుచుకున్న భారత్ ధర్మశాల వేదికగా జరిగే చివరి టి20 టెస్ట్‌మ్యాచ్‌కోసం జట్టులో మార్పులుచేసింది. నాలుగో టెస్టులో ఆడకుండా విశ్రాంతి తీసుకున్న పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. పూర్తి ఫిట్‌నెస్‌ను సాధించకపోవడంతో తొలిటెస్టు తర్వాత జట్టుకు దూరం అయిన కెఎల్‌రాహుల్ చివరి టెస్టుకు సైతం దూరం కానున్నాడు. ఈ విషయాలను బిసిసిఐ అధికారికంగా ప్రకటించింది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలిమూడు టెస్టుల్లో 13.64 సగటుతో 17 వికెట్లు తీసిన బుమ్రా అద్భుత ప్రదర్శనచేసాడు. రాంచీ టెస్టులో బుమ్రాకు విశ్రాంతినిచ్చిన యాజమాన్యం బెంగాల్‌పేసర్ ఆకాశ్‌దీప్‌ను తుదిజట్టులోకి తీసుకుంది. తొడకండరాల గాయంతో బాధపడుతున్న రాహుల్ పూర్తిఫిట్‌నెస్ సాధించకపోవడంతో ధర్మశాల టెస్టునుంచి అధికారికంగా వైదొలిగాడు. నిపుణుల అభిప్రాయం తెలుసుకోవడంకోసం రాహుల్‌ను బిసిసిఐ లండన్‌పంపించింది. గతంలోకూడా ఇదే సమస్యతో బాధపడిన రాహుల్ గత ఏడాదే సర్జరీచేయించుకున్నాడు. సర్జరీ జరిగినప్పటికీ తొడభాగంలో ఇప్పటికీ కొంత స్టిఫ్‌నెస్ ఉందని తెలుస్తోంది. రాహుల్ జట్టులో కీలక ఆటగాడు కావడంతో ఆతడి విషయంలో రిస్క్ తీసుకోవద్దని బిసిసిఐ భావి స్తోంది. మార్చి2న ముంబయి తమిళనాడు జట్లమధ్య ప్రారంభం అయ్యే రంజీట్రోఫీ సెమీఫైనల్‌లో ఆడేందుకు వీలుగా వాషింగ్టన్ సుందర్‌ను భారతజట్టునుంచి విడుదలచేసారు. మ్యాచ్‌ముగిసిన తర్వాత సుందర్ తిరిగి భారత జట్టులోచేరతాడు.

రాహుల్‌స్థానంలో గతమూడు మ్యాచ్‌ల్లో రజత్ పటిదార్ ఆడాడు. తొలి ఇన్నింగ్స్ మినహా ఇత రత్రా తీవ్రనిరాశపరిచాడు. ఇక ఆతని స్థానంలో దేవదత్ పడిక్కల్, ఆకాశ్‌దీప్ స్థానంలో బుమ్రాలు బరిలోకి దిగుతున్నారు. ఈ రెండు మార్పులు మినహా జట్టులో ఇతర ఆటగాళ్లను యధాతథంగా ఆడించే అవకాశం కనిపిస్తోంది. కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, వైస్‌కెప్టెన్‌గా జస్‌ప్రీత్ బుమ్రా, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, రజత్ పటిదార్, సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్‌జురేల్, కెఎస్ భరత్, దేవ్‌దత్‌పడిక్కల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్ సిరాజ్, ముకేష్‌కుమార్, ఆకాశ్ దీప్‌లుంటారు.

## కోహ్లి, గవాస్కర్ రికార్డులపై

# కన్నేసిన జైస్వాల్



**ధర్మశాల:** భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య మార్చి ఏడునుంచి జరిగే ఐదు టెస్టులో యశస్విజైస్వాల్ కొత్తరికార్డులపై కన్నేశాడు. భారత్ ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులుచేసిన ఆటగాడు యశస్విజైస్వాలే. నాలుగు టెస్టుల్లో 655 పరుగులుచేసాడు. అందులో రెండు డబుల్‌సెంచరీలున్నాయి. ధర్మశాల టెస్టులో మరో 45 పరుగులుచేస్తే ఆతడు అరుదైన రికార్డుసాధిస్తాడు. భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య టెస్టుసిరీస్‌లో 700 పరుగులుచేసిన తొలి బ్యాటర్‌గా నిలవ నున్నాడు. ఒక టెస్టుసిరీస్‌లో అత్యధిక పరుగులుచేసిన భారత బ్యాటర్ల జాబితాలో జైస్వాల్ ఐదోస్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తొలిస్థానంలో ఉన్నాడు. 1970 వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో 774 పరుగులుచేసాడు. మళ్లీ 1978లో అదేజట్టుపై గవాస్కర్ 732 పరుగులుచేసాడు. టీమిండియా స్టార్‌బ్యాటర్ కోహ్లీకూడా 2014లో ఇంగ్లండ్‌పై 692 పరుగులుచేసాడు. 2016లో ఇంగ్లండ్‌తో టెస్టుసిరీస్‌లో 655 పరుగులుచేసాడు. ఇంగ్లండ్‌తో నాలుగు టెస్టుల్లో 655 పరుగులుచేసిన జైస్వాల్ మరో 119 పరుగులుచేస్తే సునీల్ గవాస్కర్ రికార్డునుబ్రేక్‌చేయనున్నాడు. ఇప్పటివరకూ ఎనిమిది టెస్టు మ్యాచ్‌లు ఆడిన జైస్వాల్ 971 పరుగులుచేసాడు. ఐదో టెస్టులో మరో 29 పరుగులుచేస్తే టెస్టుల్లో వెయ్యిపరుగులుపూర్తి చేసిన భారత బ్యాటర్‌గా రికార్డుసాధిస్తాడు. ఈరికార్డుప్రస్తుతం ఛతేశ్వర్‌పుజారా 11 టెస్టుల్లో సాధించాడు. ప్రపంచ వ్యాప్తంగా ఈ జాబితాలో డాన్‌బ్రాడ్‌మన్ తొలిస్థానంలో ఉన్నాడు. ఆతడు ఏడు టెస్టుల్లోనే వెయ్యిపరుగులుపూర్తి చేసాడు. బ్రాడ్‌మన్ తర్వాత హర్బర్ట్ సట్‌క్లిఫే, ఎవర్టన్ వీక్స్, జార్జి హెడ్లీలు తొమ్మిది టెస్టుల్లో ఈఫీట్‌సాధించారు.



## ఎయిర్‌పోర్టు సెక్యూరిటీతో

# గిల్ ముచ్చట్లు!

**రాంచి:** జార్ఖండ్‌లోని రాంచి మైదానంలో ఓపిగ్గా బ్యాటింగ్‌చేసి భారత్‌కు విజయం తెచ్చిన శుభ్‌మన్‌గిల్‌పై ఫ్యాన్స్ ప్రశంసలు గుప్పిస్తు న్నారు. ఆటతోనే కాకుండామైదానం బయట కూడా గిల్ తన ప్రవర్తనతో అందరినీ ఆకర్షిస్తున్నాడు. రాంచీ టెస్టుముగిసాక భారత క్రికెటర్లు అక్కడినుంచి బిర్సా ముండా ఎయిర్ పోర్టుకు వచ్చారు. ఈ క్రమంలో శుభ్‌మన్‌గిల్ ఎయిర్‌పోర్టులోని ఒక సెక్యూరిటీ గార్డు గుర్తించి పలకరించాడు. గిల్ ఆయనతో చాలాసేపు ఆప్యాయంగా మాట్లాడాడు. స్టార్‌క్రికెటర్ ఒక సెక్యూరిటీ గార్డ్‌తో ఇంతచనువుగా మాట్లాడడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఆసెక్యూరిటీ గార్డుపేరు ఫ్రాన్సిస్ జేవియర్ మింజ్. జార్ఖండ్ లోని గిరిజన తెగ యువ క్రికెటర్ రాబిన్ మింజ్ తండ్రే ఈ జేవియర్‌మింజ్. ఐపిఎల్ 2024కు ముందు జరిగిన మినీ వేలంలో మింజ్‌కొను గోలుకు ఫ్రాంచైజీలు పోటీపడ్డాయి. 20 లక్షల కనీసధరతో వేలంకు వచ్చిన భారత ధరతో చివరకు 3.6 కోట్లు వెచ్చించి గుజరాత్ టైటాన్ సొంతంచేసుకుంది. తండ్రి జేవియర్‌మింజ్ గతంలో ఆర్మీలో పనిచేసాడు. బిర్సా ముండా ఎయిర్‌పోర్టులో సెక్యూరిటీ విభాగంలోపనిచేస్తు న్నారు. తమ జట్టులోని ఆటగాడి తండ్రిని గుర్తించిన గిల్‌ఫ్రాన్సిస్ జేవియర్‌మింజ్‌ను పలకరించాడు.

# సెంట్రల్ కాంట్రాక్టు లిస్టులో చాహల్ ఏడీ?

## మాజీ ఓపెనర్ ఆకాశ్‌చోప్రా ఆశ్చర్యం

**ముంబయి:** బిసిసిఐ తాజాగా 2024-25 యేడాదికి గాను వార్షిక ఆటగాళ్లకాంట్రాక్టులను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈలిస్టులో స్టార్ లెగ్‌స్పిన్నర్ యుజువేంద్రచాహల్ పేరు లేదు. ఈక్రమంలోనే మాజీ ఓపెనర్ ఆకాష్‌చోప్రా ఆసక్తికరంగా మాట్లాడాడు. సెంట్రల్ కాంట్రాక్టు నుంచి చాహల్‌ను తప్పించడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నాడు. సెంట్రల్ కాంట్రాక్టు జాబితాలో యూజీ చాహల్‌పేరులేకపోవడంచూసి ఆశ్చర్యపోయా. ఛతేశ్వర్‌పుజారా, అజింక్యా, రహానె, శిఖర్‌ధావన్, దీపక్ హుడాలను తప్పిం చడంలో ఒక అర్థంఉంది. కానీ చాహల్ కు కాంట్రాక్టు దక్కకపోవడం దురదృష్టకరం అన్నాడు.



# మహిళలకూ రెడ్‌బాల్ టోర్నీలు!

**న్యూఢిల్లీ:** దేశవాళీ క్రికెట్‌పై ఫోకస్‌పెంచిన బిసిసిఐ మరో కీలకనిర్ణయం ప్రకటించింది. మహిళలకు కూడా రెడ్‌బాల్ క్రికెట్ టోర్నీలునిర్వహించాలని భావిస్తోంది.యపూణె వేదికగా మార్చి 28 నుంచి ఏప్రిల్ 11వరకూ సీనియర్ మహిళల ఇంటర్‌జోనల్‌టోర్నమెంట్‌ప్రారంభం కానుంది. ఒక్కోమ్యాచ్ మూడు రోజులపాటు జరుగుతుంది. చివరిసారిగా 2018లో రెండురోజుల మ్యాచ్‌ను బిసిసిఐ నిర్వ హిం చింది. టీమిండియా ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌జట్లతో ఏకైక టెస్టుమ్యాచ్ ఆడింది. అంతకుముందు 201లోనూ ఆదేశాల పర్యటనకు వెళ్లినపుడు సుదీర్ఘఫార్మాట్‌లో తలపడింది. రాబోయే కాలంలోనూ మరిన్న టెస్టులు నిర్వహించాలని బిసిసిఐ భావిస్తోంది. అందువల్లనే డొమిస్టిక్‌క్రికెట్‌లో ప్రాక్టీస్‌కోసం రెడ్‌బాల్ మ్యాచ్‌లు నిర్వహిస్తోంది. ప్రస్తుతం మహిళా క్రికెటర్లు డబ్ల్యుపిఎల్‌లో బిజీగా ఉన్నారు.చ మార్చి 17తో ఈటోర్నీ ముగుస్తుంది.మరో పది రోజులతర్వాత ఇంటర్‌జోనల్‌టోర్నమెంట్ ప్రారంభం అవుతుంది. ఈ టోర్నీకిమహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈస్ట్‌జోఎన్ వర్సెస్ నార్త్‌జోన్, వెస్ట్‌జోన్ వెర్సెస్ సెంట్రల్‌జోన్‌లమధ్య లీగ్ స్టేజ్‌లో మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం 14 రోజులపాటు నిర్వహించే ఈ టోర్నీలో నార్త్‌జోన్, సౌత్‌జోన్‌లు నేరుగా సెమీస్‌లోనే ఆడతాయి. లీగ్‌స్టేజ్‌లో గెలిచిన రెండు జట్లతో అవి సెమీఫైనల్‌లో తలపడతాయి. సెమీస్ మ్యాచ్‌లు ఏప్రిల్3న జరుగుతాయి. ఏప్రిల్ 9న ఫైనల్ జరుగుతుంది.

# తొలిరికార్డు సాధించిన ఐర్లాండ్!



**దుబాయి:** ఐర్లాండ్‌క్రికెట్‌జట్టు కొత్తచరిత్ర లిఖించింది. రెండ్‌బాల్ క్రికెట్‌లో తమ తొలివిజయం నమోదుచేసింది. దుబాయ్‌వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్టులో ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. దీనితో తమ ఆరేళ్ల నిరీక్షణకు తెరదించింది. 2018లో టెస్టుహోదా పొందిన ఐర్లాండ్ అప్పటినుంచి తొలి గెలుపు కోసం ఆరేళ్లుగా ఎదురుచూస్తోంది. ఇక ఈ మ్యాచ్‌లో 111 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఐర్లాండ్ బ్యాటర్లలో కెప్టెన్ ఆండి బల్బిర్నీ 58 పరుగులతో నాటౌట్‌గా నిలిచి తమ జట్టుకు చారిత్రక విజయాన్ని అందించాడు. ఆతడితోపాటు లారెన్ టక్కర్27 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆఫ్ఘన్ బౌలర్లలో నవీద్‌జద్రాన్ రెండు వికెట్లు మసూద్ రెహ్మాన్ తలా వికెట్‌సాధించారు. కాగా ఈమ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ ఐర్లాండ్ బౌలర్ల ధాటికి 155 పరుగులకే కుప్పకూలింది. తర్వాత ఐర్లాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో ఐర్లాండ్‌కు 108 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో 218 పరుగులకే ఆలౌట్ అయిన ఆఫ్ఘనిస్థాన్ ఐర్లాండ్‌ముందు 111 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఇక ఈ మ్యాచ్‌లో ఎనిమిది వికెట్లతో సత్తాచాటిన ఐరిష్ పేసర్ మార్క్ అడైర్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు వరించింది.


# ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీలు

**ముంబై, మార్చి 1:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాలు నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి పాజిటివ్ సంకేతాలు, దేశీయంగా ఆర్థిక వ్యవస్థలో సానుకూల వాతావరణం సూచీల పరుగుకు కారణమయ్యా యి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ రెండు సూచీలు సరికొత్త జీవన కాల గరిష్టా లకు చేరాయి. చివరికి సెన్సెక్స్ 1245 పాయింట్లు పెరిగి 73,745.35 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 355.95 పాయింట్లు పెరిగి 22,338.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.90గా ఉంది. సెన్సెక్స్‌లో టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎల్అండ్‌టి, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకు న్నాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జా తీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 83.03 వద్ద కొనసాగుతుం డగా, బంగారం ఔన్సు ధర 2055.60 వద్ద ట్రేడవుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ అంచనాలకుమించి రాణించింది. వ్యవసాయరంగం నెమ్మదించినా, తయారీ రంగంలో రెండంకెలవృద్ధి నమోదవడం, గనుల తవ్వకం, నిర్మాణరంగాలు మెరుగైన పనితీరును ప్రదర్శించడంతో మూడో త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి 8.4శాతం వృద్ధి చెందింది. మరోవైపు 2023-24 మొత్తం మీద వృద్ధి రేటు 7.3శాతంగా నమోదు కావొచ్చని ఎన్ఎస్ఓ అంచనా వేసింది. ఈగణాంకాలు సూచీల్లో ఉత్సా హం నింపాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలూ దేశీయ సూచీలకు అండగా నిలుస్తున్నా యి. త్వరలో అమెరికాలోవడ్డీరేట్ల కోతపై ఫెడరల్ రిజర్వ్ స్పష్టత నిచ్చే అవకాశం ఉందనే ఊహాగానాలు జోరుగా వినిపిస్తు న్నాయి. అలాగే ద్రవ్యోల్బణం సైతం దిగొచ్చే సూచనలు ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీలైన బిఎస్ఇ, ఎన్ఎస్ఇ శనివారం ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహించనున్నాయి. ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్స్ సెగ్మెంట్‌లో ట్రేడింగ్ జరగనుంది. ప్రైమరీ సైట్‌లో ఏదైనా అవరోధం లేదా వైఫల్యం ఎదురై నప్పుడు సన్నద్ధతను తెలుసుకోవడానికిగానూ ఈ సెషన్ నిర్వహించ నున్నట్లు రెండు స్టాక్ ఎక్స్ఛేంజీలు వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నాయి. ఉదయం 9.15 గంటలనుంచి 10గంటల వరకు ప్రైమరీ సైట్‌లో, 11.30 గంటల నుంచి 12.30 గంటల మధ్య డిజాస్టర్ రికవరీ సైట్‌లో ఇంట్రాడే ట్రేడింగ్ నిర్వహించనున్నారు. స్పెషల్ సెషన్‌లో అన్ని సెక్యూరిటీ, డెరివేటివ్ ప్రొడక్ట్‌లు అందుబాటులో ఉంటా యని ఎక్స్ఛేంజీలు తెలి పాయి.



# 10 భారత్ కంపెనీలకు గూగుల్ వార్నింగ్

**న్యూఢిల్లీ, మార్చి 1:** సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్, భారత్‌లోని యాప్ డెవలపర్ల మధ్య కొంతకాలంగా ప్లే స్టోర్ ఛార్జీల వివాదం కొన సాగుతోంది. ఈ క్రమంలోనే గూగుల్ శుక్రవారం కీలక ప్రక టన చేసింది. కొన్ని కంపెనీలు సర్వీసు ఛార్జీలు చెల్లించకుండా తమ బిల్లింగ్ నిబంధన లను పదే పదే ఉల్లం ఘిస్తున్నాయని ఆరోపిం చింది. అలాంటి వాటి పై విధానపరమైన చర్యలు తీసుకుంటా యని, అవసరమైతే తమ ప్లేస్టోర్ నుంచి వాటిని తొలగిస్తామని హెచ్చరించింది. ఈ మేరకు తమ బ్లాగ్ పోస్ట్ లో పేర్కొంది. 'భారత్ లో 2 లక్షలకుపైగా డెవల పర్లు మా 'గూగుల్ ప్లే'ను విని యోగిస్తున్నారు. వీరంతా మా పాల సీలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారు. 10 కంపెనీలు మాత్రం కొంతకాలంగా గూగుల్ ప్లేలో మేం అందిస్తున్న సర్వీసులకు ఛార్జీలు చెల్లించడం లేదు. ఇందులో ప్రముఖ స్టార్టప్‌లు కూడా ఉన్నాయి. కోర్టు నుంచి మధ్యం తర రక్షణ పొందుతూ ఈ కంపెనీలు నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయి' అని గూగుల్ ఆరోపించింది. 'స్థానిక చట్టాలను మేం గౌరవిస్తాం. గూగుల్ ప్లేలో మేం అందించే సేవలకు ఛార్జీలు వసూలు చేయడం మా హక్కు. దాన్ని ఇన్నేళ్లలో ఏ కోర్టూ, రెగ్యులేటర్ తిరస్కరించలేదు. ఇటీవల సుప్రీంకోర్టు కూడా ఇందులో జోక్యం చేసుకునేం దుకు నిరాకరించింది. ఈ 10 కంపెనీలు మాత్రం సర్వీసు ఛార్జీలను చెల్లిం చడం లేదు. మిగతా ప్లే స్టోర్లకు మాత్రం యథా విధిగా ఛార్జీలు కడుతున్నాయి. మా పాలసీ నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై చర్యలు తీసు కుంటాం. అవసరమైతే వాటి యాప్‌లను స్టోర్ నుంచి తొలగిస్తాం' అని గూగుల్ హెచ్చరించింది. దేశంలో గూగుల్‌కు పోటీగా 'ఇండస్ యాప్‌స్టోర్'ను ఇటీవల ప్రారంభించిన విషయం విదితమే. వాల్‌మార్ట్‌కు చెందిన డిజిటల్ పేమెంట్ సంస్థ ఫోన్‌పే దీన్ని రూపొందించింది.



# ఖనిజవనరుల రెండోవిడత వేలంతో రూ.30లక్షల కోట్ల రాబడి

**న్యూఢిల్లీ, మార్చి 1:** ప్రభుత్వం రెండో విడత ఖనిజవనరుల వేలం ప్రకటించింది. ఈసారి వేలం ద్వారా 30 లక్షలకోట్లు రాగలవని మంత్రి ప్రహ్లాద్ జోషి పేర్కొంటున్నారు. మొత్తం 18 బ్లాకులు ఈ వేలంలోకి వస్తున్నాయి. వాటిలో గ్రాఫైట్, టంగ్‌స్టీన్, కోబాల్ట్, నికెల్ వంటి ఇతర విలువైన ఖనిజాల గనులు కూడా ఉన్నాయి. మొత్తం ఎనిమిది రాష్ట్రాల్లో ఈ గనులు విస్తరించి ఉన్నాయి. గనులు, ఖనిజవనరుల అభివృద్ధి క్రమబద్ధీకరణ చట్టం 1957కి ప్రభుత్వం సవరణ లు ఆమోదించింది. దీనివల్ల మొత్తం 12 కీలకమైన ఖనిజ వన రులు కూడా ఈసారి వేలం లోకి వస్తున్నాయి. కాడ్మియం, కోబాల్ట్, గాల్లియం, బెరిల్లియమ్, టైటానియమ్, టంగ్‌స్టీన్, వనడి యం వంటి మొత్తం 24 కీలక ఖనిజ వనరుల గనులు వేలం పరిధిలోకి వచ్చి చేరాయి. ఇపుడు వీటి వేలం ద్వారా ప్రభు త్వానికి 30లక్షల కోట్లు నిధులు రాగలవని కూడా కేంద్రం భావిస్తోంది. వీటికి 2022, 2023 సంవత్సరాల్లోనే ధరలను నిర్ణయించారు. ఈ గనులు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, అరుణా చల్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్,కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర,రాజస్థాన్, తమిళనాడురాష్ట్రాల్లో ఉన్నాయి.



# వన్ 97తో పేటిఎం ఒప్పందం రద్దు

# వాణిజ్యం

**న్యూఢిల్లీ, మార్చి 1:** సమస్యాత్మకమైన ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్ మాతృ సంస్థ అయిన వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ అధికారిక రెగ్యులేటరీ ఫైలింగ్ లో కంపెనీ తన అనుబంధ సంస్థ అయిన పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ (పిపిబిఎల్)తో వివిధ ఇంటర్-కంపెనీ ఒప్పందాలను నిలిపి వేసింది. వన్ 97 కమ్యూనికేషన్ లిమిటెడ్ బోర్డు మార్చి 1న ఒప్పందాల రద్దును ఆమోదించింది. పేటిఎం ఇతర బ్యాంకులతో కొత్త భాగస్వామ్యా లను ఏర్పరచుకుంటుందని బోర్డు పేర్కొంది. స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో ఈ విషయాన్ని పేర్కొంది. 'మార్చి 1, 2024న కంపెనీ డైరెక్టర్ల బోర్డు, సర్క్యులేషన్ ద్వారా, దాని అనుబంధ సంస్థ పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్‌తో వివిధ ఇంటర్- కంపెనీ ఒప్పందాలను నిలిపివేయడాన్ని ఆమోదించింది' అని వన్ 97కమ్యూనికేషన్ వివరించింది. డిపెండెన్సీలను తగ్గించడానికి పేటిఎం, పిపిబిఎల్ వివిధ ఇంటర్-కంపెనీ ఒప్పందాలను ముగించాలని నిర్ణయించుకున్నాయి. పేటిఎం యాప్, పేటిఎం క్యూఆర్, పేటిఎం సౌండ్‌బాక్స్, పేటిఎం కార్డ్ మెషీన్‌లతో సహా వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్, దాని సేవలు నిరంతరాయంగా పని చేస్తూనే ఉంటాయని పేటిఎం స్పష్టం చేసింది. పేటిఎం తన కస్టమర్ల కోసం మార్కెట్ లీడింగ్ ఇన్నోవేషన్, టెక్నాలజీ-ఎనేబుల్డ్ సొల్యూషన్స్, అత్యున్నత ప్రమాణాలను నిలబెట్టడానికి కట్టుబడి ఉందని పేర్కొంది. అంతకుముందు ఫిబ్రవరి 26న వన్ 97 కమ్యూనికేషన్ లిమిటెడ్ తన అసోసియేట్ బ్యాంకు, పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్, దాని డైరెక్టర్ల బోర్డును పునర్నిర్మించినట్లు ప్రకటించింది. కొత్త




నియామకాల్లో మాజీ సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీనివాసన్ శ్రీధర్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి దేవేంద్రనాథ్ సారంగి, బ్యాంకు ఆఫ్ బరోడా మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అశోక్ కుమార్ గార్గ్, రిటైర్డ్ ఉన్నారు. శుక్రవారం పేటిఎం స్టాక్ 4 శాతం పెరిగింది.

# ఐదురెట్లు బిడ్లు దాఖలైన ముక్కా ఐపిఒ!

**ముంబై, మార్చి1:** ముక్కా ప్రొటీన్స్ ఐపిఒ ఐదురెట్లు కొనుగోళ్లు నమోదుచేసింది. ముందురోజు ప్రారం భించిన ఈ షేర్లు మొత్తం 2.47 రెట్లు అధికం గా ఒక్కరోజులోనే అమ్ముడుపోయాయి. మంగలూరు కేంద్రంగా ఉన్న ముక్కా ప్రొటీన్స్ ఒక్కొక్క షేరు 26 నుంచి 28 వరకూ షేర్లధరల ను నమోదుచేసింది. కనీసం 535 షేర్లు ఆ తర్వాత గుణికాల్లో కొను గోలు చేయాల్సి ఉంటుంది. ఐపిఒ ద్వారా 224 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కొత్తగా ఎనిమిదికోట్ల ఈక్విటీషేర్లను కూడా విడుదల చేసింది. మార్కెట్ల నుంచి లభిస్తున్న గణాంకాలను అనుసరించి ఇన్వెస్టర్లు 28,89,95,765 షేర్లకు బిడ్లు దాఖలుచేసారు. అంటే 5.16 రెట్లు అధి కంగా కోట్‌చేసారు. వాస్తవానికి ఐపిఒకు 5,60,00,435 ఈక్విటీ వాటాలను మాత్రమే స్థిరీకరిం చింది. మూడురోజుల బిడ్డింగ్ ప్రకారంచూస్తే సోమవారం అంటే మార్చి 4వ తేదీతో ఈ బిడ్డింగ్ ముగుస్తుంది. ఈ నిధులతో కంపెనీ విస్తరణ ప్రణాళికలు అమలు చేస్తుంది. కంపెనీకి దేశవ్యాప్తంగా 25 నుంచి 30శాతం మార్కెట్ వాటా ఉంది. అంతేకాకుండా కోస్తాలో మూడొంతుల భూములున్నాయి. కంపెనీ మార్కెట్ విలువలు 840 కోట్లుగా ఉన్నట్లు తేలింది. అందువల్ల ఐపిఒలో షేర్లు కొనుగోలు చేసుకోవచ్చని రేటింగ్ సంస్థలు అంచనా వేసాయి. ముక్కా ప్రొటీన్స్ 67.2 కోట్ల నిధులు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి సేకరించింది. 2.39 కోట్ల వాటాలను 28 రూపాయలు చొప్పున కేటాయించింది. సంస్థాగతం కాని ఇన్వెస్టర్లు 15శాతం బిడ్లు దాఖలు చేస్తే మిగిలిన 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు కేటాయిం చింది.




# ఐపిఒకు గోపాల్ స్నాక్స్..

**ముంబై, మార్చి 1:** గోపాల్ స్నాక్స్ లిమిటెడ్ ఐపిఒ మార్చి 6నుంచి 11 మధ్య జరగ నుంది. షేరు ధరల శ్రేణిని రూ.381-401గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ.650 కోట్లు సమీకరించనున్నారు. ఈ పబ్లిక్ ఇష్యూలో ఎలాంటి కొత్త షేర్లను జారీచేయడం లేదు. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ప్రాతిపదికన జరగనుంది. దీంతో ఈ ఐపిఒలో సమకూరిన నిధులు కంపెనీకి చెందబోవు. 1999లో రాజ్‌కోట్ కేంద్రంగా గోపాల్ స్నాక్స్‌ను స్థాపించారు. భారత్ సహా అంతర్జాతీయంగా నమ్‌కీన్, వెస్టర్న్ స్నాక్స్ వంటి ఉత్పత్తులను తయారుచేస్తోంది. 2023 సెప్టెంబర్ నాటికి 10 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడు డిపోలు, 617పంపిణీ కేంద్రా లున్నాయి. గుజరాత్‌లోని రాజ్‌కోట్, మోడాసాలో, మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో తయారీ కేంద్రాలున్నాయి. అను బంధంగా మరో మూడు కేంద్రాలు పని చేస్తున్నాయి. 2021 ఆర్థికసంవత్సరంలో రూ.1,128.86కోట్లుగా ఉన్న కంపెనీ కార్యకలాపాల ఆదాయం 2023 నాటికి రూ.1,394.65 కోట్లకు చేరింది. లాభం రూ.21.12 కోట్ల నుంచి రూ.112.37 కోట్లకు పెరి గింది.ఐపిఒలో అందు బాటులో ఉన్న మొత్తం షేర్లలో దాదాపు సగం అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులకు, 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు కేటాయించారు. కనీసం రూ.14,837 తో 37 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లు గా యాక్సిస్ కేపిటల్, జెఎం ఫైనాన్షియల్ వ్యవహరిస్తు న్నాయి. బిఎస్ఇ, ఎన్ఎస్ఇలో షేర్లు లిస్ట్ కానున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.